


మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 206: బుధవారం 25 మార్చి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు32:- వెలరూ/ 9-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

# పశ్చిమాసియా సెగ.. భారత్‌కు సవాలే

## కానీ సిద్ధంగా ఉన్నాం!

### రాజ్యసభలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

### ఇరాన్‌తో యుద్ధం ఆపాలని పిలుపు

కోవిడ్ తరహాలోనే ఈ సంక్షోభాన్ని అధిగమిస్తాం: ప్రధాని భరోసా

పుష్కలంగా చమురు నిల్వలు.. భారతీయుల భద్రతే మా ప్రాధాన్యం



## ప్రధాని మోదీకి ట్రంప్ ఫోన్



## మోడీ, అమిత్‌షా, జైశంకర్‌ను లేపేస్తాం

.. వివరాలు 4లో



# విద్యుత్ భారం మరింత తగ్గిస్తాం

## విద్యుత్ సంస్థల రుణాలు తీరేలా ప్రణాళిక



- ఆవిష్కరణల కోసం ఇంక్యుబేషన్ ఫండ్
- ప్రజలపై విద్యుత్ భారం తగ్గేలా సంస్కరణలు
- విద్యుత్ కొనుగోలు ధర యూనిట్ రూ.4కు తగ్గాలి
- పీఎం సూర్య ఘర్ పథకం మరింత చేరువవ్వాలి
- విద్యుత్ సంస్థల సమర్ధ నిర్వహణతో రూ. 339 కోట్లు ఆదా
- విద్యుత్ శాఖ పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

విద్యుత్ కొనుగోలు ఛార్జీలను తగ్గించే అంశంపై అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఇప్పటికే ఈ దిశగా చేపడుతున్న చర్యలను మరింత ముమ్మరం చేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టే విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్ కు రూ. 4కు తగ్గించటంతో పాటు ప్రజలపై భారం వేయకుండా విద్యుత్ సంస్థల రుణాలు తీర్చేందుకు కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

**అమరావతి, మార్చి 24 (మనసులో మాట):** సచివాలయంలో మంగళవారం జరిగిన విద్యుత్ శాఖ సమీక్షలో సీఎం కీలక సూచనలు చేశారు. 2028-29 నాటికి విద్యుత్ కొనుగోళ్ల ఖర్చును తగ్గించేందుకు చేపట్టిన ప్రణాళికలను విద్యుత్ శాఖ అధికారులు సీఎం చంద్రబాబు ముందుంచారు. విద్యుత్ రంగంలోని వివిధ విభాగాల ద్వారా సంస్కరణలు చేపడితే మొత్తంగా యూనిట్ కు రూ.1.32 చొప్పున విద్యుత్ కొనుగోలు భారాన్ని తగ్గించవచ్చని సీఎంకు వివరించారు. 2028-29 నాటికి యూనిట్ కొనుగోలు ధరను రూ.4.10కు తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు వివరించారు. రూ.4కు ఈ కొనుగోలు ధరను తగ్గించేలా చూడాలని సీఎం ఆదేశించారు. నూతన టెక్నాలజీని, ఇన్నోవేషన్లను వినియోగించుకుని విద్యుత్ పొదుపు చర్యలు చేపట్టాలని

మిగతా 2 లో

## అమరావతిలో మరోమారు అగ్నిప్రమాదం

వరుస ప్రమాదాలపై చంద్రబాబు అనుమానం

దర్యాప్తు చేసి నిగ్గు తేల్చాలని ఆదేశం

2





# ఉగ్రలింకుల కలకలం

### విజయవాడలో ముగ్గురు యువకుల అరెస్ట్

2

ఏపీలో ఉగ్రలింకులు కలకలం రేపాయి. ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధాలున్నాయనే అనుమానంతో విజయవాడలో ముగ్గురు యువకులను ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వించిపేటకు చెందిన ఇద్దరు 21 ఏళ్ల యువకులతో పాటు, భవానీపురానికి చెందిన 20 ఏళ్ల యువకుడిని అరెస్టు చేసి రహస్యంగా విచారిస్తున్నారు.



## పార్లమెంటులో వైసీపీకి 11వ నంబర్ గది

కంగారుతో మార్చాలని స్పీకర్‌కు వినతి

2

## క్రైస్తవంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు



.. వివరాలు 4లో

ప్రతి గ్రామీణ ఇంటికి సురక్షితమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. జల్ జీవన్ మిషన్ (జేజేఎం) 2.0 అమలు కోసం భారత ప్రభుత్వంతో మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.




# ఇంటింటికీ తాగునీరు

### జల్ జీవన్ మిషన్ 2.0పై కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం!

## ఏపీలో ఆయుష్ విప్లవం

రూ. 44 కోట్లతో 150 నూతన ఆరోగ్య కేంద్రాలు!

2






# ఇంటింటికీ తాగునీరు

**జల్ జీవన్ మిషన్ 2.0పై కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం!**

**2028 డిసెంబర్ నాటికి 'హర్ ఘర్ జల్' లక్ష్య సాధనే ధ్యేయం**

**అమరావతి, మార్చి 24(మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి గ్రామీణ ఇంటికి సురక్షితమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. జల్ జీవన్ మిషన్ (జేజేఎం) 2.0 అమలు కోసం భారత ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఢిల్లీలోని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు సంతకాలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా రక్షిత తాగునీరు అందించే జల్ జీవన్ మిషన్ గడువును 2028 వరకు పొడిగిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో 2028 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో 'హర్ ఘర్ జల్' లక్ష్యాన్ని పూర్తి చేసేలా తాజా ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ పాల్గొనగా.. అమరావతిలోని క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వర్చువల్‌గా హాజరయ్యారు. జల్ జీవన్ మిషన్ ను కొనసాగిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటిని అందించడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఎన్నికల హామీల్లో ఇది కీలకమైనది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు" అని సీఎం పేర్కొన్నారు. ఇదే తరుణంలో, గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలనే లక్ష్యానికి కేంద్రం సహకరించాలని ఆయన కోరారు. ఈ ఒప్పందంలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, కుళాయిల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయాలని నిర్ణయించారు. గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థల ఆపరేషన్ మరియు మెయింటెనెన్స్‌కు ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. తాగునీటి సరఫరా వ్యవస్థల పూర్తి నిర్వహణ బాధ్యతను గ్రామ పంచాయతీలకే అప్పగించనున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర జల్ శక్తి కార్యదర్శి అశోక్ కుమార్ మీనా, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. 2025 సెప్టెంబర్ లో జేజేఎం అమలుపై రాష్ట్రం ప్రకటించిన సమగ్ర విధానానికి అనుగుణంగా పనులు వేగవంతం కానున్నాయి.

# ఏపీలో ఆయుష్ విప్లవం

**రూ. 44 కోట్లతో 150 నూతన ఆరోగ్య కేంద్రాలు!**

**రెండు నెలల్లోనే ప్రారంభానికి సిద్ధం.. వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్**

**ప్రాచీన వైద్య విధానానికి పూర్వవైభవం.. కూటమి ప్రభుత్వ కీలక నిర్ణయం**

**60 ఆసుపత్రుల్లో నూతన భవనాలు.. 90 కేంద్రాల ఆధునీకీకరణ**

**అమరావతి, మార్చి 24(మనసులో మాట):** రాష్ట్రంలో భారతీయ ప్రాచీన వైద్య విధానాలైన ఆయుర్వేదం, యోగా, యునాని, సిద్ధ, హోమియోపతి సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కూటమి ప్రభుత్వం భారీ కార్యాచరణను చేపట్టింది. ఇందులో భాగంగా రూ. 44 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 150 ఆయుష్ ఆరోగ్య కేంద్రాల నూతన భవన నిర్మాణాలు మరియు ఆధునీకీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయని వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఈ వివరాలను పంచుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆయుష్ విభాగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, శిథిలావస్థకు చేరిన భవనాలు, అరకొర సౌకర్యాలతో వైద్య సేవలు కుంటుపడ్డాయని మంత్రి విమర్శించారు. నేషనల్ ఆయుష్ మిషన్ 2025-26 వార్షిక ప్రణాళికలో భాగంగా, కూటమి ప్రభుత్వం ఈ రంగానికి పెద్దపీట వేసిందని తెలిపారు. ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు. 60 ప్రభుత్వ ఆసుపత్రుల్లో కొత్తగా ఆయుష్ కేంద్రాలను నిర్మిస్తున్నారు. వీటిలో 26 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 26 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, 8 జిల్లా ఆసుపత్రులు ఉన్నాయి. మరో 90 ఆయుష్ కేంద్రాలకు మరమ్మతులు చేపట్టి, ఆధునిక వసతులు కల్పిస్తున్నారు. ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ మార్గదర్శకాలు మరియు 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్' బ్రాండింగ్ నిబంధనల ప్రకారం ఈ భవనాలను నిర్మిస్తున్నారు. ప్రతి కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ గది, ఫార్మసీ, రిసెప్షన్ మరియు టాయిలెట్స్ వంటి కనీస వసతులు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా ఏలూరు, మచిలీపట్నం, ఒంగోలు, చిత్తూరు, కడప, కర్నూలు, మరియు నంద్యాల జిల్లా ఆసుపత్రుల ప్రాంగణాల్లో ఒక్కో కేంద్రానికి రూ. 50 లక్షల చొప్పున వెచ్చించి అత్యాధునిక ఆయుష్ కేంద్రాలను నిర్మిస్తున్నట్లు మంత్రి వివరించారు. రాబోయే రెండు నెలల్లోనే ఈ కేంద్రాలన్నీ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తాయని, తద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ప్రాచీన వైద్యం అందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# విద్యుత్ భారం మరింత తగ్గిస్తాం

మొదటి పేజీ తరువాయి

సీఎం సూచించారు. విద్యుత్ సంస్థల సమర్థ నిర్వహణతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సుమారు రూ.339 కోట్ల మేర ఆదా చేశామని...ఈ తరహా పొదుపు చర్యలను మరింతగా తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలను తెచ్చాం. దీని ఫలితాలు ప్రజలకు అందుతున్నాయి. ప్రజలకు మేలు చేయడానికి రిస్క్ తీసుకుని మరీ విద్యుత్ సంస్కరణలు అమలు చేశాం. ఎనర్జీ ఆడిటింగ్ అనే విధానాన్ని ఉమ్మడి రాష్ట్రంలోనే దేశంలో తొలిసారిగా చేపట్టాం. ఇప్పుడు విద్యుత్ రంగంలో అనేక మార్పులు వస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు పడుతున్నాయి. రాబోయే రోజుల్లో ఎనర్జీ రంగం గేమ్ ఛేంజర్ కానుంది. తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి, పర్యావరణ హిత విద్యుత్ ఉత్పత్తి వంటి అంశాలపై ప్రపంచ దేశాలు మొగ్గు చూపుతున్నాయి. వీటిని రాష్ట్ర ప్రభుత్వం అందిపుచ్చుకుంది కాబట్టే కీలకమైన పరిశ్రమలు ఏపీకి వచ్చాయి. గూగుల్ వంటి సంస్థలు డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాయి. రాష్ట్రంలో సోలార్ రూఫ్ టాప్ ద్వారా విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి పెట్టాలి. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలి. వ్యవసాయ పంపు సెట్లకు పీఎం కుసుమ్ పథకం వినియోగించుకునేలా రైతుల్లో అవగాహన కల్పించాలి. సోలార్ విద్యుత్ ఉత్పత్తి విషయంలో దక్షిణ భారత దేశంలో ఏపీనే ముందు వరుసలో ఉంది. దేశంలోనే మొదటి స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాలి. వీటితో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు, విండ్ ఎనర్జీ ప్రాజెక్టులు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం వంటి వాటిని ఇంటిగ్రేట్ చేసుకోవాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.



**ఎనర్జీ యూనివర్శిటీని ఏర్పాటు చేయండి**

"ఎనర్జీ రంగంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండండి. ఇతర దేశాల్లో విద్యుత్ రంగంలో జరుగుతున్న పరిణామాల్ని అధ్యయనం చేయండి. టెక్నాలజీని అందిపుచ్చుకునేలా ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. విద్యుత్ రంగంలోని టెక్నాలజీలను.. ఇన్నోవేషన్లను ప్రోత్సహించేలా ఎనర్జీ యూనివర్శిటీని ఏర్పాటు చేయాలి. విద్యుత్ రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించాలి. మంచి ఆలోచనలతో వచ్చే స్టార్టప్ కంపెనీలకు అవసరమైన మేరకు మార్జిన్ మనీ సమకూర్చేలా విద్యుత్ సంస్థలు చర్యలు తీసుకోవాలి. దీని కోసం ప్రత్యేకంగా ఇంక్యుబేషన్ ఫండ్ ఏర్పాటు చేసి స్టార్టప్ కంపెనీలకు ఆర్థికంగా చేయూత అందించాలి. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే విద్యుత్ రంగంలో ఏపీ చాలా ముందుంది. ఇతర రాష్ట్రాలకు సంస్థలకు కన్సల్టెన్సీ సేవలు అందించేలా ఏపీ విద్యుత్ సంస్థలు ఎదగాలి. విద్యుత్ సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలి. విద్యుత్ సంస్థలకు అప్పులు పెను భారంగా మారాయి. ఛార్జీలు పెంచకుండా...విద్యుత్ సంస్థలకు ఉన్న అప్పులను తీర్చేలా ప్రణాళికలు రూపొందించండి. భూగర్భజలాలు పెంచుకుని విద్యుత్ ఆదా చేస్తున్నాం. ఇప్పటికే ట్రూ అప్ భారాన్ని ప్రజలపై వేయకుండా చర్యలు తీసుకున్నాం. విద్యుత్ ఛార్జీల్లో 13 పైసల మేర ట్రూడౌన్ చేశాం. కొనుగోలు భారాన్ని కూడా తగ్గించగలిగితే.. ప్రజలకు మరింత మేలు చేయవచ్చు." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అమరావతిలో మరోమారు అగ్నిప్రమాదం

**వరుస ప్రమాదాలపై చంద్రబాబు అనుమానం**

**దర్యాప్తు చేసి నిగ్గు తేల్చాలని ఆదేశం**



**అమరావతి, మార్చి 24:** రాజధాని అమరావతిలో మరోసారి భారీ అగ్నిప్రమాదం జరిగింది. సోమవారం రాత్రి రాయపూడి సమీపంలో ప్రిన్సిపల్ సెక్రటరీల భవనాల వద్ద నిర్మాణ ప్రాంగణంలో చోటు చేసుకుంది. కాంట్రాక్టు సంస్థ మేఘా కంపెనీకి చెందిన ప్లాస్టిక్ పైపుల వద్ద అకస్మాత్తుగా నిప్పులు చెలరేగాయి. దీంతో భారీగా మంటలు ఎగిసిపడటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ప్రమాద స్థలికి చేరుకుని సహాయక చర్యలను సమీక్షించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. కాగా అమరావతిలో ఇటీవల కూడా భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ నెల 11న ఎల్ అండ్ టీకి చెందిన ప్లాస్టిక్ పైపులు తగలబడటంతో కోట్లాది రూపాయల నష్టం జరిగింది. రాజధాని అమరావతిలోని ప్రాంతం రాయపూడిలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో మంగళవారం సమీక్ష చేశారు. రాయపూడిలో హెచ్‌వోడీ టవర్ల నిర్మాణం వద్ద మెగా సంస్థకు చెందిన ప్లాస్టిక్ పైపులు రాత్రి దగ్ధమైన ఘటనపై ప్రాథమిక సమాచారాన్ని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. రాజధాని ప్రాంతంలో తరుచూ అగ్రిప్రమాదాలు జరగడంపై సీఎం అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రమాదమా, కుట్రకోణం ఉందా అనే విషయంలో సమగ్ర విచారణ జరపాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే మూడు ఘటనల్లో వివిధ కాంట్రాక్టు సంస్థలకు చెందిన నిర్మాణ సామాగ్రి దగ్ధమైందని తెలిపారు. రాజధాని అమరావతిలోని రాయపూడి వద్ద నూతనంగా నిర్మిస్తున్న అఖిల భారత సర్వీస్ అధికారుల టవర్ల సమీపంలో పైపులు కాలిపోయాయి. ఇది ప్రమాదమా...?, కుట్రకోణమా అనే దానిపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఇటీవల వెలగపూడి సమీపంలో సీడ్ యాక్సిస్ రోడ్ వద్ద కొందరు ఉద్దేశపూర్వకంగా పైపులకు నిప్పు పెట్టినట్లు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అలాగే మెగా సంస్థకు చెందిన పైపులకు కొందరు ఉద్దేశపూర్వకంగా నిప్పు పెట్టారా అనే కోణంలోనూ పోలీసులు విచారణ చేపట్టారు.



# పార్లమెంటులో వైసీపీకి 11వ నంబర్ గది

**కంగారుతో మార్చాలని స్పీకర్‌కు వినతి**

**12 నంబరు కేటాయిస్తూ ఆదేశాలు**

**న్యూఢిల్లీ, మార్చి 24:** ఢిల్లీలోని పార్లమెంటు భవనంలో గదుల కేటాయింపు వ్యవహారం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, '11' అనే సంఖ్యకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధం ఈ ఘటనతో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. కొత్త పార్లమెంటు భవనంలో ఆయా పార్టీల బలాబలాలను చూసి స్పీకర్ కార్యాలయం గదులను కేటాయిస్తుంది. అయితే వైసీపీ ఎంపీలకు కేటాయించిన గది నంబర్ వారిని తీవ్ర కలవరానికి గురిచేసింది. స్పీకర్ కార్యాలయం మొదట వైసీపీకి మొదటి అంతస్తులో 11వ నంబర్ గదిని కేటాయించింది. ఈ నంబర్ చూడగానే వైసీపీ ఎంపీలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ కేవలం 11 స్థానాలకే పరిమితమైంది. సోషల్ మీడియాలో నెటిజన్లు వైసీపీని '11' అంటూ ఎద్దేవా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు పార్లమెంటులో కూడా అదే నంబర్ రావడం ఫ్యాన్ పార్టీ నేతలను విస్మయానికి గురిచేసింది. తమకు ఇచ్చిన గది నంబర్ మార్చాలని కోరుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ ఎంపీలు హుటాహుటిన స్పీకర్‌ను కలిశారు. 11వ నంబర్ గదిని ఎందుకు వద్దంటున్నారని స్పీకర్ ప్రశ్నించగా.. ఆ నంబర్ తమకు కలిసి రావడం లేదని, ఏపీలో తమ పార్టీ గెలిచిన సీట్ల సంఖ్య కూడా అదే కావడంతో అందరూ హేళన చేస్తున్నారని ఫ్యాన్ పార్టీ నేతలు వివరించారు. ఆ పార్టీ ఎంపీల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న స్పీకర్, వారికి 12వ నంబర్ గదిని కేటాయించారు. దీంతో వైసీపీ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. రాజకీయాల్లో సంఖ్యాశాస్త్రం సెంటిమెంట్లకు ఎంత ప్రాధాన్యం ఉంటుందో ఈ ఘటన నిరూపిస్తోంది. ఒకప్పుడు 151 సీట్లతో రికార్డు సృష్టించిన పార్టీ, ఇప్పుడు '11' అనే అంకెను చూసి భయపడటం రాజకీయ విచిత్రమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి పార్లమెంటు మొదటి అంతస్తులో 9వ నంబర్ గదిని కేటాయించారు. కూటమి ప్రభుత్వంలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోండటంతో, ప్రధానమైన గదుల్లో ఒకటి వారికి దక్కింది.

# ఏపీలో ఉగ్రలింకుల కలకలం

**విజయవాడలో ముగ్గురు యువకుల అరెస్ట్**

**విజయవాడ, మార్చి 24:** ఏపీలో ఉగ్రలింకులు కలకలం రేపాయి. ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధాలున్నాయనే అనుమానంతో విజయవాడలో ముగ్గురు యువకులను ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వించిపేటకు చెందిన ఇద్దరు 21 ఏళ్ల యువకులతో పాటు, భవానీపురానికి చెందిన 20 ఏళ్ల యువకుడిని అరెస్టు చేసి రహస్యంగా విచారిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉగ్రమూలాలపై కేంద్ర నిఘా సంస్థల హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు నిరంతర నిఘా పెట్టారు. ఇందులో భాగంగా సోషల్‌మీడియా కార్యకలాపాలపైనా దృష్టిసారించారు. ఈ క్రమంలో ముగ్గురు యువకులు ఉగ్రవాద సంస్థలకు అనుకూలంగా పోస్టులు పెడుతున్నట్లు గుర్తించారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన ఇంటెలిజెన్స్ పోలీసులు.. వారి నివాసాల్లో సోదాలు నిర్వహించారు. అనంతరం వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. కాగా, విదేశాల్లో ఉగ్రవాద చర్యలకు ఆకర్షితులై సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టినట్లుగా ముగ్గురు యువకులు ప్రాథమిక విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వీరిని రహస్యప్రదేశంలో విచారిస్తున్నారు. వీరికి ఏ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయి? వీరిని ఉగ్రవాదం వైపు ఎవరు ప్రేరేపిస్తున్నారు? వీరికి సోషల్‌మీడియా లింకులు ఎలా వస్తున్నాయన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. విజయవాడ టెర్రర్‌కు హైదరాబాద్‌తో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఉగ్ర కార్యకలాపాలతో సంబంధాలు ఉన్నాయని అనుమానిస్తున్న ముగ్గురు యువకులకు హైదరాబాద్‌కు చెందిన మహిళతో సంబంధాలు ఉన్నట్లుగా సమాచారం. ఆ మహిళే కీలక సూత్రధారి అని పోలీసులు భావిస్తున్నారు. విజయవాడలో ముగ్గురు అనుమానితుల్ని అరెస్టు చేసిన వెంటనే.. ఆమె పరారవ్వడం ఇప్పుడు పలు అనుమానాలకు తావిస్తోంది.





# మావోయిస్టు పార్టీకి భారీ షాక్

## కీలక నేత పాపారావు లొంగుబాటు!

### పశ్చిమ బస్తర్ డివిజన్ కమాండర్ సహా 17 మంది సభ్యుల లొంగుబాటు

**అమరావతి:** మావోయిస్టు పార్టీకి దండకారణ్యంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దశాబ్దాలుగా పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ, పోలీసులకు సవాల్‌గా మారిన మావోయిస్టు అగ్రనేత, దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు పాపారావు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఆయనతో పాటు సుమారు 12 నుండి 17 మంది కీలక సభ్యులు కూడా జనజీవన స్రవంతిలో కలిసేందుకు సిద్ధమై పోలీసులకు ఆయుధాలను అప్పగించినట్లు సమాచారం. పశ్చిమ బస్తర్ డివిజన్ కమాండర్‌గా పాపారావు మావోయిస్టు పార్టీలో అత్యంత కీలకమైన వ్యక్తి. దశాబ్దాల కాలంగా ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో పార్టీ విస్తరణకు, కార్యకలాపాలకు ఆయన వెన్నెముకగా నిలిచారు. అనేక భారీ ఎన్‌కౌంటర్లు, వ్యూహరచనల్లో ఆయన పాత్ర ఉన్నట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. అటువంటి అగ్రశ్రేణి నేత ఇప్పుడు లొంగుబాటు నిర్ణయం తీసుకోవడం మావోయిస్టు వర్గాల్లో పెను సంచలనంగా మారింది.

**చర్చనీయాంశంగా మారిన నిర్ణయం..**

పార్టీ సిద్ధాంతాల పట్ల అసంతృప్తి లేదా అనారోగ్య కారణాల వల్ల ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారా అనే కోణంలో చర్చలు జరుగుతున్నాయి. ప్రభుత్వం అందిస్తున్న పునరావాస పథకాలకు ఆకర్షితులై, హింసా మార్గాన్ని వీడి శాంతియుత జీవనం గడపాలనే ఉద్దేశంతోనే ఈ లొంగుబాటు జరిగినట్లు తెలుస్తోంది. పాపారావు వంటి సీనియర్ నేత లొంగుబాటుతో బస్తర్ అడవుల్లో మావోయిస్టుల పట్టు మరింత సడలే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ లొంగుబాటుకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు.

# బిల్లుల చెల్లింపును హైకోర్టులో తేల్చుకోండి

### పెద్దిరెడ్డికి సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ, మార్చి 24:** వైసీపీ నేత పెద్దిరెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో తన కంపెనీకి పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని కోరుతూ ఆయన సతీమణి పేరిట దాఖలు చేసిన పిటిషన్‌ను, ఏపీ హైకోర్టులోనే పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది.గత ప్రభుత్వ కాలంలో పి.ఎల్.ఆర్ కంపెనీ ద్వారా చేపట్టిన రోడ్డు పనులకు సంబంధించి బిల్లులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, ఈ బిల్లులను వెంటనే చెల్లించేలా ఆదేశించాలని సుప్రీంకోర్టును పెద్దిరెడ్డి ఆశ్రయించారు. అయితే, ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు నేరుగా జోక్యం చేసుకోవడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం, ఈ అంశంపై ముందుగా ఆంధప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. దీనిపై పెద్దిరెడ్డి తరఫు న్యాయవాదులు ఇప్పటికే ఏపీ హైకోర్టులో 12 కేసులు దాఖలు చేసినట్లు సుప్రీంకోర్టుకు వివరించారు. అయినప్పటికీ, హైకోర్టు పరిధిలోనే ఈ అంశం పరిష్కారం కావాలని ధర్మాసనం స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో, సుప్రీంకోర్టు సూచనల మేరకు పెద్దిరెడ్డి తరఫు న్యాయవాదులు తమ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో ఈ కేసు ప్రస్తుతం హైకోర్టులోనే కొనసాగనుంది.

# సిఎం చంద్రబాబుతో సంజయ్ దత్ భేటీ

### అమరావతిలో ఫిలిం సిటీ వ్యవహారాలపై చర్చ

**అమరావతి,మార్చి 24 :** అమరావతిలో త్వరలోనే ఏపీలో భారీ సినీ స్టూడియోలు లేదా అంతర్జాతీయ స్థాయి ఫిలిం సిటీ నిర్మాణంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం కనిపిస్తోంది. మంగళవారం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సంజయ్ దత్ బృందం నేరుగా వెలగపూడిలోని సచివాలయానికి వెళ్లి ముఖ్యమంత్రిని కలిశారు. గత ఫిబ్రవరిలో ముంబై వేదికగా మంత్రి నారా లోకేశ్‌తో జరిగిన చర్చల కొనసాగింపుగానే ఈ పర్యటన సాగుతున్నట్లు తెలుస్తోంది. సంజయ్ దత్‌తో పాటు బాలీవుడ్‌కు చెందిన ముగ్గురు కీలక ప్రముఖులు ఈ భేటీలో పాల్గొన్నారు. గౌరవ్ దూబే , కునాల్ పటేల్, అనుజ్ కుమార్ వీరిలో ఉన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఒక భారీ ఫిలిం సిటీ లేదా సినిమా హబ్ అవసరం ఎంతైనా ఉంది. గతంలో లోకేశ్‌తో జరిగిన భేటీలో సంజయ్ దత్ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు. ఈ ఫిలిం సిటీని అమరావతి పరిసరాల్లో లేదా విశాఖపట్నంలో ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. సినిమా షూటింగ్‌ల కోసం ఏపీని ఒక గమ్యస్థానంగా మార్చడానికి ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, మౌలిక సదుపాయాలపై సీఎం చంద్రబాబు సంజయ్ దత్ బృందానికి వివరించినట్లు తెలుస్తోంది. ఏపీలో సినిమా ఇండస్ట్రీకి అవసరమైన లొకేషన్లు పుష్కలంగా ఉన్నాయి. సంజయ్ దత్ వంటి అగ్ర నటులు ఇక్కడ స్టూడియోలు లేదా ఫిలిం సిటీలను నిర్మిస్తే స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది. బాలీవుడ్, సౌత్ సినిమాల కలయికతో ఏపీ సినీ హబ్‌గా మారుతుందని ప్రబుత్వ వర్గాలు చెబుతున్నాయి.



# పామ్ ఆయిల్ మిల్లులను ఆధునీకరించండి


- రూ. 70 వేల కోట్ల దిగుమతి భారం తగ్గాలంటే దేశీయ ఉత్పత్తి పెరగాలి
- ఏపీలో 2.49 లక్షల హెక్టార్లలో సాగు.. పాత యంత్రాలతో రైతులకు నష్టం
- కేంద్ర పథకం కింద ఆర్థిక, సాంకేతిక సాయం అందించాలి
- పార్లమెంట్‌లో ఎంపీ పురందేశ్వరి



**రాజమహేంద్రవరం/న్యూఢిల్లీ,మార్చి 24 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్‌లోని పామ్ ఆయిల్ మిల్లుల ఆధునీకరణకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే సాంకేతిక, ఆర్థిక సహాయం అందించాలని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి డిమాండ్ చేశారు. మంగళవారం లోక్‌సభలో 'రూల్ 377' కింద అత్యవసర ప్రజా ప్రాధాన్యత గల అంశంగా ఏపీ పామ్ ఆయిల్ రైతుల సమస్యలను ఆమె కేంద్ర దృష్టికి తీసుకెళ్లారు. భారతదేశం ఏటా తినే నూనెల దిగుమతుల కోసం రూ. 70,000 కోట్లకు పైగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేస్తోందని పురందేశ్వరి పేర్కొన్నారు. ఈ భారాన్ని తగ్గించి, తినే నూనెల విషయంలో దేశం స్వావలంబన సాధించాలంటే దేశీయంగా క్రూడ్ పామ్ ఆయిల్ ఉత్పత్తిని పెంచడం జాతీయ ప్రాధాన్యత కావాలని ఆమె ఉద్ఘాటించారు. దేశంలోనే అత్యధికంగా ఏపీలో 2.49 లక్షల హెక్టార్లలో పామ్ ఆయిల్ సాగు జరుగుతోందని, ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో సుమారు 2 లక్షల మంది రైతులు దీనిపై ఆధారపడి ఉన్నారని వివరించారు. ప్రస్తుతం అనేక సహకార మరియు ప్రభుత్వ పామ్ ఆయిల్ మిల్లుల్లో పాతబడిన 'బ్యాచ్ ప్రాసెసింగ్' యంత్రాలు ఉన్నాయని, దీనివల్ల ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియో తగ్గిపోతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "కేవలం ఒక శాతం ఓఈఆర్ తగ్గినా, ప్రతి టన్ను పండ్ల గుత్తులపై 10 కిలోల నూనె నష్టం వాటిల్లుతుంది. ఇది నేరుగా రైతు ఆదాయంపై దెబ్బతీస్తుంది" అని ఆమె సభకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో కొంత సాయం చేసినా, పూర్తిస్థాయి ఆధునీకరణకు కేంద్రం చొరవ తీసుకోవాలని కోరారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ -- ఆయిల్ పామ్ పథకం కింద లక్ష్యిత నిధులను కేటాయించి, ఏపీలోని మిల్లులను సమగ్రంగా ఆధునీకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఆధునిక సాంకేతికత అందుబాటులోకి వస్తే నూనె ఉత్పత్తి సామర్థ్యం పెరగడమే కాకుండా, రైతుల జీవనోపాధికి రక్షణ లభిస్తుందని ఆమె పేర్కొన్నారు.

# కొనసాగనున్న ఆర్డీటీ సేవలు

- కేంద్రం అనుమతితో యథావిధిగా కార్యక్రమాలు




**అమరావతి, మార్చి 24:** తెలుగు రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న ఆర్డీటీ కార్యకలాపాలు ఇకపై నిరంతరాయంగా కొనసాగనున్నాయి. ఆర్డీటీ సేవలు ఆగిపోకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వంతో ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ ప్రకారం ఆర్డీటీకి అవసరమైన అనుమతులు మంజూరయ్యాయి. దీంతో సంస్థకు ఎదురైన పరిపాలనా అడ్డంకులు తొలగిపోయాయి. ఆర్డీటీ డైరెక్టర్ మంచో ఫెర్రర్ స్థాపించిన ఈ సంస్థ ద్వారా దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాల్లో అందుతున్న సేవలు వెలకట్టలేనివి. అనంతపురం జిల్లాతో పాటు యావత్ రాయలసీమ ప్రాంత అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ కు కేంద్ర ప్రభుత్వం నుంచి ఈఅఖీం పునరుద్ధరణ లభించడం ఒక చారిత్రాత్మక విజయంగా నిలిచింది. అనంతపురం జిల్లా సామాజిక, ఆర్థిక చిత్రపటాన్ని మార్చేసిన ఆర్డీటీ సంస్థకు ఉన్న అతిపెద్ద అడ్డంకి తొలగిపోయింది. విదేశీ నిధుల సేకరణకు అవసరమైన ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం మార్చి 22, 2031 వరకు పొడిగిస్తూ అధికారికంగా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, రాయలసీమతో పాటూ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఆర్డీటీ ఎంత అవసరమో వివరించారు. నిలిచిపోతాయనుకున్న అనేక సంక్షేమ పథకాలు ఇప్పుడు రెట్టింపు ఉత్సాహంతో కొనసాగనున్నాయి. ఈ లైసెన్స్ పునరుద్ధరణ వెనుక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కృషి అనితరసాధ్యమైనది. ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా ఢిల్లీకి వెళ్లి, కేంద్ర హోం శాఖాధికారులు, మంత్రులతో భేటీ అయ్యారు. ఆర్డీటీ దశాబ్దాలుగా చేస్తున్న నిరుపమాన సేవలను వారికి వివరించి, సాంకేతిక ఇబ్బందులను తొలగించేలా ఒప్పించారు.

# గెలుపే లక్ష్యంగా 'స్థానిక' పోరుకు సిద్ధమవ్వండి

- పార్టీ శ్రేణులకు పవన్ కళ్యాణ్ పిలుపు
- నియోజకవర్గాల పునర్విభజనతో పెరగనున్న రాజకీయ అవకాశాలు
- వారంలో ఒకరోజు ప్రజల నుంచి నేరుగా అర్జీల స్వీకరణ తప్పనిసరి
- డీలిమిటేషన్ అంశంపై అధ్యయనానికి ఎమ్మెల్యేలతో ప్రత్యేక కమిటీ



**విజయవాడ, మార్చి 24:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా జనసేన శ్రేణులు కష్టపడాలని ఆ పార్టీ అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. మంగళవారం విజయవాడలో జరిగిన జనసేన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో ఆయన సుమారు మూడు గంటల పాటు సుదీర్ఘంగా ప్రసంగించారు. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) వల్ల ఏపీలో అసెంబ్లీ మరియు పార్లమెంట్ స్థానాలు 50 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని, దీనివల్ల కొత్తగా సుమారు 100మంది ప్రతినిధులను చట్టసభలకు పంపే అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ఎక్కడా దుర్వినియోగం కాకుండా ప్రజాప్రయోజనం కోసమే జరిగేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని, దీనిపై అధ్యయనం చేసి నివేదిక ఇచ్చేందుకు ఎమ్మెల్యేలతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ప్రజాప్రతినిధులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఇందుకోసం వారంలో కనీసం ఒకరోజు నియోజకవర్గంలోని ఏదో ఒక ప్రాంతంలో ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించే కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. పిఠాపురం నియోజకవర్గంలో అమలు చేస్తున్న కమిటీల నమూనాను మిగిలిన చోట్లా అనుసరించాలని సూచించారు. రాష్ట్రంలోని యువత ఆలోచనలకు అనుగుణంగా వారిని చేరుకోవడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని, రాజకీయ కార్యకలాపాల్లో కుటుంబ సభ్యుల ప్రమేయం ప్రజలు హర్షించేలా ఉండాలని హితవు పలికారు. పార్టీ బలంగా ఉంటేనే ప్రజాప్రతినిధులు బలంగా ఉంటారని, సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా విడుదలైన నిధుల సద్వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని, జల్ జీవన్ మిషన్ 2.0 ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. శాసనసభలో జనసేన రెండో అతిపెద్ద పార్టీగా ఉండటం గర్వకారణమని పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి చోటా గెలిచి నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి నెలా ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తానని, వచ్చే నెల తొలి వారంలో పార్టీ ముఖ్య నేతలతో భేటీ అయ్యి క్షేత్రస్థాయిలో శ్రేణులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చిస్తానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల అభివృద్ధి పనులు మరియు సమస్యలను అధినేత దృష్టికి తీసుకువచ్చారు.

# అమరావతిలో వరుస అగ్నిప్రమాదాలు

### కుట్రకోణంపై దర్యాప్తు: హోంమంత్రి



**అమరావతి, మార్చి 24:** రాజధాని అమరావతిపై ఎవరు కుట్రలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. అమరావతిలో వరుసగా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోవడం.. అది కూడా ఒకే తరహాలో జరుగుతుండటంపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. మంగళవారం రాజధాని అమరావతిలో మంత్రి అనిత విలేకర్లతో మాట్లాడుతూ.. అమరావతిలోని రాయపూడి సమీపంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శుల బంగ్లాల వద్ద గత అర్ధరాత్రి జరిగిన భారీ అగ్నిప్రమాదాన్ని.. ఐదు అగ్నిమాపక శకటాలతో చాలా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చినట్లు వివరించారు. అమరావతిలో ఇటీవల జిల్లా కలెక్టర్ల సదస్సు నిర్వహించారన్నారు. ఆ రోజు సైతం జరిగిన అగ్నిప్రమాదం కూడా ఉద్దేశపూర్వకంగా జరిగిందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. అమరావతి ప్రాంతంలో గత కొద్ది రోజులుగా వర్షం కురిసినందున ఈ తరహా ఘటనలు జరగటానికి అవకాశాలు చాలా స్వల్పమని మంత్రి అనిత అభిప్రాయపడ్డారు. ÷రిళిమవారం అనకాపల్లి జిల్లాలో ఆర్సెల్లార్ మిట్టల్ ఉక్కు పరిశ్రమకు భూమి పూజ ఘనంగా జరిగిందని.. దీన్ని చూసి ఓర్వలేక రాజధానిలో పైపులకు నిప్పు పెట్టారా? అనే అనుమానాలు రేకెత్తుతున్నాయని మంత్రి అనిత సందేహం వ్యక్తం చేశారు. గతంలో రాజధాని అమరావతి నిర్మాణాన్ని ఓర్వలేక అరటితోటకు నిప్పు పెట్టిన ఉదాహరణలు ఉన్నాయని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈ ప్రమాదంపై పోలీసు శాఖ అన్ని కోణాల్లో విచారణ చేస్తోందని మంత్రి అనిత వివరించారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



## సంపాదకీయం

# సీట్లు పెరిగితే రాజకీయ పార్టీలకు పండగే!

రాజకీయ పార్టీలు కోరుకున్నట్లుగానేడిలీమిటేషన్‌కు రంగం సిద్ధం అవుతోంది. దీంతో పార్లమెంట్ సీట్లు, అసెంబ్లీ సీట్లు పెరగడం ద్వారా రాజకీయ పార్టీలకు బహుళ ప్రయోజనం కలుగనుంది. ఆయా పార్టీలకు మరికొందరు ఎంపిలు, ఎమ్మెల్యేలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే పునర్విభజన జరితే బాగా ఆనందించేది రాజకీయ పార్టీలు తప్ప ప్రజలు కాదు. ఈ విభజన ద్వారా సీట్లు పెకిగితే ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రాజకీయ నాయకుల్లో రిజర్వేషన్లు పెట్టాలి. గతంలో ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన వారు మరోమారు ఆ పదవులకు అనర్హులుగా ప్రకటించాలి. ఈ బిల్లులో అలాటి ప్రతిపాదన ఏదైనా పెడితే మంచిది. కేవలం రెండు టర్మ్‌లే పదవి అన్న రూల్ రావాలి. కానీ ఈ చట్టం తెస్తున్నవారు, తేవాలని కోరుకుంటున్న వారంతా పదవులకు అతుక్కుపోయిన వారే. అందువల్ల ఇప్పట్లో ఇది సాధ్యం కాదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు పెరిగితే దేశం మీద మరింత ఆర్థిక భారం పడనుంది. వారి జీతభత్యాలు, పెన్షన్లు తడిసి మోపెడు అవుతాయి. ఇదంతా ప్రజలు కట్టే పన్నులనుంచే చెల్లిస్తారు. కనీసం ప్రజాప్రతినిధులకు జీతభత్యాలు, పెన్షన్లు లేకుండా చేసినా మంచిదే. రెండేసి పెనషన్లు ముందుగా ఎత్తేయాలి. అదికూడా చేస్తారని అనుకోవడానికి లేదు. దేశం ఏమయినా ఫర్వాలేదు..వీరికి జీతాలు, పెన్షన్లు రావాల్సిందే. అయితే మహిళా రిజర్వేషన్ల వల్ల వారి సీట్లు పెరగడం, వారి ప్ఆరతినిధ్యం పెరగడం ఒక్కటే ఆనందించదగ్గ విషయం. ఇకపోతే దేశంలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనను 2011 జనాభా లెక్కల ఆధారంగా జరిపించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే.. లోక్‌సభలో, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం కోటా కల్పించే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని కూడా 2011 జనాభా లెక్కల ఆధారంగా అమలు చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే ఈ మేరకు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఈ బిల్లుల ఆమోదం కోసం శని, ఆదివారాలు కూడా పార్లమెంట్ సమావేశాలు జరిపించాలని, అవసరమైతే సమావేశాలను ఏప్రిల్ 2 నుంచి మరో వారం వరకు పొడిగించాలని ప్రభుత్వం భావిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపును వ్యతిరేకించడంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీని ప్రకారం ప్రతి రాష్ట్రంలోనూ ఇప్పుడున్న నియోజకవర్గాల్లో 50 శాతం అదనంగా నియోజకవర్గాలు చేరే అవకాశాలున్నాయి. ఫలితంగా లోక్‌సభ సభ్యుల సంఖ్య 816కు చేరే అవకాశం ఉంది. 816 సీట్లయితే.. అందులో 273 సీట్లు మహిళలకు రిజర్వు అవుతాయి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. తెలంగాణలో లోక్‌సభ సీట్లు 25 లేదా 26కు, అసెంబ్లీ సీట్లు 178 లేదా 179కి పెరిగే అవకాశాలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 25 నుంచి 37-38కి, అసెంబ్లీ సీట్లు 262-263కు పెరగొచ్చు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దీనిపై తెలుగుదేశం, బిజూ జనతాదళ్, వైసీపీ, శివసేన (యూబీటీ), మజ్లిస్ తదితర పార్టీలతో చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో డిలిమిటేషన్ కూడా ఉంది. తెలుగు రాష్ట్రాల రాజకీయ నేతలు ఎంతో కాలంగా డీలిమిటేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజన, సీట్ల పెంపు అన్నీ కూడా 2029 సాధారణ ఎన్నికల నుండి అమలులోకి రానున్నాయి. ఈ పరిణామంతో ఇరు రాష్ట్రాల్లోని ప్రధాన రాజకీయ పార్టీల్లో నూతనోత్సాహం నెలకొంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే లెక్కలు వేసుకుంటున్నారు. నాయకులు కూడా ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటారు. బిజెపి కూడా యా రాష్ట్రాల్లో సీట్లు పెరగాలని, తమ ప్రాతినిధ్యం కూడా పెరగాలని కోరుకుంటోంది. ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రులు అమిత్ షా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా లోక్‌సభ మరియు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను 50 శాతం మేర పెంచాలని కేంద్రం భావిస్తోంది. దీనికి సంబంధించిన బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టేలా పావులు కదుపుతోంది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా లోక్‌సభ స్థానాలు 543 నుండి 816కి పెరుగుతాయి. అన్ని రాష్టాల్లోని మొత్తం అసెంబ్లీ స్థానాలు 4,123 నుండి 6,185కి చేరుతాయి. ఇకప ఎపిలో ప్రస్తుతం ఉన్న 175 నుండి 263కి పెరుగుతాయి.ప్రస్తుతం ఉన్న 25 ఎంపి స్థానాలు 38కి పెరుగుతాయి. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 నుండి 179కి పెరుగుతాయి. లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 17 నుండి 26కి పెరుగుతాయి. నియోజకవర్గాల పునర్విభజనకు 2011 లేదా 2027 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకునే అవకాశం ఉంది. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశవ్యాప్తంగా జనగణన ప్రక్రియ పూర్తి కానుంది. ఆ నివేదిక రాగానే పునర్విభజన పనులను వేగవంతం చేయాలని అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల పెంపులో అన్యాయం జరుగుతుందనే ఆందోళన ఉంది. అయితే, అన్ని రాష్టాల్లోనూ సమానంగా 50 శాతం సీట్లు పెంచడం ద్వారా ఈ వ్యత్యాసాన్ని తగ్గించవచ్చని కేంద్రం అంచనా వేస్తోంది. ఈ ప్రతిపాదనపై ప్రతిపక్ష కాంగ్రెస్ మరియు ఇతర మిత్రపక్షాల స్పందన ఎలా ఉంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అయితే పెంపుదల అందరూ కోరుకుంటున్నదే కనుక ఇందులో ఏకాభిప్రాయం తప్పకుండా వస్తుంది. మిగా విషయాల్లో కానరాదు.



డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక

# పశ్చిమాసియా సెగ.. భారత్‌కు సవాలే..

- కానీ సిద్ధంగా ఉన్నాం!
- రాజ్యసభలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు
- ఇరాన్‌తో యుద్ధం ఆపాలని పిలుపు
- కోవిడ్ తరహాలోనే ఈ సంక్షోభాన్ని అధిగమిస్తాం: ప్రధాని భరోసా
- పుష్కలంగా చమురు నిల్వలు.. భారతీయుల భద్రతే మా ప్రాధాన్యం



**న్యూఢిల్లీ, మార్చి 24:** ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా మధ్య సాగుతున్న భీకర దాడులతో పశ్చిమాసియా అట్టుడుకుతున్న వేళ, భారత ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం రాజ్యసభ వేదికగా కీలక ప్రసంగం చేశారు. పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత ఉద్రిక్తతలు భారత్‌కు ఆందోళనకరమేనని ఆయన స్పష్టం చేశారు. అయితే, గతంలో కోవిడ్ మహమ్మారిని ఎదుర్కొన్న దృఢత్వంతోనే ఈ అంతర్జాతీయ సంక్షోభాన్ని కూడా భారత్ సమర్థవంతంగా అధిగమిస్తుందని ఆయన దేశ ప్రజలకు భరోసా ఇచ్చారు. మానవత్వంలో ఏ ప్రాణనష్టాన్ని సమర్థించలేమని ప్రధాని పేర్కొన్నారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి సుమారు 3.75 లక్షల మంది భారతీయులు సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చారని, ఇందులో ఒక్క ఇరాన్ నుంచే 1000 మంది వైద్య విద్యార్థులు ఉన్నారని తెలిపారు. భారతీయుల భద్రతకు సంబంధిత దేశాలు హామీ ఇచ్చినప్పటికీ, కొందరు ప్రాణాలు కోల్పోవడం విచారకరమన్నారు. హోర్ముజ్ జలసంధిలో చిక్కుకుపోయిన నౌకల్లో పెద్ద సంఖ్యలో భారతీయ సిబ్బంది ఉండటం ఆందోళన కలిగించే అంశమని, వారి రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. యుద్ధం కారణంగా ముడి చమురు సరఫరాకు ఆటంకం కలగకుండా భారత్ ముందుచూపుతో వ్యవహరించిందని మోదీ చెప్పారు. "గత దశాబ్ద కాలంలో ఇటువంటి సంక్షోభాలను దృష్టిలో ఉంచుకునే పెట్రోల్, డీజిల్ మరియు ముడి చమురు నిల్వలను విస్తరించుకున్నాం. ప్రస్తుతం మన వద్ద పుష్కలమైన నిల్వలు ఉన్నాయి" అని ఆయన వివరించారు. దీనివల్ల దేశీయంగా ఇంధన కొరత ఏర్పడే అవకాశం లేదని ఆయన సంకేతాలిచ్చారు. యుద్ధం మొదలైనప్పటి నుండి తాను వ్యక్తిగతంగా పశ్చిమాసియా దేశాధినేతలతో రెండు విడతలుగా ఫోన్ ద్వారా మాట్లాడినట్లు ప్రధాని వెల్లడించారు. ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా సహా గల్ఫ్ దేశాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. ప్రపంచశాంతి కోసం రాజ్యసభ నుండి ఒకే గొంతుకతో ఐక్య స్వరం వినిపించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. చర్చల ద్వారానే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని భారత్ మొదటి నుండి విశ్వసిస్తోందని ప్రధాని పునరుద్ఘాటించారు.

# మోడీ, అమిత్‌షా, జైశంకర్‌ను లేపేస్తాం

- ఢిల్లీ మెట్రో, అసెంబ్లీకి బాంబు బెదిరింపులు
- ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌కు బెదిరింపు మెయిల్



**న్యూఢిల్లీ, మార్చి 24:** దేశంలోని ప్రముఖులను హతమారుస్తామంటూ ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకు ఒక బెదిరింపు ఈ మెయిల్ వచ్చింది. దీంతో ఈ అంశంపై భద్రతా సిబ్బంది, అధికారులు దృష్టిసారించి తగిన చర్యలు చేపట్టారు. మంగళవారం తనకు బెదిరింపు మెయిల్ వచ్చిందని స్పీకర్ విజేందర్ గుప్తా అధికారులకు తెలిపారు. దేశంలోని ప్రముఖులను హతమారుస్తామని పేర్కొంటూ ఆ మెయిల్ వచ్చింది. అందులో ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జై శంకర్, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఢిల్లీ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సందు వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. అలాగే ఢిల్లీ అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్‌లకు కూడా బాంబు బెదిరింపు వచ్చింది. దీనిపై సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది, అధికారులు వెంటనే అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్లలో బాంబ్ స్క్వాడ్‌తో, డిస్పోజబుల్ టీమ్స్‌తో తనిఖీలు చేపట్టారు. అసెంబ్లీ ప్రాంగణం, మెట్రో స్టేషన్ పరిసరాల్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ప్రాంతం మొత్తం హై అలర్ట్ కొనసాగిస్తున్నారు. అయితే, ఇలాంటి బెదిరింపులు రావడం సహజమే అని, అలాగని వాటిని తేలిగ్గా తీసుకోలేమని, అందుకే భద్రతను కట్టుదిట్టం చేశామని ఢిల్లీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ బిష్ట్ అన్నారు. ఈ బెదిరింపులపై తామేమీ భయపడటం లేదని, అసెంబ్లీ సమావేశాలు యథావిధిగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. పరిస్థితి అదుపులోనే ఉందని, భద్రత విషయంలో ఎలాంటి ఆందోళనా అవసరం లేదని బీజేపీ ఎమ్మెల్యేలు అన్నారు. ఇక ఢిల్లీ అసెంబ్లీలో బ్జడెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా సీఎం రేఖా గుప్తా కూడా అసెంబ్లీకి చేరుకున్నారు. బెదిరింపు ఈ మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు అధికారులు ఆరాతీస్తున్నారు.

# ప్రధానమంత్రి మోదీకి ట్రంప్ ఫోన్

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం ఫోన్ చేశారు. పశ్చిమాసియా పరిస్థితులు, హోర్ముజ్ జలసంధి తెరిపించాల్సిన అవసరంపై ఇరువురు నేతలు చర్చించారు. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఈ విషయాన్ని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వెల్లడించారు. 'అధ్యక్షుడు ట్రంప్ ఇప్పుడే ప్రధాని మోదీతో మాట్లాడారు. హోర్ముజ్ జలసంధిని తెరిపించాల్సిన అవసరంతో పాటు పశ్చిమాసియాలో పరిస్థితిపై ఉభయులూ చర్చించారు' అని సెర్గియో గోర్ ఆ ప్రకటనలో తెలిపారు. ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై ఐదు రోజులపాటు దాడులు నిలిపివేస్తున్నట్టు ట్రంప్ సోమవారంనాడు సంచలన ప్రకటన చేశారు. రెండ్రోజులుగా ఇరాన్‌తో జరుపుతున్న చర్యలు ఫలప్రదంగా సాగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అయితే అమెరికాతో చర్చలను ఇరాన్ కొట్టివేసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోనులో సంభాషించినట్టు ప్రధానమంత్రి మోదీ ట్వీట్ చేశారు. పశ్చిమాసియాలో పరిస్థితులపై తమ మధ్య ఉపయోగకరమైన చర్చ జరిగిందన్నారు. వీలైనంత త్వరలో ఉద్రికతలు తొలగేందుకు, శాంతి పునరుద్ధరణకు భారత్ మద్దతు ఉంటుందని తాను స్పష్టం చేసినట్టు పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధి తెరవడం, రక్షణ కల్పించడం, అందరికీ అందుబాటులోకి తేవడం యావత్ ప్రపంచానికి అవసరమని పేర్కొన్నారు.


# కోవిడ్ మరచిపోయారా!

### లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియా ఉద్రిక్తతలను గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటులో మాట్లాడుతూ పరిస్థితి కోవిడ్ తరహాలా ఉందంటూ పేర్కొనడంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో జరిగిన విషాదాల గురించి ఆయన మరిచిపాయారా? అని ప్రశ్నించారు. పార్లమెంటు వెలుపల మీడియాతో రాహుల్ మంగళవారం మాట్లాడారు. 'పార్లమెంటులో ఆయన (మోదీ) నిన్న సందర్భోచితం కాని మాటలు మాట్లాడారు. కరోనా మహమ్మారితో ప్రస్తుత సందర్భాన్ని పోల్చారు. ఎల్పీజీ, పెట్రోల్ ధరల్లో ఇప్పుడే పెరుగుదల మొదలైంది. ఇంతలోనే పరిస్థితిని కరోనా మహమ్మారి రోజులతో ఆయన పోలుస్తున్నారు. కరోనా విరుచుకుపడిన సమయంలో జరిగిన విషాదాల గురించి ఆయన మరిచిపోయినట్టున్నారు' అని రాహుల్ అన్నారు. దేశ విదేశాంగ విధానంపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, దేశ విదేశాంగ విధానం మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిందని, అంతర్జాతీయంగా ఇదొక హాస్యాస్పద అంశంగా మారిందని అన్నారు. 'మోదీ రాజీపడితే మన విదేశాంగ విధానం కూడా రాజీపడినట్టే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోదీ రాజీకొచ్చినట్టే కనిపిస్తోంది' అని వ్యాఖ్యానించారు. మధ్య ఆసియాలో పరిణామాలపై ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న అఖిలపక్ష సమావేశంపై అడిగినప్పుడు, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసినా సరిదిద్దుకోలేని నిర్మాణాత్మక తప్పిదం జరిగిందని అన్నారు. అమెరికా ఏది చెబితే ఆది మోదీ చేస్తారని, రైతులు, దేశ ప్రయోజనాల కోసం పనిచేయరని విమర్శించారు. కేరళలో తనకు ప్రోగ్రాం ఉన్నందున అఖిల పక్ష సమావేశానికి హాజరుకాకపోవచ్చని చెప్పారు.




# మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు



- క్రిష్టియానిటిలో కుల వ్యవస్థ లేదు
- క్రిష్టియన్ మతం స్వీకరిస్తే ఎస్సీ, ఎస్టీ హక్కులు ఉండవు
- హిందువుల,సిక్కు, బౌద్ధ మత్‌స్థులకే కుల హక్కులు
- ఎపి హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, మార్చి 24:** మతమార్పిడికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మతం మారిన ఎస్సీలకు ఆ హోదా ఉండదని స్పష్టం చేసింది. క్రిష్టియన్‌లోకి మారిన వారికి ఎస్సీ కింద లభించే వెసలుబాటు ఉండదని తేల్చింది. మతం మారితన తరవాత అట్రాసిటీ చట్టం కింద కేసులపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. క్రైస్తవంలోకి మారిన వారు ఎస్సీ హక్కులు పొందలేరని స్పష్టం చేసింది. హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఆ హక్కులు పొందుతారని పేర్కొంది. ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చింతాడ ఆనంద్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టి.. మంగలశారం తుది ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్ చింతాడ ఆనంద్ ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్వహించడంపై అక్కల రామిరెడ్డితో పాటు స్థానికులు అభ్యంతరం తెలిపారు. వారిపై అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఆనంద్ కేసు పెట్టారు. ఆ కేసును కొట్టివేయాలంటూ రామిరెడ్డి, స్థానికులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. చింతాడ ఆనంద్ పాస్టర్‌గా పనిచేస్తుండటంతో క్రైస్తవుడవుతారని.. రాజ్యాంగం ప్రకారం షెడ్యూలు కులాలకు సంబంధం ఉండదని రామిరెడ్డి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. పుట్టుకతో హిందువు అయినా.. క్రైస్తవం స్వీకరించడంతో ఆనంద్ షెడ్యూల్ కులానికి చెందరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు ఆయనకు వర్తించవని, ఫిర్యాదు చట్ట వ్యతిరేకమని.. తమపై పెట్టిన కేసుకు విచారణార్హత లేదని వాదించారు. రామిరెడ్డి తరఫు న్యాయవాదుల వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. క్రైస్తవ మతంలో కులవ్యవస్థ లేదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన వారికే ఎస్సీ హక్కులు పొందే అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ అంజరియా ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించింది. హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా కాకుండా మతం మారితే ఎస్సీ హోదా రద్దవుతుందని తేల్చి చెప్పింది. క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్‌గా పని చేస్తున్న వ్యక్తి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని స్పష్టం చేసింది. పాస్టర్ ఆనంద్ దశాబ్దానికి పైగా క్రైస్తవంలో ఉన్నారని.. తిరిగి మారలేదని నిరూపణ అయిందని ధర్మాసనం పేర్కొంది.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
అమరావతి
ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు
పల్నాడు | బాపట్ల | ప్రకాశం
గురువారం 19 మార్చి 2026 




## జల్ జీవన్ లక్ష్యాల సాధనకు కేంద్రం అదనపు సాయం

# అందించాలి

## - పవన్ కళ్యాణ్

- రాష్ట్ర ఆర్థిక స్థితి దృష్ట్యా మరిన్ని నిధులు కేటాయించాలని విన్నపం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య 'జల్ జీవన్ మిషన్ 2.0' అవగాహన ఒప్పందం
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్

**అమరావతి మార్చి 24, (మనసులో మాట) :** రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించాలన్న 'జల్ జీవన్ మిషన్' లక్ష్యాలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య 'జల్ జీవన్ మిషన్ 2.0' కు సంబంధించి చారిత్రాత్మక అవగాహన ఒప్పందం కుదిరింది.

**గత ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజం**

ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. అప్పట్లో రూపొందించిన అశాస్త్రీయమైన డీపీఆర్ వల్ల రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని వివరించారు. కేంద్రం నిధులు మంజూరు చేసినప్పటికీ, పాత డీపీఆర్ లోని లోపాల వల్ల రాష్ట్రంలో ఇంకా 13 లక్షల ఇళ్లకు తాగునీటి కనెక్షన్లు అందే అవకాశం లేదని, ప్రస్తుత నిధులు ఆ గృహాలకు సరిపోవని ఆయన పేర్కొన్నారు.

**2028 డిసెంబర్ నాటికి ఇంటింటికీ కుళాయి**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, మిగిలిపోయిన 13 లక్షల ఇళ్లకు కూడా నీటి సరఫరా కల్పించేలా కేంద్రం అదనపు నిధులు కేటాయించాలని కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ గారిని కోరారు. జల్ జీవన్ మిషన్ 2.0 మార్గదర్శకాల ప్రకారం, 2028 డిసెంబర్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించే ప్రక్రియను పూర్తి చేయాలని కేంద్రం సూచించింది.

"రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్న లక్ష్యానికి నిరంతర మద్దతు అందిస్తున్న ప్రధాని మోదీ గారికి, కేంద్ర మంత్రి సి.ఆర్. పాటిల్ గారికి ధన్యవాదాలు. మా విన్నపాన్ని మన్నించి అదనపు నిధులు కేటాయిస్తే, నిర్దేశిత గడువులోగా లక్ష్యాన్ని చేరుకుంటాం." – పవన్ కళ్యాణ్, ఉపముఖ్యమంత్రి



## రహదారి భద్రతపై జిల్లా స్థాయి సమీక్ష..

### - ప్రమాదాల నివారణకు కలెక్టర్, ఎస్పీల పిలుపు

**పల్నాడు, మార్చి 24, (మనసులో మాట):** పల్నాడు జిల్లాను రహదారి ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ కృతిక శుక్లా పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా రహదారి భద్రత కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. బ్లాక్ స్పాట్స్ గుర్తింపు జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గుర్తించి, అక్కడ తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ.. మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేస్తామని తెలిపారు.




## అవినీతి విభాగాలు

# 'ఏసిబి' తో క్లీన్

- అవినీతి విభాగాలపై ప్రతేక దృష్టి
- వ్యవస్థల మూలాల్లోకి వెళ్ళి పెకలింపు
- రెవిన్యూ,రిజిస్ట్రేషన్ విద్యా వ్యవస్థలపై ప్రత్యేక నిఘా
- చీకటి ప్రపంచంలో వ్యవహారాల నిర్మూలన
- ఏసిబి ప్రత్యేక కాల్‌సెంటర్ల ఏర్పాటుకు చర్చలు
- హోం శాఖ పై ప్రత్యేక రివ్యూ నిర్వహించే యోచనలో సిఎం..!

**అమరావతి, పొలిటికల్ బ్యూరో (మనసులో మాట)..** అవినీతి నిర్మూలనే లక్ష్యంగా ఏసిబి ప్రత్యేక సమాచారంతో రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం అందుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయిడు ఈమేరకు హోం శాఖతో ప్రత్యేక రివ్యూ నిర్వహించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కూటమి పాలనతో అన్నీ ప్రభుత్వ శాఖలలో అవినీతికి ఆస్కారం లేకుండా చేయాలన్న భావనతో చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అనేక శాఖలపై దృష్టి సారించిన ఏసిబిఅనేక విషయాలను రాబట్టింది. దీనికి అనుగుణంగా చర్యలు తీసుకోవాని భావిస్తోంది. దీనికి చంద్రబాబు నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే అవినీతి అధికారులపై దాడులు చేసే అవకాశం ఉంది. పాలనా పరంగా ఎక్కడా రాజీ పడకుండా చేస్తున్న నేపథ్యంలో అవినీతి కారణంగాకూటమి ప్రభుత్వంకు చెడ్డపేరు వస్తుందని భావిస్తోంది. దీంతో ఏసిబిని రంగంలోకి దించితే అవినీతి నిర్మూలన చేయవచ్చున్న భావనకు । ప్రభుత్వం వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రెవిన్యూ, రిజిస్ట్రేన్, విద్యా వ్యవస్థలపై లో చోటు చేసుకుంటున్న పరిణామాలపై కూడా దృష్టి సారించాలని నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని శాఖలలో జరుగుతోన్న అవినీతి చర్యలను గుర్తించిన ప్రభుత్వం ఆయా శాఖలలో కూకటి వేళ్ళతో పెకిలించేందుకు రంగం సాద్దం చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా ఎక్సైజ్, పోలీస్ శాఖలను కూడా అప్రమత్తం చేస్తున్నట్లు తెలస్తోంది. రాష్ట్రంలో అక్రమద్యం,డ్రగ్స్ పై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే రాష్ట్రంలో అనేక ప్రదేశాలను స్పై చేసినట్లు తెలుస్తోంది. అదే విధంగా ఆయా శాఖపై వస్తున్న ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిఇలావుండగా, ముఖ్యంగా రాష్ట్రంలో రేషన్ బియ్యం బ్లాక్ వ్యవహారం హద్దులు దాటుతోంది. కొన్ని ప్రాంతాలలలో చోటాబోటా నేతలకు ముడుపులు ఇస్తూ యధేచ్ఛగా బియ్యం వ్యాపారం చేసుకుంటున్నారు. రాప్రకటంలో డ్రగ్స్‌పై ప్రత్యేక చర్యలు తీసుకోవా లని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. రెస్టారెంట్లు, కళాశాలలు జన సమర్థం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో గంజాయి విక్రయిస్తున్నాట్లు తెలుసుకున్నారు. ఇప్పటికే ఆయా ప్రాంతాలలో నిఘా ఏర్పాటుచేశారు.

**ప్రత్యేక కాల్ సెంటర్‌కు ఫిర్యాదులు:** అవినీతి అధికారులు ఎవరినైనా ఇబ్బందుగురి చేస్తే అలాంటి వారి వివరాలు తెలిపేందుకు ప్రత్యేక కాల్ సెంటర్ విభాగాలు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే కొన్ని విభాగాలాకు సంబంధించిన వివరాలను ఏసిపి అందినట్లు తెలుస్తోంది. నియోజకవర్గ, మండల స్థాయిలో సైతం ఈ విభాగాలను ఏర్పాటు చేస్తే అవినీతి అధికారులు తగ్గే అవాకాశం ఉంటుందన్న భావన కొందరిలో కలుగుతోంది.

**ప్రత్యేక యాప్‌కు రూపకల్పన:**

ఏసిబి తన స్వరూపాన్ని పూర్తిగా మార్చుకుంటుంది. ఇప్పటి వరకు ఫిర్యాదులను ఫోన్ ద్వార తీసుకున్న ఏసిబి ఇక నుంచి యాప్ ద్వార ఫిర్యాదులను తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రక్రియ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అదే విధంగా నేర నిర్ధారణ కోసంఫోర్సెనిక్ విభాగాలను బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు తెలుస్తోంది. కాగా, ఏసిబి అధికారులు చిన్న చేపలపైన దృష్టి పెట్టడంతోపాటుగా పెద్ద తిమింగలాలను కూడా పట్టుకోవాలని పలువురు అభిలషిస్తున్నారు.

## స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి

# కొత్త యుగం



**పల్నాడు,మార్చి 24, (మనసులో మాట):** అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ & నిప్పాన్ స్టీల్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న భారీ స్టీల్ ప్లాంట్కు శంకుస్థాపన జరగడం రాష్ట్రానికి గర్వకారణమని మాజీమంత్రి, సత్తెనపల్లి శాసనసభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. దేశ ఉక్కు తయారీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే ఒక ప్రపంచస్థాయి సమీకృత ఉక్కు కర్మాగారానికి సోమవారం నాడు కేంద్రమంత్రి కుమారస్వామి, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్రాజెక్టులలో ఒకటైన ఈ ప్రాజెక్ట్ సుమారు రూ.1,35,964 కోట్లకు పైగా పెట్టుబడితో అతిపెద్ద ఉక్కు కర్మాగారాన్ని నిర్మించబోతుందని, లక్షకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయి. స్థానిక యువతకు భారీ స్థాయిలో ఉపాధి లభిస్తుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్, టెక్నికల్ ట్రైనింగ్, అనుబంధ పరిశ్రమల ద్వారా యువతకు దీర్ఘకాలిక అవకాశాలు ఏర్పడతాయని,కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పారదర్శక పాలసీలు, వేగవంతమైన అనుమతులు పెట్టుబడులను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించాయి. ప్రపంచ స్థాయి కంపెనీలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయంటే అది ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనం. మంత్రి శ్రీ నారా లోకేష్ కృషి ఈ ప్రాజెక్ట్ వెనుక ప్రధాన శక్తి. పెట్టుబడిదారులతో నిరంతర చర్చలు, ప్రత్యక్ష సమన్వయం, తక్కువ సమయంలో క్లియరెన్సు పూర్తి చేయించడం ద్వారా ఈ ప్రాజెక్టు సాధించారని. కేవలం ఒక జూమ్ కాల్ మీట్తోనే దేశంలోనే అతిపెద్ద ఉక్కు కర్మాగారాన్ని ఉత్తరాంధ్రకు తీసుకొచ్చి పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ ను స్వర్గధామిగా నిలిపారు. యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా మంత్రి లోకేష్ ముందుకు తీసుకెళ్లిన ప్రాజెక్ట్ ఇది. యువతకు ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాదు.. పారిశ్రామిక ఆవిష్కరణల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెడుతుందని. ఈ ప్రాజెక్టు రాకతో ఉత్తరాంధ్ర ఇండస్ట్రియల్ హబ్గా అభివృద్ధి చెందుతోంది. పోర్ట్ కనెక్టివిటీ, రహదారి, రైల్వే సదుపాయాలు మెరుగుపడి లాజిస్టిక్స్ రంగం బలోపేతం అవుతుందని,ఎం ఎస్ ఎం ఇ చిన్న పరిశ్రమలు ఈ ప్రాజెక్ట్ వల్ల అభివృద్ధి చెందుతాయి. స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని. ఆర్థిక రాజధానిగా విశాఖను, రాష్ట్ర జిడిపి వృద్ధి, పారిశ్రామిక విస్తరణ, పెట్టుబడుల ప్రవాహం పెరగడానికి ఈ ప్రాజెక్ట్ కీలకం గా మారుతుందన్నారు. ఇది కేవలం ఒక స్టీల్ ప్లాంట్ కాదు.. ఇది ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తును మార్చే ఉపాధి యంత్రం..ఈ పరిశ్రమ రాకపై దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు సైతం హర్షం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు. రెండు దశల్లో ప్లాంట్ నిర్మాణం 5,465 ఎకరాల్లో నిర్మించనున్న ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగాలొస్తాయి. ఈ ప్రాజెక్టు రెండు దశల్లో పూర్తి కానుందని. మొదటి దశలో ఏడాదికి 7.3 మిలియన్ టన్నులు ఎంటీపీఏ, రెండో దశలో 10.5 ఎంటీపీఏఉత్పత్తి జరుగుతుంది. 2030 జూన్ నాటికి మొదటి బ్లాస్ట్ ఫర్నేస్, డిసెంబరు నాటికి రెండో బ్లాస్ట్ ఫర్నేస్ అందుబాటులోకి రానున్నాయి. ఈ స్టీల్ ప్లాంట్తో పాటు 50 ఎంటీపీఏ సామర్థ్యంతో క్యాప్టివ్ పోర్టును నిర్మించనున్నారు. రూ.11,192 కోట్లతో 316 ఎకరాల్లో దీనిని ఏర్పాటు చేస్తారు. దీనిద్వారా 6 వేల మందికి ఉద్యోగాలొస్తాయి. ఇక్కడి నుంచి జాతీయ రహదారికి అనుసంధానిస్తూ నాలుగు వరసల రహదారి నిర్మాణం కూడా జరగనుందని ఆయన ప్రకటనలో తెలిపారు.

## ఇదేనా మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ

### అలంకారప్రాయంగా తాళం వేసిన చెత్త సంపద కేంద్రం - రోడ్ల వెంటే దర్శనమిస్తున్న చెత్త .. కంపు కొడుతున్న పారిశుద్ధ్యం



**పల్నాడు, మార్చి 24, (మనసులో మాట):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు లక్షల కోట్లు ఖర్చు చేస్తుంటే గ్రామ ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని పరిపాలన అందించాల్సిన పంచాయితీలే పారిశుద్ధ్య విషయంలో పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తూ గ్రామాల్లో ప్రజల కనీస అవసరాలు తీర్చే వారే కరువయ్యారు. ప్రజారోగ్యానికి చేటు తెచ్చే అపరిశుద్ధ్యన్ని తొలగించే వారే కరువయ్యారు. పచ్చని పల్లెల్లో పచ్చని పంట పొలాలు చుట్టూ నీటి వసతితో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంతో కలకలలాడుతూ సస్యశ్యామల ంగా ఉండే గ్రామాల్లో ప్రస్తుతం అపరిశుభ్రంతో కొట్టుమిట్టాడుతున్నాయి. బెల్లంకొండ మండలంలోని నందిరాజుపాలెం గ్రామ శివారు లో చెత్త కంపుతో దుర్వాసన వెదజల్లుతూ అపరిశుభ్రతతో గ్రామస్తులకు స్వాగతం పలుకుతున్నాయి. ప్రభుత్వం పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపడుతున్నా అధికారుల నిర్లక్ష్యం తో గ్రామంలో సేకరించిన చెత్త చెదారం చెత్త సంపద కేంద్రా లకు తరలించకుండా రోడ్ల వెంట మురుగు కాలువల పక్కనే పడవేస్తున్నారు. దీనితో దోమల సంచారంతో ప్రజలకు రోగాలు ప్రబలుతున్నాయి. గ్రామం లో చెత్త సేకరించే సమయంలో అధికారులు ప్రభుత్వానికి ఫోటోలు అప్లోడ్ చేసి మమా అనిపిస్తున్నారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో కనీసం బ్లీచింగ్ చల్లిన దాఖలాలు కానరావడం లేదని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకున్న నాథుడే లేదని, చెత్త సంపద కేంద్రానికి తాళం వేసి ఉండటం గ్రామంలో పారిశుధ్యం గురించి మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ ఏ విధంగా ఉందో ఇట్టే అర్థమవుతుందని అధికారుల పనితీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పారిశుధ్యం పై దృష్టి సారించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ప్రతి యువకుడు పారిశ్రామికవేత్తగా ఎదగాలి

### - ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**పల్నాడు, మార్చి 24, (మనసులో మాట):** నిరుద్యోగ నిర్మూలన స్వయం ఉపాధి పెంచే లక్ష్యంగా ప్రతి యువకుడు పారిశ్రామికవేత్తగా ఎదగాలని పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ అన్నారు. పెదకూరపాడు మండలం 75 తాళ్లూరులో నిర్వహించిన ఎమ్ ఎస్ ఎం ఇ అవగాహన సదస్సు కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ కృత్తికా శుక్లా, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, జూలకంటి బ్రహ్మారెడ్డి తో కలిసి పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. యువతే ఉద్యోగార్థుల నుంచి ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు , మంత్రి లోకేష్, నాయకత్వంలో రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు,భారీ ఉద్యోగ అవకాశాలు మెరుగుపడుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. ఎం ఎస్ ఎం ఇ రంగం ద్వారా తక్కువ పెట్టుబడితో వ్యాపార ప్రారంభానికి మంచి అవకాశాలు ఏర్పడుతున్నాయన్నా రు. రుణ పథకాలు, సబ్సిడీలు, శిక్షణ, స్టార్టప్ ప్రోత్సాహకాలు కల్పించి యువతకు ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుందని, యువత చదువులు అయిపోయిన తర్వాత ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా మరి కొంత మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎం ఇ సీఈఓ విశ్వ మనోహర్, చైర్మన్ రవి శంకర్, జిల్లా పార్టీ అధ్యక్షులు జానీ, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు శశి కుమార్ , మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
బుధవారం 25 - 03 - 2026


## ఉచిత మెగా పశు వైద్య శిబిరం

# ప్రారంభించిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

**నాతవరం , మార్చి 24 (మనసులో మాట) :** నాతవరం మండలం గుమ్మిడి గొండ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా పశు వైద్య శిబిరాన్ని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలోనే పాడి పశువులు అత్యధికంగా ఉన్నందున ఈ గ్రామంలోనే ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాడి ఉత్పత్తిని మరింతగా పెంచడమే ఈ మెగా శిబిరం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ శిబిరానికి రైతులు తీసుకొచ్చిన పశువులకు ఉచితంగా రక్త, మూత్ర, పేడ, గర్భ, పాల పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేస్తామని ఆయన వెల్లడించారు. త్వరలోనే మాకవరపాలెం మండలం లచ్చన్న పాలెం గ్రామంలో కూడా ఇటువంటి ఉచిత మెగా పశు వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నామని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్వం ఇళ్లలో పాడి పశువులు ఉంటే దానిని పెద్ద ఆస్తిగా భావించేవారని, అటువంటి వారికే తమ పిల్లలను ఇచ్చి వివాహం చేసేవారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. నియోజకవర్గంలో పశుసంపద మరియు వాటి సంరక్షణపై తీసుకుంటున్న చర్యలను స్పీకర్ సభకు వివరించారు. నియోజకవర్గంలో మొత్తం 25,194 ఆవులు, 38,134 గేదెలతో కలిపి 63,328 పశు




వులు ఉండగా, ఒక్క నాతవరం మండలంలోనే 14,965 ఆవులు, 8,455 గేదెలతో కలిపి మొత్తం 23,420 పశువులు ఉన్నాయని గణాంకాలను వెల్లడించారు. ఈ పశువులకు సరైన వసతి, రక్షణ కల్పించేందుకు నియోజకవర్గంలో 148 గోకులం షెడ్లు నిర్మించామన్నారు. వేసవి కాలంలో పశువులకు నీటి కొరత లేకుండా ఉండేందుకు 122 తాగునీటి తొట్టెలను సైతం నిర్మించామని తెలిపారు. గత 2014-2019 మధ్యకాలంలో కూడా నియోజకవర్గంలో 284 పశువుల షెడ్లను (గోకులం షెడ్లు) నిర్మించినట్లు ఆయన గుర్తు చేశారు. అనంతరం గ్రామీణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల కేటాయింపుల గురించి ఆయన మాట్లాడారు. గుమ్మిడిగొండ గ్రామానికి ప్రత్యేకంగా 38 లక్షల రూపాయలు కేటాయించామని, ఇందులో 28 లక్షలతో నాలుగు సీసీ రోడ్ల నిర్మాణం 10 లక్షలతో శ్మశాన వాటిక పనులు జరుగుతున్నాయన్నారు. దీనికి అదనంగా రోడ్ల అభివృద్ధి కోసం



భారీగా నిధులు వెచ్చించామన్నారు. నాతవరం నుండి గుమ్మిడిగొండకు తారు రోడ్డు కోసం 75 లక్షలు, గుమ్మిడిగొండ నుండి నల్లగొండమ్మ గుడి వరకు సీసీ రోడ్డు మరియు కల్వర్టుల కోసం 89 లక్షలు, కోడవడపూడి జంక్షన్ నుండి వెదురుపల్లి జంక్షన్ వరకు కోటీ 5 లక్షలు.. ఇలా రహదారుల కోసమే మొత్తం 3 కోట్ల 7 లక్షల రూపాయలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. అలాగే నాతవరం మండలానికి ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) ద్వారా 261 పనులకు గాను 20 కోట్ల 52 లక్షల రూపాయలు మంజూరు చేశామన్నారు. మొత్తంగా నియోజకవర్గంలో అన్ని డిపార్ట్‌మెంట్లు కలిపి ఇప్పటివరకు 425 కోట్ల రూపాయల నిధులను అభివృద్ధి పనుల కోసం తీసుకువచ్చామని స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్య చంద్ర, టిడిపి మండల ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, ఎడి టి సతీష్ కుమార్, జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారి ఎల్ అశోక్ కుమార్, డి ఎ హెచ్ ఓ రామ్మోహన్ రావు, డాక్టర్ల బృందం, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెలగా వెంకటకృష్ణారావు, ఎంపీడీవో సత్య శ్రీనివాస్, ఎంఆర్ఓ చందనలేఖ, గుమ్మడి కొండ మాజీ సర్పంచ్ సుర్ల వెంకటరమణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతకాయల ప్రశాంత్ టిడిపి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా హోం మంత్రి అనిత జన్మదిన వేడుకలు

- వేద పండితుల ఆశీర్వచనాలు, అభిమానుల శుభాకాంక్షలతో ఉత్సాహభరితంగా వేడుకలు
- మంత్రి అనిత జన్మదిన సందర్భంగా నియోజకవర్గంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన నాయకులు
- పండగ వాతావరణంలో జరిగిన హోం మంత్రి జన్మదిన వేడుకలు

**నక్కపల్లి , మార్చి 24 (మనసులో మాట) :** రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత జన్మదిన వేడుకలు నక్కపల్లి మంత్రి నివాసం వద్ద ఘనంగా నిర్వహించబడ్డాయి. వేద పండితుల ఆశీర్వచనాల మధ్య, అభిమానుల శుభాకాంక్షలతో వేడుకలు ఉత్సాహభరితంగా కొనసాగాయి. హృదయాన్ని హత్తుకునేలా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేలాది మంది ప్రజలు, పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. మంత్రి అనితకు శుభాకాంక్షలు తెలుపేందుకు వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, అధికారులు, ఉద్యోగులు, యువకులు,సంఘాల ప్రతినిధులు భారీగా తరలివచ్చారు. మంత్రి నివాసం వద్ద సందడి వాతావరణం నెలకొని, వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు కూడా ఈ కార్యక్రమానికి హాజరై, మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక పేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని కూటమి నాయకులు సేవా



కార్యక్రమాలు నిర్వహించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు, ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.



## హోంమంత్రి అనితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మునగపాక టిడిపి నేతలు

**మునగపాక , మార్చి 24 (మనసులో మాట) :** రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత జన్మదిన సందర్భంగా మునగపాక మండల టిడిపి నేతలు స్వయంగా వెళ్లి అనితకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరహా నర్సింగరావు, మునగపాక మండల వైస్ ఎంపీపీ ఉల్లింగల గోవింద, మద్దాల కృష్ణ, కాండ్రేగుల శంకర్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె నాయకత్వంలో రాష్ట్రంలోని శాంతి భద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయని ఆమె నాయకత్వం పట్ల టిడిపి నేతలు ప్రశంసించారు.



## జిల్లా మారుమూల గ్రామాలకు రోడ్డు

# కనెక్టివిటీ పనులను పూర్తి చేయాలి : కలెక్టర్ దినేష్ కుమార్



**పాడేరు రూరల్ , మార్చి 24 (మనసులో మాట) :** జిల్లాలోని నక్సల్స్ ప్రభావిత మారుమూల ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్డు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ జిల్లా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నుండి జిల్లా లో ట్రైబల్ వెల్ఫేర్, ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సిబ్బంది మరియు కాంట్రాక్టర్లతో జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ అమిత్ బర్దార్,కలెక్టర్ కలిసి. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అనుమతి పొందిన 30 పనులకు గాను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందుకు సంబంధించిన రోడ్డు పనులను 22 వర్కులు అనుమతి పొందగా అందులో 10 రోడ్లు పూర్తయినవని, 10 పనులు రిజర్వ్ ఫారెస్ట్ అనుమతులు కోసం ఉన్నవని, 7 పనులు ప్రోగ్రెస్ లో ఉన్నవని, 3 పనులు అనుమతులకు పంపియుమని,అందులో ఒకటి బ్రిడ్జి పనికి సంబంధించిందని పిఐయు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమర్ తెలియజేసారు. ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ పనులకు సంబంధించి పెదబయలు మండలం, జామి కూడా బ్రిడ్జి పనులు ప్రోగ్రెస్ లో ఉన్నవని అందుకు సంబంధించిన నిధులు సర్ప్లని ఎడల ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా అనుమతి తీసుకుని పనులు పూర్తి చేయాలన్నారు. డుంబ్రిగూడ మండలం, శీలం గొంది బ్రిడ్జి పనులకు టెండర్ పిలవలసి ఉండదని అరకు ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ కె.వేణుగోపాల్ వివరించారు . వివిధ ప్రాంతలలో ప్రోగ్రెస్ లో ఉన్న 7 పనులు డిసెంబర్ లోగా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే అనుమతులు పొందిన (శాంక్షనడ్ ) రోడ్డు పనులను ఎటువంటి జాప్యం లేకుండా వెంటనే ప్రారంభించి, గడువులోగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మారుమూల గ్రామాలకు ప్రాధాన్యత ఇస్తున్న కొండ ప్రాంతాలు, మారుమూల గ్రామాలకు కనెక్టివిటీ కల్పించే రోడ్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తద్వారా ఆయా గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యంలో ఇబ్బందులు తొలగించాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న పనులలో నాణ్యత ప్రమాణాలు రోడ్డు, బ్రిడ్జిలా పనుల నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, క్షేత్రస్థాయి లో సూపర్వైజర్లు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. రెవెన్యూ, ఫారెస్ట్ అనుమతుల అడ్డంకులను తొలగింపు పనులకు సంబంధించి ఏవైనా సాంకేతిక లేదా అటవీ శాఖ అనుమతుల వంటి సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాడేరు పి ఐ యు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి రవి కుమార్, జీకే వీధి పిఐయు ఈ ఈ కళ్యాణ్ కుమార్, అరకు ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ కే వేణుగోపాల్, పాడేరు ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ డేవిడ్ రాజు, జిల్లా పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి (అర్ ఏబి ) విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్స్ జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై ర్యాలీ



**డుంబ్రిగుడ ,మార్చి 24 (మనసులో మాట) :** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారంర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి మూడు రోడ్ల జంక్షన్ మీదుగా తహసిల్దార్ కార్యాలయం జంక్షన్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్ర మంలో వైద్య అధికారీరాంబాబు,వైద్యసిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# అధికారులు వినతుల పరిష్కారంలో వేగవంతంగా పని చేయాలి

- పి.జి.ఆర్.ఎస్., రెవెన్యు క్లినిక్కు 202 వినతులు
- రెవెన్యుకు సంబంధించిన 93 వినతులు
- పెండింగు వినతులను పరిష్కరించి వెంటనే డిస్పోజ్ చేయాలి
- జిల్లా కలక్టరు ఎస్ రాం సుందరరెడ్డి



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతి నిధి మార్చ్ 24 :** కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' మరియు 'రెవెన్యూ క్లినిక' కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తున్నది. జిల్లా నలుమూలల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్కలపై వినతి పత్రాలు, ఫిర్యాదులు అందజేసారు. రెవెన్యూ వినతులపై ఫోకస్: అందిన మొత్తం 202 వినతుల్లో అత్యధికంగా 93 రెవెన్యూ శాఖవే ఉన్నాయి. పిజిఆరఎస్, రెవెన్యూ క్లినిక్ వినతుల పరిష్కారంలో వేగంవంతంగా పనిచేయాలని, పెండింగు వినతులను పరిష్కరించిన వెంటనే డిస్పోజ్ చేయాలని జిల్లా కలక్టరు ఎస్ రాంసుందరరెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. పిజిఆరఎస్, రెవెన్యూ క్లినిక్ వినతుల పరిష్కారంలో ఆలసత్యం వహిస్తే సహించేది లేదని, వినతులపై సత్వర చర్యలు చేపట్టాలని, రెవెన్యూ సమస్యలు, సర్వే సమస్యలు వెంటనే పరిష్కరించాలని కలక్టరు ఆదేశించారు. ఎప్పటికప్పుడు పిజిఆరఎస్ వినతులను అన్ లైను ద్వారా వెబ్ సైట్ లో చెక్ చేసుకొని, అధికారులు వినతులు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా వచ్చిన వినతులు: రెవెన్యూ: 93, డిఆర్డిఎ-17, పంచాయతీ రాజ్: 19, మున్సిపల్-23, విద్యుత్ శాఖ-3, హౌసింగు-3, డి.సి.హెచ్.ఎస్.-2, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ-5, గ్రామ సచివాలయ శాఖ-4, విద్య శాఖ-3, ఇతర శాఖలు-30 వినతులు వచ్చాయి. పి.జి.ఆర్.ఎస్. పై డిజిటల్ పర్యవేక్షణ: 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అందిన కాల్స్ పట్ల బాధ్యతగా వ్యవహరించాలని అధికారులను

11వ పేజీలో

# ముస్తాబుతో ఆరోగ్యకరమైన గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- రాష్ట్రంలో మొట్టమొదటి ఆదర్శ గ్రామంగా చరిత్ర
- మలేరియా రహిత గ్రామంగా రికార్డు
- జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి స్పష్టీకరణ
- కలెక్టర్ పిలువుతో గ్రామం సుందరంగా మారిందని గ్రామస్తుల హర్షం

**పార్వతీపురం , మార్చి 24 (మనసులో మాట) :** గ్రామాల రూపురేఖలను మార్చి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ప్రజలకు అందించడమే 'ముస్తాబు' కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. అందరూ పట్టణాల్ని చూసి ఇలా ఉండాలని చెబుతారని, కానీ మీ శ్రమదానంతో మీ గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. మంగళవారం గుమ్మలక్ష్మీపురం మండలంలోని ముస్తాబు గ్రామంగా రూపుదిద్దుకున్న కురాసింగి గ్రామానికి కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, గ్రామాన్ని మరియు పరిసరాలను అత్యంత సుందరంగా ముస్తాబు చేసిన గ్రామస్తులను, అధికారులను కలెక్టర్ అభినందించారు. జిల్లాలో, రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా ఇటువంటి ఘనత మీ గ్రామానికే దక్కిందని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని కితాబిచ్చారు. ముస్తాబు అంటే కేవలం అలంకరణ మాత్రమే కాదని, ఇంటిని, గ్రామాన్ని, పాఠశాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాల బారి నుండి తప్పుకోవడమే దీని అసలు లక్ష్యమని స్పష్టం చేశారు. గతంలో ఈ గ్రామం జిల్లాలోనే అత్యధిక మలేరియా కేసులు నమోదయ్యే ప్రాంతంగా ఉండేదని, కానీ ముస్తాబు అమలు తర్వాత గత ఐదు నెలలుగా ఒక్క కేసు కూడా నమోదు కాలేదని, ఇది ఒక సామాజిక విప్లవమని ఆయన అన్నారు. మలేరియా రహిత గ్రామంగా ఒక రికార్డు అని ప్రశంశించారు. గ్రామంలో ఏ చిన్న ఆరోగ్య సమస్య తలెత్తినా వెంటనే సంప్రదించడానికి ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, ఎంబీబీఎస్ డాక్టర్ల ఫోన్ నంబర్లను ప్రతి ఒక్కరూ తమ ఫోన్లలో భద్రపరుచుకోవాలని సూచించారు. అనారోగ్యం బారిన పడితే సంచి వైద్యులు, భూత వైద్యుల దగ్గరకో వెళ్లరాదని, వైద్య సిబ్బంది ప్రజల ఫోన్ కాల్స్‌కు వెంటనే స్పందించి సేవలు అందించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సృష్టిలో ఆడ, మగ సమానమేనని, అందుకే వివాహ వయసు వచ్చినంతవరకు ఆడ పిల్లలను చదివించాలని అన్నారు. అలాగే బాల్య వివాహాలు జరిపించరాదని, ఒక వేళ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని



హెచ్చరించారు. అమ్మాయిలు స్వశక్తిపై నిలబడేలా వారిని తీర్చిదిద్దాలని కలెక్టర్ హితవు పలికారు.

**కురాసింగిలో వైభవంగా 'గ్రామ ముస్తాబు' సంబరం : ఎమ్మెల్యే టి.జగదీశ్వరి**

కురాసింగి గ్రామంలో గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో నిర్వహించుకున్న 'గ్రామ ముస్తాబు' కార్యక్రమం కంటికి పండువలా జరిగిందన్నారు. కురుపాం నియోజక వర్గంలోని గ్రామాలు అత్యంత పరిశుభ్రంగా ఉండటం వల్ల ఎటువంటి వ్యాధులు దరి చేరవని, ఈ మార్పుకు కలెక్టర్ శ్రీకారం చుట్టిన 'ముస్తాబు' కార్యక్రమమే కారణమని కొనియాడారు. గ్రామంలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పీహెచ్‌సీ, సీహెచ్‌సీ భవనాలను రంగులతో ముస్తాబు చేసి సరికొత్తగా తీర్చిదిద్దారన్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా ప్రతి ఇంటిని పలకరిస్తూ, సామాన్యుడిలా ప్రజల మధ్యకు వచ్చి సమస్యలను తెలుసుకోవడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు సైతం మన్యం జిల్లాలో మొదలైన ఈ 'ముస్తాబు' కార్యక్రమాన్ని అభినందించారని తెలిపారు. "మన గ్రామం - మన ఇల్లు" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని, గ్రీవెన్స్ కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అధికారులే నేరుగా ప్రజల వద్దకు వస్తున్నారని పేర్కొన్నారు.

**గ్రామస్తుల హర్షం**

జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ వల్ల తమ గ్రామం గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత సుందరంగా తయారైందని కురాసింగి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. అధికారుల సమన్వయం, ప్రజల భాగస్వామ్యం ఉంటే గ్రామాలు ఎలా అభివృద్ధి చెందుతాయో కురాసింగి నిదర్శనంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ వైశాలి, ఐసీడీఎస్ పీడీ టి.కనకదుర్గ, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండల రావు, డ్వామా పీడీ కె.రామచంద్రరావు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



## బెన్నవరంలో ఇంటింటికీ రక్షిత జలం

- జల్ జీవన్ మిషన్ నిధులతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శ్రీకారం
- శంకుస్థాపన చేసిన సర్పంచ్ బచ్చల. సన్యాసమ్మ

**చింతపల్లి , మార్చి 24 (మనసులో మాట) :** గ్రామాల్లోని ప్రతి గడపకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే సంకల్పంతో బెన్నవరం పంచాయతీలో కీలక ముందడుగు పడింది. కేంద్ర ప్రభుత్వ 'జల్ జీవన్ మిషన్' పథకం నిధులతో నిర్మించనున్న 20 వేల లీటర్ల సామర్థ్యం గల భారీ తాగునీటి ట్యాంక్ నిర్మాణ పనులకు సర్పంచ్ బచ్చల సన్యాసమ్మ సోమవారం ఘనంగా శంకుస్థాపన చేశారు. స్థానిక నాయకులు, గ్రామపెద్దలతో కలిసి ఆమె భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు ఈ భారీ ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామస్తులకు నీటి ఎద్దడి లేకుండా చూడటమే తమ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ యువ నాయకులు పూజారి నారాయణమూర్తి, సతీష్ మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారంలో సర్పంచ్ సన్యాసమ్మ గారు చూపుతున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. సొంత గ్రామంలోనే నీటి వసతి మెరుగుపడనుండటంతో గ్రామ పెద్దలతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న తాగునీటి సమస్యకు ఈ ప్రాజెక్టుతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని మహిళలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

### జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను తప్పుదారి పట్టిస్తున్న కూటమి ప్రభుత్వం : అచ్యుత్




**పాడేరు , మార్చి 24 (మనసులో మాట) :** రాష్ట్రంలో నిరుద్యోగ యువతను మోసం చేస్తూ కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పేరుతో తప్పుడు ప్రచారం చేస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ అచ్యుత్ విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.72 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు ఉన్నప్పటికీ, కేవలం 10,060 పోస్టులను మాత్రమే భర్తీ చేయడానికి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని ఆయన పేర్కొన్నారు. ఈ పోస్టులను కూడా నాలుగు విడతల్లో వచ్చే అక్టోబర్ వరకు భర్తీ చేస్తామని ప్రకటించడం ద్వారా యువతను మభ్యపె డుతోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రతి సంవత్సరం నాలుగు లక్షల ఉద్యోగాలు చొప్పున ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిం దని గుర్తు చేశారు. అలాగే ఉద్యోగం కల్పించేంతవరకు ప్రతి నిరుద్యోగికి నెలకు రూ. 3,000 నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ప్రకటిం చినప్పటికీ, గత 22 నెలలుగా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని అన్నారు. అదే విధంగా ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక ఎంప్లాయిమెంట్ జోన్‌ల ఏర్పాటు, ఎంఎస్ఎంఈ రంగానికి ప్రోత్సాహం వంటి హామీలను మేనిఫెస్టోలో పేర్కొన్నప్పటికీ, వాటిలో ఒక్కదానిని కూడా అమలు చేయలేదని విమర్శించారు. నిరుద్యోగ యువత ఆశలను నమ్మించి మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు తగిన విధంగా ప్రశ్నించాలని అచ్యుత్ పిలుపునిచ్చారు.

### కన్నుల పండుగగా భరతనాట్య ప్రదర్శన

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 24 :** ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ 68వ వార్షికోత్సవం రెండవ రోజు సోమవారం సాయంత్రం కొత్తపేట ఆర్యసోమయాజుల కాశీపతీరావు స్మారక భవనంలో శ్రీ ప్రసన్న నృత్య కళానికేతన్ వారిచే ఇబ్రహీం ఖాన్ నృత్య దర్శకత్వంలో జరిగిన భరతనాట్య ప్రదర్శన అందరికి కన్నుల పండుగగా అలరించింది. గణేష్ కృతితో ప్రారంభించి, రారావేణు గోప బాల, కృష్ణాష్టకం, కళ్యాణరామ, తిల్లానాలను ప్రదర్శించారు.కె.శ్రీప్రణతి జె. లక్ష్మీ మౌక్తిక, బి. లేఖ్య, బి. పోలమ్మ, ఎస్. గ్రీష్మిత, ఎమ్.డి. షమ్మున్నిషా బేగం, వి. మహేశ్వరి, జాహ్నవి, ఎ. జ్ఞానవి, జె. తనుశ్రీ, తనుశ్రీ, జి.హిమబిందు, కె. కిరణ్య తదితర విద్యార్థులు ప్రదర్శించారు. డాక్టర్ ఎ.గోపాలరావు, ధవళ సర్వేశ్వర రావు, డాక్టర్ మండపాక రవి విద్యార్థులను సర్టిఫికెట్, జ్ఞాపికతో సత్కరించారు. నాట్యాచార్య ఇబ్రహీం ఖాన్ ను ఘనంగా సత్కరించారు. శ్రోతలు విశేషంగా పాల్గొన్నారు. ..ఎఫ్ఎఫ్ఏ వార్షికోత్సవంలో నాట్యాచార్య ఇబ్రహీంఖాన్ బృందం నృత్యలు అలరించాయి.

## ఎస్సీ కమీషన్ 59 ఉప కులాలకు ఒక రక్షణ కవచం లాంటిది : రావాడ సీతారాం



**శ్రీకాకుళం , మార్చి 24 (మనసులో మాట) :** ఎస్సీ కమిషన్ 59 ఉప కులాలకు ఒక రక్షణ కవచం లాంటిదని రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యులు రావాడ సీతారాం వెల్లడించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వినతులు స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మంగళవారం వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమీషన్ అధ్యక్షులు ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటించి సమస్యలను తెలుసుకొని ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలోని కొన్ని జిల్లాల్లో పర్యటించి ఇప్పటికే కొన్ని భూ సమస్యలు, ఇతర సమస్యలు పరిష్కరించినట్లు చెప్పారు. ఎపి ఎస్సీ కమిషన్ 59 ఉప కులాల సమస్యలు తెలియజేయాలని చెప్పారు. ఎస్సీలకు సంబంధించి మీ సమస్యలు లిఖిత పూర్వకంగా అందజేయాలన్నారు. వచ్చిన వినతులను పరిశీలన చేసి కమిషన్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. పలువురు దళిత నాయకులు తెలియజేసిన భూ సమస్యలు, బరేల్ గ్రౌండ్, తదితర సమస్యలు కమీషన్ దృష్టికి తీసుకువెలతామన్నారు. తాను ఎస్సీ కమీషన్ సభ్యులుగా జనవరి 12వ తేదీన భాధ్యతలు చేపట్టడమైనదన్నారు. భూ సమస్యలు, ఔట్ సోర్సింగ్ లో రోస్టర్ అమలు చేయడంలేదని పలు ఫిర్యాదుల అందినట్లు చెప్పారు. పల్నాడు, కర్నూలు దళితుల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. విశాఖపట్నంలో వినతులు స్వీకరణలో పలు భూ సమస్యల పై ఫిర్యాదుల అందగా అందులో భీమిలిలో భూ సమస్యలను పరిష్కరించడమైనదన్నారు. ఈజ్ మెంట్ ఏక్ట్ ప్రకారం గాలి, నీరు, రహదారులు బందించకూడదని, ఏక్టు అమలు చేసి భూ సమస్యను పరిష్కరించినట్లు వివరించారు. దళిత నాయకులు గోకర్ల నారాయణరావు మాట్లాడుతూ దళితుల సమస్యలను, జిల్లాలో ఎస్సీల పై



జరుగుతున్న దాడులను కమీషన్ సభ్యులకు వివరించారు. కులాంతర వివాహాలకు ప్రోత్సాహక బహుమతులను కమీషన్ దృష్టిలో పెట్టాలన్నారు.డి. గణేష్ మాట్లాడుతూ ఎట్రాసిటీ కేసులు ద్వారా ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం రావలసి ఉందదన్నారు. కమీషన్ సభ్యులు దీనిపై దృష్టి సారించాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మాఫీ చేసే దిశగా కమీషన్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. పదోన్నతులలో ఎస్సీ రోస్టర్ అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పలు సమస్యలను కమిషన్ సభ్యులు దృష్టికి తీసుకువచ్చారు. బ్యాగ్ లాగ్ పోస్టులు భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. కల్లేపల్లి రాజగోపాల రావు మాట్లాడుతూ మూతపడిన సంక్షేమ వసతీ గృహాలు తెరిపించాలన్నారు. ఎస్సీలకు పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చే విధంగా తగు తీసుకోవాలని సభ్యులను కోరారు. ఎస్సీ కార్పొరేషన్ ను బలోపేతం చేసే విధంగా ప్రభుత్వం దృష్టి కి తీసుకువెళ్లాలన్నారు. చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎపిఈఈడబ్యుఐడిసి డెరక్టర్ పిఎంజె బాబు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కె. వినాయకం, భూ గర్భ గణులు శాఖ ఉప సంచాలకులు మోహనరావు, రెసిడెన్షియల్ స్కూల్స్ జిల్లా కో ఆర్డినేటర్ వై. యశోదలక్ష్మి, దళిత నాయకులు శ్రీనివాసరావు, వేణుగోపాలరావు, పాపారావు, తదితరులు పాల్గొన్నారు

## దళిత మోర్చా జిల్లా కార్యదర్శిగా పాట్నూరు లక్ష్మి

- గ్రామాలలో పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి : అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి

**అనకావల్లి రూరల్ , మార్చి 24 (మనసులో మాట) :** కేంద్రంలో మోడీజీ అవలంబిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేసి, పేదలను లబ్ధి పొందేలా చేయాలని జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల కోసం అమలు చేస్తున్న పథకాలను వివరించడం, దళితుల సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. జిల్లా దళిత మోర్చా నూతన కమిటీ కార్యక్రమం జిల్లా పార్టీ కార్యాలయంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు



గొటివాడ సామ్రాట్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. సామ్రాట్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సూచన మేరకు, రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షుడు పనతల సురేష్ ఆదేశాలతో కార్యక్రమం చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా నాయకులు నిద్దాన కామేష్, ఆకాష్, సీనియర్ నాయకులు గోవింద, సీత వెంకటరమణ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు అండగా నిలుద్దాం..రాజ్యాంగ ఫలాలు అందిద్దాం!

- ఎస్టీలపై దాడులు, వేధింపులను తీవ్రంగా పరిగణించాలి : ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి

**శ్రీకాకుళం , మార్చి 24 (మనసులో మాట) :** గిరిజనులు ఇబ్బంది పడే పరిస్థితి ఎక్కడా ఉండకూడదని, వారికి అందాల్సిన రాజ్యాంగ ఫలాలు సక్రమంగా అందుతున్నాయో లేదో చూడాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలోని గిరిజన సమస్యలు, వారి సంక్షేమ పథకాల అమలుపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఎస్టీలపై జరిగే దాడుల విషయంలో పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డిని చైర్మన్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులపై పని ప్రదేశాల్లో వేధింపులు జరిగితే సహించేది లేదని, అటువంటి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐటీడీఏ పరిధిలో పనులన్నింటిలోనూ గిరిజనులకే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, స్కూళ్లలో విద్యార్థుల డ్రాపౌట్స్ లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో గిరిజన గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల కోసం నీడ, మంచినీరు వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. గిరిజనుల ముసుగులో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు పొందిన వారిపై, అలాగే అక్రమంగా సంఘాలు నడుపుతున్న వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో కలర్ గ్రానైట్ పర్మిషన్ల అంశం కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చింది. గిరిజనులకు ఇబ్బంది కలిగించే




వారి లీజులపై పునః సమీక్షించాలని ఆయన సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖలపై సమీక్షలో ఆయన చర్చించారు. గత రెండు రోజులుగా జిల్లాలో పర్యటిస్తున్న చైర్మన్ జిల్లాలోని మూడు మండలాల్లో పర్యటించి గిరిజనుల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ఆదివాసీ సంఘం నేతలు మాట్లాడుతూ.. గిరిజనులకు రాజ్యాంగ పరమైన హక్కులు దక్కేలా చూడాలని, బోగస్ సర్టిఫికెట్లపై లోతైన విచారణ జరపాలని కోరారు. ఈ ఏడాది జిల్లాలో ఎస్టీలపై దాడులకు సంబంధించి ఒక్క కేసు కూడా నమోదు కాలేదని, గతేడాది 5 కేసులు నమోదయ్యాయని ఎస్పీ మహే శ్వర్ రెడ్డి సమావేశంలో వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ గిరిజనుల కోసం అమలు చేస్తున్న పథకాల గురించి, వారి సంక్షేమం, అభివృద్ధి కోసం తీసుకున్న చర్యలు గురించి ఐటీడీఏ పీవో స్వప్నల్ పవార్ తో కలిసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ఎస్టీ కమిషన్ సభ్యులు మల్లేశ్వరరావు,ఐటీడీఏ పీవో స్వప్నిల్ పవార్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్వీ లక్ష్మణమూర్తి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎం. అన్నాదొర, వివిధ శాఖల జిల్లా అధికారు లు, అలాగే గిరిజన సంఘాల నేతలు చౌదరి లక్ష్మీనారాయణ, గేదెల రమణమూర్తి, బిడ్డిక తేజేశ్వరరావు, సవర కుమారి, సవర తులసి, ధరణి బైరిసింగి, బి.పాపారావు తదితరులు పాల్గొని తమ సమస్యలను లిఖితపూర్వకంగా కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు.

## కార్మిక కోడ్‌లతో బానిసత్వం : ఏఐటీయూసీ

- జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా అమర్, జల్లి రాజుబాబు






**చింతపల్లి , మార్చి 24 (మనసులో మాట) :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త లేబర్ కోడ్‌లు అమలులోకి వస్తే కార్మికులు యజమానులకు కట్టుబానిసలుగా మారక తప్పదని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వెంకటసుబ్బయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో జల్లి రాజుబాబు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ప్రథమ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటంతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం దుర్మార్గమన్నారు. దీనివల్ల పారిశ్రామిక వివాదాల చట్టం, ఫ్యాక్టరీస్ యాక్ట్ వంటి కీలక చట్టాలు కనుమరుగవుతాయని, కార్మికులకు కనీస రక్షణ కరువవుతుందని మండిపడ్డారు. పనిగంటలను పెంచి శ్రమదోపిడీకి పాల్పడుతున్నారని, సమ్మె చేసే హక్కును కూడా కాలరాస్తున్నారని విమర్శించారు. 2026 ఏప్రిల్ నుంచి అమలులోకి రానున్న ఈ విధానాలను అడ్డుకోవడానికి కార్మిక లోకం ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 26 నుంచి 29 వరకు తిరుపతిలో జరగనున్న ఏఐటీయూసీ 18వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రజా సమస్యలపై ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతోందన్నారు. భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లెయిమ్స్‌ను తక్షణమే విడుదల చేయాలని, ఇళ్లు లేని నిరుపేదలకు మూడు సెంట్ల స్థలంతో పాటు ఐదు లక్షల రూపాయల నిర్మాణ సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ మాట్లాడుతూ.. జిల్లాలో కార్మిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా ఏఐటీయూసీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా అమర్, ప్రధాన కార్యదర్శిగా జల్లి రాజుబాబు, కోశాధికారిగా కిముడు శివ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా శివశంకర్, కృష్ణ, కిముడు హనుమంతరావు, కార్యదర్శులుగా సత్తిబాబు, దేవరాజు, పండుబాబు, రాంబాబు, లోవరాజులను నియమించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సత్య ఆంజనేయ, లగుడు వెంకటరమణ, సింహాచలం, రాధాకృష్ణ, చంటిబాబు, రాము, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేయండి..మా పొట్ట కొట్టకండి !

- తహసీల్దార్‌కు లమ్మసింగి రైతుల విన్నపం । భూమికి భూమి లేదా నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్

**చింతపల్లి , మార్చి 24 (మనసులో మాట) :** "ఆ ఊరికి రోడ్డు రావాల్సిందే.. అభివృద్ధి జరగాల్సిందే.. కానీ, ఆ రోడ్డు మా బతుకులను ఛిద్రం చేస్తూ, మా నోటి కాడ కూడును లాగేస్తూ వెళ్లడమే మాకు ఆవేదన కలిగిస్తోంది" అంటూ అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లమ్మసింగి గిరిజన రైతులు గళమెత్తారు. లమ్మసింగి నుంచి జలగలగడ్డ గ్రామానికి ప్రభుత్వం ప్రతిపాదించిన రోడ్డు నిర్మాణం తమ సొంత పట్టా భూముల గుండా వెళ్తుండటంతో, భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తూ రైతులు సోమవారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామాల అనుసంధానానికి రహదారులు అత్యవసరమని తాము అంగీకరిస్తున్నామని, అయితే ఈ ప్రక్రియలో నిరుపేద గిరిజన కుటుంబాలు వీధిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు గుర్తు చేశారు. తరతరాలుగా తాము సాగు చేసుకుంటున్న భూములే తమకు ఏకైక జీవనాధారమని, ఇప్పుడు ఆ భూమిని కోల్పోతే తమ పిల్లల భవిష్యత్తు ఏమవ్వాలని రైతులు కంటతడి పెట్టారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం ముందు పలు కీలక డిమాండ్లను ఉంచారు. భూమి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా అంతే విస్తీర్ణంలో సాగు భూమిని కేటాయించాలని లేదా ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని కోరారు. భూసేకరణ ప్రక్రియలో పారదర్శకత లోపించిందని, అధికారులు వెంటనే పూర్తిస్థాయిలో సర్వే



నిర్వహించి ఎవరి భూమి ఎంత మేర నష్టపోతుందో రాతపూర్వకమైన స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవలం భూమి కోల్పోవడమే కాకుండా, సామాజికంగా కూడా తాము నష్టపోతున్నామని, కాబట్టి బాధిత కుటుంబాల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో లేదా సంక్షేమ పథకాల్లో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని విన్నవించారు. గతంలో తమ సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపిన రైతులపై పెట్టిన పోలీస్ కేసులను ప్రభుత్వం తక్షణమే మాఫీ చేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే వరకు రోడ్డు నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేయాలని, అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి గిరిజన రైతులకు న్యాయం చేయాలని లమ్మసింగి (కొర్రుబయలు) గ్రామ పట్టాదారు రైతులు, స్థానికులు కోరుతున్నారు.

## పేదలు ఇళ్ల నిర్మాణంకు అయిదులక్షలు కేటాయించాలి : సిపిఐ డిమాండ్

**ఎస్. రాయవరం , మార్చి 24 (మనసులో మాట) :** పేదప్రజలకు భూమి, నివాసహక్కులు పై సిపిఐ రాష్ట్ర కమిటీపిలుపు మేరకు ఎస్. రాయవరం మండలం అడ్డురోడ్డు లో మంగళవారం సిపిఐ అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా అడ్డురోడ్డు సెంటర్‌లోని పై వంతెన నుండి ఆర్డీవో కార్యాలయం వరకు పార్టీ శ్రేణులు, పేద ప్రజలు ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయంలో డిటి నానాజీ కి వినతి పత్రం అందచేసారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న







పేద రైతులకు తక్షణమే భూమి పట్టాలు మంజూరు చేయాలన్నారు. నివసించడానికి నీడ లేని ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం కేటాయించాలని, ఇంటీ నిర్మాణంకు లబ్దిదారుడుకు అయిదులక్షలు రూపాయలు ప్రభుత్వమే అర్ధిక సహాయం అందచేయాలన్నారు. ప్రభుత్వం స్పందించి ఈ సమస్యలను పరిష్కరించకపోతే, పేదల పక్షాన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు పరమేశ్వరి , ఫణింద్ర కుమార్, జిల్లా సంఘ సభ్యులు బి.బాబ్జి మండల సమితి నాయకులు జమీలు, నాగేశ్వర రావు కార్యకర్తలు మణికంఠ ,జగదీష్, సింహాద్రి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ

**దేవరాపల్లి , మార్చి 24 (మనసులో మాట) :** వ్యాధిని తొలి దశలోనే గుర్తించి వైద్యులు సూచన మేరకు పూర్తిస్థాయిలో మందులు వాడితే క్షయ మహమ్మారిని అరికట్టవచ్చని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి అన్నారు. దేవరాపల్లి పిహెచ్సి ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పీహెచ్ వైద్యులు నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈ.



పూజ్యమేఘన, డాక్టర్ వనజ, సర్పంచి సబ్బవరపు పెంటమ్మ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, బండారు రామారావు, పూడి సత్యారావు, పీహెచ్సీ వైద్య బృందం పుష్పరాజ్, ఆనంద్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పలువురు రాజకీయ ప్రముఖులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## మహిళా పారిశ్రామికవేత్తల కోసం "వేదిక" మేళా



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 24 :** మహిళను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలనే లక్ష్యంతో మంగళవారం విజయనగరం రింగ్ రోడ్డులోని వేదిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 'వేదిక మేళా' ఘనంగా జరిగింది. వాజి ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసరావు సతీమణి గణపతినీడి నీరజ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రదర్శనలో సుమారు 25 స్టాల్స్ ఏర్పాటు చేశారు. మహిళా వ్యాపారవేత్తలు తయారు చేసిన రకరకాలైన చేతిపనుల వస్తువులు, దుస్తులు, గృహోపకరణాలు, ఇంకా ఎన్నో రకాల ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శించడమే కాకుండా అమ్మకాలు కూడా నిర్వహించారు.?ఈ మేళాను సందర్శించిన వారిలో ప్రముఖులు తూర్పుకావు కార్పొరేషన్ చైర్మన్, జనసేన రాష్ట్ర కార్యదర్శి పాలవలస యశస్వి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మహిళా విభాగం అధ్యక్షురాలు ఎస్వీఎన్ శివజ్యోతి, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు రవ్వ మంజు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కృష్ణ శాంతి, డాక్టర్ పద్మకుమారి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు స్టాల్స్‌ను సందర్శించి మహిళల సృజనాత్మకతను, వారి వ్యాపార నైపుణ్యాలను అభినందించారు. మహిళా సాధికారతకు, వారికి ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడానికి ఇలాంటి వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ మేళాకు ప్రవేశం ఉచితం కావడంతో ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వారు కూడా స్టాల్స్‌ను సందర్శించి మహిళా పారిశ్రామికవేత్తలకు తమ మద్దతు తెలియజేశారు.

ఈ వేదిక మేళా నిర్వాహకులు గణపతినీడి నీరజ గారు మాట్లాడుతూ, మహిళల వ్యాపార ప్రయాణంలో తాము అండగా నిలుస్తామని, ఇలాంటి ప్రదర్శనలు భవిష్యత్తులో కూడా నిర్వహించి వారికి మరిన్ని అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఈ మేళా ద్వారా మహిళా పారిశ్రామి కవేత్తలకు లభించిన గుర్తింపు, ప్రోత్సాహం వారు తమ వ్యాపారాలను విజయవంతంగా నిర్వహించడానికి ఎంతగానో దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## తూతూ మంత్రంగా సామాజిక తనిఖీ గ్రామసభ

- రూ.92 లక్షల నిధులతో జరిగిన ఎన్ఆర్ఈజీఎస్ పనులు
- పంచాయతీరాజ్ పనులకు రికార్డులు గల్లంతు



**కొయ్యూరు , మార్చి 24 (మనసులో మాట) :** అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రావణాపల్లి పంచాయితీ సచివాలయంలో మంగళవారం నిర్వహించిన ఎన్ఆర్ఈజీఎస్ పనుల సామాజిక తనిఖీ గ్రామసభ తూతూ మంత్రంగా ముగిసింది. గ్రామంలో పనులు జరిగినప్పటికీ, సంబంధిత రైతులు గ్రామసభకు హాజరు కాకపోవడం గమనార్హం. సభలో డీఆర్పీ వివరాల ప్రకారం, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.57,75,823 నిధులతో పలు పనులు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే పంచాయతీరాజ్ విభాగం ద్వారా ఆరు సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.34,36,898 ఖర్చు చేసినట్లు వెల్లడించారు.

అయితే, పంచాయతీరాజ్ పనులకు సంబంధించి పూర్తి స్థాయి రికార్డులు చూపించకపోవడం వివాదాస్పదంగా మారింది. కేవలం మెజర్‌మెంట్ పుస్తకాలు మాత్రమే తీసుకువచ్చారని, గ్రామసభ తీర్మానాలు, అంచనా ప్రతులు, అడ్మినిస్ట్రేటివ్ అనుమతులు, బిల్లులు, వౌచర్లు, ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు, మూడు దశల ఫోటోలు, క్వాలిటీ కంట్రోల్ ఫోటోలు వంటి కీలక పత్రాలను సమర్పించలేదని చెప్పారు.

ఇంకా ఆశ్చర్యకర విషయం ఏమిటంటే, ఈ మెజర్‌మెంట్ పుస్తకాలను కూడా గ్రామసభ ప్రారంభానికి గంట ముందు మాత్రమే తీసుకువచ్చినట్లు డీఆర్పీ తెలిపారు. దీంతో రూ.34 లక్షలకు పైగా నిధుల వినియోగంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో, రావణాపల్లి పంచాయితీలో జరిగిన పనులపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. నిధుల దుర్వినియోగం జరిగి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతుండగా, అధికారులు ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# కాసుల కోసం మున్సిపల్ అధికారుల కక్కుర్తి

- కాంట్రాక్టర్ల విధానంలో భిన్న వైఖరి

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 24 :** మాకు నియమాల్లేవు, నిబంధనలు లేవు...మాకు మేమే రాజులం.. మంత్రులం.. అంటూ పురపాలక సంఘం తమ ఇష్టా రాజ్యంగా టెండర్లు పిలిచి కావలసిన కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి వారికి రావలసిన కమీషన్లు దర్జాగా తీసుకుంటున్నారు. వేరే కాంట్రాక్టర్లు పనులకు టెండర్లు తక్కువ కోడ్ చేసినా ఏదో ఒక కొర్రివేసి..చివరకు వాళ్ళని రెండేసి ఏళ్ళు టెండర్లకు రాకుండా డిస్క్వాలిఫై చేయడం మున్సిపల్ అధికారులకు పరిపాటిగా మారింది. ఈ ప్రహసం గత అయిదేళ్ళుగా జరుగుతున్నాదే!.. ప్రశ్నించే వారిమీదే విరుచుకుపడటం..లేదంటే మరో రెండేళ్ళు వారి కాంటాక్ట్‌ను డిస్క్వాలిఫై చేయడం వారి పనితనానికి నిదర్శనంగా మారింది. విషయం లోకి వెళ్తే....మాతా అసిరితల్లి సర్వీసెస్ 2017లో స్థాపించారు. అప్పటినుండి అనేక ప్రభుత్వ మరియు జివి.ఎం.సి. విఎంఆర్‌డిఏ, ఏపిఇపిడిసిఎల్, ఆర్టిసి, ఎస్‌బిసిఎల్ సంస్థలలో పొరుగు సేవలు, శానిటేషన్ సేవలు అందిస్తున్నాది. అలాగే కొన్ని ఆసుపత్రి థియేటర్లలకు ప్రవేటు సంస్థలకు కూడా పనులు చేసింది. అయితే గత రెండేళ్ళుగా మున్సిపాలిటీలో ఏ పనికి టెండర్లు వేసినాఏదో రకమైన ఇబ్బంది పెట్టి అయిన వారికి ఆకులు, కానీ వారికి కంచాలు అన్న చందంగా వ్యవహరిస్తున్నాది .మున్సిపల్ అధికారులంతా ఒక రింగ్‌లా వ్యవహరిస్తూ అవర్ యూత్ క్లబ్ ఏజన్సీకి కాంట్రాక్ట్ వచ్చేలా కృషిచేస్తున్నారని సంబంధిత కాంట్రాక్టర్ ఆరోపిస్తున్నారు. మార్చి నెలలో జరిగిన టెండర్లలో ఐడి 904043, మరియు 903988నెంబర్లు గల టెండర్లు కూడా డిస్క్వాలిఫై చేశారని వాపోతున్నారు. పై సంస్థతో పాటు తాము టెండర్లో పాల్గొనగా అవర్స్ యూత్ క్లబ్ నియమ, నిబంధనల ప్రకారం డిస్క్వాలిఫై అయింది. ఆ దశలో టెండర్ రావలసినది కేవలం మాతా అసిరిపత్తి సర్వీసస్‌కు, కానీ, మరలా దానిని డిస్క్వాలిఫై చేశారు.

ప్రశ్నించినందుకు ఎప్పుడో పాత కమిటీ డిస్క్వాలిఫై చేసిన కాగితాలు చూపెట్టి అందరినీ మభ్యపెడుతున్నారని ఆరోపిస్తున్నారు. కోవిడ్ లాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా విశాఖ జిల్లా మొత్తం క్వారంటైన్ కేంద్రాల్లో ప్రాణాలకు తెగించి మా సేవలు అందించామని తెలిపారు. బిలాన్(2024) ఇంటర్ నేషనల్ యోగా డే,(2025), ఐఎఫఆర్ (2026)పారిశుధ్యపనుల్లో సేవలు చేసి మంచి గుర్తింపు పొందామని తెలియజేశారు. ఇన్ని చేసినా ఒక్క మునిసిపాలిటీలో మాత్రం ఒకే కాంట్రాక్టర్‌కు గత పదేళ్ళుగా వరసగా కాంట్రరాక్ట్ ఇచ్చి వారి లాభాలకు..వారి కమీషన్లను పుచ్చుకుని వారికి మేలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని విమర్శిస్తున్నారు. కాగా 2017లో జరిగిన ఎమ్‌పేనల్‌లో ఆ అవర్ యూత్ క్లబ్ ఏజన్సీపై ఫిర్యాదులు వచ్చాయని దానిని డిస్క్వాలిఫై చేశారని గుర్తుచేశారు. కేవలం అధికారుల కక్కుర్తి వలన కొన్ని పనుల్లో నాణ్యత... కోల్పయే ప్రమాదం ఉందని తద్వారా నష్టపోయేది ప్రజలేనని అన్నారు. ఇప్పటికైన మున్సిపల్ కాంట్రాక్ట్ విధానంలో అధికారులు చేస్తున్న అక్రమాలపై సమగ్ర దార్యప్తు జరిపించాలని ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేస్తున్నామని తెలియజేశారు.

## ఆయా శాఖల్లో ఎస్సీ రోస్టర్ పాయింట్ అమలు చేయాలి : రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు సీతారాం

**శ్రీకాకుళం , మార్చి 24 (మనసులో మాట) :** ఆయా శాఖల్లో ఎస్సీ రోస్టర్ పాయింట్ తప్పనిసరిగా అమలు జరగాలని రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యులు రావాడ సీతారాం అధికారులను కోరారు. వైద్య ఆరోగ్య శాఖ, ఐఐఐటి, మున్సిపల్ కార్పొరేషన్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ, ఎపిఈపీడిసియల్, తదితర శాఖల అధికారులతో ఆయన ఎస్సీ రోస్టర్ పాయింట్ అమలు పై మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖలలో రోస్టర్ పాయింట్ అమలు చేయాలని కోరారు. 2022 నుండి ఐఐఐటి లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి తెలియజేసిన వివరాలుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ వారం రోజుల్లో పూర్తి స్థాయి నివేదిక అందజేయాలన్నారు. ఈ ప్రాంతంలో బిఈ, బిటెక్, ఎంటెక్ పూర్తి చేసిన వారు ఉపాధి లేక ఖాళీ గా ఉన్నట్లు చెప్పారు. రిమ్స్ లో 2022 నుండి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి రోస్టర్ విషయంపై ఆరా తీశారు. పోస్టులు వారీగా రోస్టర్ పాయింట్ జరుగుతున్న అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. పాయింట్ల వారీగ జాబితా అందజేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో 2022 నుండి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఎస్సీ రోస్టర్ పాయింట్ అమలు గూర్చి కమీషన్





సభ్యులు అడుగగా జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖలో చేపట్టిన రిక్రూట్‌మెంట్ పై డిఎంహెచ్ఓ డాక్టర్ అనిత వివరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో 2022 నుండి రిక్రూట్‌మెంట్ జరగలేదని పరిపాలనాధికారి చెప్పారు. రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదు అందినదని, కింది స్థాయిలో పోస్టులు తీసినట్లు కమీషన్ సభ్యులు సీతారాం తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ లో జరుగుతున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి ఎస్సీ రోస్టర్ పాయింట్లు అమలు గూర్చి అడిగి తెలుసుకొని రోస్టర్ పాయింట్ అమలు జరగాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ లో జరుగుతున్న పనులు విషయం పై ఈ ప్రొక్యూర్ మెంట్ లో ఎస్సీ కోటాను అమలు చేయాలన్నారు. 2022 నుండి ఇప్పటి వరకు ఎంత బడ్జెట్ ఇందులో 20 శాతం పనులు ఎస్సీలకు కేటాయించారా లేదా బడ్జెట్ వివరాలు కోరారు. ఎపిఈపీడిసియల్ ఎస్ఈ కృష్ణమూర్తి రోస్టర్ పాయింట్ అమలు పై వివరించారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కె. వినాయకం, ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, కార్యాలయాల పరిపాలనాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'క్షయ' రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

- జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఎస్.జీవనరాణి

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 24 :** జిల్లాలో క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, బాధితులకు మెరుగైన చికిత్స అందించడం ద్వారా విజయనగరాన్ని 'టీబీ రహిత జిల్లా'గా తీర్చిదిద్దాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్. జీవన రాణి పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో 'టీబీ ముక్త్ భారత్ అభియాన' 100 రోజుల ప్రత్యేక కార్యక్రమ పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ జీవన రాణి మాట్లాడుతూ జిల్లాలో క్షయ నిర్మూలనకు రూపొందించిన ప్రణాళికలను వివరించారు. ఈ 100 రోజుల కార్యక్రమా న్ని జిల్లాలో మూడు దశల్లో అమలు చేస్తామన్నారు. ముఖ్యంగా హై-రిస్క్ గ్రామాలు, జన సమ్మర్ధం ఎక్కువగా ఉండే ప్రాంతాలు, వ్యాధి సోకే ప్రమాదం ఉన్న వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించి స్క్రీనింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిరోజూ ఒక హై-రిస్క్ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, జిల్లాలోని అన్ని ప్రాంతాలను కవర్ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తగా అందుబాటులోకి వచ్చిన 'హ్యాండ్ హెల్డ్ ఎక్స్-రే'పరికరాన్ని ప్రారంభించారు. దీని ద్వారా క్షేత్రస్థాయిలోనే



త్వరితగతిన పరీక్షలు నిర్వహించే వీలుంటుందని చెప్పారు .పరీక్షలు చేయించుకున్న ప్రతి వ్యక్తి వివరాలను తప్పనిసరిగా 'నిక్షయ' పోర్టల్‌లో నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

క్షయ నివారణలో భాగంగా ఈ ఏడాది అద్భుతమైన సేవలు అందించిన ఉత్తమ ఉద్యోగులకు ఈ కార్యక్రమంలో అవార్డులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణాధికారిణి డాక్టర్ కె.రాణి, అదనపు డీఎంహెచఓ డాక్టర్ సూర్యనారాయణ, జిల్లా రోగనిరోధక అధికారిణి డాక్టర్ అచ్యుత కుమారి, పిఓ ఎన్‌సిడి డాక్టర్ సుబ్రహ్మణ్యం, ఐసీడీఎస్ పీడీ బాలమణి మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన

**దేవరాపల్లి , మార్చి 24 (మనసులో మాట) :** ఆత్మ పథకం సౌజన్యంతో మండలంలోని మారేపల్లి గ్రామంలో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారిణి ఎల్.వై. కాంతమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కోండంపూడి నుండి వచ్చిన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. శ్రీకాకుళం సన్నాలు విత్తనాలకు బదులుగా ఆర్ జె ఎల్ -7034;7039; 7040; 7045 అనే నూతన వంగడాలు ఎక్కువ దిగుబడినిస్తున్నాయని అలాగే తెగుళ్ల



తట్టుకొని చేను పడిపోకుండా ఉంటుందని తెలిపారు. అలాగే వేసవి దిక్కులు 25 నుండి 30 సెంటీమీటర్ల లోతులో చేయాలని తెలిపారు. పి ఎం డి ఎస్ కిడ్స్ కానీ, పిల్లి పెసర, జీలుగా, ఏదైనా ఒక పచ్చిరొట్ట ఎరువుని వేసుకొని 45 రోజులు పంట ఎదిగిన తర్వాత భూమిలో కలిపి దున్నడం వలన భూమి సారవంతంగా తయారవుతుందన్నారు. అలాగే వరిలో కొత్త పద్ధతులు డ్రమ్స్ సిడర్స్ యంత్రాలతో వరుసలో నాటే పద్ధతి, సీజన్లో వారీగా ఏఏపంటలు వేయాలి అన్న విషయాలపై రైతులకు ఈ సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. కిరణ్ కుమార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా కూటమి పాలన : ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

- దేవరాపల్లిలో పబ్లిక్ హెల్త్ యూనిట్ సముదాయం నిర్మాణానికి శంకుస్థాపన

**దేవరాపల్లి , మార్చి 24 (మనసులో మాట) :** ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ మూర్తి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్సీ లో ప్రభుత్వ పబ్లిక్ హెల్త్ యూనిట్(వి కేంద్రీకృత పరీక్ష సముదాయాల ప్రయోగశాల) నిర్మాణానికి ఎమ్మెల్యే బండారు భూమి పూజ చేశారు. ఎన్ హెచ్ ఎం(15వ ఫైనాన్స్) నిధులు రూ.54.50 లక్షల రూపాయలతో ఈ నిర్మాణ పనులు చేపట్టి, అతి త్వరలోనే ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఓ చంద్రశేఖర్, ఎస్ఓ రామచంద్రరావు, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు పెద్దడ వెంకటరమణ, మాజీ ఎంపీపీ



కిలపర్తి భాస్కరరావు, గ్రామ సర్పంచి సబ్బవరపు పెంటమ్మ, మాలిబాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గొర్రుపోటు రామ్మూర్తి నాయుడు, తెదేపా సీనియర్ నాయకులు కర్రి నాయుడు, చల్లా నానాజీ, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రునాయుడు, బండారు రామారావు, సోమిరెడ్డి గోవింద, గుల్లిపల్లి మురళికృష్ణ, కడిమి నాగేశ్వరరావు, పీహెచ్సీ వైద్యులు డాక్టర్ ఈ. పూజ్య మేఘన, డాక్టర్ వనజ, పుష్ప రాజ్, ఆనంద్, తదితర వైద్య బృందం, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో కూటమి ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేదలకు ఇళ్లు, ఇళ్లస్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, సాగుభూమి కేటాయించాలి : మన్మథరావు

**పార్వతీపురం , మార్చి 24 (మనసులో మాట) :** ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేదలకు ఇళ్లు, ఇళ్లస్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, సాగుభూమి కేటాయించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్లు, ఆర్డీవో, మండల, తహసీల్దార్ కార్యాలయాల వద్ద నిర్వహించే ఆందోళనలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మన్మధరావు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ప్రజలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు ఇస్తామని పలు హామీలు గుప్పించారని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఆయా హామీల అమలు పట్ల తాత్సార వైఖరి ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. టిడ్కో ప్రాజెక్టు కింద 2014లో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం భారీ స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టినప్పటికీ, దాదాపు 8 సంవత్సరాలు గడిచినా వాటిని ఇప్పటికీ పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందించ




లేదని, టిడ్కో ఇళ్లను ఈ ఉగాదికి ఇస్తామని కూటమి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించి ఎక్కడా లబ్ధిదారులకు స్వాధీనపరచ కుండా ఉగాది పేరుతో కాలయాపన చేసిందన్నారు. ఇలా ఎన్ని పండగల పేరుచెప్పి లబ్ధిదారులను మభ్యపెడతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. పేదలకు కేటాయించే ఇళ్ల స్థలాలు మంజూరు విషయంలో కూటమి ప్రభుత్వం పలు రకాల షరతులు విధిస్తూ జివో నెం. 23 ద్వారా కాలయాపన చేస్తోందని ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీ ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అంత్యోదయ పథకంలో దేశవ్యాప్తంగా సుమారు 30 శాతం కుటుంబాలు పేదరిక రేఖ (బిపిఎల్) కింద జీవనం సాగిస్తున్నాయని అలాంటి పేద కుటుంబాలకు నివాసం కల్పించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యతగా గుర్తెరగాలని కేరళ ప్రభుత్వం పేదరిక నిర్మూలనలో భాగంగా ఇల్లు లేని కుటుంబాలకు ఇళ్లు నిర్మించే మంచి నిర్ణయం తీసుకుందని అదే విధంగా ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం కూడా ఇల్లు లేని పేదలకు సొంత ఇళ్లు నిర్మించి ఇవ్వాలని లేనిపక్షంలో కనీసం ఇళ్ల నిర్మాణానికి అవసరమైన నిధులను సముచితంగా కేటాయించాలన్నారు. బిపిఎల్ కింద సొంత ఇల్లు లేని కుటుంబాలు ప్రస్తుతం అద్దె ఇళ్లలో నివసిస్తున్నందున, అటువంటి కుటుంబాలను ప్రభుత్వం గుర్తించి వారికి ఇళ్లు నిర్మించి ఇచ్చే వరకు ఇళ్ల అద్దెను ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం గతంలో ప్రకటించిన రూ.4 లక్షల ఆర్థిక సహాయం ఒక్కో ఇంటి నిర్మాణానికి ఏమాత్రం సరిపోదని అందుకోసం గత మూడు బడ్జెట్లలో నిధులు కూడా కేటాయించలేదని ఇనుము, సిమెంట్, ఇసుక వంటి నిర్మాణ సామాగ్రి ధరలు, కూలీల వేతనాలు కూడా పెరిగిన నేపథ్యంలో ఇళ్ల నిర్మాణానికి కనీసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం లక్షలాది మంది దరఖాస్తులు చేసుకున్నప్పటికీ, వాటిపై సరైన పరిశీలన లేదని అర్హులైన వారిని కొత్తగా పెన్షన్ జాబితాలో చేర్చడం లేదని ప్రస్తుతమున్న పెన్షన్లను తగ్గించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని గత రెండు సంవత్సరాల్లో 5,38,634 పెన్షన్లు తొలగించారని మరో 7,45,993 పెన్షన్లను తొలగించే ప్రణాళికలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. దివ్యాంగులకు పెన్షన్ల మంజూరు చేయకుండా పలురకాల ఇబ్బందులకు గురిచేస్తున్నారని, 50సం.లు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెన్షన్ హామీ ఇప్పటికీ అమలులోకి రాలేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా దళిత, గిరిజన వాడల్లో శ్మశాన వాటికలు లేని ప్రాంతాల్లో ప్రభుత్వం తక్షణమే స్థలాలను కేటాయించి అవసరమైన సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్వీఎస్ కుమార్,ఇవి నాయుడు,కూరంగి గోపి నాయుడు, పువ్వల ప్రసాద్, ఎం.గోపాల్,సింహాద్రి దుర్గారావు,బి. రవి కుమార్ రౌతు దుర్గాప్రసాద్, సింహాద్రి కిరణ్ కుమార్, చీపురుపల్లి విజయ్ మహిళలు పాల్గొన్నారు.

## డైట్ లో విద్యార్థులకు అగ్ని ప్రమాద భద్రత అవగాహన

- మాక్ డ్రిల్ నిర్వహణ కార్యక్రమం



**అనకాపల్లి ప్రతినిధి , మార్చి 24 (మనసులో మాట) :** అనకాపల్లి దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ (డైట్ ) అటానమస్ లో మంగళవారం "అగ్ని ప్రమాద భద్రతా అవగాహన, మాక్ డ్రిల్ " కార్యక్రమం ఆగ్నిమాపక సిబ్బంది నిర్వహించడం జరిగింది. అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ లక్ష్మణరావు, సిబ్బంది హాజరై ఇన్స్టిట్యూట్ విద్యార్థులకు, టెక్నిషన్స్ కు అగ్నిమాపక ప్రమాదాలపై అవగాహన, నివారణ చర్యలు , తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఇన్స్టిట్యూట్ లో గల ఫైర్ అండ్ సేఫ్టీ పరికరాలు తనిఖీ చేసి మాక్ డ్రిల్ నిర్వ హించారు. అగ్ని, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు విద్యార్థులు, స్టాఫ్ తక్షణమే తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రాక్టికల్ గా చేసి చూపించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు మాట్లాడుతూ ఇన్స్టిట్యూట్ లో ప్రతీ ఒక్కరూ ప్రమాదముల నివారణ కు మరియు తక్షణమే తీసుకోవలసిన జాగ్రత్తలను మరియు ప్రమాదాలు జరిగినపుడు అందరు ఒకచోటకు చేరుకోవాల్సిన ప్రదేశం వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు ,సిబ్బంది పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## మార్చి 29తో ధాన్యం కొనుగోలు కేంద్రాల మూసివేత

**- జాయింట్ కలెక్టర్ సి.ఎస్వంత్ కుమార్ రెడ్డి**

**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 24 :** పార్వతీపురం మన్యం జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగింపు దశకు చేరుకుందని జాయింట్ కలెక్టర్ సి.ఎస్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జిల్లాలో కొనసాగుతున్న అన్ని రైతు సేవా కేంద్రాలను ఈ నెల 29వ తేదీ సాయంత్రంతో మూసివేయనున్నట్లు జెసి ఒక ప్రకటనలో తెలిపారు.

**రికార్డు స్థాయిలో కొనుగోళ్లు**

ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన 281 రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం భారీ ఎత్తున ధాన్యం సేకరించింది. ఇప్పటివరకు మొత్తం 2.68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, లక్ష్యానికి అనుగుణంగా ప్రక్రియను పూర్తి చేసి. నేరుగా రైతుల ఖాతాల్లోకే నగదు ధాన్యం విక్రయించిన రైతులకు కనీస మద్దతు ధర కల్పించడంలో జిల్లా యంత్రాంగం పారదర్శకతను పాటించింది. మొత్తం చెల్లింపులు: రూ. 617 కోట్లు. లబ్ధి పొందిన రైతులు: 42,309 మందికి ఈ మొత్తాన్ని ఎటువంటి మధ్య వర్తులు లేకుండా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకే జమ చేయడం జరిగింది.రైతులకు తుది అవకాశం ఖరీఫ్ పంటకు సంబంధించిన ధాన్యం ఇంకా ఎవరైనా రైతుల వద్ద మిగిలి ఉన్నట్లయితే, వారు వెంటనే స్పందించాలని అధికారులు సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మార్చి 29 గడువు లోపల సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించి, మద్దతు ధరను పొందవలని, గడువు ముగిసిన తర్వాత కొనుగోలు కేంద్రాలు పనిచేయవని స్పష్టం చేశారు.

## విటిపుట్టులో కార్డన్ సెర్చ్ ఆపరేషన్



**డుంబ్రిగుడ , మార్చి 24 (మనసులో మాట) :** పోతంగి పంచాయతీ లివిటిపుట్టులో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక ఎస్ ఐ సురేష్ ఆధ్వర్యాన కార్డన్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ వజ్రప్రహార్లో భాగంగా ప్రతి ఇంటిని క్షుణంగా ఏపీఎస్పీ సిబ్బందితో తనిఖీలు చేశారు. ఆపరేషన్లో భాగంగా డ్రోన్ సాయంతో క్షుణంగా తనిఖీలు చేయడమే కాకుండా గంజాయి పండించడం, రవాణా వంటి వాటికి పాల్పడ వద్దని సూచించారు గంజాయి వంటి నేరాలకు పాల్పడితే అటువంటి వారిపై పీడీయాక్టు అమలు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం గంజాయి, డ్రగ్స్, సారాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్రత్యేక బలగాలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ వార్షికోత్సవాలు



**విజయనగరం , మార్చి 24 (మనసులో మాట) :** ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ 3రోజుల పాటు నిర్వహించిన 68వ వార్షికోత్సవాలు కొత్తపేట ఆర్యసోమయాజుల కాశీపతీరావు స్మారక భవనంలో అత్యంత ఘనంగా ముగిసాయి. చివరి రోజైన మంగళవారం నాడు హైదరాబాద్ సోదరులలో ఒకరైన దరూరి రాఘవాచారి గాత్రకచేరి జరిగింది. వర్ణం, పరలోకభయా, ఎవరని నిర్ణయించేదిరా తదితర కీర్తనలు ఆలపించి ఆకట్టుకున్నారు.వయొలిన్ పై ఆముదాలవలసకు చెందిన డాక్టర్ మావుడూరు సత్యనారాయణ సహకరించి కీర్తనలకు, రాగప్రస్తార విశేషాలను అలవోకగా అందించారు. మృదంగంపై సంస్థ కార్యదర్శి ప్రఖ్యాత మృదంగ విద్వాంసుడు డాక్టర్ మండపాక రవి కృతులకు అనుగుణంగా చక్కటి సహకారాన్ని అందించి తన్యవర్తనంలో విశేష ప్రస్తార, గతుల మేళవింపుతో ప్రతిభ చూపారు. ఘటం పై సూర్యప్రసాద రావు అద్భుతంగా సహకరించి అటు కీర్తనలకు, తన్యవర్తనంలో మృదంగంతో పోటీపడి వాయించారు. పద్మావతి శారద విద్వాంసులను పరిచయం చేయగా ముఖ్య అతిథిగా ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఇ ఆర్ సోమయాజులు హాజరయ్యారు.సంస్థ అధ్యక్షుడు ధవళ సర్వేశ్వర రావు, కోశాధికారి ధన్వాడ సుధాకర్, సభ్యులు విద్వాంసులను సత్కరించారు. ఈ మూడు రోజులు సంస్థకు, కార్యక్రమాలకు సహకరించిన దాతలను, భవన నిర్మాణానికి సహకరించిన దాతలను సత్కరించారు.

## ఉద్యానవన రంగంలో రాణించే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**- విభిన్న రంగాల్లో మార్పులు వచ్చినా ఉద్యాన రంగానికి తిరుగులేదు**
**- చదువుతో పాటు కళలకు ప్రాధాన్యతనివ్వాలి : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ఉద్ఘాటన**



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 24 :** ఉద్యానవన రంగంలో రాణించే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. విభిన్న రంగాల్లో మార్పులు వచ్చినా ఉద్యాన రంగానికి తిరుగులేదని ఉద్ఘాటించారు. మంగళ వారం డాక్టర్ వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో పార్వతీపురంలోని ఉద్యాన కళాశాలలో 12వ అంతర్ కళాశాల సాంస్కృతిక మరియు సాహిత్య సమ్మేళనం (2025-26) ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), కంప్యూటర్లు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో ఎన్ని విప్లవాత్మక మార్పులు వచ్చినప్పటికీ, ఉద్యాన రంగానికి ఉన్న ప్రాముఖ్యత మరియు ఆవశ్యకత ఎప్పటికీ తగ్గదని అన్నారు. భవిష్యత్తులో వైద్య రంగంలో కూడా రోగ నిర్ధారణ నుండి శస్త్ర చికిత్సల వరకు కంప్యూటర్లే చేసే రోజులు వస్తాయని, కానీ మొక్కల పెంపకం, ఉద్యాన రంగం వంటి ప్రాకృతిక అంశాల్లో మానవ ప్రమేయం,విద్యార్థుల నైపుణ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ రంగంలో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక, సాహిత్య రంగాల్లో కూడా తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. ఏ పని చేసినా అత్యుత్తమంగా చేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్లాలని, ఇక్కడ ప్రదర్శించే ప్రతిభ జాతీయ స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఉద్యానవన విద్య అభ్యసించే విద్యార్థులు ప్రకృతికి అత్యంత సమీపంలో ఉండటం ఒక అదృష్టమని, ఈ రంగం మానసిక ప్రశాంతతను ఇస్తుందని చెప్పారు. ప్రస్తుత కాలంలో కోట్లు సంపాదించిన వారు కూడా తిరిగి ప్రకృతి ఒడిలోకి (ఫార్మ్ హౌస్‌లు, తోటల పెంపకం) వస్తున్నారని, అందుకే హార్టికల్చర్ చదివే విద్యార్థులే రేపటి భవిష్యత్తు అని కొనియాడారు.

**ముస్తాబు కార్యక్రమంలో ఉద్యాన కళాశాల భాగస్వామ్యం**

జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ముస్తాబు' కార్యక్రమం ద్వారా అనేక గ్రామాలను ఇప్పటికే సుందరీకరించామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రులను కూడా ఉద్యాన మొక్కలు, పూలతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఉద్యాన విశ్వవిద్యాలయ క్యాంపస్‌లను కూడా అదే స్థాయిలో పచ్చదనంతో, రంగురంగుల పూల మొక్కలతో ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, తమలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు కళలు, క్రీడలు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయ స్థాయిలో చదువుకునే రోజుల్లో ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల జీవితంలో తీపి జ్ఞాపకాలుగా నిలిచిపోతాయని అన్నారు. విద్యార్థులపై చదువుల ఒత్తిడి తగ్గించేందుకు, వారిలో ఉత్సాహాన్ని నింపేందుకు కళలు ఒక గొప్ప సాధనమని పేర్కొన్నారు. మన్యం జిల్లాలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా "మన్యం డ్యాన్స్" మరియు "ఆనందలహరి" వంటి కార్యక్రమాలను రూపొందించామని, దీని ద్వారా విద్యార్థులు ప్రతి వారం తమ నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశం కలుగుతుందని తెలిపారు. కళలు మన జీవనశైలిలో భాగం కావాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ ఉద్యాన కళాశాలల నుండి ఎంపికై, ఇక్కడ తమ ప్రతిభను చాటిన విద్యార్థులందరినీ ఆయన అభినందించారు. అంతకుముందు జిల్లా నలుమూలల నుండి వచ్చిన విద్యార్థులు తమ కళా ప్రదర్శనలతో అలరించారు. విజేతలకు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని మెరుగైన ప్రదర్శనలు ఇవ్వాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, విశ్వవిద్యాలయ డీన్, ప్రజా ప్రతినిధులు, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగండువ గ్రామంలో వీధి దీపాల లేమితో గిరిజనుల ఆందోళన

**- ఎన్నాళ్లు చీకటి రాత్రులు**
**- స్తంభలు ఉన్న వీధి లైట్లు లేక దర్శనమిస్తున్న దృశ్యం**
**- ఊరంతాటికీ ఒకటే లైటు దర్శనమిస్తున్న దృశ్యం**



**హుకుంపేట , మార్చి 24 (మనసులో మాట) :** మండలంలోని శోభకోట పంచాయతీ పరిధిలోని కాంగండువ గ్రామంలో వీధి దీపాలు లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో ఒకే ఒక్క విద్యుత్ స్తంభానికి మాత్రమే లైట్ ఏర్పాటు చేయగా, మిగిలిన స్తంభాలు వీధి దీపాలు లేక చీకటిలోనే మగ్గుతున్నాయి. రాత్రి వేళల్లో గ్రామం పూర్తిగా అంధకారంలో మునిగిపోతుండడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. అడవి మధ్యలో ఉన్న గ్రామం కావడంతో రాత్రి సమయంలో పాములు, తేళ్లు, ఇతర మృగాలు గ్రామంలోకి వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. చిన్నపిల్లలు, మహిళలు భయంతో బయటకు రావడానికి కూడా సంకోచిస్తున్నారు. పలుమార్లు గ్రామ సర్పంచ్‌ను సంప్రదించి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ, "తీసుకువస్తాం" అనే హామీలే తప్ప ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. రాత్రి పడితే గ్రామం చీకటిమయంగా మారిపోతుందని, ఉదయం వెలుగు వచ్చే వరకు భయంతో గడపాల్సి వస్తోందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, సర్పంచ్ స్పందించి గ్రామంలో వీధి దీపాల సమస్యను పరిష్కరించాలని చిట్టిబాబు, మోహన్, సూర్యకాంతం, మీనా, కీర్తి, ప్రశాంతి, రోజా తదితరులు కోరుతున్నారు.

## తక్కువ ధరకు రైతులకు నాణ్యమైన వస్తువులు : చౌదరి అవినాష్



**శ్రీకాకుళం , మార్చి 24 (మనసులో మాట) :** తక్కువ ధరకు రైతులకు నాణ్యమైన వస్తువులు అందిస్తున్నట్లు డిసిఎంఎస్ అధ్యక్షులు చౌదరి అవినాష్ వెల్లడించారు. మంగళవారం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ, ప్రధాన కార్యాలయంలో 69వ ద్వితీయ వార్షిక మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సభ్యులుగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా జిల్లాలో ఉన్న రైతులకు అవసరమగు పాడి రైతులకు కావలిసిన పశువుల ధాణ, టార్పాలిన్స్, మొదలైన వ్యాపారాల సంఘం ద్వారా చేసినచో తద్వారా పిఎసిఎస్ లు, డిసిఎంఎస్ లు ద్వారా ఆదాయం వచ్చుటయే కాకుండా రైతులకు తక్కువ ధరకు నాణ్యమైన వస్తువులు సరఫరా చేయగలుగుతామన్నారు. అంతేకాకుండా అరసవల్లి సంఘ ఆవరణలో ఉన్న పూర్వపు రైస్ మిల్లును కళ్యాణమండపంగా తయారు చేసి ప్రజలకు అందుబాటులో ధరలో ఇచ్చుటకు అవకాశం ఉంటుందని చెప్పారు. జిల్లాలో గల డిసిఎంఎస్ అమ్మకం కేంద్రాలకు సీసీ కెమెరాలు, pos Software, నగదు చెల్లింపులకు ~= ఫ్రీసేవలను ఏర్పాటు చేయుటకు కూడా సభ్యులతో చర్చించడం జరిగిందన్నారు.

పాలకొండలో గల సంఘం స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఇంజనీర్ వారి ఎస్టిమేషన్ ప్రకారం 90 లక్షలు అంచనా వ్యయంతో మహాజన సభ సభ్యులతో చర్చించుట జరిగినట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి త్రినాథ స్వామి, డీసీసీబీ సిఈఓ డి. సత్యన్నారాయణ, మహాజన సభ సభ్యులు, సహకార శాఖ అధికారులు, సంఘ బిజినెస్ మేనేజర్ మార్పు జగ్గు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ప్రజా ప్రతినిధులకు శిక్షణ

**డుంబ్రిగుడ ,మార్చి 24 (మనసులో మాట) :** మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్(ఆర్ఎస్సీ), సుస్థిర అభివృద్ధి లక్ష్యం (ఎల్ఎస్ఎజీ)లపై శిక్షణ నిర్వహించనున్నామని ఎంపీడీఓ విశ్వనాథ్ తెలిపారు. గ్రామ పంచాయతీల బలోపేతం, స్థానిక సమస్యలను గుర్తించి స్థానికంగానే పరిష్కరించుకునేలా గ్రామాల స్వయం అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ ఉంటుందని, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## ఎలినినో విపత్తు పై అప్రమత్తత అవసరం

**- వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**
**- కౌమర దశలో గర్భధారణ దుష్ప్రభావాలపై అవగాహన పెంచాలి : జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి మార్చ్ 24 :** వాట్సప్ గవర్నెన్స్ సేవలు పెరగాలని రెవిన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. దీనిపై ఆర్.డి.ఓ లు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అలాగే పబ్లిక్ పోజిటివ్ పెర్సప్షన్ లో కూడా జిల్లాకు మంచి ర్యాంకింగ్ వచ్చేలా పని చేయాలన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరం లో పి.జి.ఆర్.ఎస్. సమీక్షలో భాగంగా అధికారులతో పలు అంశాల పై సమీక్షించారు. ప్రతి నెల కొన్ని కాంపెయిన్ అంశాల పై పబ్లిక్ పోజిటివ్ పెర్సప్షన్ క్రింద ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం తీసుకుంటోందని, అందులో ప్రతికూలంగా ఉన్న అంశాల పై అధికారులు దృష్టి పెట్టి వచ్చే వారానికి రాంక్ మెరుగుపడేలా పని చేయాలనీ సూచించారు. కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ లో ఏ, బి, సి గ్రేడ్ నుండి ఏ ప్లస్ గ్రేడ్ లోకి రావాలని , ఇచ్చిన లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. కుటుంబ సర్వే 99 శాతం పూర్తి చేసుకొని రాష్ట్రం లో మొదటి స్థానం లో ఉన్నామని, అయితే విద్యార్హతలు కాలమ్ లో కొన్ని చోట్ల సరిగా నింపలేదని మరల సర్వే చేయమన్నారని, ఈ వివరాలను ఈ నెల 30 వ తేదీ లోపల పూర్తి చేయాలని తెలిపారు. ఇంకనూ 87 శాతం పూర్తి చేయవలసి ఉందని, రోజు వారీ లక్ష్యాలను నిర్దేసించుకొని గడువు లోపల సర్వే పూర్తి చేయాలనీ తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు తమ పర్యటనలో ఈ అంశాన్ని సమీక్షించాలని ఆదేశించారు. ఎలినిన్ హేచ్చరికలు ఉన్న దృష్ట్యా అధికారులంత ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, ఎలినిన్ ప్రభావం తో ఎక్కువ రోజులు డ్రై డేస్ గానీ లేదా భారీ వర్షాలు ఎక్కువ రోజులు కురవడం గానీ జరుగుతుందని తెలిపారు. దీనిని ఎదుర్కొనడానికి ప్రతి కార్యాలయం నుండి సచివాలయం వరకు వన్ కాంటాక్ట్ పర్సన్ ను నియమించుకోవాలని, అలాగే జిల్లా, మండల స్థాయి లో విపత్తు నిర్వహణ పై సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామాల్లో, మున్సిపాలిటీలలో తాగు నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన నీటిని, తగినంత సరఫరా జరిగేల చూడాలని ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులకు, మున్సిపల్ కమీషనర్లకు ఆదేశించారు. ఎక్కడైనా ఒక్క కేసు నమోదైన్స్ వెంటనే మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలనీ సూచించారు.

**వడదెబ్బకు కాకుండా వేసవి ప్రణాళిక :**

వేసవి కాలం లో వేడి గాలులు, అధిక ఉష్ణోగ్రత కారణంగా వడ దెబ్బకు గురయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రతలు తీసుకునేల అవగాహన కలిగించాలని కలెక్టర్ తెలిపారు. వడదెబ్బకు గురైన వ్యక్తికి ఏ విధంగా ప్రథమ చికిత్స అందించాలనే అంశాల పై ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అవగాహన కలిగించాలన్నారు.ఉపాధి హామీ కూలీలకు ఎండా తగలకుండా సమయాన్ని ఏర్పాటు చేయాలనీ, ఓ.ఆర్.ఎస్ , మజ్జిగ ఏర్పాటు చేయాలనీ తెలిపారు. బస్సు , రైల్వే స్టేషన్లలో చలి వెంద్రాలను ఏర్పాటు చేయాలనీ అన్నారు. అన్ని శాఖల సమన్వయం తో వడ దెబ్బ తగలకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలన్నారు. అందుకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కౌమార దశలో గర్భధారణ దుష్ప్రభావాల పై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. కౌమార దశలో గర్భధారణ బాలికల ఆరోగ్యం, భవిష్యత్తు పై తీవ్ర ప్రమాదం చూపుతుందని అన్నారు. అందుకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సమావేశం లో జే.సి సేదు మాధవన్, డి.ఆర్.ఓ సత్తిబాబు , సి.పి.ఓ బాలాజీ, విజయనగరం ఆర్డీ.డి.ఓ వెంకటేశ్వర రావు, డి.ఎం.హెచ్.ఓ డ. ఈవన రాణి, ఐ.సి.డి.ఎస్ పి.డి బాలామణి , జిల్లా అధికారులు పాల్గొన్నారు. వర్చువల్ గా తహసిల్దార్లు, ఎం.పి.డి.ఓ లు, మున్సిపల్ కమీషనర్ లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : కె.ఎస్.ఎస్. ప్రసాద్

**- యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్**



**నెల్లిమర్ల , మార్చి 24 (మనసులో మాట) :** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం నెల్లిమర్ల మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని ఎంఆర్సీ వద్ద యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాధ్ నాయకత్వంలో 'రణభేరి' పేరుతో భారీ నిరాహార దీక్ష చేపట్టారు. నిరసన శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన కె.ఎస్.ఎస్. ప్రసాద్, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని విమర్శిస్తూ పలు కీలక డిమాండ్లను లేవనెత్తారు. 12వ పీఆర్సీ కొత్త పీఆర్సీని వెంటనే ప్రకటించి, అమలు చేయాలని కోరారు. నిలిచిపోయిన డీఏలను, ఇతర ఆర్థిక బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు సంబంధించిన మెమో 57ను వెంటనే అమలులోకి తీసుకురావాలని కోరారు. సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే ప్రధాన డిమాండ్లను ఆయన నొక్కి చెప్పారు. ఐక్యంగా సాగిన నిరసన ?ఈ రణభేరి కార్యక్రమంలో కేవలం ఉపాధ్యాయులే కాకుండా, వివిధ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులు కూడా పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెల కోసం కలిసికట్టుగా పోరాడతామని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మద్దిల సత్యనారాయణ, గొర్లి మధు, జిల్లా కార్యదర్శి సూర్యారావు, ఏపీఎస్జీవో జిల్లా ఉపాధ్యక్షుడు లెంక తౌడు, ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఏ మాధవి, ఎపిజిఈఏ నెల్లిమర్ల తాలూకా అధ్యక్షుడు వీరన్న దొర, ఎపియన్ జిజిఒ నెల్లిమర్ల తాలూకా కార్యదర్శి మోహన్ రావు, యుటిఎఫ్ మండల నాయకులు యస్ చలపతిరావు, బి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మిమ్స్ అకడమిక్ డైరెక్టర్ ప్రొ.వేణుగోపాలరావుకు ప్రతిష్టాత్మక అవార్డు



**నెల్లిమర్ల , మార్చి 24 (మనసులో మాట) :** స్థానిక మిమ్స్ వైద్య కళాశాల అకడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ వేణుగోపాలరావు తన్నీరుకు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు లభించింది. అనస్థీషియా వైద్య శాస్త్ర బోధన విభాగంలో వేణుగోపాలరావు అందిస్తున్న విశేష సేవలను తమిళనాడు రాష్ట్రంకోయంబత్తూర్ కేంద్రంగా పనిచేస్తున్న నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎంటర్ పెన్యూర్షిప్ డెవలప్మెంట్ (ఎన్.ఎఫ్.ఇ.డి ) సంస్థ ప్రతినిధులు గుర్తించి ప్రొఫెసర్ వేణుగోపాల్ రావుకు అవార్డును ప్రకటించారు. కోయంబత్తూర్ లో ఇటీవల జరిగిన గ్లోబల్ కాంక్లేవ్ ఆన్ సస్టైనబుల్ డెవలప్మెంట్ సదస్సులో 39వ సమగ్ర జాతీయ అవార్డు 2026 ను సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. గణేషన్ చేతుల మీదుగా ప్రొఫెసర్ వేణుగోపాలరావు అందుకున్నారు. కార్యక్రమంలో భాగంగా అవార్డును, ప్రశంస పత్రాన్ని జ్ఞాపికను వేణుగోపాలరావుకు సంస్థ ప్రతినిధులు అందజేశారు. ఆయనను ఘనంగా సత్కరించారు. అనస్తీసియా వైద్యశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ వేణుగోపాలరావు అందిస్తున్న బోధనా సేవలు, పరిపాలన తీరును గుర్తించి ఈ అవార్డును అందజేసినట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఇవే కాకుండా 2009 లో ప్రొఫెసర్ వేణుగోపాలరావు పంజాబ్ లోని లుథియానా సిఎంసి మెడికల్ కళాశాల యాజమాన్యం నుంచిమెడికల్ ఎడ్యుకేషన్, లీడర్షిప్ ప్రోగ్రాంలో భాగంగా ఫెయిమర్ ఫెలో అవార్డును కూడా అందుకున్నారు. అలాగే 2012లోఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికిఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్తీషియాలజిస్ట్ సంఘానికి అధ్యక్షుడిగా కూడా వ్యవహరించారు. మిమ్స్ వైద్య కళాశాలకు కొద్ది సంవత్సరాలుగా డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న ప్రొఫెసర్ వేణుగోపాలరావుకు జాతీయస్థాయి అవార్డు రావడం పట్ల మిమ్స్ వైద్య కళాశాల చైర్మన్ అల్లూరి సత్యనారాయణ రాజు, మేనేజింగ

## మండలంలో ప్రారంభమైన ఇటుకల పండగ

**డుంబ్రిగుడ , మార్చి 24 (మనసులో మాట) :** ఆదివాసి గిరిజన సంప్రదాయబద్ధంగా జరిగే ఇటుకల పండగ మండలంలో ప్రారంభమైంది. ఈ పండగను పురస్కరించుకుని తితలంగి పంచాయతీ గ్రామంలో రోడ్డు వద్ద మహిళలు రోడ్డుకు అడ్డంగా కాళ్లతో గేట్లు ఏర్పాటు చేసి పజోర్లను వసూలు చేశారు. ఈ పండుగ సుమారు నెలరోజులపాటు గిరిజన ప్రాంతంలో ఉంటుంది. ప్రాంతాలవారీగా నెలరోజులపాటు పండగను జరుపుకుంటారు. ప్రస్తుతం కితలంగి పంచాయతీ ఏరియాలో పండగ ప్రారంభమైంది.

KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక

## చేయి చేయి కలుపుదాం క్షయ వ్యాధి రహిత భారతాన్ని నిర్మిద్దాం

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి హైమావతి



**అనకాపల్లి రూరల్ , మార్చి 24 (మనసులో మాట) :** చేయి చేయి కలుపుదాం క్షయ వ్యాధి రహిత భారతాన్ని నిర్మిద్దాం అంటూ అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని డాక్టర్ హైమావతి పిలుపునిచ్చారు. మంగళవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఎన్టీఆర్ ఆసుపత్రి ఆవరణలో జిల్లా క్షయ వ్యాధి నివారణ కేంద్రం (డిఐసి)లో జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారిని డాక్టర్ కే స్వప్న ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి ఎం హెచ్ వో డాక్టర్ హైమావతి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1882 లో ప్రముఖ శాస్త్రవేత్త రాబర్ట్ కోచ్ వ్యాధికి కారకమైన బ్యాక్టీరియాను కనుగొనడంతో వ్యాధి నిర్మూలన చాలావరకు తగ్గించడానికిసాధ్యమైందన్నారు.మరో ముఖ్య అతిథి జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త (డి సి హెచ్ ఎస్) డాక్టర్ సంబాన శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్షయ వ్యాధి నివారణకు అనేక పథకాలు అమలు చేస్తున్నారని వాటిని ఉపయోగించుకోవాలన్నారు. అలాగే క్షయ వ్యాధిపై అవగాహన పెంపొందించడం, నివారణ చర్యలు ఏ విధంగా చేపట్టాలో మార్గ నిర్దేశం చేశారు. జిల్లాలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, క్లస్టర్లు, ఆశా కార్యకర్తలతో కలిసి అవగాహన ర్యాలీని నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి నుంచి అవగాహన బ్యానర్లు, ప్లే కార్డులు పట్టుకొని నినాదాలు చేసుకుంటూ ర్యాలీగా బయలుదేరారు. ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియం వరకు జరిగిన ర్యాలీలో క్షయ వ్యాధిని ఓడించండి దేశాన్ని గెలిపించండి, ఎస్ వి కెన్ అండ్ టీబీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసుకుంటూప్రజలకు అవగాహనకల్పించారు. అనంతరం జిల్లాలోని 53 గ్రామ పంచాయతీలకు టీబీ ముక్త పంచాయతీలుగా గుర్తించి, అవార్డులను, ప్రశంసా పత్రాలను డిఎంహెచ్ఓ హైమావతి చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, డాక్టర్ ధాత్రి ప్రియా, డాక్టరు ఇస్తేరు రాణి,సూరిశెట్టి లక్ష్మీనారాయణ, పెంటయ్య, లక్ష్మి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు మధ్యలో..కరెంట్ స్తంభం

### - 76వ వార్డు ఆపరేషన్ కాలనీలో పరిస్తితి
### - వేసేటప్పుడు రోడ్డు కానరాని దుస్తితి



**గాజువాక , మార్చి 24 (మనసులో మాట) :** జీవీఎంసీ 76 వ వార్డు ఆపరేషన్ కాలనీలో ఇటీవల కొత్త కరెంట్ స్తంభాలు వేశారు. ఈ స్టబాలలో ఒకటి రోడ్డు మధ్యలో వేశారు. రోడ్డుకు అడ్డంగా కళ్లకు కట్టినట్లు కనబడుతున్న ఎందుకు వేశారో అర్థం కాని పరిస్తితి..? అసలు ఈ శివారులో విద్యుత్ స్తంభం అవసరం లేకపోయినా ఎందుకు వేశారు అంటూ కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు..! ఉపయోగం ఉన్న చోట వేస్తే అందరికి ఉపయోగ పడుతుందని, అనవసరం చోట రోడ్డు మధ్యలో వేయడం వలన ఉపయోగం లేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. పెద గంట్యాడ విద్యుత్ శాఖ అధికారులు దృష్టి సారించి విద్యుత్ స్తంభాన్ని మార్చాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## హోంమంత్రి పుట్టిన రోజు సందర్భంగా ఉచిత వైద్య శిబిరం




**ఎస్.రాయవరం , మార్చి 24 (మనసులో మాట) :** రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత గారి జన్మదినం సందర్భంగా రేవుపోలవరం గ్రామంలో మాజీ సర్పంచ్ చోడిపల్లి బంగారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. మెడికవర్ హాస్పిటల్ కుచెందిన ప్రముఖ కంటి,గుండె, కిడ్నీ,గైనిక్ విభాగాల వైద్య నిపుణులు అనారోగ్యంతో బాధపడుతున్న రోగులుకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ నల్లపురాజు సీతారామరాజు వైద్య శిబిరం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ వర్మ, మెడికవర్ హాస్పటల్ వైద్య సిబ్బందితో పాటు గ్రామ పెద్దలు మాధవ, బంగారి, పోలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

### - జిల్లా అధికారులతో అంకార్డ్ సమావేశం : జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**పాడేరు , మార్చి 24 (మనసులో మాట) :** జిల్లాలో గంజాయి వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపడంతో పాటు, క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంకార్డ్ పై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో అవగాహన సదస్సులు, జిల్లాలోని ప్రతి గ్రామంలోనూ, మండలంలో ముఖ్యంగా గంజాయి ప్రభావం ఉన్న ప్రాంతాల్లోని అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి గంజాయి రహితులను గుర్తించి, వారికి కావలిసిన వైద్య సహకారం, అవగాహన కల్పించి గ్రామాలలో గంజాయి వినియోగంపై విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించాలి. గంజాయి వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించాలి. వైద్య శాఖ గంజాయి బారిన పడిన వారిని గుర్తించి, వారికి అవసరమైన కౌన్సెలింగ్ మరియు వైద్య సహాయం అందించడంలో ఆరోగ్య శాఖ అధికారులు చురుకైన పాత్ర పోషించాలని అన్నారు. ప్రత్యామ్నాయ ఉపాధికై గంజాయికి బానిసలైన వారిని కేవలం మందలించడం మాత్రమే కాకుండా, వారిలో మార్పు తెచ్చి సమాజంలో గౌరవప్రదంగా బతికేందుకు తగిన ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను కల్పించాలి. రైతులకు గంజాయి పంటకు ప్రత్యమ్నయంగా సులభతరమైన దిగుబడినిచ్చే ఉజ్జన వన పంటల వైపు ప్రోత్సహించాలి.దీని కోసం వివిధ ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గంజాయి సాగు లేదా విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు మరియు ఎక్సైజ్ శాఖలకు సూచించారు. గ్రామలలో, స్కూల్స్ లో గాంజా నిర్మూలన పై అవగాహన సదస్సులు నిర్వహించినప్పుడు గ్రామస్థాయి అధికారులను, ప్రజా ప్రతినిధి కలుపుకొని అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, అలాగే మండల స్థాయిలో డిగ్రీ జూనియర్ కళాశాలల విద్యార్థులకు, ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినప్పుడు మండల స్థాయి అధికారులు, శాసనసభ్యులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు వంటి ప్రజా ప్రతినిధులతో అవగాహన కల్పించినప్పుడు ప్రజలు గాంజా వినియోగము, వాటి పై కుటుంబ సమస్యలు, ఇబ్బందులు,అనర్థాలపై తెలియజెప్పాల న్నారు. డ్రాప్ అవుట్ పిల్లలకు విద్య పై అవగాహన కల్పిస్తూ 18 సంవత్సరాలు నిండిన వారైతే ఖవృత్తి విద్యలో నైపుణ్యం కలిగే విధంగా అవగాహన కల్పించి వారికి అవసరమైన కోర్సులలో చేర్పించాలన్నారు. గ్రామా ప్రజలకు, స్కూళ్లలో హాస్టల్స్ లో విద్యార్థులకు అవగాహన కల్పించినప్పుడు వారి వద్ద నుండి ప్రజాస్పందన సేకరించాలని అలా సేకరించిన అనంతరం అందుకు సంబంధించిన అధికారులు ఒక నివేదిక రూపొందించుకోవాలని తద్వారా వారికి కావలసిన మౌలిక సదుపాయాల అను రూపొందించి బ్యాంకుల ద్వారా, స్వయం సహాయక సంఘాల గ్రూపుల ద్వారా స్వల్పకాలిక రుణాలను ఏర్పాటు చేసి వారి జీవనోపాధికి తోడ్పడాలన్నారు. జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ అమిత్ బర్దార్ మాట్లాడుతూ గంజాయి నిర్మల కు సంబంధించి ప్రజలకు అవగాహన సదస్సులు, చెక్ పోస్ట్ ల ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ ఇంకను ఏదో ఒక ప్రాంతంలో రవాణా జరుగుచున్న దని వీటిని నిర్మించాలంటే గ్రామస్థాయిలో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి నివాసం ఉంటే అలాంటి వారిని గుర్తించి అధికారులకు సమాచారం ఇచ్చి వారు ఎందుకు వచ్చారు అన్న విషయాన్ని తెలుసుకోవాల న్నారు. గ్రామస్థాయిలో ఇలాంటి విషయాలను ఆశ వర్కర్లు, ఏఎన్ఎం లు, గ్రామ సర్పంచులు గ్రామంలో జరుగుతున్న కార్యక్రమాలపై దృష్టి పెట్టి వారిని గమనించాలన్నారు. చదువుకొని ఖాళీగా ఉన్న విద్యార్థులకు వారికి వృత్తి కోర్సులలో నైపుణ్యత కలిగిస్తే వారు ఇలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బి ఎస్ నందు,డిఎల్పిఓ పి ఎస్ కుమార్, పిడి డ్వామా విద్యసాగర్, పిడి డిఆర్డిఏ వి మురళి, డీఈఓ కృష్ణారావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పీబి కె పరిమిల, ఎల్ డి ఎం మాతు నాయుడు, వైద్య శాఖ,ఎక్సైజ్, పోలీస్,జిల్లా ఉన్నతాధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.



## కృష్ణారాయుడుపేట వంతెన ప్రారంభం నేడు

### - ఎట్టకేలకు ప్రయాణికుల ఎదురుచూపులకు మోక్షం



**దేవరాపల్లి , మార్చి 24 (మనసులో మాట) :** గత కొన్ని నెలల క్రితం ఆనందపురం -కొత్తవలస రోడ్డులో కృష్ణారాయుడుపేట వంతెన కుంగి పోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడి ప్రయాణికులు అవస్థలు పడిన విషయం తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చొరవతో జీవీఎంసీ అధికారులు రూ. 91 లక్షలు మంజూరు చేయడంతో వంతెన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసుకొని బుధవారం ప్రారంభానికి సిద్ధమయ్యింది.

ఆనందపురం- కొత్తవలస రోడ్డు మధ్యలో నూతనంగా నిర్మించిన వంతెన పనులను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, శృంగవరపుకోట శాసనసభ్యులు కోళ్ల లలిత కుమారి తో కలిసి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించనున్నట్లు అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటితో ఈ వంతెన నిర్మాణ పనులు పూర్తి కావడంతో బుధవారం అట్టహాసంగా ప్రారంభించనున్నారు. దీంతో విశాఖ మహానగరం చేరుకునే ప్రయాణికుల కష్టాలు తొలగనున్నాయి.

## నర్సీపట్నం శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి జాతర కరపత్రాలను ఆవిష్కరించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**అనకాపల్లి , మార్చి 24 (మనసులో మాట) :** నర్సీపట్నంలో ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీశ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవాలకు సర్వం సిద్ధమైంది. ఈ ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను, పోస్టర్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. అమ్మవారి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని రకాల సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. మార్చి 24వ తేదీ మంగళవారం సాయంత్రం మొదటి జాగారంతో ఈ మహోత్సవాలు ప్రారంభమై, ఏప్రిల్ 1వ తేదీ బుధవారం వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయని ఆయన తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా మార్చి 31వ తేదీ మంగళవారం రాత్రి 'పెద్ద జాగారం' కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించనున్నారు. ఆ రోజు రాత్రి 9 గంటల నుండి పట్టణంలోని వివిధ కూడళ్లైన యెలమ వీధి, కృష్ణా బజార్, అబిద్ సెంటర్, అయ్యప్ప స్వామి గుడి, రాధామాధవి లాడ్జి, ఆర్టీసీ కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో ప్రముఖ ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో డాన్స్ బేబీ డాన్స్, డాన్స్ హంగామా వంటి పలు స్టేజి ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేశారు. అలాగే రాత్రి 10 గంటల నుండి ప్రముఖ టీవీ ఆర్టిస్టులచే ప్రత్యేక కార్యక్రమాలు, గరగల నాట్యాలు, కోబ్రా నృత్యాలు, శక్తి వేషాలు, నేల డాన్స్ లతో పాటు ప్రత్యేక ఆకర్షణగా 101 డప్పులతో పెద్ద జాగారం కార్యక్రమం జరగనుంది. అమలాపురం గరగల డప్పులు, మహారాష్ట్ర పూణే బ్యాండ్, మహిళల తీన్మార్ తదితర ప్రదర్శనలు భక్తులను అలరించనున్నాయి. ఏప్రిల్ 1వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటలకు కీర్తిశేషులు శ్రీ రుత్తల లచ్చాపాత్రుడు గారి ఇంటి వద్ద నుండి అమ్మవారి జాతర ఘనంగా బయలుదేరుతుంది. రెల్లి వీధి వారి బ్రహ్మాండమైన పూలబాణాల ప్రదర్శన, ఏలూరు వారి కాంతారా, హైదరాబాద్ వారి లేడీస్ కాళీ డాన్స్, విజయవాడ వారి బేతాలుడు సెటప్, కరీంనగర్ వారి లేడీస్ డప్పులు, అమలాపురం వారి గరగల నృత్యాలు, డి.జె. కోలాటం, పూణే బ్యాండ్ మేళాలతో ఈ ఊరేగింపు అమ్మవారి గుడి వద్దకు చేరుకుని సంబరం జరుపుకుంటుంది. అనంతరం రాత్రి 8 గంటలకు నర్సీపట్నం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో 'జిల్ జిల్ జిగా జిగా' పేరిట భారీ సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. కోల్‌కతాకు చెందిన రెయిన్‌బో డాన్స్ గ్రూప్, ఈటీవీ ఢీ-20 డాన్సర్లు, ముంబైకి చెందిన ఇంటర్నేషనల్ డాన్స్ గ్రూపులచే ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. కళ్లు మిరుమిట్లు గొలిపే భారీ బాణాసంచా ప్రదర్శన, అత్యాధునిక లైటింగ్, ఫ్లయింగ్ సౌండ్ సిస్టమ్స్ ఈ జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని శ్రీశ్రీశ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కొరతపై ప్రజలు ఆందోళన చెందొద్దు!


### అధికారులతో సమావేశంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్




**నర్సీపట్నం , మార్చి 24 (మనసులో మాట) :** ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో గ్యాస్ కొరత వస్తుందన్న వదంతులతో ప్రజలు భయాందోళనలకు గురికావొద్దని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కోరారు. మంగళవారం నర్సీపట్నం మండల కార్యాలయంలో స్థానిక ఎంఆర్ఓ, పౌరసరఫరాల శాఖ సిబ్బంది, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులతో ఆయన సమావేశమై క్షేత్రస్థాయిలోని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. యుద్ధం కారణంగా నౌకల రాకపోకలు నిలిచిపోయిన నేపథ్యంలో, గ్రామీణ ప్రాంతాల్లో సరైన అవగాహన లేక అవసరం లేకపోయినా ముందస్తుగా అదనపు సిలిండర్లను బుక్ చేసుకుంటున్నారని, దీనివల్ల అత్యవసరమైన వారికి సప్లైలో ఇబ్బందులు వస్తున్నాయని వివరించారు. కరోనా సమయంలో ఎదురైన పానిక్ పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గ్యాస్ కోసం వచ్చే ప్రజల సౌకర్యార్థం ఏజెన్సీల వద్ద టెంట్లు, తాగునీరు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో డిమాండ్, సప్లైల మధ్య ఉన్న వ్యత్యాసంపై కలెక్టర్, జేసీ, ఆర్డీవో తదితర అధికారులతో చర్చించి, స్పీకర్ అయ్యన్నపాత్రుడు దృష్టికి కూడా ఈ నివేదికను తీసుకువెళ్తామని స్పష్టం చేశారు. ఇదే క్రమంలో నర్సీపట్నం అభివృద్ధిని అడ్డుకునేందుకు స్థానిక మాజీ ఎమ్మెల్యే కోర్టుల ద్వారా కుట్రలు చేస్తున్నారని విజయ్ మండిపడ్డారు. కేవలం 21 నెలల వ్యవధిలోనే మున్సిపాలిటీకి రూ.32 కోట్ల నిధులు తీసుకువచ్చిన ఘనత స్పీకర్ అయ్యన్నపాత్రుడు కే దక్కుతుందన్నారు. నర్సీపట్నం గ్రేడ్-1 మున్సిపాలిటీగా మారకుండా అడ్డుకోవడంతో పాటు, పెద్ద చెరువు వద్ద నిర్మించ తలపెట్టిన సృష్టి క్షేత్రం, ట్యాంక్ బండ్ పనులను సైతం నిలిపివేసేలా ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా నూకాలమ్మ వారి ఆలయాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించామని, అమ్మవారి పండుగను కూడా అంతే వైభవంగా జరుపుకుంటామని తెలిపారు. కుట్రలను ఛేదించి పెద్ద చెరువు వద్ద సృష్టి క్షేత్రం నిర్మాణాన్ని ఖచ్చితంగా పూర్తి చేసి నర్సీపట్నాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని విజయ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తాసిల్దార్ రామారావు, జడ్పిటిసి రమణమ్మ, లాలం శ్రీరంగస్వామి, పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా జెసిబితో బాత్ రూమ్ గది తొలగిస్తున్న ఆక్రమణ దారుడు







**పెదబయలు , మార్చి 24 (మనసులో మాట) :** మండలంలో గంప రాయి పంచాయతీ కేంద్రంలో పూర్వికులు భూ హక్కు లేకుండా గ్రామా కాంటాన్ని 1979 మార్చి నెలలో లో సుమారు 5 సెంట్లు గ్రామ పెద్దల సమక్షంలో విక్రహించి ఉన్నారు ప్రస్తుతం 56 నవావత్సరావుులుగా కొనుగోలు చేసిన గంప రాయి అమ్మన్న కుమారు ని వారసులు స్వాధీనం లో ఉంది 56 ఏండ్లుగా స్వదినంలో ఉన్న 5 సెంట్లకుగాను ప్రభుత్వ సనికి పన్ను చెల్లెస్తూనే ఉన్నారు కానీ గ్రామంకంఠం స్వంతభూమిగా భావించి భూమిని విక్రహించిన జంపరంగి భూమన్న కుమారుడు జంపరంగి క్రన్న వారసులు సంబంధం లేకుండా అన్నదమ్ముల వార సులు జంపరంగి సింహాచలం, జంపరంగి వెంకటరమణాలు బుల్డ్ రోజ్ తీసుకువచ్చి కనీసం మట వరసకు కూడా చెప్పకుండా బాత్రూం గోడను ధ్వంసం చేసారని బాధితురాలి గంపరాయి జ్యోతి , బేబి రానీలు ఆరోపిస్తూ అల్లూరిజిల్లా కలెక్టర్ కీ పాడేరులో గ్రీవెన్స్ పెదబయలు తహసీల్దార్ కార్యాలయానికి పిర్యాదుచేసారూ నిరుపేదవారు కావడంతో న్యాయం జరగడం లో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని భూ రివిన్యూ చట్టం ప్రకారం 12 ఏండ్లు సాగులో ఉన్న భూమి తమకే దక్కుతుందని భూమిపై సంబంధం లేనివారు తాళాదుర్చి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని సంబంధిత అధికారులు చొరవ తీసుకొని భూ హక్కును కల్పించే చర్యలు తీసుకోవాలని బాధితురాలు గంపరాయి జ్యోతి బేబీ రానీలు విలేఖరులకు తెలిపారు

## 'సతివాడలో రైతన్న మీకోసం'



**నెల్లిమర్ల , మార్చి 24 (మనసులో మాట) :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు సంక్షేమమే ధ్యేయంగా చేపట్టిన 'రైతన్న మీకోసం' కార్యక్రమం నెల్లిమర్ల మండలంలో ఉత్సాహంగా కొనసాగుతోంది. మంగళవారం మండలంలోని సతివాడ, నెలివాడ గ్రామాల్లో టిడిపి సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్, ఎఎంసి చైర్మన్ ప్రతినిధి గేదెల రాజారావు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతుల వివరాలను సేకరిస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లిన నాయకులు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు అందిస్తున్న ప్రాధాన్యతను వివరించారు. అర్హులైన ప్రతి రైతుకు పెట్టుబడి సాయం అందేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. మండలంలో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన, భవిష్యత్తు ప్రణాళికలను ప్రజల దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం ప్రకటించిన హామీల అమలు తీరును ప్రజలకు వివరించి, లబ్ధిదారులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి తాడ్డి సత్యనారాయణ, సతివాడ గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కోరాడ శ్రీను, కోటపాటి తిరుపతిరావు మరియు ఇతర స్థానిక నాయకులు, కూటమి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మూడు లక్షలతో షటిల్ టోర్నమెంట్ నిర్మాణం



**చీడికాడ ,మార్చి 24 (మనసులో మాట) :** మండలంలో వరహపురం హైస్కూల్లో షటిల్ టోర్నమెంట్ నిర్మాణం పనులు జరుగు తున్నాయి హైస్కూల్లో షటిల్ టోర్నమెంట్ పిల్లలు ఆడించడానికి ప్రభుత్వం మూడు లక్షలు మంజూరు చేసింది దీంతో పనులు చేపడుతున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి వరహమూర్తి తెలిపారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## పేదలకి ఇళ్ళ స్థలం కోసం సిపిఐ అవిశ్రాంత పోరుబాట

- సిపిఐ విజయనగరం జిల్లా సహాయ కార్యదర్శి, నియోజకవర్గ కార్యదర్శి బుగత అశోక్



**విజయనగరం టౌన్ , మార్చి 24 (మనసులో మాట) :** పేదవాడికి జానెడ జాగా ఇవ్వడానికి నిరాకరిస్తున్న పాలక ప్రభుత్వాలు, వారికి వత్తాసు పలికే అధికారులు విలువైన ప్రభుత్వ వాగు, వంక, చెరువు, రస్తా, అసైన్డ్, దేవాదాయ, ఈనాం, వక్ఫ్ , అటవీ భూములను యదేచ్ఛగా ఆక్రమించి అమ్ముకుని సొమ్ము చేసుకునే భూ మాఫియాకి కొమ్ముకాస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) విజయనగరం జిల్లా సహాయ కార్యదర్శి, నియోజకవర్గ కార్యదర్శి బుగత అశోక్ విమర్శించారు. మంగళవారం ఉదయం విజయనగరం తహసీల్దార్ కార్యాలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) విజయనగరం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో పేదలకు 2 సెంట్లు ఇంటి స్థలం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా ధర్నా చేసి తహసీల్దార్ జె. కూర్మనాథ్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బుగత అశోక్ మీడియాలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రాజకీయ భేషజాలు చూపకుండా ఎటువంటి షరతులు పెట్టకుండా అందరికీ పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు ఇంటి స్థలం ఇస్తాం ! ఇంటి నిర్మాణం కోసం 4 లక్షల ఆర్థిక సహాయం అందిస్తాం, అర్హులందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తాం, ఆర్థిక, రాజకీయ, సామాజిక సమానత్వానికి, సాధికారతకు పెద్దపీట వేస్తామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి ఓట్లు దండుకొని, అందలమెక్కగానే ఎన్నికల వాగ్దానాలు పూర్తిగా పక్కకు నెట్టి ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడడం పరిపాటిగా మారిందని దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హులైన పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం చేయాలని, టిడ్కో ఇళ్ళ లబ్దిదారులకు స్వాధీనం చేయాలని, భూమిలేని నిరుపేదలకు సాగుభూమి పంపిణీ చేయాలని, ఇళ్ళు ఇవ్వకపోతే అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న పేదవారికి ప్రభుత్వమే అద్దె చెల్లించాలని, గుంకలాం, కొండకరకాం, సారిక గుండాల పేట ప్రాంతాల్లో గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇచ్చిన జగనన్న కోలనిల్లో, టిడ్కో మొదలైన కోలనిల్లో కనీస మౌళిక సదుపాయాలైన రోడ్లు, కాలువలు, వీధిలైట్లు, 24 గంటలు త్రాగునీరు అందించి, ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్, అంగన్వాడీ కేంద్రం, విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇంటి స్థలం, ఇల్లు నిర్మాణానికి 5 లక్షలు ఆర్థిక సహాయం అందించాలని, భూమిలేని నిరుపేద రైతులకి సాగుభూమి పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దశల వారీ పోరుబాటకు శ్రీకారం చుట్టిందన్నారు. భూమిలేని నిరుపేదలకు భూమి పంపిణీ చేసే అసైన్మెంట్ కమిటీ పోరాడి సాధించుకుంటే, చట్టాన్ని సమూల మార్పులు చేసి ఫ్రీ హోల్డ్ పేరుతో ఒక్కసారిగా దళితులను భూమికి దూరం చేసే దుస్సాహసానికి ఒడిగట్టారు. పారిశ్రామిక అవసరాల పేరుతో, సంస్థల పేరుతో కార్పొరేట్లకి ఎకరా ఐదు లక్షల విలువ చేసే భూమిని అర్ధ రూపాయికి కట్టబెట్టడం, ఎక్కడ, ఎవరికి భూమి కావాలన్నా దళితులు, పేదల చేతుల్లో ఉన్న భూములే గుర్తుకువచ్చే పాలక ప్రభుత్వాలు ఎవరున్నా దోపిడీలో సారూప్యత, సమన్వయం, సఖ్యతను చాటే మేకవన్నె పులులను ఎదుర్కోవాలంటే సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇంటి స్థలం ఇవ్వకపోతే ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పాతి ఇళ్ళ స్థలాలను, సాగుభూములను మేమే ప్రజలకు, రైతులకి పంచుతామని హెచ్చరించారు. పేదల ఇళ్ళ స్థలాల కోసం కమ్యూనిస్టులు చేస్తున్న ధర్నా కార్యక్రమాలకి వెళ్ళిన వారికీ సంక్షేమ పథకాలను రద్దు చేస్తామని కూటమి పార్టీల నాయకులు ప్రజలను బెదిరింపులకు పాల్పడటం ప్రజలను భయభ్రాంతులకి గురి చేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖుని చేయడమే అని అన్నారు. కమ్యూనిస్టులు ఇలాంటి తాటాకు చెప్పుళ్ళకి భయపడేవాళ్ళు కాదని, 100 ఏళ్ళు సిపిఐ ప్రజాపోరాటల్లో మీలాంటి వాళ్ళని ఎంతోమందిని చేసిందని మండిపడ్డారు. మీకు చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో ప్రజలకి ఇచ్చిన మాట నిలబెట్టుకోండి లేకపోతే సిపిఐ ప్రజల పక్షాన నిలబడి అవిశ్రాంత పోరాటాలు చేస్తునే ఉంటామని బుగత అశోక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ విజయనగరం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.రంగ రాజు, నియోజకవర్గ సమితి నాయకులు పొందూరు అప్పలరాజు, వెలగాడ రాజేష్, బూర వాసు, మద్దుల సూరిదమ్మ, ఎఐవైఎఫ్ సభ్యులు యు. గంగరాజు మరియు పార్టీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సేవలు మరువలేనివి : చింతకాయల విజయ్

### ఘనంగా ఎపిఈఎంజెఎ అనకాపల్లి జిల్లా మహాసభ




**నర్సీపట్నం , మార్చి 24 (మనసులో మాట) :** నర్సీపట్నంలోని కృష్ణా ప్యాలెస్‌లో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ (ఎపిఈఎంజెఎ) అనకాపల్లి జిల్లా మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల సేవలు మరువలేనివని కొనియాడారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా దానిని వెలికితీసి, అధికారుల, నాయకుల దృష్టికి తీసుకువెళ్లడంలో విలేకరులు ఎల్లప్పుడూ ముందుంటారని ప్రశంసించారు. జర్నలిస్టులకు అత్యంత ఉన్నత గౌరవం దక్కాలని తమ సిద్ధాంతాలు చెబుతున్నాయని స్పష్టం చేశారు. చాలామంది సోషలిజం, ఫాసిజం, జర్నలిజం గురించి మాట్లాడుతుంటారని, అయితే జర్నలిజం అనేది అత్యున్నతమైన ఆలోచనలతో కూడుకున్నదని, అలాంటి వ్యక్తిత్వ లక్షణాలు ఉన్నవారి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. ఉదయం ఆరు గంటలకు నిద్రలేచిన వెంటనే వార్తా పత్రికల క్లిప్పింగులు, వార్తా వీడియోలు చూసిన తర్వాతే తన దినచర్య మొదలవుతుందని చింతకాయల విజయ్ తెలిపారు. ప్రజా సమస్యలకు సంబంధించిన వార్తలను ఎప్పటికప్పుడు నాయకులకు, అధికారులకు పంపించడం తనకు అలవాటుగా మారిందన్నారు. 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నారా చంద్రబాబు నాయుడు వద్ద ఒక గంట కూర్చుంటే ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చని, ఆయన వద్ద ఉన్నప్పుడే తనకు ఆ విషయం తెలిసిందని వివరించారు. ఈ రోజుల్లో అన్ని సదుపాయాలు ఉన్నాయని, తాను జార్జ్ వాషింగ్టన్ యూనివర్సిటీలో పొలిటికల్ మేనేజ్మెంట్ చదివానని గుర్తుచేశారు. ఎలాంటి వనరులు అందుబాటులో లేని ఆ కాలంలోనే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కొలంబియా వెళ్లి లైబ్రరీలో కూర్చుని థీసిస్ రాయడం, వివేకానందుడు చికాగోలో అద్భుతమైన ప్రసంగం చేయడం వెనుక వారి ఎంతో కృషి దాగి ఉందని, అలాంటి గొప్ప వారి ఆలోచనలను, సిద్ధాంతాలను ప్రపంచానికి తెలియజేయాల్సిన బాధ్యత జర్నలిస్టుల ద్వారానే నెరవేరుతుందని సూచించారు. వృత్తిపరమైన పనుల్లో తలమునకలై జర్నలిస్టులు తమ ఆరోగ్యంపై తగిన శ్రద్ధ చూపడం లేదని చింతకాయల విజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులందరికీ త్వరలో ఒక హెల్త్ క్యాంపు నిర్వహించాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. విధి నిర్వహణలో ప్రమాదాలకు గురవుతున్న జర్నలిస్టులకు బీమా ఎంతో అవసరమని గుర్తించి, 50 వేల రూపాయల ఇన్సూరెన్స్ కోసం తన సొంత నిధులను అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా తన పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త, కృష్ణా ప్యాలెస్ అధినేత గణపతి రాజు సూర్య బంగార్రాజు మాట్లాడుతూ.. జర్నలిస్టులు ఇంటర్వ్యూలు చేసే సమయంలో అవతలి వ్యక్తులు అసలు అంశాన్ని పక్కదారి పట్టిస్తున్నప్పుడు, తిరిగి వారిని ప్రధాన అంశంపైకి తీసుకురావాల్సిన బాధ్యత విలేకరులదేనని సూచించారు. ఈ మహాసభకు ఎపిఈఎంజెఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల కిషోర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిఈఎంజెఎ స్టేట్ జోనల్ సెక్రెటరీ రామచంద్రరావు, ఏపీయూజే స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ శివప్రసాద్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.బి.ఎల్ స్వామి, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు జోగినాయుడు, ప్రధాన కార్యదర్శి చంద్ర రావు, ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ అధ్యక్షుడు జగదీష్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం అనకాపల్లి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.



## ఆడ లేఘ దూడల ప్రదర్శన కార్యక్రమం




**పాతపట్నం , మార్చి 24 (మనసులో మాట) :** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం ఏ.ఎస్.కవిటీ గ్రామంలో ఆడ లేఘ దూడల ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో జిల్లా పశు ఘనాభివృద్ధి సంస్థ, శ్రీకాకుళం వారి సౌజన్యంతో నిర్వహించారు. గ్రామానికి చెందిన పాడి రైతులు సుమారు 50 మేలు జాతి లేఘ దూడలను ప్రదర్శనలో పాల్గొనిపించారు. ఆరు నెలల నుండి ఒక సంవత్సరం లోపు ఉన్న దూడలను రెండు విభాగాలుగా విభజించి పోటీలు నిర్వహించారు. ఉత్తమ లేఘ దూడలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ నక్క మార్కండేయులు మాట్లాడుతూ, పశువుల సంరక్షణ మరియు పోషణపై రైతులు మరింత అవగాహన పెంపొందించు కోవాలని సూచించారు. ప్రభుత్వం పాడి రైతుల కోసం అందిస్తున్న పథకాలను సద్వి నియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా పశు ఘనాభివృద్ధి శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ సత్యప్రకాశ్ మాట్లాడుతూ, దూడల నిర్వహణ పద్ధతులపై రైతులకు వివరించి, మేలు జాతి పశువుల పెంపకం ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. సీది గ్రామ పశువైద్యాధికారి డాక్టర్ బి. శ్రీవాణి మాట్లాడుతూ, లేఘ దూడలే భవిష్యత్తులో పాడి పశువులుగా మారి రైతులకు ఆదాయ వనరులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. కొరసవాడ గ్రామ పశువైద్యాధికారి డాక్టర్ అనిల్ మాట్లాడుతూ, ఆడ దూడల ఉత్పత్తి పథకం ద్వారా లింగ నిర్ధారిత వీర్యాన్ని ప్రభుత్వం సబ్సిడీపై కేవలం రూ. 150కి అందిస్తున్నదని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పోటీలలో పాల్గొన్న రైతులందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేయడంతో పాటు, దూడల ఆరోగ్యానికి అవసరమైన ఏలికపాముల మందులు, లివర్ టానిక్‌లను పంపిణీ చేశారు. పోటీలో మొదటి బహుమతిని తూలుగు సంజీవరావు, అంపోలు గోపి గెలుచుకోగా, రెండవ బహుమతిని పెద్దింటి తేజేశ్వరరావు, సదా కృష్ణారావు సాధించారు. మూడవ బహుమతిని గడ్డి ఆనందరావు, తూలుగు మన్మధరావు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది మరియు పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల పి ఆర్ సి డిఏ బకాయిలు తక్షణమే చెల్లించాలి

**చోడవరం, మార్చి 24 (మనసులో మాట) :** చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ పి.ఆర్.సి., డి.ఏ... తదితర ఆర్థిక సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిందిగా డిమాండ్ చేస్తూ ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ అక్కునాయుడు ఉమాదేవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నను 12వ పి.ఆర్.సి అమలు కాలేదని, సకాలంలో డిఏలు చెల్లించకుండా వాయిదా వేయడం రిటైర్మెంట్ ఉద్యోగులకు బెనిఫిట్స్ వాయిదా వేస్తుండడం అన్యాయమని తెలిపారు.

తక్షణమే ప్రభుత్వం పి ఆర్ సి కమిషన్ ఏర్పాటు చేయాలని 29% ఐ ఆర్ ప్రకటించాలని, పెండింగ్ డిఏలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో చెల్లించాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ ఏ రామారావుకు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో జి.శాంతిదేవి, ఆడిట్ కమిటీ సభ్యులు సత్తిబాబు, వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు జి.నాగేశ్వరరావు, రామచంద్రరావు, అప్పారావు, సీనియర్ నాయకులు వేగి సూర్యప్రకాష్, చంద్రయ్య, ఎస్ జగ్గారావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామతీర్థంలో గిరిప్రదక్షిణకు కొత్త రోడ్డు



**విజయనగరం , మార్చి 24 (మనసులో మాట) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం మరో చారిత్రాత్మక ఘట్టానికి బుధవారం నాడు వేదిక కానుంది. ప్రతీ సంవత్సరం ముక్కోటి ఏకాదశి నాడు రామతీర్థం కొండ చుట్టూ "గిరి ప్రదక్షిణ" నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వేలాది మంది భక్తుల సౌకర్యార్థం కొత్త తారురోడ్డు నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిచేసింది. ఈరోడ్డును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం నాడు వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి ప్రత్యేక శ్రద్ధతో ఈరోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టి పూర్తి చేశారు. అందుకే ఈ రోడ్డు ప్రారంభోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. వర్చువల్ విధానంలో జరిగే ఈ ప్రారంభోత్సవ వేడుకలను అటు పవన్ కళ్యాణ్, ఇటు నిర్వాహకులు, భక్తులు తిలకించేందుకు వీలుగా భారీ స్క్రీన్ ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. వినూత్నంగా, విశేషంగా జరిగే ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతో పాటు, కార్యకర్తలు, ముఖ్యంగా జన సైనికులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

**రూపకర్త స్వామిజీ...**

రామతీర్థం స్థలానికి, రామగిరి(కొండ)కి వున్న ప్రాసస్త్యాన్ని మాత్రం మొదట గుర్తించినది ఆనందాశ్రమం (పొందూరు) పీఠాధిపతి స్వామీజీ శ్రీనివాసానంద సరస్వతి. రాష్ట్ర విభజన తర్వాత శ్రీరామ నవమి నాడు రాష్ట్ర ప్రభుత్వ అధికార లాంచనాలతో, ముఖ్యమంత్రి చేతుల మీదుగా రామతీర్థంలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించాలనే డిమాండ్ తెరమీదకు వచ్చింది. రామతీర్థం సేవా పరిషత్ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షులు స్వామీజీ శ్రీనివాసానంద సరస్వతి విజయనగరంలో పలు నిరసన కార్యక్రమాలు, భక్తులతో భజనలు, హోమాలు వంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించారు. అయితే ఒంటిమిట్టలో కళ్యాణం జరిపేందుకు ప్రభుత్వం నిర్ణయించడంతో, స్వామీజీ శ్రీనివాసానంద సరస్వతి ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. దాంతో ప్రభుత్వం పునరాలోచించి, ఇక్కడ కూడా ప్రభుత్వ లాంచనాలతో కళ్యాణం నిర్వహిస్తామని ప్రకటించి, దేవాదాయ శాఖ మంత్రి లాంచనాలు అందజేస్తారని ప్రకటించింది. ఈనేపథ్యంలో 2015 మార్చి 28వ తేదీన ఆలయ గ్రౌండ్ లో శ్రీరామ నవమి నాడు మొదట కళ్యాణం నిర్వహి ంచింది. ఈ విజయోత్సాహం తో పాటు, ఇక్కడి ఆలయ విశిష్టత దృష్ట్యా స్వామీజీ రామగిరి చుట్టూ గిరిప్రదక్షిణ కు శ్రీకారం చుట్టారు. కేవలం పదిమం ది సాధువులు, ఇద్దరు హరిదాసులు, ఇద్దరు సేవా పరిషత్ ప్రతినిధులు, ఇద్దరు జర్నలిస్ట్ లతో కలిసి స్వామిజీ అడుగు ముందుకు వేసి గిరిప్రదక్షిణ ప్రారంభించారు. అప్పట్లో ఆలయంలో కీలక ఉద్యోగిగా ఉన్న దివంగాత కె. వెంకటరమణ గారు ఈ కార్యక్రమానికి సహకరిస్తూ, అడవి మార్గంగా ఉన్న చెట్లు-కొమ్మలు కొట్టించి, దారి చేసే ఏర్పాట్లు చేశారు. నడిచే విధంగా బాట తయారైంది. ముచ్చటగా మూడో సారి 2017 ,డిసెంబర్ 29న జరిగిన గిరిప్రదక్షిణ సందర్భంగా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. నాటి నెల్లిమర్ల ఎమ్మెల్యే పతివాడ నారాయణ స్వామి నాయుడు 13 లక్షలు రూపాయలు ప్రభుత్వ నిధులు వచ్చేలా విశేష కృషి చేయడంతో పనులు ప్రారంభించారు. గ్రావెల్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసేందుకు స్థానిక నాయకులు గేదెల రాజారావు, కడగల ఆనంద్ కుమార్, సువ్వాడ రవిశేఖర్, చెరుకూరి శ్రీధర్ విరాళాలు ఇచ్చారు. సుమారు 50 లక్షలు రూపాయలు వరకు ఖర్చుతో గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేశారు. పంచాయాతి రాజ్ ఇంజనీర్లు ఎం.వి. ఎన్.వెంకటరావు, బంగారునాయుడు సలహాలు, సూచనలతో కొండల్లో రోడ్డు వేశారు. మొత్తం మీద మూడో ఏడాది నాటికే ఈ కార్యక్రమంపై విశేష ప్రచారం రావడంతో, ఈ గిరిప్రదక్షిణలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. 2018 సంవత్సరంలో (డిసెంబర్ 18న) ముక్కోటి ఏకాదశి నాటికి, తీవ్రమైన తుపాను ఉన్నప్పటికీ వేల సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో, ఆనాటి గిరి ప్రదక్షిణకు అనూహ్య స్పందన వచ్చిం ది. 2019 లో కరోనా తో లాక్ డౌన్ నిబంధనలు ఉండడంతో బ్రేక్ పడింది. ఆ తర్వాత ప్రతీ ఏడాది నిరాటంకంగా సాగుతుండడం, వేల మంది భక్తులు పాల్గొనడంతో అద్భుతమైన ఆధ్యాత్మిక కార్యక్రమంగా విరాజిల్లుతోంది. ముక్కోటి ఏకాదశి నాడు మెట్లోత్సవం పూజ తర్వాత, స్వామీజీ శ్రీనివాసా నంద సరస్వతి మొదటి మెట్టు వద్ద కొబ్బరికాయ కొట్టి గిరిప్రదక్షిణ ప్రారంభిస్తారు. పల్లకిలో సీతారాముల ఉత్సవ విగ్రహాలను పెట్టి, భజనలు, కోలాటాలు, రామనామ స్మరణతో 8 కిలోమీటర్లు కొండ చుట్టూ కాలినడకన ప్రదక్షిణ చేస్తారు. ఆరోజు వేలమంది భక్తులకు ఆలయ అధికార్లు అన్నదానం ఏర్పాట్లు చేస్తారు. తన నియోజకవర్గం పరిధిలో వున్న ప్రముఖ ఆలయం రామతీర్థం అభివృద్ధి జరగాలన్న ఆకాంక్ష, తపనతో ఎమ్మెల్యే లోకం మాధవి ఆలయ అభివృద్ధితో పాటు, గిరిప్రదక్షిణ రోడ్డు నిర్మాణంపై దృష్టి సారించారు. తారు రోడ్డు నిర్మాణానికి వీలుగా కొన్ని కొండలను తొలిచి, కొత్తగా రోడ్డు వేసేందుకు అంచనాలకు మించిన ఖర్చు కావడం ప్రత్యేక కృషితో నిధులు రాబట్టడం కోసం, మరికొన్ని అడ్డంకులు ఆదిగమించడం కోసం శ్రమించారు. 2024 అక్టోబర్ 18వ తేదీన 2 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో రోడ్డు పనులకు ఎమ్మెల్యే మాధవి శంకుస్థాపన చేశారు. 2025 డిసెంబర్ 30వ తేదీన జరిగిన గిరిప్రదక్షిణ నాటికి పూర్తి స్థాయిలో రోడ్డు నిర్మాణం పూర్తి కానప్పటికీ, భక్తులకు మాత్రం సరికొత్త అనుభూతినిచ్చింది. విశాలమైన రోడ్డుగా, సుందరంగా, ఆహ్లాదంగా భక్తులను ఆకట్టుకుంది. ఎమ్మెల్యే మాధవి తన భర్త ప్రసాద్ తో కలిసి, వేలమంది భక్తులు, అభిమానులు, కార్యకర్తలతో కలిసి పాల్గొనడంతో మరింత అనుభూతి పొంది, త్వరితగతిన తారురోడ్డు నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టారు. మొత్తం మీద 3 కోట్ల 40 లక్షలు వ్యయంతో సుందరంగా ఈ రోడ్డు నిర్మాణం పూర్తయింది.



## అధికారులు వినతుల పరిష్కారంలో వేగవంతంగా పని చేయాలి

**ఒకటి తరువాయి**

ఆదేశించారు. ప్రతి వారం పి.జి.ఆర్.ఎస్ పురోగతి పై స్వయంగా సమీక్షిస్తున్నారని ఆయన తెలిపారు. పిజిఆరఎస్ పై ముఖ్యమంత్రి / సి.ఎస్. ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నందున అధికారులు జాగురతతో వ్యవహరించాలని, సమస్యల పరిష్కారంపై అత్యంత శ్రద్ధ వహించాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీదారును కలిసి, మాట్లాడిన తర్వాతనే ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆదేశించారు.

అర్జీదారునితో మాట్లాడిన తేదీ, సమయం కూడా వారి రిపోర్ట్ లో నమోదు చేయాలన్నారు. పిజిఆరఎస్ టోల్ ఫ్రీ నెంబర్ 1100 పై ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ నెంబర్ కు అందిన కాల్స్ కు కూడా సంబంధిత అధికారి సమాధానం సరైన రీతిలో అందజేయవలసి ఉంటుందన్నారు. ఆర్జిదారుల సమస్యల పరిష్కారంపై సంబంధింత అధికారులను తగు చర్యలు, సత్వర పరిష్కారానిని తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీచేసారు. జిల్లా యంత్రాగం జిల్లా కలక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూకి సంబంధించిన వినతులు, అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలు, రైతుల వినతులపై ఆరాతీసి వెను వెంటనే పరిష్కరిస్తున్నందున ప్రజలు ,రైతుల నుండి విశేష స్పందన లభిస్తున్నది. రెవెన్యు వినతులను సత్వరం పరిష్కారిస్తున్నందున ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక మరియు రెవెన్యు క్లినిక్ కార్యక్రమంలలో జిల్లా జాయింటు కలక్టరు సేతు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, జిల్లా స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఇ.మురళి, కళావతి, విజయనగరం ఆర్.డి.ఒ. ఎస్. వెంకటేశ్వరరావు, చీపురుపలి, బొబ్బిలి ఆర్.డి.ఓలు, జిల్లా సర్వే శాఖ ఎ.డి. ఆర్.విజయకుమార్, డిఆర్డిఎ పిడి శ్రీనివాస్ పాణి, హౌసింగు పిడి మురళీధర్, మైక్రో ఇరిగెషను పిడి లక్ష్మీనారాయణ, జెడ్పీ సిఇఒ సత్యనారాయణ, మార్క్ ఫెడ్ మేనేజరు డి.వెంకటేశ్వరరావు, బి.సి.సంక్షేమ అధికారి జ్యోతిశ్రీ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి ఎం.అన్నపూర్ణమ్మ, వ్యవసాయ శాఖ జె.డి.రామారావు, డి.ఎం.హెచ్.ఒ. డా.జీవనరాణి, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎస్. వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సిఇఒ బి.వి.సత్యనారాయణ, జిల్లా అధికారులు, కలక్టరేటు పరిపాలనాధికారి దేవి ప్రసాద్, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## పార్కు ఓపెన్ కాకుండానే.. అర్ధరాత్రి క్రికెట్..పట్టించుకోని అధికారులు

**- చేతివాటం ప్రదర్శిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది**



**గాజువాక , మార్చి 24 (మనసులో మాట) :** జీవీఎంసీ 76 వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీ లో సుమారు పది కోట్ల రూపాయలు తో అల్లూరి సీతారామరాజు పార్క్ ను నిర్మించారు. ఈ పార్కును ఇటీవల రాష్ట్ర మంత్రి నారాయణ, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని ప్రారంబించారు. ఈ పార్కులో ఇంకా చిన్న చిన్న పనులు మిగిలి ఉండడంతో ప్రస్తుతం పార్కును క్లోజ్ చేసి పనులు పూర్తి చేస్తున్నారు.

ఇంత వరకు బాగానే ఉన్నా అర్ధరాత్రి పార్కులో క్రికెట్– గత రాత్రి పార్కు ఆవరణలో పార్కు లైట్ లు వేసి దర్జాగా అర్ధరాత్రి క్రికెట్ ఆడడం మొదలు పెట్టారు. ఈ క్రికెట్ గత రెండు రోజులుగా ఎవరికి జీవీఎంసీ అధికారుల కు తెలియకుండా అంధికారంగా జరుగుతుంది. ఇది కాస్తా గత రాత్రి వెలుగులోకి వచ్చింది. అసలు ఎవరు ఆడించారు.ఎవరి అనుమతి తో ఆడించారు. డబ్బులు తీసుకున్నారా.తీసుకుంటే ఎవరికి ఇచ్చారు.ఇలా చాలా ప్రశ్నలు తలెత్తుతు న్నాయి .పార్కు ప్రారంభం కాకముందే పరిస్తితి ఇలా ఉంటే తరువాత పరిస్థితి ఎలా ఉంటుంది అని పలువురు ప్రశ్నిస్తున్నారు.మరి దీనిపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

## పంటల సాగు విస్తీర్ణం పెంపుపై దృష్టి

**- ప్రతి సోమవారం పీజీఆర్ఎస్ నిర్వహణ: కలెక్టర్ దినేష్ కుమార్**



**పాడేరు రూరల్ , మార్చి 24 (మనసులో మాట) :** జిల్లాలో పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయం, ఉద్యానవనం, పట్టు, పాడి, మత్స్య రంగాల్లో పురోగతి సాధించాలని సూచించారు. నాణ్యమైన విత్తనాలు, భూసార పరీక్షలు, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. రైతులకు తక్కువ వడ్డీ రుణాలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా పంటలు ప్రోత్సహించాలని, వాణిజ్య, సుగంధ పంటల సాగు పెంపుతో ఆదాయం పెరుగుతుందని అన్నారు. సాగునీటి వనరుల కోసం చెక్‌డ్యాంల నిర్మాణం, పునరుద్ధరణ చేపట్టాలని ఆదేశించారు. ఖరీఫ్, రబీ సీజన్లకు విత్తనాలు, ఎరువులు సిద్ధం చేయాలని చెప్పారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ యాప్‌లో ఎక్కువమంది రైతులను నమోదు చేయాలని సూచించారు. ప్రతి సోమవారం మండల స్థాయిలో పీజీఆర్ఎస్ నిర్వహించి, స్థానిక సమస్యలను అక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలకు మెగా జాబ్ మేళా

**అచ్చుతాపురం , మార్చి 24 (మనసులో మాట) :** ఎలమంచిలి నియోజకవర్గం లోగల యువతీ యువకులుఅచ్యుతాపురం మండలంలో గల అన్ని గ్రామాల కూటమి సభ్యులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరూ మీ మీ గ్రామాల నిరుద్యోగ యువతీ యువకులకు ఏపీఐఐసీ ఏపీజెడ్ వన్ స్టాప్ సర్వీస్ సెంటర్లో జాబ్ మేళా జరగడం అని మన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మంచి అవకాశాన్ని కల్పించారు. కావున ఈ యొక్క జాబ్ మేళ కార్య క్రమం లో పాల్గొని ఈ మంచి అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్ మత్తు మందులకు వ్యతిరేకంగా పోరాడుదాం : గని శెట్టి



**వరవాడ , మార్చి 24 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పరవాడ దేశ స్వతంత్రం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా సోమవారం పరవాడ మండలంలో ఫార్మాసిటీ, ఐటిఐ, లంకెల పాలెం, పరవాడ లో డ్రగ్స్ గంజాయి వ్యతిరేక ర్యాలీ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. గంజాయి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడుదాం అని ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ.డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల బారినపడిన యువత, విద్యార్థుల జీవితాలు నాశనమవుతున్నాయి. తమ బిడ్డలపై కోటి ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు ఆవేదన అంతా ఇంతా కాదు. ప్రశాంతంగా, ఆహ్లాదకరంగా వుండే ప్రాంతాలు అశాంతికి నిలయాలుగా మారుతున్నాయి. డ్రగ్స్, గంజాయి వ్యాపార మాఫియా తమ అక్రమార్జన కోసం యువత, విద్యార్థుల నిండు జీవితాలను బలి తీసుకుంటున్నాయి అన్నారు. యువత, విద్యార్థుల బంగారు భవిష్యత్తును కాపాడాలని. తల్లిదండ్రుల ఆశలు నెరవేరాలి. ప్రశాంత, ఆహ్లాదకర వాతావరణం ఏరియాల్లో, విద్యాసంస్థల్లో వుండాలి. మత్తుమందులను తరిమికొట్టాలి. వీటి బారినపడే వారిని నిరోధించాలి. అందుకే "డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు వద్దు. ఆరోగ్యం, జీవితం ముద్దు" అనే లక్ష్యంతో యువత ముందుకు సాగాలని గని శెట్టి పిలుపునిచ్చారు. డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలను వ్యతిరేకించే ప్రతి సంఘం, సంస్థ, సమాజాభివృద్ధి కాముకులు ఈ క్యాంపెయిన్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. డ్రగ్స్, గంజాయి మనిషి ఆలోచనా సామర్థ్యాన్ని, జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతను దెబ్బతీస్తాయి. రోగనిరోధికశక్తి బలహీనపడి అకాల మరణాలు సంభవిస్తాయి. ఊపిరితిత్తులు దెబ్బతింటాయి. క్యాన్సర్, పక్షవాతాలకు గురవుతారు. నిరాశ, మానసిక సమస్యలు పెరుగుతాయి. చదువులు, ఉద్యోగాలు మధ్యలోనే ఆగిపోతాయి. ఆర్థిక ఇబ్బందులు పెరుగుతాయి. కుటుంబ సంబంధాలు కనుమరుగవుతాయి. సమాజంలో చులకనకు, ఛీత్కారానికి గురవుతారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడి అర్థాంతరంగా జీవితాలు ముగుస్తాయి. ఈ దారుణ పరిస్థితులను నివారించాలి. యువత, విద్యార్థులు కావాలని ఎవ్వరూ ఈ మహమ్మారి బారినపడరు. విద్యా సంస్థల్లో గంజాయి మాఫియా విద్యార్థులను టార్గెట్ చేసన్తా అలవాటుచేస్తుంది. ఏరియాల్లో స్నేహితులు, కాలేజీల్లో గ్యాంగులు డ్రగ్స్, గంజాయి వాడకాన్ని ప్రేరేపిస్తారు. ఈ మాఫియా కోట్ల రూపాయిలు వ్యాపారం చేస్తుంది. వీరితో ప్రభుత్వంలోని కొంతమంది పెద్దలకు, కొంతమంది అధికార యంత్రాంగానికి గట్టిబంధం వుంది. సినిమాలు, ప్రసార మాధ్యమాల్లో డ్రగ్స్ ఆకర్షణీయంగా చూపడం, 15–19సం॥లు టీనేజ్ వయస్సులో చదువు, నిరుద్యోగం, పేదరికం, సామాజిక అసమానతలు, మానసిక కృంగుబాటు వుంటుంది. తల్లిదండ్రులు ఇద్దరూ ఉపాధికి వెళితేగాని కుటుంబం గడవని స్థితి. తమ బిడ్డలపై తగిన శ్రద్ధ, పర్యవేక్షణ చూపించ లేకపోతున్నారు. డ్రగ్స్,గంజాయి, మత్తు పదార్థాల మాఫియాను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. కానీ ప్రచార ఆర్భాటం తప్ప వీటిని నిర్మూలించాలనే చిత్తశుద్ధిలేదు. ఈ మాఫియా ఇచ్చే కోట్ల రూపాయల ముడుపులకు ఆశపడి వీరితో సంబంధాలు నెరిపేవారు ప్రభుత్వం, అధికార యంత్రాంగంలో పలువురున్నారు. అందుకే ఈ మాఫియా వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. వేలాదిమంది యువత, విద్యార్థుల జీవితాలను బలితీసుకుంటోంది. కావున గంజాయి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం విస్తృత ప్రచారం నిర్వహించాలని స్కూల్లో కాలేజీల్లో అవగాహన కల్పించాలని మత్తు పదార్థాల గురికాకుండా కౌన్సిలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలని గంజాయి మత్తు పదార్థాల వ్యాపారస్తులపై ఉక్కు పాదం మోపాలని గని శెట్టిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బొద్దపు. శ్రీనివాసరావు, అప్పికొండ గోవిందా, గండేపల్లి రమణ, జి చిట్టిబాబు, ముసలి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ



**ముంచింగిపుట్టు , మార్చి 24 (మనసులో మాట) :** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం సిహెచ్ సి సూపరిండెంట్ వివేక్ ఆధ్వర్యంలో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం నుండి పోలీస్ స్టేషన్ మీదుగా మండల కేంద్రం నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రజలకు అవగాహన పరుస్తూ పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిహెచ్ సి సూపరిండెంట్ వివేక్ మాట్లాడుతూ క్షయ వ్యాధి సోకకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాధి బారిన పడిన వారు వైద్యుల సలహా సూచనలతో మందులు వాడాలని, ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు అవగాహన కల్పించా మన్నారు. రెండు వారాలకు పైబడి దగ్గు బరువు తగ్గిపోవటం ఆకలి మందగించటం జ్వరం ఇటువంటి లక్షణాలుగా ఉంటే తక్షణమే వైద్యులకు సంప్రదించి వైద్య పరీక్షలు చేయించు కోవాల న్నారు.ఈ కార్యక్రమంలో టీబి సూపర్వైజర్లు , వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రహిత జిల్లాకై సమష్టి కృషి అవసరం : డా.కృష్ణమూర్తి నాయక్



**పాడేరు రూరల్ , మార్చి 24 (మనసులో మాట) :** అల్లూరి జిల్లాను క్షయ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ డి. కృష్ణమూర్తి నాయక్ పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా మంగళవారం పాడేరు అంబేడ్కర్ సర్కిల్‌లో బ్రిడ్జ్ నిర్వహించి, అక్కడి నుంచి ఐటీడీఏ కార్యాలయం వరకు భారీ అవగాహన ర్యాలీ చేపట్టారు. వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు క్షయ వ్యాధి నివారణపై నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. ర్యాలీ అనంతరం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ తిరుమని శ్రీపూజ పాల్గొని 'టీబీ ముక్త భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. హ్యాండ్‌హెల్డ్ ఎక్స్‌రేలు, ఏఐ ఆధారిత స్క్రీనింగ్ ద్వారా వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తామని తెలిపారు. మొబైల్ మెడికల్ యూనిట్లు, నిక్షయ్ వాహనాల ద్వారా సేవలు అందిస్తామని పేర్కొన్నారు. క్షయ రోగులకు నిక్షయ్ పోషణ యోజన ద్వారా ఆర్థిక సహాయం, పోషకాహారం అందిస్తు న్నామని అధికారులు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు

## వాలాబు పంచాయతీలో అధికారులు పర్యటన



**దేవరాపల్లి , మార్చి 24 (మనసులో మాట) :** ఆకాల వర్షాలు వల్ల జీడీ తోటలకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని వెంటనే పరిహారం చెల్లించాలని గిరిజన రైతులు సోమవారం వాలాబు పంచాయతీలో మెడకు ఉరితాళ్ళుతో ఆందోళన చేపట్టిన విషయం విధితమే. దీంతో మండల ఆర్టికల్చర్ ఆఫీసర్ కిరణ్మయి గరిసిం గి ఆర్టికల్చర్ సచివాలయం ఉద్యోగి శరత్ కుమార్ కలిసి జీడీ తోటలు పరిశీలించారు. ఈ సంవత్సరం టి దోమ వల్ల, వర్షాలు వల్ల జీడికి నష్టం వచ్చిందని దీనిపై గిరిజనులు నష్టపరిహారం విషయమై జిల్లా అధికారులకు నివేదిక అందిస్తామని అధికారులు తెలిపారు. అధికారులు వెంట వెంట సిపిఎం మండల కార్యదర్శి బి.టి. దొర తో పాటు వివిధ గ్రామాలకు చెందిన బాధిత గిరిజన జీడి రైతులు బలిజ నాగేశ్వరరావు, కథల రాము, దేముడు, సోమల కృష్ణ, దుప్పి సోమయ్య, పంది రాజు, చెరుకు లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## — సృష్టి క్షేత్రం నిర్మాణంపై — మాజీ ఎమ్మెల్యే విలేకరుల సమావేశం



**నర్సీపట్నం , మార్చి 24 (మనసులో మాట) :** నర్సీపట్నం మున్సిపాలిటీ పెద్దచెరువులో సృష్టి క్షేత్రం నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని, కడుతున్న తీరు వివాదాస్పదమని మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం పెదబొడ్డేపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పెద్దచెరువు ఆయకట్టు రైతులు పెద్ద చెరువులో ఏకపక్షంగా నిర్మాణాలు చేస్తున్నారని, అధికారులు స్పందించడం లేదని, మీరైనా న్యాయం చేయాలని తనకు వినతిపత్రం ఇచ్చినట్లు గణేష్ తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారందరి పైన గంటల వ్యవధిలోనే అధి కారుల దాడులు జరిగాయని ఫోటోలు తో వివరించారు. అయితే తాము ప్రజలకు వివరణ ఇవ్వాలని ఈ మీడియా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఎన్ని అడుగుల విగ్రహాలు పెట్టుకున్న తమకు అభ్యంతరం లేదని, సుమారు 500 ఎకరాలకు సాగునీరు అందించే పెద్దచెరువుపై, ఇంత భారీ ప్రాజెక్ట నిర్మాణం చేయాలనుకున్నప్పుడు ఎవరి అనుమతి తీసుకున్నారని నిలదీశారు. ఆయా శాఖల అనుమతి గాని, ఆయకట్టు రైతులతో చర్చించడం గాని, నర్సీపట్నంలో అఖిలపక్ష పార్టీలతో సమావేశం గాని నిర్వహించారా అని ప్రశ్నించారు. తన సొంత గ్రామం బాపిరాజు కొత్తపల్లి చెరువులో విగ్రహం పెట్టడానికి నిర్ణయించి, పంచాయతీ తీర్మానం తీసుకుని, పంచాయతీలో అన్ని పార్టీల నాయకులతో సంప్రదించి, గ్రామ పెద్దలతో మాట్లాడి, అప్పుడు నిర్మాణం చేపట్టానని గుర్తు చేశారు. ఈ మీడియా సమావేశంలో మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, మాజీ వైస్ ఛైర్మన్ కోనేటి రామకృష్ణ, పట్టణ పార్టీ అద్యక్షుడు ఏకా శివప్రసాద్, మాజీ కౌన్సిలర్ బుల్లిదొర పాల్గొన్నారు

## ప్రారంభమైన బిజెపి శిక్షణా తరగతులు



**మాడుగుల , మార్చి 24 (మనసులో మాట) :** బిజెపి దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ మహా అభియాన్ కార్యక్రమం బుధవారం సాయంత్రం మాడుగులలో ప్రారంభమైంది. రెండు రోజులపాటు ఈ కార్యక్రమంలో నిర్వహిస్తారు. దేశవ్యాప్తంగా మండల స్థాయిలో కార్యకర్తలకు శిక్షణ ఇచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా 90 రోజులు పాటు గ్రామాలలో కార్యకర్తలు చేపట్టవలసిన కార్యక్రమాలు , రాష్ట్రంలో బిజెపి చేస్తున్న కార్యక్రమాలు, సోషల్ మీడియా విధివిధానాలు, స్పెషల్ ఇంసెంటివ్ రివిజన్ వంటి వాటిపై తొలిరోజు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా బిజెపి కార్యకర్త సభ్యులు డాక్టర్ జీవీ సత్యనారాయణ హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మనకి బాత్ కార్యక్రమం సద్వినియోగపరచుకోవాలన్నారు. అలాగే సోషల్ మీడియా కన్వీనర్ కొణతాల ప్రసాద్, పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రత్న భారతి తదితరులు కార్యకర్తలకు తగు సూచనలు చేశారు. మండల పార్టీ అధ్యక్షులు మేలిపాక స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పుట్టా గంగయ్య, మండల సంతోష్ సుబ్బలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి మండల సతీష్, వడ్డాది వరలక్ష్మి, గొల్లవిల్లి రాజేష్, రాజు, పి నాగేంద్ర, చల్లా సత్యనారాయణ, ఎస్ వెంకటరాజు, ఎం చాయారం, అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## నిర్వాసితుల సమస్య లు పరిష్కారం పై ప్రకటన చేయకపోవడం అన్యాయం



**నక్కపల్లి , మార్చి 24 (మనసులో మాట) :** సోమవారం నక్కపల్లి మండలం ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ కు భూమి కార్యక్రమంలో పాల్గొన్న ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమం లో రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ ఏర్పాటు కు భూములు, ఇళ్ళు కోల్పోయి, సర్వం త్యాగం చేసిన నిర్వాసితుల సమస్య లు స్పష్ట మైన ప్రకటన చేయకపోవడం అన్యాయాని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. అప్పలరాజు, సిపిఎం మండలం కార్యదర్శి ఎం. రాజేష్ డిమాండ్ చేసారు. ప్రైవేట్ కార్పొరేట్ స్టీల్ ప్లాంట్ కు లక్షలు కోట్లు రూపాయిలు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం నిర్వాసితులను ఆదుకోవడం లో పూర్తిగా విఫలం చెందింది తెలిపారు. మిట్టల్ ప్రైవేట్ స్టీల్ ప్లాంట్ పెట్టే మొదటి విడత ఎనభైవేల కోట్లు పెట్టుబడులలో రాష్ట్ర ప్రభుత్వం నలభై వేల కోట్లు రూపాయలు ప్రభుత్వం రాయితీ ఇస్తుందని, 2200 ఎకరాలు భూములు కు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు మినహాయింపు ఇచ్చారని, పదిహేను సంవత్సరాల పాటు జీఎస్టీ మినహాయింపు,పదిహేను సంవత్సరాలు పాటు విద్యుత్ యూనిట్ ఒక్క రూపాయికే రాయితీ ఇస్తున్నారు, అంతే కాకుండా కంపెనీ కి కావలసిన నీరు లో ఒక కలోలీటర్ కేవలం యాభై పైసలకే పది సంవత్సరాలు పాటు నీరుఅందిస్తున్నారు. అంతే కాకుండా ఎకరా కోటి రూపాయలు విలువ చేసే భూమి కేవలం యాభై ఒక లక్ష రూపాయలకే ఇచ్చారు

ఈ విధంగా ప్రైవేట్ స్టీల్ ప్లాంట్ కు లక్షల కోట్లు రూపాయలు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులను ఎందుకు ఆదుకోవడం లేదని ప్రశ్నించారు. నిర్వాసితులకు ఆర్ కార్డు లు ఇవ్వాలని,నిర్వాసితులకు, స్థానికులకు డబై ఐదు శాతం ఉద్యోగాలు ఇవ్వాలని,వెంటనే స్కిల్ డవలప్ మెంట్ సెంటర్ నిర్మించాలని,వివాహం అయిన ఆడ పిల్లలకు, అర్హత కలిగి ఆర్ అండ్ ఆర్ లిస్ట్ లో పేర్లు లేక ప్యాకేజీ రాని వారికి వెంటనే ప్యాకేజీ చెల్లించాలని, మరియు ప్రస్తుతం చెల్లించిన ప్యాకేజీ ఎనిమిది లక్షల తొంబై ఎనిమిది వేల రూపాయలు తో నిర్వాసితులు ఇల్లు నిర్మించుకోవడం సాధ్యం కాదు కాబట్టి నిర్వాసితులు కోరుతున్న విధంగా పెరిగిన నిర్మాణ సామాగ్రి ధరలకు అనుగుణంగా ప్యాకేజీ ఇరవై ఐదు లక్షలు పెంచి కూటమి ప్రభుత్వం తమ నిజాయితీ నిరూపించుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో యు. దుర్గ,ఎస్. మణిరాజు, ఆర్. హైమ, పి. కళావతి, ఎం. శివమ్మ, ఎం. గౌతమి, ఎస్. నాగదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ లెజెండ్ సమావేశంలో పాల్గొన్న సుందరపు విజయ్ కుమార్



**అచ్చుతాపురం , మార్చి 24 (మనసులో మాట) :** విజయవాడ నోవాటల్ హోటల్ లో జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ అధ్యక్షతన నిర్వహించిన జనసేన లెజిస్లేటివ్ పార్టీ సమావేశంలో పాల్గొన్న..ఎలమంచిలి నియోజకవర్గం శాసన సభ సభ్యులు సుందరపు విజయ్ కుమార్ .

## రైలు ఢీకొని యువకుడి మృతి..నర్సిపురం వద్ద విషాదం



**పార్వతీపురం , మార్చి 24 (మనసులో మాట) :** పార్వతీపురం మన్యం జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొన్న ఘటనలో ఒక యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. స్థానికులు మరియు రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఘటన పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామ సమీపంలో జరిగింది. నర్సిపురం గ్రామానికి చెందిన నారెడ్డి వెంకటేశ్వర్లు (31) అనే యువకుడు మంగళవారం ఉదయం బహిర్భూమికి వెళ్లేందుకు రైల్వే పట్టాలు దాటుతున్నాడు. ఆ సమయంలో ఎదురుగా వస్తున్న రైలును గమనించకపోవడంతో, వేగంగా వచ్చిన రైలు అతడిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న జి.ఆర్.పి (+రా) పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ (ఇఖ) రత్నకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహానికి స్థానిక ఆసుపత్రిలో శవపరీక్ష నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. యువ వయస్సులో ఉన్న వెంకటేశ్వర్లు మృతితో నర్సిపురం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. రైల్వే పట్టాలు దాటే సమయంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని పోలీసులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## గుండె వైద్య సేవల్లో మైలురాయి

### కేజీహెచ్ లో
### 2 కోట్ల హార్ట్ - లంగ్ మెషిన్ ప్రారంభం



**విశాఖపట్నం , మార్చి 24 (మనసులో మాట) :** కింగ్ జార్జ్ హాస్పిటల్ , ఆంధ్ర మెడికల్ కాలేజ్ లోని కార్డియోథొరాసిక్ సర్జరీ విభాగంలో ఆధునిక హార్ట్-లంగ్ మెషిన్ మరియు హీమోథెర్మ్ (టెంపరేచర్ కంట్రోల్ యూనిట్)ను మంగళవారం ప్రారంభించారు. సుమారు ?2 కోట్ల విలువైన ఈ పరికరాలను ఐసిఐసి ఫౌండేషన్ సిఎస్ఆర్ సి ఎస్ నిధులతో అందించింది. ఈ ఆధునిక యంత్రాలతో క్లిష్టమైన ఓపెన్ హార్ట్ శస్త్రచికిత్సలను మరింత భద్రతతో, సమర్థంగా నిర్వహించే సామర్థ్యం ఆసుపత్రికి పెరుగుతుంది. ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక సంక్షేమ శాఖ మంత్రి మరియు విశాఖ జిల్లా ఇన్చార్జ్ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కేజీహెచ్ చరిత్రను ప్రస్తావిస్తూ, ఆంధ్రప్రదేశ్ లో మొదటిసారిగా ప్రత్యేక కార్డియాలజీ మరియు కార్డియోథొరాసిక్ విభాగాన్ని ఏర్పాటు చేసిన ఆసుపత్రి కేజీహెచ్ అని, ఇది దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు దూరదృష్టి ఫలితమని తెలిపారు. మంత్రి కార్డియాలజీ విభాగానికి అదనంగా క్యాథ్ ల్యాబ్ మంజూరు చేయడం, సి ఎస్ ఆర్ ద్వారా కొత్త భవనాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ యంత్రం ద్వారా క్లిష్ట గుండె శస్త్రచికిత్సలను సురక్షితంగా నిర్వహించవచ్చు. అద్దె పరికరాలపై ఆధారపడకుండా ఖర్చులు తగ్గి, సేవలు నిరంతరంగా అందించవచ్చు. ముఖ్యంగా ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద పేద రోగులకు ఈ శస్త్రచికిత్సలు ఉచితంగా అందించడం దుతయు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ , ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ వైస్ చైర్మన్ సీతేశ్ రాజు సుధాకర్ పాల్గొన్నారు. హాస్పిటల్ తరఫున సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి , ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.ఎస్. ఎం. సంధ్యాదేవి , డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్లు డాక్టర్ రాధా కృష్ణన్, డాక్టర్ జి. వసివ లత, డి సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ ఆర్.వి.ఎస్. కుమార్, అడ్మినిస్ట్రేటర్ బి.వి. రమణ , అసిస్టెంట్ డైరెక్టర్ విభాగాధిపతులు హాజరయ్యారు. ఐసిఐసి ఫౌండేషన్ నుండి శివ కుమార్ చిట్టిపోలు, శ్రీవర్దన్ బొబ్బిలి, పక్కి వెంకట సాయి శంకర్, ఎం. రాజనీకాంత్ రెడ్డి, సురేంద్ర పురోహిత్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : ఎంఎం నాయక్



**రంపచోడవరం , మార్చి 24 (మనసులో మాట) :** పోలవరం జిల్లాలోని వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం ఎం నాయక్ పేర్కొన్నారు. మంగళవారం సాయంకాలం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన సెక్టార్ అధికారులతో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసే విధంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం ఎం నాయక్, రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం ఎం నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలోని గిరిజనులకు ఉపయోగపడే విధంగా మంజూరైన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. గ్రామీణ నీటిపారుదల శాఖ, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా వివిధ ఆశ్రమ పాఠశాలలో ఎన్ని మరుగుదొడ్లు కొత్తవి మంజూరైనవి ఎన్ని పూర్తి చేసినది ఇంకా ఎన్ని మరుగుదొడ్లు పూర్తి చేయవలసి ఉన్నది అదేవిధంగా ఎన్ని ఆర్వో ప్లాంట్లు మంజూరైనవి ఎన్ని పూర్తి చేసినవి ఇంకెన్ని పూర్తి చేయవలసి ఉన్నది ఆయన ఆరా తీశారు. ఆశ్రమ పాఠశాలలకు ఇంకా ఏమేమి కావాలో నివేదికలు తయారుచేసి సమర్పించాలని ఆయన అన్నారు. జిల్లాలోని ఎన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలలున్నవి ఎంతమంది విద్యార్థులు ఉన్నది అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ పక్కగా అమలు చేయాలని ఆయన అన్నారు. జల జీవన్ మిసన్ పనులపై ఆయన ఆరా తీశారు. జిల్లాలోని నిరుపేదలకు ఎన్ని గృహాలు మంజజూరు అయినవి ఎన్ని పూర్తి చేసింది ఇంకా ఎన్ని పూర్తి చేయవలసి ఉన్నది అదేవిధంగా మరో మూడు నెలల్లో మంజూరైన గృహాలు పూర్తి చేయాలని ఆయన అన్నారు. పీఎం జన్మన్ పథకం ద్వారా ఎన్ని అంగన్వాడీ భవనాలు మంజూరు అయినవి ఎన్ని భవనాలు పూర్తిచేసింది ఇంకా ఎన్ని భవనాలు పూర్తి చేయవలసి ఉన్నది ఆయన ఆరా తీశారు. జిల్లాలో మొత్తం ఎన్ని అంగన్వాడి కేంద్రాలు ఉన్నవి అదేవిధంగా ఎన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఉన్నవి అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలలో ఎంతమంది బాలబాలికలు ఉన్నది అదేవిధంగా ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు ప్రతిరోజు పౌష్టికాహారం ఏ విధంగా అందజేయుచున్నది ఆయన ఆరా తీశారు. పోలవరం జిల్లాలో ఎన్ని వందన్ వికాస కేంద్రాలు ఉన్నది అదేవిధంగా ఏ విధంగా అభివృద్ధి చెంది ఆయన ఆరా తీశారు. వందన్ వికాస్ కేంద్రాలకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారు చేసి సమర్పించాలని ఆయన అన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా ఈ ప్రాంత గిరిజనులకు కోళ్లు గేదెలు సబ్సిడీపై అందజేయుచున్నది లేనిది ఆయన ఆరా తీశారు. జిల్లాలోని ఎన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నవి అదేవిధంగా ప్రతిరోజు ఎంతమంది హౌస్ పేషెంట్లు వచ్చుచున్నది ఆయన ఆరా తీశారు. ఈ జిల్లాలోని రక్తహీనత లేకుండా ఏ చర్యలు చేపట్టినది అదేవిధంగా ఎంతమంది రక్తహీనత పే సెంట్లు ఉన్నది ఆయన ఆరా తీశారు. సరిగా పనిచేయని ఆశ వర్కర్లను శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పోలవరం జిల్లాలోని ఎన్ని వైద్య పోస్టులు ఖాళీ ఉన్నవి ఆయన ఆరా తీశారు. ప్రతి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యార్థుల వివరాలు అప్లోడ్ చేయాలని అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం 8 9 10 ఇంటర్మీడియట్ విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నది ప్రధానోపాధ్యాయుల లాగిన్ లో అప్లోడ్ చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతిరోజు విద్యార్థులకు మెనూ పక్కగా అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సరిత, జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బివి రమణ, ఐ శ్రీనివాసరావు, తాసిల్దార్ బాలాజీ, డిఇలు భవాని, వెంకటరమణ, సుబ్బారావు, మల్లికార్జున రావు,శివ, సూపర్డెంట్ బి కిషోర్, డి ఆర్ డి ఏ పి డి డి. రత్నాకర్ రావు, రబ్బర్ బోర్డు డివో సుశాంత్ కుమార్ జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి గంట ఆనందరావు, పాల్గొన్నారు.

## సూర్యనారాయణను పరామర్శించిన టీడీపీ నేతలు

**దేవరావల్లి , మార్చి 24 (మనసులో మాట) :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మండల అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ విష జ్వరంతో బాధపడుతూ విశాఖ కేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్, మాడుగుల మాజీ





ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, మంగళవారం ఆసుపత్రిలో సూర్యనారాయణను పరామర్శించారు. ఆరోగ్య విషయంపై ఆయన సతీమణి సత్యవేణిని అడిగి తెలుసుకున్నారు. సూర్యనారాయణ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. సూర్యనారాయణను పరామర్శించిన వారిలో రెడ్డి సూర్యారావు, తమదాన ప్రసాద్, ముక్కు ఈశ్వరరావు, బంటు ముత్యాలరావు, తదితరులు ఉన్నారు.

## నిర్వాసితులకు న్యాయం చేయాలి : సిపిఎం కేంద్ర కమిటీ డిమాండ్

**రంపచోడవరం , మార్చి 24 (మనసులో మాట) :** జల వనరుల ముఖ్య కార్యదర్శి కాంతారావు నిర్వాసిత ప్రాంతాల్లో పర్యటించాలని నిర్వాసితులకు న్యాయం చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాదం మంగళవారం డిమాండ్ చేశారు. మంగళవారం పోలవరం జిల్లా రంపచోడవరం సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లపు వెంకట్ అధ్యక్షతన పోలవరం సిపిఎం జిల్లా కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి హాజరైన పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం మాట్లాడుతూ. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం నేపథ్యంలో సమస్తం కోల్పోయి అనేక జీవచాలుగా బతుకుతున్న నిర్వాసితుల గ్రామాలను కూడా జలవనురుల ముఖ్య కార్యదర్శి సందర్శించాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తుందన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టుకు సంబంధించిన నిర్వాసితుల సమస్యలు ఉన్నాయో అవి పరిష్కరించకుండా ప్రాజెక్టు నిర్మాణం చే పని చేపట్టడం సరికాదన్నారు. 2020 22 చాలా గ్రామాలు ముంపు గురయ్యాయని దాని ఆధారంగా నిర్వాసిత కాలనీ గ్రామాలు నిర్మిస్తాం న్యాయం చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీ హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కాంటూరు లెక్కల పేరుతో కొంతమందికి పరిహారం ఇచ్చి,మరి కొంతమందికి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏవైతే కాలనీలు నిర్మించారో నాసిరకంగానూ, నివాస్ యోగ్యంగా లేవన్నారు. ఆ గ్రామాల్లో ఉండేవారు చాలా ఇబ్బందులు పడుతున్నా రన్నారు. నిర్వాసితుల కాలనీల్లో మౌలిక వసతులు అయిన తాగునీరు, విద్యా,వైద్యం, పాఠశాలలు, అంగనవాడి కేంద్రాలు వంటి కనీస వసతులు కూడా సక్రమంగా లేవని విమర్శించారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం



దాదాపు 25 రకాల నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేసి మోడల్ కాలనీలు నిర్మాణం చేసి అందులో గృహప్రవేశాలు చేయాల్సి ఉండగా అవేమీ ప్రభుత్వానికి పట్టకపోవడం దుర్మార్గ మన్నారు. ఇప్పుడు జన వనరుల మంత్రి రామానాయుడు చత్తీస్గడ్ ,ఒరిస్సా వాళ్లతో మాట్లాడండి అని చెబుతుండడం సరికాదన్నారు. ఒకవైపు కూటమి ప్రభుత్వం ఎండిఏ తో భాగస్వామితో ఉన్నారని మంత్రిగా కొనసాగుతున్నారని క్యాబినెట్లో లావనెత్తి సమస్త పరిష్కరించుకోకుండా ఉండడం రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం కొట్టొచ్చి నట్టు కనిపిస్తుందని విమర్శించారు. అంతేకాకుండా రూ 35 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని కోరుతున్నారని ఇది జాతీయ ప్రాజెక్టు నేపథ్యంలో 56 వేల కోట్ల రూపాయలు ప్రాజెక్టుకు అవసరం ఉందని అంచనా వేశారని సిమ్మెంటు ఇతర ఇతర ధరలు వ్రతంగా పెరిగాయని నిర్వాసితులు కూడా పెరిగారని, దీనిపై ప్రభుత్వాలు దృష్టి సారించాలన్నారు.వీటి అను గుణంగా నిధులు విడుదల చెయ్యాలని, 18,సంవత్సరాలు నిండిన వారికీ గుర్తించి తక్షణమే ప్యాకేజి ఇవ్వాలని ,నిర్వసీత కాలనీ ల్లో మౌ లిక సదుపాయాలు కల్పించాలని,కొత్తగా నిర్మించాబోయే కాలనీ లను త్వరగతిన నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని, నిర్వా సితుల సమస్యలు వెంటనే పరిష్కరించే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధ శుద్ధితో పని చెయ్యాలి డిమాండ్ చేశారు లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో సిపిఎం పోలవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, కార్య దర్శి వర్గసభ్యులు మట్ల వాణిశ్రీపలువురు జిల్లాకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు..ముగిసిన జాతర మహోత్సవాలు

**రంపచోడవరం ప్రతినిధి , మార్చి 24 (మనసులో మాట) :** పోలవరం జిల్లా గొందూరు మాతృశ్రీ గండి పోశమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు మంగళవారంతో ముగిసాయి ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా జాతర మహోత్సవాలు దేవస్థానం అధికారులు నిర్వహించారు. దేవీపట్నం అనగానే మనకు గొందూరు గ్రామంలో గోదావరి నది ఒడ్డున వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం, గండి పోశమ్మ అమ్మవారి ఆలయం గుర్తుకు వస్తుంది. గొందూరు. గ్రామంలో గోదావరి ఒడ్డున గండి పోచమ్మ తల్లి ఉన్నట్టు అందరు భావిస్తుంటారు. గోదావరి గట్టున అమ్మవారికి భక్తులు ఇక్కడ అమ్మవారికి ఆలయం నిర్మించారు. నిత్యం అమ్మవారికి ప్రతి వారం మంగళవారం, ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం కూడా ప్రత్యేకమైన పూజలు చేస్తుంటారు భక్తులు.కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా గండిపోచమ్మ తల్లిగా ఇక్కడ వెలిశారని అందరు భావిస్తారు. వివాహమైనా, సంతాన ప్రాప్తి కొరకు ఇక్కడి



అమ్మవారిని దర్శిస్తే.. కచ్చితంగా కోరికలు తీరుతాయని భక్తులందరికీ ప్రగాఢమైన విశ్వాసం. ఇప్పటికీ కూడా గోదావరి ఒడ్డున సాయంత్రం నుంచి ఉదయం వరకు అమ్మవారు గోదావరి ఒడ్డున తిరుగుతారని భక్తులు విశ్వసిస్తుంటారు. అటువంటి ప్రసిద్ధిగాంచిన ఆలయంలో ప్రతి సంవత్సరం ఉత్సవాలు అత్యంత వైభవగా నిర్వహిస్తారు. ఈ సంవత్సరం గత శుక్రవారం నుండి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు నుండి ఆఖరి రోజు వరకు ఆలయం వద్ద భక్తుల తాకిడి నెలకొంది.. అమ్మవారి మహోత్సవాలు కావడంతో దూర ప్రాం తాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని వేల సంఖ్యలో దర్శించుకున్నారు.మంగళవారం ఆఖరి రోజున సుమారు మూడువేల మంది వరకు అమ్మవారిని భక్తులు దర్శించుకున్నట్లుగా దేవస్థానం అధికారులు తెలిపారు. భక్తుల ద్వారా 12 వేల 490 రూపాయలు ఆదాయం వచ్చినట్లుగా తెలిపారు.

## హోమ్ మినిస్టర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేతలు

**అనకావల్లి టౌన్ , మార్చి 24 (మనసులో మాట) :** ఏపీ రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత జన్మదినం సందర్భంగా వారు ఇంటి వద్ద అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు , ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి చిత్ర పటం అందించి శాలువ తో సత్కరించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ప్రజలకు మరియెన్నో సేవలు అందించాలని శుభాకాంక్షలు తెలియ



జేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కాయల మురళి, జిల్లా టీడీపీ మహిళా నాయకులు పెదపాటి కల్యాణి, బత్తుల లక్ష్మి, టీడీపీ సీనియర్ నాయకులు పైలా గోపి, కాంద్రేగుల దీనబంధు, జొన్నాడ సురేష్, ఎండపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు కలసి కట్టుగా కృషి చేద్దాం : కలెక్టర్ హరేంధిర ప్రసాద్




**విశాఖపట్నం , మార్చి 24 (మనసులో మాట) :** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన క్షయ అవగాహన ర్యాలీనీ మంగళవారం జిల్లా కలక్టరు ఎం.ఎస్.హరెంధిర ప్రసాద్ కలెక్టరేట్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ కు అందరూ కలసి కట్టుగా కృషి చేయాలన్నారు.మన జిల్లాలో గత సంవత్సరంలో 69,495 మందికి టిబి పరీక్షలు నిర్వహించగా 4,957 మందికి 2025వ సంవత్సరంలో వ్యాధి నిర్ధారణ జరిగి, మందులు వాదించడం జరిగిందని తెలిపారు. టిబి మందులు క్రమం తప్పకుండా 6 నెలలు వాడినట్లు అయితే వ్యాధి నుండి త్వరగా కోలుకోవచ్చని తెలిపారు. మందులు వాడకంలో నిర్లక్ష్యం వహిస్తే "మొండి క్షయ"గా పరిగణిస్తుందని తెలిపారు. "టిబి ముక్తి భారత్ అభియాన్"లో భాగంగా వలనరబుల్ పాపులేషన్ అయినటువంటి స్మోకర్స్, డయాబెటిస్, ఆల్కహాల్, 60ం వయసు పైబడిన వారు, పాత టిబి కేసులు, వారి కాంటాక్ట్స్ మరియు టిఎంజి 18 కంటే తక్కువ ఉన్నవారు అందరికీ టిబి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు."ప్రధాన మంత్రి ముక్తి భారత్ అభియాన్"లో భాగంగా టిబి రోగులకు న్యూట్రిషన్ ఫుడ్ బిస్కెట్, కిట్లను, ఓఎన్ఆర్ ఫండ్స్ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. ఎన్ ఎ ఎల్ సి ఓ మరియు సెంట్రల్ వేర్ హౌస్ట్ కార్పొరేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వారి సహకారాన్ని 2025 సంవత్సరంలో 50 లక్షలు విలువైన 8205 మందికి ఫుడ్, బిస్కెట్ అందించడం జరిగిందని తెలిపారు.ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం ర్యాలీ కలక్టరు ఆఫీసు నుండి జిల్లా పరిషత్ వరకు జరిగింది. ప్రతి జిల్లా పరిషత్ మీటింగ్ మీటింగ్ హాలులో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అయినటువంటి డా. పి.జగదీశ్వర రావు మాట్లాడుతూ, క్షయ వ్యాధిని అందరం కలిసి అంతమొందించాలని, క్షయ వ్యాధి రోగుల పట్ల ఎటువంటి చూపకూడదని తెలిపారు. అలాగే వ్యాధి నిర్ధారణ అయిన వారికి త్వరితగతిన మందులు ఇవ్వాలనే వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. మాట్లాడుతూ టిబి లక్షణాలు అయినటువంటి దగ్గు, కఫంలో రక్తపు చారలు, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నయెడల త్వరితగతిన పరీక్షలు చేసుకొని, వ్యాధి నిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. జిల్లా అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్లే ప్రత్యక్ష దేవుళ్లని, టిబి వ్యాధి నిర్ధారించే మరియు చికిత్సను అందించడంలో వారు, వారి యొక్క సిబ్బంది సేవలు అనిర్వచనీయమన్నారు. గవర్నమెంట్ చాతి మరియు శ్వాసకోస వ్యాధుల ఆసుపత్రి పర్యవేక్షకులు డా. సునీల్ కుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణలో పనిచేస్తున్నటు వంటి ప్రతి సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇకపై మనం అందరం మరింత అంకిత భావంతో పనిచేయాలని తెలిపారు .జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టిబి అధికారి డా. ఆర్. రమేష్ మాట్లాడుతూ గత సంవత్సరంలో 69,495 మందికి పరీక్షలు నిర్వహించగా 4,957 మందికి వ్యాధి నిర్ధారణ అయిందని, వాటిలో 4809 మందికి సాధారణ టిబిగా నిర్ధారణ అయిందని, 145 మందికి "మొండి క్షయ"గా నిర్ధారణ అయిందని తెలిపారు. సకాలంలో రోగులకు మందులు అందించడం వలన త్వరగా వ్యాధి నుండి కోలుకోవడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినటువంటి సిబ్బందికి సర్టిఫికెట్లను అందించడం జరిగిందని తెలిపారు. "టిబి ముక్తి భారత్ అభియాన్" లో భాగంగా సుమారుగా 5 లక్షల మందికి పైబడి టిబి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి సెయింట్ జోసఫ్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ సెయింట్ స్కూల్ ఆఫ్ హాస్పిటల్ వారికి, వారి విద్యార్థులకు, మిగతా డిపార్ట్మెంట్ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు


### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో..

# ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం



కాకినాడ (మనసులో మాట) మార్చి 24.. ప్రపంచ క్షయ నివారణా దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా వైద్యానికి శాఖ ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ లో నిర్వహించిన ర్యాలీని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి టి.బి ముక్త్ భారత్ అభియాన్ కింద పౌష్టికాహర కిట్లను టి బి వ్యాధిగ్రస్తులకు అందజేసారు. అనంతరం టి.బి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రామ్ (100 డేస్ కాంపెయిన్) సంబదించిన పోస్టర్ ను ఆయన.. జిల్లా లెప్రసి ఎయిడ్స్ & టి. బి అధికారి డా.ఎస్. చలమయ్య, జీ జీ హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్యతో కలిసి ఆవిష్కరించారు. కాకినాడ కలెక్టరేట్ లో ప్రారంభమైన ఈ అవగాహన ర్యాలీ జెడ్.పి సర్కిల్ వద్ద జీజీహెచ్, ఆదిత్య, రాఘవ, సత్యశ్రీ, వారాహి నేషనల్ మరియు యశోద స్కూల్ ఆఫ్ నర్సింగ్ స్టూడెంట్స్ తో మానవహారం ఏర్పాటు చేసి టి.బిని నిర్మూలించే దిశగా అందరూ కలిసి ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయవ్యాధి లక్షణాల గురించి, టి బి వ్యాధిపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగివుండాలన్నారు. ప్రభుత్వం నుంచి అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. డా.ఎస్.చెలమయ్య మాట్లాడుతూ.. 24 మార్చి 1882 సంవత్సరములో రాబర్టు కాక్ అనే శాస్త్రవేత టి.బి వ్యాధి కారక బ్యాక్టీరియను కనుగొనడం వలన ప్రపంచ క్షయ నివారణా దినోత్సవం జరుపుకుంటున్నా మన్నారు. మన జిల్లాలో ఉన్న అన్ని ఆరోగ్య కేంద్రాలలో టి.బి పరీక్షలు ఉచితంగా జరుగుతున్నాయని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రి లో, టి.బి గుర్తించదగిన వ్యాధిగా టి.బి కేసులను నమోదు చెయ్యడం జరుగుతుందని తెలిపారు.



ప్రభుత్వానికి సంబందించిన టి బి మందులు ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రి అన్ని ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వ్యాది నిరోధిక శక్తి తగ్గినప్పుడు టి.బి. వ్యాధి రావడం జరుగుతుంది. టి.బి. వ్యాధిని గుర్తించడానికి, ఎక్స్-రే, ట్రూనాట్ మరియు సిబినాట్ వంటి అదునాతన పరికరాలను ఉపయోగించుకొని టి బి వ్యాధి ని త్వరగా గుర్తించవచ్చు. టి.బి వ్యాధి మందులు సక్రమముగా వాడకపోతే అది మొండి క్షయ వ్యాధిగా మారుతుం దన్నారు. ఈ కార్యక్రమములో డా. ఎ. విష్ణువర్ధన్, ఆర్.ఎం.సి ప్రిన్సిపాల్, డా.పి సుజాత ,ఎస్.పి.ఎం, హెచ్.ఒ.డి, డా. వెంకట రమణ, ఐ.ఎమ్.ఎ ప్రెసిడెంట్, డా. డి.ఎ.వి. ఎస్.శశి, అకాడమిక్ వైస్ ప్రిన్సిపాల్, రంగరాయ మెడికల్ కాలేజీ, డా.కె.వి.సుబ్బారాజు, డిస్ట్రిక్ట్ ఇమ్యూనైజేశన్ ఆఫీసర్, డా.ఐ. ప్రభాకర్, డి.ఎం.ఒ, డా. ఎం. పవన్ కుమార్, ఐ.ఎమ్.ఎ సెక్రేటరీ, కాకినాడ బిజేపి సిటీ ప్రెసిడెంట్ మాల కొండయ్య, కె. సూర్యచంద్ర, డిప్యూటీ డెమో, జిల్లా లెప్రసి ఎయిడ్స్,టి. బి సిబ్బంది మరియు డి. ఎమ్. అండ్ హెచ్.ఒ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు .



## కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉంటాం

### 12 మందికి బిసిటీ తరపున ఆర్థిక సహాయం - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, (మనసులో మాట) మార్చి 24 :** కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉంటామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 1వ డివిజన్ నారాయణపురం వాంబే గృహాల వద్ద నగర పాలక సంస్థ చేపట్టిన ఆక్రమణల తొలగింపుతో ఉపాధి కోల్పోయిన 12 మందికి వారి కుటుంబ అవసరాల నిమిత్తం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున (బిసిటీ) ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల ప్రయోజనాల కోసం జరుగుతున్నప్పటికీ, వాటి వల్ల ఇబ్బందులు పడుతున్న పేదలను ప్రభుత్వం మరియు తమ ట్రస్ట్ ద్వారా ఆదుకుంటామని చెప్పారు. ఉపాధి కోల్పోయిన వారికి తిరిగి జీవనోపాధి కల్పించేందుకు కూడా సహాయం అందిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం, వారికి అండగా నిలవడం ప్రజా ప్రతినిధిగా తమ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా కష్టాల్లో ఉన్న వారికి బిసిటీ తరపున సహాయం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### పొదుపు సంఘాల మహిళా వ్యాపార అభివృద్ధికి

## సంపన్నకారి పథకం వరం లాంటిది

### - కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ (మనసులో మాట) మార్చి 24..** స్వయం సహాయక సంఘ సభ్యులతో అనుసంధానమైన మహిళా వ్యాపార అభివృద్ధికి కొరకు రూపొందించబడిన ప్రత్యేకమైన సంపన్న కారి కార్యాక్రమం ఒక వరం లాంటిదని జిల్లా కలక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు . స్థానిక కలెక్టరేట్ లో మంగళవారం సంపన్న కారి కార్యక్రమానికి సంబందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాల వ్యాపారాలు ఒక స్థాయి తర్వాత మరింత అభివృద్ధి చెందడానికి సరైన మార్గదర్శకం, వ్యాపార ప్రణాళికలు , మార్కెట్ అంశాలపై అవగాహన లేకపోవడం , పెట్టుబడికి వనరులు లేకపోతే ఆ వ్యాపారాన్ని విస్తరించడం కష్టం గా మారుతుందన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి రూపొందించిన కార్యక్రమమే సంపన్న కారి కార్యక్రమమని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎంపికైన స్వయం సహాయక సంఘ మహిళా వ్యాపార వేత్తలు అనగా 12 లక్షలు పైబడి టర్నోవర్ చేయుచున్న ( సర్వీస్ సెక్టర్ మరియు మ్యానిఫాక్చరింగ్ సెక్టార్ ) మహిళా సంఘ సభ్యురాలికి ఒక పద్దతిగా రూపొందించిన ఇంక్యుబేషన్ సహాయం పూర్తిగా ఉచితంగా అందిస్తామన్నారు . తద్వారా వ్యాపారాలను మార్కెట్ అనుగుణంగా మరింత ఆదాయం పెంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంపికైన వారికి కనీసం 18 నెలలు ఇంక్యుబేషన్ సహాయం అందించడంతో పాటూ లక్ష వరకు గ్రాంట్ లేదా నాలుగు లక్షల వరకు సున్నా వడ్డీ సదుపాయం, వ్యాపార పరంగా శిక్షణ , మార్కెట్ అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు . కాకినాడ జిల్లాలో కూడా ఇందుకు అర్హత కలిగిన సంఘ సభ్యులు ఏప్రిల్ 15 వ తేదీలోగా సంబంధిత వెలుగు మండల మహిళా సమాఖ్య ఆఫీస్ లో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు జి.శ్రీనివాసరావు,అదనపు పథక సంచాలకులు జిలానీ మరియు సిబ్బంది పాల్గొన్నారు .



## పన్ను వసూళ్లపై నిర్లక్ష్యం తగదు

### బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి
### టెలీ కాన్ఫరెన్స్ లో కమిషనర్ రాహుల్ మీనా

**రాజమహేంద్రవరం, (మనసులో మాట) మార్చి 24 :**పన్నుల వసూలులో నిర్లక్ష్యం తగదని.. నెలాఖరుకు వంద శాతం వసూలు లక్ష్యంగా ముందుకెళ్లాలని కమిషనర్ రాహుల్ మీనా ఆదేశించారు. రెవిన్యూ అధికారులు, సిబ్బందితో మంగళవారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పన్ను వసూళ్ల పురోగతిని సమీక్షించి, లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు క్షేత్రస్థాయిలో తిరగాలని సూచించారు. అలాగే ఇటీవల ప్రభుత్వం ఏకమొత్తంగా ఆస్తి పన్ను చెల్లించిన వారికి వడ్డీపై సగం రాయితీ కల్పించడంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. బకాయిల వసూళ్లను వేగవంతం చేయాలని.. ఏడాదికి పైగా నగరపాలక సంస్థకు పన్నులు చెల్లించకుండా ఉన్న మొండి బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నోటీసులు అందుకున్నప్పటికీ నిర్దిష్ట గడువులోగా బకాయిలు చెల్లించని పక్షంలో కుళాయి కనెక్షన్లు నిలిపివేయడం వంటి చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం 8 కుళాయి కనెక్షన్లు నిలిపివేసినట్లు ఈ సందర్భంగా అధికారులు కమిషనర్ కు వివరించారు. అలాగే పన్ను వసూళ్లలో వెనుకబడిన ఏరియాలు, మొండి బకాయిల వసూళ్లపై ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి సాయంత్రానికల్లా నివేదిక అందజేయాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఇంటి, ఖాళీ స్థలాలు, కుళాయి పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు. నెలాఖరులోగా బకాయిలు పూర్తిగా చెల్లించిన వారికి మాత్రమే వడ్డీ రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు. చాలా మంది నెలాఖరు వరకు వేచి చూస్తుంటారని.. ఒకేసారి పన్నులు చెల్లించడానికి రావడం వల్ల సర్వర్లు మొరాయించి ఆలస్యం జరిగే అవకాశం ఉందన్నారు. కావున పన్నులు సమయానికి చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు.

### పిఠాపురం అభివృద్ధిపై ప్రత్యేక అధికారి

## మార్పు కనిపిస్తుందా?



**పిఠాపురం, (మనసులో మాట) మార్చి 24 :** పిఠాపురం పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా నియమితులైన భవాని శంకర్ తన పనితీరుతో పట్టణంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు. మంగళవారం ఆయన పిఠాపురంలోని పలు వార్డులను , పట్టణంలోని పలు పార్కులను, సచివాలయాలను ఆకస్మికంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను స్వయంగా సమీక్షించారు. సమస్యల మూలాలను వెతకడం ద్వారా ఆయన తన 'ప్రత్యేకతను' చాటుకోవడానికి సిద్ధమైనట్లు కనిపిస్తోంది.

**పార్కుల సుందరీకరణపై ప్రత్యేక దృష్టి..**

పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే పార్కుల నిర్వహణపై స్పెషల్ ఆఫీసర్ ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. పలు పార్కులను సందర్శించిన ఆయన, అక్కడ ఉన్న పారిశుధ్యం, మొక్కల పెంపకం, లైటింగ్ ఇతర వసతులను పరిశీలించారు.

**వార్డుల్లో క్షేత్రస్థాయి పరిశీలన..**

1వ వార్డులో పర్యటించిన సందర్భంలో పారిశుధ్యం, డ్రైనేజీలు, మంచినీటి సరఫరా వంటి కనీస సౌకర్యాలను అత్యంత నిశితంగా పరిశీలించారు. కేవలం ఆదేశాలకే పరిమితం కాకుండా, లోపాలను గుర్తిస్తూ మున్సిపల్ కమిషనర్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. సమస్యల పరిష్కారంలో ఆయన చూపిస్తున్న ఈ చొరవ, వ్యవస్థలో మార్పు తెస్తుందని ప్రజలు భావిస్తున్నారు.

**సచివాలయాల్లో జవాబుదారీతనం..**

వార్డు సచివాలయాలు 1, 29, 30లలో ఆయన చేసిన ఆకస్మిక తనిఖీలు సిబ్బందిలో జవాబుదారీతనాన్ని పెంచేలా ఉన్నాయి. రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేయడమే కాకుండా, పెండింగ్‌లో ఉన్న ప్రజా ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలు ఇచ్చే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపేలా ప్రతి ఒక్కరూ విధులు నిర్వహించాలని ఆదేశించారు.

**సమస్యలను తీర్చి.. ప్రత్యేకతను చాటుకుంటారా?**

పిఠాపురం ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మార్పును ఈ స్పెషల్ ఆఫీసర్ తీసుకువస్తారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. దీర్ఘకాలికంగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరణకు నోచుకుని ప్రజల సౌకర్యాలు మెరుగుపరిచే విధంగా ప్రత్యేక అధికారి పరిపాలన కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.. అధికారులను సమన్వయం చేసుకుంటూ, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించి ఆయన తన ప్రత్యేకతను ఏ మేరకు చాటుకుంటారో వేచి చూడాలి.

## క్రైస్తవంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు...

### సుప్రీంకోర్టు సంచలన తీర్పు...



**కాకినాడ (మనసులో మాట) మార్చి 24..** షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి క్రైస్తవ మతంలోకి మారిన తర్వాత కూడా ఎస్సీ హోదాను కొనసాగించలేరని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా , జస్టిస్ ఎన్.వి. అంజారియాల తో కూడిన బెంచ్ ఈ మేరకు మంగళవారం సంచలన తీర్పునిచ్చింది. హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతాలను అనుసరించే వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని రాజ్యాంగ నిబంధనలు చెబుతున్నాయని ధర్మాసనం గుర్తు చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఒక ఉత్తర్వును సమర్థిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ కీలక తీర్పును వెలువరించింది.

**క్రైస్తవంలోకి మారినందున ఎస్సీ, ఎస్టీ రక్షణ కావాలని పాస్టర్ పిటిషన్...**

ఈ కేసు చింతడ ఆనంద్ అనే పాస్టర్‌కు సంబంధించింది. తాను క్రైస్తవ మతంలోకి మారి, గత పదేళ్లుగా పాస్టర్‌గా సేవలు అందిస్తున్నప్పటికీ, తనపై జరిగిన దాడి విషయంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద రక్షణ కల్పించాలని ఆయన కోరారు. అయితే, ఆయన బహిరంగంగా క్రైస్తవ మతాన్ని ఆచరిస్తున్నారని, ప్రార్థనలు నిర్వహిస్తున్నారని ఆధారాలతో నిరూపితమైంది. దీంతో ఆయన పై జరిగిన దాడికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ చట్టం వర్తించదని ఏపీ హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది.

**రాజ్యాంగ నిబంధనల వివరణ...**

రాజ్యాంగంలోని షెడ్యూల్డ్ కులాల ఉత్తర్వు ప్రకారం.. హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతం కాకుండా ఇతర మతాలకు మారిన వ్యక్తి షెడ్యూల్డ్ కుల సభ్యునిగా పరిగణించరు. ఒక వ్యక్తి క్రైస్తవ లేదా ఇస్లాం మతంలోకి మారినప్పుడు, సదరు మతాల్లో కుల వివక్ష లేదని భావిస్తారు కాబట్టి, వారు ఎస్సీ హోదాను కోల్పోతారని ధర్మాసనం వివరించింది. కేవలం ఎస్సీ సర్టిఫికేట్ కలిగి ఉన్నంత మాత్రాన, ఆచరణలో వేరే మతాన్ని అనుసరిస్తుంటే ఆ హోదా చెల్లదని కోర్టు తేల్చి చెప్పింది.

**అట్రాసిటీ చట్టం వర్తింపు...**

ఈ తీర్పు వల్ల కలిగే ప్రధాన ప్రభావం ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై ఉంటుంది. ఒక వ్యక్తి క్రైస్తవ మతంలోకి మారినట్లు నిర్ధారణ అయితే, ఆ వ్యక్తిపై జరిగే దాడులు లేదా అవమానాల విషయంలో అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయడం సాధ్యపడదని కోర్టు స్పష్టం చేసింది. నిందితులు తమపై ఉన్న ఎస్సీ చట్టం కేసులను కొట్టివేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సందర్భంగా కోర్టు ఈ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించింది. మత మార్పిడి చేసుకున్న తర్వాత సదరు వ్యక్తి తిరిగి తన స్వమతంలోకి మారినట్లు ఆధారాలు ఉంటే తప్ప, ఎస్సీ హోదా పునరుద్ధరించ కూడదని ధర్మాసనం పేర్కొంది. ఈ తీర్పుతో సంచలన మార్పులు...

ఈ తీర్పు దేశవ్యాప్తంగా మత మార్పిడి చేసుకున్న దళితుల రిజర్వేషన్లు , ఇతర చట్టపరమైన రక్షణలపై చర్చకు దారితీసే అవకాశం ఉంది. న్యాయపరంగా ఇది ఒక కీలకమైన మైలురాయిగా నిలవనుంది. మత మార్పిడి చేసుకున్న ఎంతో మందిఇప్పటికీ ఎస్సీ రిజర్వేషన్లు పొందుతున్నారు. ఎస్సీ , ఎస్టీ చట్టం కింద రక్షణ పొందుతున్నారు.

## ఫిషింగ్ హార్బర్ లో తనిఖీలు



**యానాం (మనసులో మాట) మార్చి 24:** యానం శివారు సావిత్రి నగర్ లో ఉన్న ఫిషింగ్ హార్బర్ లో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఎస్పీ వరదరాజన్ నేతృత్వంలో , ట్రైనీ ఎస్పీ కోయ చిట్టి రాజు ఐపీఎస్ ఆదేశాల ప్రకారం పోస్టల్ పోలీసులు, ఎస్సై పునీత్ రాజ్ ఆధ్వర్యంలో ఫిషింగ్ హార్బర్ లో తనిఖీలు నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు, ఇరాన్ అమెరికా దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.



## డ్వాక్రా ఎగ్జిబిషన్ సందర్శించిన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ

**కాకినాడ (మనసులో మాట) మార్చి 24..** గవర్నమెంట్ ఐ.టి.ఐ ప్రాంగణంలో డి.ఆర్.డి.ఎ- సెర్ప్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా ఎగ్జిబిషన్ ను మంగళవారం రాత్రి ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ సందర్శించారు. అనంతరం ఎగ్జిబిషన్ కళావేదిక యందు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ ఐటిఐ అవరణలో ఈనెలాఖరు వరకు నిర్వహించే డ్వాక్రా బజార్ లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి మహిళా పారిశ్రామిక వేత్తలు వివిధ రకాల ఉత్పత్తులు మార్కెటింగ్ కోసం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ లో చేనేత వస్త్రాలు, హస్త కళా వస్తువులు, గృహ అలంకరణ వస్తువులు లభిస్తాయనీ, ఈ మహిళా పారిశ్రామిక ట్రేడ్ ఫెయిర్ ను సందర్శించి మహిళా ఉత్పత్తులను, మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని ఆమె కోరారు. ఎమ్మెల్సీ వెంట డీఆర్డీఏ ఏపీడీ జిలాని ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చేనేత రంగం అభివృద్ధికి కేంద్రం చర్యలు

- గడిచిన ఐదేళ్లలో కాకినాడ జిల్లాకు 91.87 లక్షలు మంజూరు
- ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానం

**కాకినాడ (మనసులో మాట) మార్చి 24..** చేనేతరంగాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడంతో పాటు, చేనేత కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని కేంద్ర టెక్స్ టైల్స్ శాఖామంత్రి గిరిరాజ్ సింగ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో చేనేత రంగం అభివృద్ధికి కేంద్రం తీసుకున్న చర్యలు, హ్యాండ్లూమ్ క్లస్టర్ కు కేటాయించిన నిధుల వివరాలపై మంగళవారం కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. చేనేత రంగం అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం 'కేంద్రం నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం( ఎన్ హెచ్ డి పి)' పథకం అమలు చేస్తుందన్నారు, ఈ పథకం ద్వారా అర్హులైన హ్యాండ్లూమ్ ఏజెన్సీలు, చేనేత కార్మికులకు ఆధునిక లూమ్స్, ఉపకరణాల కొనుగోలు, వర్క్ షెడ్ల నిర్మాణం, సాంకేతిక సహాయం, సౌర దీపాలు అందించడంతో పాటు దేశీయ,అంతర్జాతీయ మార్కెట్లలో చేనేత ఉత్పత్తులు మార్కెటింగ్ సౌకర్యం, ముద్ర రుణాలు అందిస్తున్నామని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ లో 44 హ్యాండ్లూమ్ క్లస్టర్స్ కు 19. 47 కోట్లు మంజూరు చేయగా, 10,047 మంది చేనేత కార్మికులు లబ్ధి పొందారని తెలిపారు. ఇందులో ఏపీలో కాకినాడ జిల్లాలో గొల్లప్రోలులో హ్యాండ్లూమ్ క్లస్టర్స్ కు 30.04 లక్షల మంజూరు చేయగా, 595 మంది చేనేత కార్మికులు, పెద్దాపురంలో హ్యాండ్లూమ్ క్లస్టర్ కు 18.47 లక్షలు మంజూరు చేయగా 92 మంది చేనేత కార్మికులు, ప్రత్తిపాడులో హ్యాండ్లూమ్ క్లస్టర్స్ కు 43.36 లక్షల మంజూరు చేయగా 378 మంది చేనేత కార్మికులు లబ్ధి పొందారని కేంద్ర మంత్రి తెలిపారు. ఐదేళ్ల కాల పరిమితి గల నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం పథకం ఈ ఏడాది మార్చి తో ముగుస్తున్నందున ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో హ్యాండ్లూమ్ క్లస్టర్ కు చివర విడత నిధులు మంజూరుకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్రమంత్రి బదులిచ్చారని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## అల్లు అర్జున్ జిల్లా ఫ్యాన్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా వీర రాఘవ..



**పిఠాపురం (మనసులో మాట) మార్చి 24:** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పై ఉన్న అచంచలమైన అభిమానాన్ని గుర్తించి, పిఠాపురానికి చెందిన వీర రాఘవను తూర్పు గోదావరి జిల్లా అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ వైస్-ప్రెసిడెంట్‌గా నియమించారు. ఈ సందర్భంగా వీర రాఘవ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కూనపురెడ్డి శివ శంకరరావు కి, తనకు అండగా నిలిచిన శరత్ చంద్ర నాయుడు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అభిమాన నటులు అల్లు అర్జున్ సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, జిల్లా వ్యాప్తంగా అభిమాన సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, తనకు అప్పగించిన బాధ్యతను అత్యంత క్రమశిక్షణతో, సక్రమంగా నిర్వర్తిస్తానని ఆయన తెలిపారు.వీర రాఘవ నియామకం పట్ల పిఠాపురంలోని బన్నీ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## గ్రామీణ పేదల ఆర్థిక భద్రత కొరకే ఎన్ఆర్ఈజీఎస్ పథకం



**కోటనందూరు(మనసులో మాట) మార్చి 24..** గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేదల ఆర్థిక భద్రత కొరకే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అని స్టేట్ రిసోర్స్ పర్సన్ సిహెచ్ రాజు ఉపాధి కూలీలనుద్దేశించి అన్నారు. కాకినాడ జిల్లా కోటనందూరు లో 2024-25 సంవత్సరానికి గాను సామాజిక తనిఖీల్లో భాగంగా ఉపాధి కూలీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఆర్పి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలు ఎక్కువగా ఉంటారని, వీరికి సంవత్సరం అంతా పూర్తి పనులు ఉండవని కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తుందని అన్నారు.ఈ సంవత్సరం నుండి ఎన్ఆర్ఈజీఎస్ పథకం పేరు మార్చి విబిజి రామ్జీ పథకం కింద పేరు మార్చినట్లు తెలియజేశారు. ఉపాధి కూలీలకు రోజుకు 307 రూపాయలు వేతనం వస్తుందని, రెండు పూటలా 4 గంటలు పనిచేయాలని, పక్కా కొలతలతో కూలీకి వేతనం వస్తుందని అన్నారు. ఈ విధానం వలన అసలైన వ్యవసాయ కూలీలు పనిచేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. కూలి పని కోసం దరఖాస్తు చేసుకునే వారికి పని కల్పించకపోతే కూలికి వేతనంలో సగం వేతనం ఇవ్వబడుతుందని తెలియజేశారు. పేరు మార్చిన కొత్త పథకం మే 1వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రాజగోపాల్, డి ఆర్ పి పి శ్రీను, మాజీ సర్పంచ్ బోడపాటి సత్యనారాయణ, పంచాయతీ సెక్రెటరీ డి మూర్తి, టెక్నికల్ అసిస్టెంట్లు సిహెచ్ రాజు, శివ, ఫీల్డ్ అసిస్టెంట్ ఈ శివ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలి

### - పేదలకు స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించి అప్పగించాలని డిమాండ్




**పిఠాపురం, (మనసులో మాట) మార్చి 24:** కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు పేదలకు తక్షణమే ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పిఠాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ పిఠాపురం కన్వీనర్ సాకా రామకృష్ణ మాట్లాడుతూ.. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అర్హులైన పేదలందరికీ మూడు సెంట్ల ఇళ్ల స్థలాలను ప్రభుత్వం వెంటనే కేటాయించాలని కోరారు. ఇళ్ల పట్టాల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిగణనలోకి తీసుకొని, స్థలాల కేటాయింపు ప్రక్రియను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల కేటాయించి నిర్మాణం కొరకు లోన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఇళ్ల పట్టాల లబ్ధిదారులైన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. పేదల సొంతింటి కలను నిజం చేసే వరకు తమ పోరాటం ఆగదని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు.

## సామర్లకోట విద్యుత్ కార్యాలయం వద్ద ప్రజలకు తిప్పలు






**సామర్లకోట (మనసులో మాట) మార్చి 24;** సామర్లకోట విద్యుత్ కార్యాలయం వద్ద బిల్లుల చెల్లింపులో ప్రజలకు తిప్పలు తప్పని పరిస్థితి నెలకొంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ చెల్లింపులకు ప్రాధాన్యత కల్పిస్తుండగా, సామర్లకోట విద్యుత్ శాఖ అధికారులు మాత్రం నగదు చెల్లింపులకు మాత్రమే అనుమతించడంతో ప్రజలకు తిప్పలు తప్పని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ప్రజలు డిజిటల్ పేమెంట్ లకు అలవాటు పడుతున్న తరుణంలో డిజిటల్ పేమెంట్ చెల్లింపులకు అవకాశం లేని దుస్థితి సామర్లకోట విద్యుత్ కార్యాలయంలో ఏర్పడింది. విద్యుత్ బిల్లుల చెల్లింపు కార్యాలయం పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉండగా, బిల్లుల చెల్లింపు కోసం వెళ్లే విద్యుత్ వినియోగదారులకు బిల్లుల చెల్లింపులో చిల్లర సమస్య కూడా ఏర్పడుతోంది. చిల్లర కోసం మళ్లీ పట్టణానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటుంది. విద్యుత్ కార్యాలయంలో చిల్లర లేకపోవడం, ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపులకు విద్యుత్ శాఖ కార్యాలయంలో అవకాశం లేకపోవడంతో విద్యుత్ వినియోగదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. డిజిటల్ పేమెంట్ చెల్లించే అవకాశం విద్యుత్ శాఖ కార్యాలయంలో లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నప్పటికీ ఆ శాఖ అధికారులకు మాత్రం పట్టకపోవడం వారి పనితనానికి నిదర్శనంగా పేర్కొనవచ్చునున్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సామర్లకోట విద్యుత్ కార్యాలయంలో డిజిటల్ చెల్లింపులకు ఏర్పాటులు చేపట్టాలని విద్యుత్ వినియోగదారులు, ప్రజలు కోరుతున్నారు.

## వెంకటరెడ్డి ఆశయ సాధనే చంద్రబాబు లక్ష్యం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం
- బీసీ రక్షణ చట్టానికి త్వరలో తుది రూపు
- రాజమండ్రిలో ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి రాష్ట్ర స్థాయి జయంతి
- దొమ్మేటికి ఘన నివాళులర్పించిన మంత్రి సవిత, ఇతర ఎమ్మెల్యేలు





**రాజమహేంద్రవరం :** స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాల సాధనే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమం, ఆర్థిక బలహీన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవాలు శ్లాఘనీయమని, ఆయన జయంతి రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహించడం ఆనందకమన్నారు. రాజమహేంద్రవరంలోని ఆనం కళా కేంద్రంలో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని సోమవారం రాష్ట్ర పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సవిత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. సాధారణ కుటుంబంలో జన్మించి కష్టపడి ఎదిగి, ప్రజల సమస్యలను తనవిగా భావించి సేవలందించిన మహనీయుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని కొనియాడారు. గ్రామీణాభివృద్ధి, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో నడిచి ప్రజాసేవ చేయాలని పిలుపునిచ్చారు.

**త్వరలో బీసీల రక్షణ చట్టం అమలు**

రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల పక్షపాతి అని మంత్రి తెలిపారు. బీసీ సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని, అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. బీసీ రక్షణ చట్టానికి తుది ముసాయిదా సిద్ధం చేశామని,త్వరలోనే ఈ చట్టం అమలుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనకు కట్టుబడి ఉన్నామన్నారు. ఇప్పటికే రాజీవ్ రంజన్ మిశ్రా కమిటీని నియమించామన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ అందజేయనున్నామన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలే కల్పనే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ ఉగాది జాబ్ క్యాలెండర్ విడుదల చేశారన్నారు. ఇలా అన్ని రంగాల్లో బీసీలు ముందంజ వేయాలన్నదే సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. యువతకు విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో విస్తృత అవకాశాలు కల్పిస్తూ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇస్తోందన్నారు. శెట్టిబలిజ జాతి గౌరవాన్ని కాపాడిన యోధుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ చైర్మన్లు కూడిపూడి సత్తిబాబు, వీరంకి వెంకట గురుమూర్తి, ఎం.ఈశ్వరరావు, డైరెక్టర్లు జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో శెట్టి బలిజ సామాజిక వర్గీయులు పాల్గొన్నారు.





## భీమేశ్వర స్వామిని దర్శించిన మాజీ ఎమ్మెల్యే రోజా

సామర్లకోట (మనసులో మాట) మార్చి 24; వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నేత, నగిరి మాజీ ఎమ్మెల్యే ఆర్కే రోజా మంగళవారం సామర్లకోట పంచరామ క్షేత్రంలో భీమేశ్వర స్వామిని దర్శించారు. పంచరామ క్షేత్రాల దర్శన యాత్రలో భాగంగా సామర్లకోట భీమేశ్వర స్వామి దర్శనానికి వచ్చినట్లు రోజా తెలిపారు. బాల త్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామిని దర్శించి పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు రోజాకు ఆశీస్సులు అందించగా, అధికారులు స్వామి వారి ప్రసాదాన్ని చిత్రపటాన్ని అందించారు. సామర్లకోట పంచరామ భీమేశ్వర స్వామిని దర్శించడం ఆనందదాయకంగా ఉందని ఎమ్మెల్యే రోజా వివరించారు. గత ప్రభుత్వ హయాంలో భీమేశ్వర స్వామి దర్శనానికి రోజా రావడంతో పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు హడావిడి చేశారు. కానీ ప్రస్తుతం స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు లేకపోవటం విచిత్రం.

## ఎన్టీఆర్ పేరు స్మరించే అర్హత వేగుళ్ళ కు లేదు

### జాతీయ నాయకులు సెంటర్ కు వ్యతిరేకమా....? తేల్చి చెప్పండి....



**మండపేట (మనసులో మాట ) మార్చి 24..** నందమూరి తారక రామారావు పేరును స్మరించే అర్హత వారి నాయకుడు చంద్రబాబు నాయుడు, వేగుళ్ళ జోగేశ్వరరావులకు లేదని విగ్రహాల కన్వీనర్ మందపల్లి రవికుమార్, పలివెల సుధాకర్, యాంద్ర ప్రభాకర్, పిల్లి శ్రీనివాస్, పెంకే వెంకట్రావు, జొన్నపల్లి సత్తిబాబు, ముమ్మిడివరపు బాపిరాజు, మట్టపర్తి గోవిందరాజు, యర్రగుంట అయ్యప్ప, మీగడ శ్రీనివాస్, పెంకే గంగాధర్, మెండు బాపిరాజు, మామిడిశెట్టి సురేష్, పిల్లా అరవరాజు, కుక్కల శ్రీనివాస్ లు పేర్కొన్నారు.స్థానిక విజయలక్ష్మి నగర్లో వైఎస్సార్సీపీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ మండపేట పట్టణంలో వాణి మహల్ సెంటర్ లో మహాత్మా జ్యోతిరావుపూలే, డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, ఎన్.టి.రామారావు, వంగవీటి రంగా తో కూడిన సెంటర్ ను జాతీయ నాయకుల సెంటర్ గా నామకరణం చేయడానికి తెలుగుదేశం నాయకులు ఎందుకు ఇంత ఉలిక్కిపాటు పడుతున్నారనీ ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేరును కించపరచడం లేదన్నారు. తాము జాతీయ నాయకుడిగా భావించామన్నారు. జాతీయ నాయకుల సెంటర్ నామకరణం చేయమన్నామని పేర్కొన్నారు. తమ వైయస్సార్సీపి ప్రభుత్వంలో అంబేద్కర్ ని గౌరవించుకుంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అని ఒక జిల్లాకే నామకరణం చేయడం జరిగిందన్నారు. మండపేట నడిబొడ్డులోకి తీసుకువచ్చిన ఘనత తమ నాయకుడు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కే దక్కుతుందన్నారు. తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఎన్టీ రామారావు పేరును ఒక జిల్లాకు నామకరణం చేసి గౌరవించుకున్న ఘనత తమకే చెందుతుందని గుర్తుచేశారు. నీతిమాలిన రాజకీయలు చేస్తున్నది తాము కాదనీ పేర్కొన్నారు. వేగుళ్ళ జోగేశ్వరరావు చెప్పినట్లు నడుస్తూ ఇప్పటికీ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాలరాస్తున్నారన్నారు.

## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాల ఘన నివాళి...

- యుద్ధం వద్దు - శాంతి కావాలి...
- ప్రపంచ శాంతి కోసం భారత ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్...




**కాకినాడ (మనసులో మాట) మార్చి 24..** భారత స్వాతంత్ర్య పోరాటంలో అతిచిన్న వయసులో అమరులైన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావు, సజ్జన్ సమాజ్ ఇంటర్నేషనల్ ఫౌండర్ అభిలాష్ లు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల చిత్ర పటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే మన స్వాతంత్ర్యం అన్నారు. దేశంలో రాజ్యాంగం పట్ల పౌరులకు అవగాహన కల్పిస్తే పాలకుల ఆగడాలు సాగవన్నారు. ఎక్కడో యుద్ధం జరుగుతుంటే మనకు గ్యాస్ ధర పెరగడమే కాకుండా కొరత కూడా ఏర్పడిందన్నారు. ప్రముఖ వైద్యులు, బుద్ధ విహార్ నేత డా. భానుమతి, ప్రముఖ న్యాయవాది మహ్మద్ జవహర్ అలీ, జె. ఎన్.టి.యు.కె. ప్రొఫెసర్ రాజ్ కుమార్, పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సత్తిరాజు, ఇగ్నైటెడ్ హెల్పింగ్ మైండ్స్ భాషా, సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు తదితరులు మాట్లాడుతూ యుద్ధం ఎక్కడ జరిగినా ప్రపంచ ప్రజలందరిపైనా ప్రభావం ఉంటుందన్నారు. భారత ప్రభుత్వం దేశ ప్రతిష్టను ఇనుమడింపజేసే విధంగా వ్యవహరించాలన్నారు. యుద్ధ నివారణకు మన కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయంగా తగిన కృషి చేయాలన్నారు. యుద్ధానికి వ్యతిరేకంగా శాంతి కావాలంటూ పౌర సమాజం స్పందించాలని పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా చిన్నారులు సైఫీయుద్దీన్ శ్రీరాం వేసిన భగత్ సింగ్ వేషం, రియా వినిపించిన గీతం అలరించాయి.అదే విధంగా యుద్ధానికి వ్యతిరేకంగా శాంతి కోరుతూ వర్మ,డా. భానుమతి డా. సునయా రిషిక, సాంబశివ తదితరులు కవితలు వినిపించారు, పాటలు ఆలపించారు. యుద్ధం వద్దు శాంతి కావాలి అంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి. బేబిరాణి, జిల్లా ఉపాధ్యక్షురాలు చంద్రమళ్ళ పద్మ, జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ, నగర కన్వీనర్ మలక వెంకటరమణ, ఆశా వర్కర్స్ యూనియన్ సభ్యురాలు ఎం. నాగలక్ష్మి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెఎంఎంఆర్ ప్రసాద్, జిఎస్ వర్మ, యుటిఎఫ్ నాయకులు సిహెచ్.వి.రమణ, ఆశీర్వాదం, చంద్రశేఖర్, గణేష్, మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు దుంపల ప్రసాద్, స్వామి, శ్రీనివాస్, అప్పారావు, వర్మ, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## ఏఎస్ఐ క్రీడా స్ఫూర్తికి జిల్లా ఎస్పీ ప్రశంసలు

**పెద్దాపురం ( మనసులో మాట) మార్చి 24;** పెద్దాపురం పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా పనిచేస్తున్న సూర్యనారాయణ (ట్రైసన్) క్రీడా స్ఫూర్తి పట్ల కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ హర్షం వ్యక్తం చేస్తూ, ఘనంగా సత్కరించారు. ఇటీవల అమలాపురంలో హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో సూర్యనారాయణ 100 కేజీల బరువు ఎత్తి రెండు బంగారు పథకాలను సాధించారు. ప్రతి పోటీకి హాజరవుతూ, పోలీస్ శాఖ సత్తా చూపుతూ, విజయాలను సాధిస్తున్న సూర్యనారాయణ క్రీడా స్ఫూర్తిని ఎస్పీ బిందు మాధవ్ అభినందించారు. మంగళవారం పెద్దాపురం ఎస్ఐ మౌనిక ఆధ్వర్యంలో ఏఎస్ఐ సూరి నారాయణను ఘనంగా సత్కరించారు. మరిన్ని విజయాలు సాధించాలని కోరుతూ సూర్యనారాయణ ను అభినందించారు

## కాకినాడ జిల్లాలోని అక్రిడిటెడ్ జర్నలిస్టుల కోసం మార్చి 26న ఉచిత వైద్య పరీక్షల శిబిరం



**కాకినాడ (మనసులో మాట) మార్చి 24..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ సమాచార పౌర సంబంధ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అక్రిడిటెడ్ పాత్రికేయులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రత కొరకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్షల శిబిరం సేవలను కాకినాడ జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో కోరారు.

ఈ వైద్య శిబిరం మార్చి 26 గురువారం ఉదయం 8 గంటల నుండి కాకినాడ రామారావు పేట రాజా ట్యాంకు ఎదురుగా గల రాఘవ 24 గంటల ఎమర్జెన్సీ హాస్పిటల్ నందు నిర్వహించడం జరుగుతుందని సమాచార శాఖ ఇన్చార్జి డిప్యూటీ డైరక్టర్ ఆర్.వి.ఎస్.రామచంద్రరావు తెలియజేశారు.

జర్నలిస్టులు తమ అక్రిడిటేషన్ కార్డులు, ఆధార్ కార్డు వివరాలతో వచ్చి వైద్య శిభిరం సేవలను పొందాలని ఆయన కోరారు. ఈ హెల్త్ కాంప్ లో వైద్యపరీక్షలు, మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు.

వైద్య శిభిరానికి హాజరైయ్యే జర్నలిస్టులు నమోదు ప్రక్రియ ఉదయం 8.00 గంటలకు ప్రారంభమవుతుందని, వైద్య పరీక్షల నిమిత్తం జర్నలిస్టులు ఎటువంటి ఆహారం తీసుకోకుండా ఖాళీ కడుపుతో రావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జె.నర్సింహనాయక్ తెలిపారు.

ఈ శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలు, జనరల్ మెడిసిన్, రక్తపోటు పరీక్షలు, జనరల్ సర్జరీ, రక్తంలో చక్కెర పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు, వైద్య సేవలు, హిమోగ్లోబిన్ పరీక్షలు, దంత వైద్యం, ఈసీజీ పరీక్షలు, ,ఆర్థోపెడిక్స్, 2డి ఎకో, టి వైద్యం,నేత్ర పరీక్షలు, పిల్లల వైద్యం, గైనకాలజీ, ఎక్స్ రే, చర్మ వ్యాధుల చికిత్స, లిపిడ్ ప్రొఫైల్, మానసిక వైద్యం, ఆర్ ఎఫ్ టి, ఎల్ ఎఫ్ టి, థైరాయిడ్ పరీక్షలు వంటి సుమారు 60 రకాల పరీక్షలను ఆయా విభాగాల్లో నిపుణులైన వైద్యులు అందిస్తారని డిఎంహెచ్ఓ తెలియజేశారు. ఆయా పరీక్షలు, చికిత్సలకు అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రత్యేక చికిత్స అవసరమైన వారిని ప్రభుత్వ ఆసుపత్రులకు రిఫర్ చేస్తామని తెలిపారు. వైద్య శిబిరం నిర్వహణకు ప్రత్యేక వైద్య బృందాలు, పారామెడికల్ సిబ్బంది మరియు మొబైల్ వైద్య వాహనాలు ఏర్పాటు చేసామన్నారు.

వైద్య శిభిరానికి హాజరైయ్యే జర్నలిస్టులకు, కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షల అనంతరం అల్పాహారం తమ ఆసుపత్రిలో అందిస్తామని వైద్య శిభరం నిర్వహణలో సహయ సహకారాలు అందిస్తున్న రాఘవ 24 గంటల ఎమర్జెన్సీ ఆసుపత్రి చైర్మన్ డా.నెక్కంటి నగేష్ బాబు తెలియజేశారు.

జర్నలిస్టులు, వారి కుటుంబాల సంక్షేమం లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక వైద్య శిభిరాన్ని జిల్లాలోని అక్రిడిటెడ్ జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని ,తమతో పాటు ఆధార్ కార్డు తమతో పాటు అందుబాటులో ఉంచుకోవాల్సిందిగా సమాచార శాఖ డిడి రామచంద్రరావు, డిఎంహెచ్ఓ డా.నరశింహనాయక్ సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో కోరారు.

# తస్మాత్.. జరా జాగ్రత్త తమ్మి..

## పబ్లిక్ ప్రాంతంలో సెల్ ఛార్జింగ్ పెడితే జరిగేది ఇదే....

## సైబర్ నేరగాళ్ళు మీ ఫోన్ డేటాను చోరీ చేస్తారు జాగ్రత్త...




**కాకినాడ (మనసులో మాట) మార్చి 24..** రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు విమానాశ్రయాల్లో చాలామంది తమ ఫోన్లకు పబ్లిక్ ప్రాంతాల్లో ఛార్జింగ్ పెట్టుకుంటూ ఉంటారు. అయితే ఇలా ఛార్జ్ చేసుకోవడం అనేది చాలా ప్రమాదంతో కూడుకున్న వ్యవహారం . పబ్లిక్ ప్రదేశాల్లో ఫోన్ ఛార్జింగ్ చేసుకునేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. లేకపోతే మీ వ్యక్తిగత సమాచారం లీకై మీరు ప్రమాదం లోకి పడే అవకాశం ఎంతో ఉంది. చిన్నపాటి అజాగ్రత్తతో మీరు మీకు ఉన్న మీ సమాచారం మొత్తం సైబర్ నేరగాళ్ల ఉచ్చులోకి వెళు తుందంటే నమ్ముతారా... ఇటీవల జ్యూస్ జాకింగ్ అనే సైబర్ మోసాలు పెరిగి పోతున్నాయి. పబ్లిక్ యూఎస్ బీ ఛార్జింగ్ పోర్ట్‌ల ద్వారా సైబర్ క్రిమినల్స్ మీ ఫోన్‌లోని డేటాను చోరీ చేయడం లేదా మాల్‌వేర్లను ఇన్‌స్టాల్ చేయడం లాంటివి చేస్తున్నారు. అసలు ఈ మోసం ఎలా చేస్తారు..?ఇది ప్రశ్న... మనం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి

రైల్వే స్టేషన్లు లేదా ఎయిర్‌పోర్టులు, బస్టాండ్ల లాంటి పబ్లిక్ ప్రదేశాల్లో ఛార్జింగ్ పోర్టుల ద్వారా ఈ మోసానికి పాల్పడతారు. చార్జింగ్ పెట్టుకున్నప్పుడు మీ ఫోన్‌లోకి వివిధ మాల్‌వేర్ల ద్వారా చొరబడతారు. యూఎస్ ఛార్జింగ్ పోర్ట్‌లు కేవలం ఛార్జింగ్ మాత్రమే కాకుండా డేటాను కూడా ట్రాన్స్‌ఫర్ చేస్తాయి. దీంతో హ్యాకర్లు యూఎస్‌బీ పోర్ట్‌ల ద్వారా ఫోన్లలోకి చొరబడి సమాచారం మొత్తాన్ని సేకరిస్తున్నారు. ఈ సమాచారంతో డబ్బులు కొల్లగొడుతున్నారు. ముందుగానే హ్యాకర్లు పబ్లిక్ యూఎస్‌బీ పోర్ట్స్ లేదా కేబుళ్లను హ్యాక్ చేస్తారు. ప్రయాణికులు ఛార్జింగ్ పెట్టుకున్నప్పుడు మాల్‌వేర్లను పంపించి ఫోన్‌లోని సమాచారాన్ని తెలుసుకుంటున్నారు.

దీని ద్వారా ఫోన్లలోని సమాచారం మొత్తాన్ని కాపీ చేసు కుంటున్నారు. వి ని యో గ దా ర ు ల కు తెలియకుండానే కేబుల్స్, పోర్ట్‌లలో దాచిన చిప్‌ల ద్వారా సైబర్ దాడులు పాల్పడుతున్నారు.

మీరు ఈ దాడి బారిన పడకుండా ఉండాలంటే సొంత చార్జర్ లేదా కేబుల్‌ను ఉపయోగించండి. ఇక యూఎస్‌బి పోర్ట్‌కు బదులుగా ఎలక్ట్రికల్ సాకెట్ నుంచి నేరుగా ఛార్జింగ్ పెట్టుకోండి. యూఎస్ బీ డేటా బ్లాకర్‌ను ఉపయోగించండి. ఫోన్ ఛార్జింగ్ పెట్టినప్పుడు డేటా బదిలీకి అనుమతి ఇవ్వొద్దు. మీ మొబైల్ సాఫ్ట్‌వేర్‌ను అప్డేట్‌గా ఉంచుకోండి. పరిచయం లేని ఛార్జింగ్ కేబుల్స్, పబ్లిక్ పోర్ట్‌లను ఉపయోగించకపోవడమే మంచిది. ఇటీవల జ్యూస్ జాకింగ్ మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇటీవల చాలామంది దీని బారిన పడి డబ్బులు పోగొట్టుకోవడంలో ఈ తరహా మోసం వెలుగులోకి వచ్చింది. దీంతో ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ఏదైనా అనుమానాస్పందగా అనిపిస్తే తమకు ఫిర్యాదు చేయాలని సైబర్ క్రైయిమ్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## టెక్స్ వర్సిటీతో ఆంధ్ర యువతకు అద్భుత అవకాశాలు



**కాకినాడ (మనసులో మాట) మార్చి 24..** టెక్స్ వర్సిటీ విభాగాన్ని కాకినాడలో ప్రముఖుల సమక్షంలో మంగళవారం ప్రారంభించారు. దేశంలోనే ప్రముఖ ఎడ్యుకేషన్ సంస్థగా పేరు పొందిన టెక్స్ వర్సిటీ తన తొమ్మిదవ శాఖను కాకినాడ నగరంలో స్థానిక కోకిల సెంటర్ సమీపాన ఏర్పాటు చేశారు. కాకినాడ సెంటర్ హెడ్ డాక్టర్ కొల్లు శ్రీనివాసరావు తొలుత స్వాగతం పలుకుగా ఎడ్యుకేర్ ఓవర్సీస్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అంగాని స్వామి వర్మ సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా ఆర్యన్ గ్రూప్ ఆఫ్ ఇన్నిట్యూషన్స్ చైర్ పర్సన్ సోఫియా తిరుమలరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో కర్రీ పద్మశ్రీ నారాయణరావు, మాజీ డిప్యూటీ మేయర్ చోడిపల్లి వెంకట సత్య ప్రసాద్, సన్రైజ్ ఆక్వా లాబ్స్ అధినేత రామ్మోహన్ రావు ,ఫిషరీస్ డిపార్ట్మెంట్ విశ్రాంతి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వి. వి. రావు , టెక్స్ వర్సిటీ మేనేజర్ భాస్కర్ ,జనరల్ మేనేజర్ ప్రతాప్ కుమార్, శ్రీ శ్రీనివాస మెరైన్ ఏజెన్సీస్ సంస్థ అధినేత బడే గోవిందరావు తోపాటు పలువురు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న ఎడ్యుకేషన్ సంస్థ అయినా టెక్స్ వర్సిటీ ప్రారంభంతో ఈ ప్రాంత యువతకు మంచి బంగారు భవిష్యత్తులో అద్భుతమైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని డా. శ్రీనివాసరావు వెల్లడించారు . ఇప్పటికే ఇండస్ట్రీకి అవసరమైన టెక్నాలజీ స్కిల్స్ ను విద్య తో కలిపి సమగ్ర శిక్షణ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని డాక్టర్ శ్రీనివాసరావు వివరించారు.

ఆరు సంవత్సరాల క్రితం స్థాపించబడిన టెక్స్ వర్సిటీ ద్వారా ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 50 వేల మందికి పైగా విద్యార్థులకు శిక్షణ అందించడం ద్వారా 90 శాతం పైగా ప్లేస్మెంట్ రికార్డ్ సాధించామని ఆయన వివరించారు. గూగుల్, మైక్రోసాఫ్ట్, ఏ. డబ్ల్యూ. ఎస్ సంస్థల భాగస్వామ్యంతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ ,మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ ,ఫుల్ స్టాక్ డెవలప్మెంట్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి కోర్సులు ఈ సంస్థ ద్వారా అందిస్తున్నామని కొల్లు శ్రీనివాసరావు వివరించారు.

ఉన్నత విద్యను అభ్యసించి ఉపాధి అవకాశాలం కోసం ఆంధ్ర రాష్ట్ర విద్యార్థులు మరే రాష్ట్రాలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా టెక్స్ వర్సిటీ శిక్షణ ద్వారా ఇక్కడే ఉపాధి పొందే అవకాశం తప్పక లభిస్తుందని డాక్టర్ కొల్లు శ్రీనివాసరావు తెలిపారు . అకడ మిక్స్ తో పాటు ప్రాక్టికల్ ఇండస్ట్రీస్ స్కిల్స్ ను కలిపి ఈ విద్య విధానం ద్వారా విద్యార్థులకు విజయవంతమైన కెరీర్ కు బలమైన పునాది వేస్తుందని డాక్టర్ శ్రీనివాసరావు బోధనా విషయాలనుగురించి వివరించారు.

కాకినాడ నగరములో టెక్స్ వర్సిటీ ప్రారంభం ద్వారా స్థానిక యువతకు నాణ్యమైన టెక్నాలజీ విద్యను అందించడమే కాకుండా వారికి గ్లోబల్ కెరీర్ అవకాశాలకు సిద్ధం చేయడమే తమ లక్ష్యమని, రానున్న రెండు సంవత్సరాల్లో సుమారు 50 వేల మందికి పైగా యువతకు శిక్షణ అందించి స్థానిక ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో టెక్స్ వర్సిటీ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు .

అనంతరం ప్రారంభోత్సవ సందర్భంగా ఉచిత డెమో క్లాసులు నిర్వహించడంతోపాటు స్థానిక విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్షిప్లను కూడా ఆయన ప్రకటించారు. అత్యాధునిక ల్యాబ్స్, అనుభవజ్ఞులైన ట్రైనర్లు ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ తరగతులు వంటి సౌకర్యాలతో ఈ కేంద్రం విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన చెప్పారు.

## ఏపీకి వర్ష సూచన - మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో వానలు



**కాకినాడ (మనసులో మాట) మార్చి 24..** ఏపీలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రం లో అక్కడక్కడా పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవా లని ఆయన సూచించారు. ఉత్తరాంధ్రలోని పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలతో పాటు కోస్తాంధ్రలోని కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు మంగళవారం పడతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే, రాయలసీమలోని కడప, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లాల్లోనూ ఇదే తరహా వాతావరణం ఉంటుందని, మిగిలిన జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడవచ్చని పేర్కొన్నా రు. ప్రజలు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలివే! పిడుగులు పడే ప్రమాదం పొంచి ఉన్నందున ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద, పొలాల్లో, ఇతర బహిరంగ ప్రదేశాల్లో ఉండ రాదని స్పష్టం చేసింది. ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు సురక్షిత మైన భవనాల్లో ఆశ్రయం పొందాల ని ప్రజలకు సూచించింది. ఇళ్లలో ఉన్నప్పుడు కూడా టీవీ, ఫ్రిజ్ వంటి విద్యుత్ ఉపకరణాలను ఉపయోగి ంచ వద్దని, వాటిని డిస్‌కనెక్ట్ చేయడం మంచిదని తెలిపింది.

పంట నష్టాన్ని నివారించేందుకు రైతులకు సైతం అధికారులు కీలక సూచనలు జారీ చేశారు. వరి, మొక్కజొన్న, మిర్చి వంటి పంటలను ఆరుబయట ఆరబెట్టిన రైతులు, వాటిపై వెంటనే పట్టాలు కప్పి భద్రపరచు కోవాలని సూచించారు. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు ఉరుముల సమయంలో చెట్ల కింద కాకుండా, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అన్నదాన పథకానికి రూ,10వేలు విరాళం

**కొత్తపేట మనసులో మాట మార్చి 24..** జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో నిర్వహించే నిత్యం పథకానికి హైదరాబాద్కు చెందిన ద్యాచవరం సీతాదేవి కుటుంబ సభ్యులు,రూ, 10,116 విరాళాన్ని ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి అందజేశారు. దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించి స్వామిచిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను, ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది శ్రీనివాసు, దత్తు, వేద పండిట్ పండిశర్మ, తదితరులు పాల్గొన్నారు.






## సమస్యల పరిష్కారం కోసం యూటీఎఫ్ పోరాటం

### ఉపాధ్యాయుల నిరాహార దీక్ష - పిఆర్సి అమలు చేయాలని డిమాండ్

**పిఠాపురం, (మనసులో మాట) మార్చి 24:** రాష్ట్ర యూటీఎఫ్ పిలుపు మేరకు పీఆర్సీ సాధనే లక్ష్యంగా పిఠాపురం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు నిరాహార దీక్ష చేపట్టారు. మంగళవారం పిఠాపురం రూరల్, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాలకు చెందిన ఉపాధ్యాయులు ఈ నిరసనలో పాల్గొని ప్రభుత్వానికి తమ డిమాండ్లను విన్నవించారు. ముఖ్యంగా 12వ పీఆర్సీ కమిటీని వెంటనే నియమించి 29% ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న 4 డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 30,000 కోట్ల రూపాయల ఆర్థిక బకాయిల చెల్లింపునకు రూట్ మ్యాప్ ప్రకటించాలని, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని నేతలు కోరారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. మెమో 57ను అమలు చేసి 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఎంటిఎస్, కేజీబీవీ కాంట్రాక్ట్ టీచర్లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కోవిడ్ సమయంలో మరణించిన 953 మంది ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, హెల్త్ కార్డుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ దీక్షా శిబిరానికి పిఠాపురం జేఏసీ చైర్మన్ ఎ.శ్రీకృష్ణ, సెక్రటరీ జనరల్ పల్లా సురేష్ కుమార్ బృందం సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కోశాధికారి పి.వి.ఎన్ గణేశ్వరరావు, కార్యదర్శి సీతారామరాజుతో పాటు మూడు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మర్రివీడు గ్రామంలో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ

### యం. ఎల్.హెచ్. పి డాక్టర్. తేజశ్వని




**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 24..** ఏలేశ్వరం మండలం మర్రివీడు గ్రామంలో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమము ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో అవగాహన ర్యాలీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో చేపట్టిన ఈ కార్యక్రమము లో గ్రామ ప్రజలకు క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన (టీబీ) వ్యాది పై పోరాటం, డాట్ చికిత్స పై అవగహన కల్పించారు. మన అంతా టీ. బి అంతం అను నినాదముతో అవగాహన చేపట్టారు. ప్రజలందరూ( టీ.బి) క్షయ తదితరు వ్యాదుల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. మన సమాజాన్ని వ్యాధి నిరోధక దిశగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని తో పాటు స్కూలు ప్రధానో పాధ్యాయులు సన్యాసిరెడ్డి, ఉపాధ్యాయులు బోజి రెడ్డి, తదితరులు పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు శివరామకృష్ణ ఎంపిక



**అమలాపురం మనసులోమాట మార్చి 24:** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (సాప్ )ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలోని జి.ఎం.సి. బాలయోగి స్టేడియంలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ , స్పోర్ట్స్ పోటీలలో లయన్ బూరగాయల శివరామకృష్ణ అద్భుత ప్రతిభ కనబరిచారు. 45 సంవత్సరాల విభాగంలో జరిగిన ఈ పోటీలలో ఆయన రెండు ప్రధాన విభాగాల్లో విజేతగా నిలిచారు: డిస్కస్ త్రో (చక్రం విసురుట)లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. షాట్ పుట్(ఇనుపగుండు విసురుట): ద్వితీయ స్థానంలో నిలిచారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన శివరామకృష్ణ ఈ నెల 30, 31 తేదీలలో గుంటూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి (ఇుాఇూ) రుద్రా తెలిపారు. జిల్లా తరపున రాష్ట్ర స్థాయిలో పాల్గొనబోతున్న ఆయనను పలువురు క్రీడాకారులు, ప్రముఖులు అభినందించారు.

## తొలి తిరుపతిలో శృంగార వల్లభ స్వామికి భారీ ఆదాయం



**పెద్దాపురం (మనసులో మాట) మార్చి 24;** యావత్ భారతదేశం లోనే అత్యంత చారిత్రిక ప్రాధాన్యత కలిగిన పెద్దాపురం మండలం తొలి తిరుపతి క్షేత్రం శృంగార వల్లభ స్వామి ఆలయ హుండీల లెక్కింపును మంగళవారం నిర్వహించారు. స్వామివారికి కేవలం 41 రోజులకే 15 లక్షల 10వేల 845 రూపాయల ఆదాయం లభించినట్లు ఈవో వడ్డీ శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ మొయ్యిళ్ల సంధ్య కృష్ణమూర్తి, సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయ ఈవో బల్ల నీలకంఠం, పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో భారీ భద్రత నడుమ స్వామివారి హుండీల లెక్కింపు నిర్వహించారు. స్వామివారికి ఈసారి రికార్డు స్థాయిలో ఆదాయం లభించడం ఆనందదాయకమని చైర్మన్ మొయిళ్ళ సంధ్య తెలిపారు. ధర్మకర్త మండలి సభ్యులు వంక మహేష్, జట్ల రాంబాబు లక్కరాజు, రామకృష్ణ, ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణ ఆచార్యులు, హరిబాబు, నాని, భక్తమండలి సభ్యులు తదితరులు లెక్కింపులో పాల్గొన్నారు. స్వామివారి ఆలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమాలకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు, భక్తులు సహకరించాలని ఈఓ వడ్డీ శ్రీనివాసరావు కోరారు.



ఖరీఫ్ సీజన్ కి సంబంధించిన

## ధాన్యం కొనుగోలు ఆఖరి తేది మార్చి 28

### కాకినాడ జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్

**కాకినాడ (మనసులో మాట) మార్చి 24..** కాకినాడ జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వము నిర్ణయించిన కనీస మద్దతు ధర ( ఎం ఎస్ పి ) కు కొనుగోలు చేయుటకై ఏర్పాటు చేసినట్లు, ధాన్యము కొనుగోలు కేంద్రాలు రైతు సేవ కేంద్రాల ద్వారా నిర్వహించ బడుచున్నవన్నారు. ఈ ధాన్యము సేకరణ ప్రక్రియ ఖరీఫ్ 202526 సీజన్ కు సంబంధించిఈ నెల 28వ తేదితో కొనుగోలు ముగియనున్నదని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు.

రైతులు తమ వద్ద ఉన్న విక్రయించ దలచిన ధాన్యాన్ని సమీపంలోని రైతు సేవ కేంద్రాలను సంప్రదించి , ప్రభుత్వము ప్రకటించిన కనీస మద్దతు ధరకు విక్రయించు కోవలసిందిగా తెలిపారు .కామన్ రకం ధాన్యాన్ని క్వింటాలుకు రూ . 2,369 రూపాయలు గ్రేడ్ ఏ రకం ధాన్యం క్వింటాలుకు రూ . 2,389 రూపాయలు చొప్పున తమ దగ్గర ఉన్న ధాన్యాన్ని విక్రయించుకొని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవలసిందిగా జాయింట్ కలెక్టర్ కోరారు.

## ఈనెల 27న జగన్మోహిని కేశవ స్వామి కళ్యాణం




**కొత్తపేట మనసులో మాట మార్చి 24..** ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి కళ్యాణం ఈనెల 27 జరగనున్నట్లు చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. 27 శుక్రవారం గరుడసేవ, కళ్యాణం, 31న సదస్యం, ఏప్రిల్ 2న చక్రస్నానం, 3న శ్రీ పుష్యోత్సవం జరుగుతుందని అలాగే, ప్రతిరోజు శ్రీ విష్ణు లలిత మణిద్వీప పారాయణం జరుగునని, భక్తులకు తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## వేటమామిడి జంక్షన్లో 2 కేజీల గంజాయి తో ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకున్న పోలీసులు



రంపచోడవరం మనసులో మాట మార్చ్ 24: పోలవరం జిల్లా అడ్డతీగల మండలం వేటమామిడి జంక్షన్లో మంగళవారం ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ,ముందస్తు సమాచారం మేరకు అడ్డతీగల మండలం వేటమామిడి జంక్షన్లో, అడ్డతీగల సీఐ బి. నరసింహమూర్తి ,ఎస్సై బి. వినోద్ మరియు పోలీసు సిబ్బంది, వాహనాలు తనిఖీ చేస్తుండగా వై .రామవరం నుండి వేటమామిడి వైపు వస్తున్న, సుజుకి యాక్సెస్ 125. ఏ.పీ బిఎస్. డబ్ల్యు 9304 నెంబర్ గల వాహనం పై వస్తున్న ఇద్దరు వ్యక్తులను అనుమానంతో వారిని ఆపి తనిఖీ చేయగా, ఆ వాహనం డిక్కీలో రెండు కేజీల గంజాయిని గుర్తించి, పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని ముంగర .శాంతిరాజు, గోపాల. కాలేబు గా గుర్తించరూ, పట్టుబడిన గంజాయి విలువ సుమారు'లక్ష'రూపాయలు ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితులను మధ్యవర్తుల సమక్షంలో అరెస్టు చేసినట్లు అడ్డతీగల ఎస్సై బి .వినోద్ తెలిపారు. అనంతరం వీరిని అడ్డతీగల జే ఎఫ్ సి ఎం కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు. కేసును అడ్డతీగల సీఐ బి. నరసింహమూర్తి దర్యాప్తు చేస్తున్నారు ఎస్సై బి వినోద్ తెలిపారు.

# గ్యాస్ కష్టాలు




### - గ్యాస్ కోసం బారులు తీరిన వినియోగదారులు
### - కనీస వసతులు కల్పించని గ్యాస్ ఏజెన్సీ

ముమ్మిడివరం (మనసులో మాట) మార్చి 24. ముమ్మిడివరం హెచ్.పీ గ్యాస్ ఆఫీస్ దగ్గర గ్యాస్ బుక్ అయిన ఓటిపితో రసీదు కొరకు గ్యాస్ బండలతో సహా వినియోగదారులు బారులు తీరారు. మంగళవారం ఉదయం ఐదు గంటల నుండి వందలాదిమంది క్యూ లైన్ లో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆఫీస్ సిబ్బంది కనీస వసతులు కల్పించడం లేదని, త్రాగునీరు కూడా ఏర్పాటు చేయలేదని , మండుటెండలో వినియోగదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దశలో పోలీసులు చేరుకుని వినియోగదారులను క్యూ లైన్ లో పెట్టారు. కొంత సమయం తర్వాత ఒక చిన్న టెంట్ మాత్రమే వేసి తూతూ మంత్రంగా విధులు నిర్వహించారు. కొంతమంది వినియోగదారుల ఓటిపి రసీదు డెలివరీ అయినట్లు రావడంతో అటువంటి చేతుల సిద్ధిచ్చి పంపించినట్లు బాధితులు పేర్కొన్నారు. హెచ్.పీ గ్యాస్ ఆఫీస్ దగ్గర అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని, అవసరమైతే స్టాకు వచ్చిన దాన్ని బట్టి ఏ డేట్ వరకు ఇస్తారో నోటీస్ బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేశారు. టెన్త్ క్లాస్ పరీక్షలు ఒక దశలో జరుగుతున్న నేపథ్యంలో గ్యాస్ అంతరాయం తో అదే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు వాపోయారు. షుగరు, బిపి సమస్యతో ఉన్న వ్యక్తులు తోపాటు హార్ట్ సర్జరీ చేయించుకున్న పలువురు వ్యక్తులు క్యూ లైన్ లో తీవ్ర ఇబ్బందులు పడుతూ అధికారులు తీరును ఎండగడుతున్నారు. కొద్దిసేపు సర్వర్ పని చేయడం లేదని వినియోగదారులను నిలిపేయడం జరిగిందని వినియోగదారులు ఆరోపించారు. గ్యాస్ కొరతతో డోర్ డెలివరీ చేయవలసిన సిబ్బంది ఫోన్ స్విచ్ ఆఫ్ చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. బుకింగ్ అయిన పది రోజులు తర్వాత కూడా గ్యాస్ దొరకపోవడంతో కట్టెల పొయ్యిలు పై వంటలు చేసుకుంటున్నట్లు పలువు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు గ్యాస్ సమస్య తక్షణమే స్పందించి వినియోగదారులకు తక్షణ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సర్వత్ర విజ్ఞప్తి చేస్తున్నారు.





# దేశంలో నియోజకవర్గాల పునర్విభజన..

### - తెలుగు రాష్ట్రాల్లో పెరగనున్న సీట్లు...



**కాకినాడ (మనసులో మాట) మార్చి 24..** దేశవ్యాప్తంగా పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకుని ఈ పునర్విభజన చేపట్టాలని నిర్ణయించింది. దీనితోపాటే, ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న 33 శాతం మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని కూడా ఇదే ప్రాతిపదికన అమలు చేసేందుకు రంగం సిద్ధం చేసింది. ఇందుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచితే, జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందనే ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలోనే కేంద్రం మధ్యేమార్గంగా 2011 నాటి గణాంకాలను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఈ పునర్విభజనతో దేశవ్యాప్తంగా లోక్‌సభ స్థానాల సంఖ్య ప్రస్తుత 543 నుంచి 816కు చేరనుంది. మహిళా రిజర్వేషన్ల కోటా కింద 273 సీట్లు మహిళలకు కేటాయించబడతాయి.

ఈ నిర్ణయంతో తెలుగు రాష్ట్రాల్లోనూ రాజకీయ సమీకరణాలు గణనీయంగా మారనున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోక్‌సభ సీట్లు 25 నుంచి 37-38కి, అసెంబ్లీ స్థానాలు 175 నుంచి 262-263కి పెరిగే అవకాశం ఉంది. తెలంగాణలో లోక్‌సభ సీట్లు 17 నుంచి 25-26కి, అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 178-179కి పెరగనున్నాయి.

ఈ కీలక మార్పులపై ఏకాభిప్రాయం కోసం కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే టీడీపీ, వైసీపీ, బీజేడీ వంటి పార్టీలతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. అవసరమైతే ఏప్రిల్ రెండో వారం వరకు పార్లమెంట్ సమావేశాలను పొడిగించి, ఈ బిల్లులను ఆమోదింపజేసుకోవాలని కేంద్రం భావిస్తోంది. మంగళవారం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, ఈ అంశంపై అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకునే అవకాశం ఉంది.

# ఏలేశ్వరం లో వ్యసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీ కోసం..



**ఏలేశ్వరం (మనసులో మాట) మార్చి 24..** ఏలేశ్వరం మండలంలో అర్బన్ నందు మండల వ్యవసాయ అధికారి ఏ.వి.రాజేష్ ఆధ్వర్యంలో రైతన్నా మీకోసం వారోత్సవాలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ టి డి పి నాయకులు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి హాజరైనారు. అర్బన్ నాయకులతో కలిసి రైతుల ఇంటి వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులను రాబోయే ఐదు సంవత్సరాలలో రైతునే రాజుగా చేయడానికి సంకల్పం చేసుకున్నారని దానిలో భాగంగా ఐదు ప్రధాన అంశాలను గూర్చి ఈ రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. .నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు,అగ్రిటెక్, ఫుడ్ ప్రోసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.

వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా రైతులకు సబ్సిడీపై విత్తనాలు, యంత్ర పరికరాలు, డ్రోన్స్, సూక్ష్మ నీటి పారుదలకు సంబంధించి డ్రిప్, స్ప్రింకర్ పైపులను అందజేయడం జరుగుతుందని అదేవిధంగా రైతుల కోసం ఏపీ ఎయిమ్స్ రైతు యాప్ ను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని

రైతులు ఈ యాప్ నందు రిజిస్ట్రేషన్ అవ్వడం ద్వారా ప్రస్తుత వాతావరణ పరిస్థితి, మార్కెట్ కి సంబంధించిన ధరలు, ముందస్తు చీడపీడల పరిస్థితి, పంటనమోదు వివరాలు, పంట నష్టం వివరాలు రియల్ టైంలో తెలుసుకోవచ్చుని మరియుఇతర వ్యవసాయ ఆధారిత వీడియోలు వీక్షించవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు దృష్టి పెట్టాలని తద్వారా తమ పంటలకు నాణ్యమైన దిగుబడితో పాటుగా ఇంటర్నేషనల్ స్థాయి గుర్తింపు రావడంతో ఆర్థికంగా మరింత బలపడవచ్చని తెలపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నాయకులు సామంతుల గోపి , సామంతుల రాంబాబు , సామంతుల నీలంబరావు సామంతుల తమ్మారావు ,సామంతుల అప్పల స్వామి ,సామంతుల సత్యనారాయణ క్రోతు గాంధీ కోరాడ అప్పల స్వామి , శంకన బాబ్జీ ,కోరాడ కృష్ణమోహన్ గూనపు వీరఘవ , బొడ్డుకుండ సత్యనారాయణ బొడ్డుకుండ అచ్చి రాజు , గండేటి రామచంద్రరావు ,వి ఏ ఏ బి.మనోహర్,ఎం పీఈ ఓ డి.దివ్య చక్ర

ప్రకృతి వ్యవసాయ సిబ్బందిగ్రామ కూటమి నాయకులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొనడం జరిగింది.

# వాడపల్లి వెంకన్న కళ్యాణోత్సవం లో భక్తుల సౌకర్యాలే ప్రథమ కర్తవ్యంగా చర్యలు

### - కళ్యాణోత్సవ కరపత్రాల ఆవిష్కరణ, సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు




**కొత్తపేట మనసులో మాట మార్చి 24 ..** కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి వార్షిక దివ్య కళ్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. మంగళవారం స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మహోత్సవ ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ఉత్సవ కమిటీ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బండారు. ఆలయ పాలకమండలి చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు పాలకమండలి సభ్యులు, వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వెంకన్న కళ్యాణోత్సవములు ఈనెల 28వ తేదీ తేదీన సాయంత్రం 5 గంటలకు ధ్వజారోహణంతో ప్రారంభమవుతాయని, ఏప్రిల్ మూడో తేదీ వరకు ఏడు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరుగుతాయని వెల్లడించారు. భక్తుల సౌకర్యాలే ప్రథమ కర్తవ్యంగా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని భారీ స్థాయిలో కళ్యాణోత్సవాలు నిర్వహిస్తామని, భక్తులకు ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా, ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసామన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, హెల్త్, ఫైర్, హెడ్ వర్క్స్ తదితర శాఖల అధికారులు, నిమగ్నులవుతారని తెలిపారు. ఇప్పటికే ఏడు వారాల వెంకన్న, ఏడు శనివారాలు, ఏడు ప్రదక్షిణలు, ఏడేడు జన్మల పుణ్యఫలంగా స్వామివారి ఘనకీర్తి ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తుందన్నారు. ఈ వైభవాన్ని ఇంకా ఇనుమడింప చేయడం కోసం అందరం బాధ్యతగా వ్యవహరిస్తున్నామన్నారు , మన వాడపల్లి,మన స్వామి కళ్యాణోత్సవం అనే భావనతో అందరూ కలిసి ఈ కళ్యాణోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది గ్రామస్తులు అధికారులు పాల్గొన్నారు.



### ముత్యాలమ్మ తల్లి హుండీల లెక్కింపు...

# భారీ ఆదాయం



**సామర్లకోట (మనసులో మాట) మార్చి 24;** సామర్లకోట కెనాల్ రహదారిలో భక్తజన వరప్రదాయనిగా ప్రసిద్ధి చెందిన ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద మంగళవారం హుండీల లెక్కింపు నిర్వహించారు. అమ్మవారికి కేవలం 35 రోజులకే భారీ ఆదాయం లభించడం విశేషం. జిల్లా కలెక్టర్ ఎస్ఎస్ మోహన్ ఆదేశాలపై దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఈ అమ్మవారి ప్రాంగణాన్ని స్వాధీనం చేసుకోవడంతో అప్పటినుండిలను ఏర్పాటు చేసి, రికార్డు స్థాయిలో అమ్మవారికి ఆదాయాన్ని ఆద్యం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఫిబ్రవరి 18 నుండి మార్చి 24 వరకు 35 రోజులకు మంగళవారం హుండీల లెక్కింపు నిర్వహించగా అమ్మవారికి ఐదు లక్షల, 13వేల,060 రూపాయల ఆదాయం లభించినట్లు ఈవో బిక్కిన వెంకటరాయ చౌదరి తెలిపారు. అంతేకాకుండా ఒక బంగారు నత్తు, వెండి మంగళ సూత్రాలు, ఒక గ్రాము వెండి నాణెం కూడా లభించినట్లు తెలిపారు. అమ్మవారి సన్నిధిలో ఏర్పాటుచేసిన గరగ నృత్యాలు ప్రజలను భక్తులను విశేషంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో బిక్కిన నాని, టీ. వీర్రాజు, వి. అనిల్, వేట్లపాలెం కోదండరామ భజన సేవా సంఘం సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. అమ్మవారికి ఆలయాన్ని నిర్మించేలా అధికారులు చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

## శ్రీ మావుళ్లమ్మ అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి హామీల కమిటీ



భీమవరం, (మనసులో మాట) మార్చి 24 : పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పట్టణం లో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు ఆరాధ్యదైవం శ్రీ మావుళ్లమ్మ అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి హామీల కమిటీ పశ్చిమ గోదావరి జిల్లా పర్యటన లో భాగంగా హామీల కమిటీ ప్రెసిడెంట్ నంద్యాల జిల్లా కు చెందిన ఎమ్మెల్సీ ఐజాక్ భాష , సభ్యులు పశ్చిమ గోదావరి జిల్లా కు చెందిన సభ్యులు ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ ఎం వి రామచంద్ర రెడ్డి వారు శ్రీ మావూళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ మర్యాదలతో దేవస్థానం అధికారులు, ధర్మకర్తలు మండలి స్వాగతం పలికారు. అర్చకులు పూజలు ఆశీర్వచనాలు నిర్వహించారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ వీరికి శేషవస్త్రం ప్రసాదం ఫోటో అందచేసారు..ఆలయ చైర్మన్ బొండాడ నాగభూషణం మరియు ధర్మకర్తలు,, దేవదాయ ధర్మదాయ శాఖ రాజమహేంద్రవరం రీజనల్ జాయింట్ కమిషనర్ త్రినాధరావు, చీఫ్ ఇంజనీర్ జి శేఖర్, డి .ఇ శ్రీనివాస్ రావు, పశ్చిమ గోదావరి జిల్లా దేవదాయ ధర్మదాయ అసిస్టెంట్ కమిషనర్ వి .హరిసూర్య ప్రకాష్, భీమవరం దేవదాయ ధర్మదాయ శాఖ తనికిదారు వి వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సోనాక్షి వైద్య ఖర్చులకు దాతలు సహకారం



**ముమ్మిడివరం(మనసులో మాట )మార్చి 24..** ముమ్మిడివరం మండలం,అయినాపురం గ్రామం,కోమటిచెరువు నెల క్రితం గుత్తాల సోనాక్షి(తల్లిదండ్రులు రాంబాబు, రమ్య)అనే నాలుగు సంవత్సరాల పాప ప్రమాదవశాత్తు ఆడుకుంటూ పొయ్యిలో పడి ముఖం మొత్తం కాలిపోయి చికిత్స నిమిత్తం పలువురు దాతలు ఆర్థిక సహకారం అందించారు. మంగళవారం బాధిత కుటుంబం పాప వైద్యం కోసం పడుతున్న కష్టాలు సాధనాల ఆనంద్ ద్వారా తెలుసుకున్న సూరపురెడ్డి సురేష్,వానపల్లిపాలెం గ్రామ యువత సహకారంతో 40,000-/,అయినాపురం గ్రామ యువత సహకారంతో20,000-/జనసేన నాయకులు గుద్దటి జమీ, గోదసి పుండరీష్ సహకారంతో 5000-/, మొత్తంగా 65 వేల రూపాయలు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు చేతుల మీదుగా అందించడం జరిగింది. దీనికి గాను పాప తల్లిదండ్రులు దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే,ఇతర నాయకులు భవిష్యత్తులో పాపకి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## కెనరా బ్యాంక్ సౌజన్యంతో జగ్గంపేట హైస్కూల్ కు మౌలిక వసతులు



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 24..** జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు ది రీజినల్ ఆఫీస్ కెనరా బ్యాంక్ కాకినాడ సి ఎస్ అర్ ఫండ్స్ ద్వారా పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా 10 లక్షలు విలువ కలిగిన సామాగ్రి అందించడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులు కూర్చోవడానికి అనువుగా యాభై బెంచీలు,ఉపాధ్యాయులకు ఇరవై ఆరు టేబుల్స్ అండ్ చైర్స్,విద్యార్థులు సైకిళ్లు భద్రపరుచుకోవడానికి 16ఐ68 చదరపు అడుగుల సైకిల్ షెడ్,రక్షిత త్రాగునీరు కోసం గంటకు 500 లీటర్ల సామర్థ్యం కలిగిన అర్ ఓ ప్లాంట్ సమకూర్చి పాఠశాలకు అందించడం జరిగింది.కెనరా బ్యాంకు రీజినల్ ఆఫీస్ కాకినాడ ఏ.జి ఎం ఆర్ గణేష్ మాట్లాడుతూ తాను తమిళనాడులోని ఒక కుగ్రామంలో ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకున్నానని తాను చదివిన పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారంగా రెండు లక్షల విలువ గల కంప్యూటర్లు బహుకరించానని తెలియజేస్తూ పాఠశాల విద్యార్థులను ఉద్దేశిస్తూ మీరు కూడా బాగా చదువుకొని ఉన్నత స్థానాలను పొంది మీరు చదివిన పాఠశాల అభివృద్ధి కొరకు మీ వంతు సహకారం అందించాలని కోరుతూ... మీ పాఠశాల అభివృద్ధికి ఈ మౌలిక వసతుల కల్పనకు విశేష కృషి సల్పిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీవీఎస్ రంగా కు ప్రత్యేక అభినందన వందనాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఏనుగు పద్మావతి, కెనరా బ్యాంక్ మేనేజర్లు పద్మరాజు, శ్రీరాం సోమరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీరామ నవమి సందర్భంగా ఆర్ టీసీ ప్రత్యేక సర్వీసులు



**అమలాపురం( మనసులోమాట) మార్చి26 :** శ్రీరామనవమి సందర్భంగా కోనసీమ జిల్లా లోని అమలాపురం, రాజోలు, రావులపాలెం, రామచంద్రాపురం డిపోల నుండి భద్రాచలమునకు సుమారు 15 ప్రత్యేక ఆర్టీస్ సర్వీసులు నడుపుతామని జిల్లా ప్రజారవాణ అధికారి వీ.శ్రీనివాస రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమలాపురం డిపో నుండి భద్రాచలమునకు 26 తేదీన ఉదయం 9.30,10.30. గం..
మధ్యాహ్నం 12.30,1.30,3.00 , గం.
సాయంత్రం 4.30, 6.30 గం.( ఇంద్ర ఏ.సి)
రాత్రి 7.00,7.30,9.00 గం.ల.కు ప్రత్యేక సర్వీసులు నడుపబడ తాయని, మరలా తిరిగి భద్రాచలం నుండి అమలాపురమునకు 27 తేదీన స్వామి వారి కళ్యాణం అనంతరం మధ్యాహ్నం ,1.30, 2.30, 3.30 గం.
సాయంత్రం 4.00, 4.30, 5.30 ( ఇంద్ర ఏ.సి) , 6.30, 6.45 గం.రాత్రి 8.30 గం.ల.కు ప్రత్యేక బస్సులు నడుపబడతాయన్నారు. వీటికి ఆన్లైన్ అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని, టికెట్ కావలసిన ప్రయాణీకులు website.. www.apsrtconline.in నుండి టికెట్ పొందవచ్చు నన్నారు. ప్రయాణీకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

# ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి నిర్మూలనలో భాగస్వాములు కావాలి

### - జిల్లా జాయింట్ కలెక్టర్



**అమలాపురం (మనసులోమాట) మార్చి 24:** సమాజంలో ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి నిర్మూలనలో భాగస్వాములు కావాలని జిల్లా జాయిం ట్ కలెక్టర్ టీ నిశాంతి పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహిద్దాం, టీ బి ముక్త భారత్ అభియాన్ క్రింద వంద రోజులు టీబి వ్యాధి అవగాహన ప్రచార కార్యక్ర మాలపై సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీబీ నిర్మూలనలో భాగంగా భారత ప్రభుత్వం రోగులకు ఆర్థిక , పోషకాహార మద్ద తు అందించడానికి పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. వాటిలో అత్యంత ముఖ్యమైన నిక్షయ్ పోషణ్ యోజన ద్వారాక్షయ రోగులు త్వరగా కోలుకోవడానికి పౌష్టికాహారం లభిస్తుందన్నారు. పేదరికం కారణంగా ఆహారం సరిగ్గా తీసుకోలేని రోగులకు సహాయం చేయడానికి ఈ పథకాన్ని ప్రారం భించారన్నారు. ప్రతి టీబీ రోగికి చికిత్స కొనసాగినంత కాలం నెలకు రూ. 1,000 ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ మొత్తం నేరుగా రోగి యొక్క ఆధార్‌తో అనుసం ధానించబడిన బ్యాంక్ ఖాతాకు ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జమ చేయబడుతుందన్నారు. ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, నిక్షయ్ పోర్టల్‌లో నమోదైన టీబీ రోగులందరూ దీనికి అర్హుల న్నారు..ఈ డబ్బుతో రోగులు పాలు, గుడ్లు, పప్పుధాన్యాలు వంటి బలవర్ధకమైన ఆహారాన్ని కొనుగోలు చేసి పోషకాహారాన్ని పొందాలన్నారు. ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్ నిక్షయ్ మిత్ర‘ అనే భావనను తీసుకువచ్చారన్నారు. దాతలు వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు టీబీ రోగులను దత్తత తీసుకోవ దంతోపాటు గా పోషకాహా ర కిట్లను జెసి చేతులు మీదుగా పంపిణీ చేశారు. దత్తత తీసుకున్న వారు రోగులకు ప్రతి నెలా పౌష్టికాహార కిట్లు, వృత్తి విద్యా శిక్షణ లేదా అదనపు వైద్య పరీక్షల కోసం సహాయం చేస్తారన్నారు. కనీసం 6 నెలల నుండి 3 ఏళ్ల వరకు రోగులకు మద్దతు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అతిపెద్ద ఆరోగ్య కార్యక్రమమని దీని ద్వారా ఉచిత పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. రోగికి అవసరమైన పూర్తి కాల చికిత్సకు సరిపడా మందులను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తోందన్నారు. ఈ పథకాల ప్రయోజనం పొందడానికి రోగులు తప్పనిసరిగా తమ వివరాలను నిక్షయ్ పోర్టల్లో నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకోసం దగ్గరలోని ప్రభుత్వ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలన్నారు. నియంత్రణ దిశగా సాధించిన విజయాలను గుర్తుచేసుకోవడం మరి యు గౌరవించడం దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు క్షయవ్యాధిని దాని సూక్ష్మజీవనాశక నిరోధకతను సాధ్యమైనం త వరకు నిర్మూలించేం దుకు నిరంతరం పెరుగుతున్న ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో డి ఎం & హెచ్ ఓ దుర్గారావు దొర అదనపు డీఎంహెచ్వో సి హెచ్ వి భ రత లక్ష్మి, డాక్టర్ సుమలత విజయేంద్ర డి సి హెచ్ ఎస్ కార్తీక్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# స్వర్ణ వానపల్లి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీల అమలు

### రూ.10కోట్లతో వానపల్లిలో 72 అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట మనసులో మాట మార్చి 24 ..** రాష్ట్రంలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని, చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హఅన్నారు. మంగళవారం కొత్తపేట మండలం వానపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. రూ.10 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించడంతోపాటు ఆర్డీఎస్ స్కీం ద్వారా వానపల్లి గ్రామానికి 24 గంటలు నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించే రూ.3కోట్ల 50 లక్షల రూపాయలతో పనులను ప్రారంభించారు . ఈ సందర్భంగా సర్పంచ్ పల్లి భీమారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బండారు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లి మంగాదేవి,పాల్గొని ప్రసంగించారు. అభివృద్ధి సాధించినా ఇంకా చేయాల్సిన కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని అన్నారు. వానపల్లిలో రూ.8.32కోట్లతో 45పనులు, 27 పనులు రూ.1.73కోట్లతో పనులకు ప్రారంభోత్సవం చేశారు. వానపల్లి పంచాయతీకి కారు కూడా రాలేని విధంగా రహదారులు అధ్వాన్నంగా ఉన్న పరిస్థితి నుంచి స్వర్ణ వానపల్లిగా తీర్చిదిద్దామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణ వానపల్లి కార్యక్రమంలో భాగంగా ప్రజలు కల్సుకుని మాట్లాడటం జరిగిందని . ఇక్కడ జరిగిన సభలో నాటి సంగతులు ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. వానపల్లి అభివృద్ధికి వరాలు ఇచ్చి గ్రామాభివృద్ధికి కృషిచేయాలని ఆదేశించారన్నారు. ఆయన ఆదేశాల మేరకు అనేక పనులు చేపట్టామన్నారు. ఇప్పుడు ప్రారంభోత్సవం చేసుకుంటున్నామన్నారు. వానపల్లిలో ముఖ్యమంత్రి చెప్పిన పనులు ఇంకా ఉన్నాయని, వాటిని త్వరలో పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రహదారుల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉండేదని, కూటమి ప్రభుత్వంలో రహదారుల అభివృద్ధి జరిగిందని. రాష్ట్రాన్ని గాడిలో పెట్టి అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యాయన్నారు. విద్యాశాఖామంత్రి నారాలోకేష్ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి కిట్లు మొదలైన పథకాలతో పేద విద్యార్థుల భవిష్యత్తును బంగారు మయం చేస్తున్నారన్నారు. స్త్రీశక్తి పథకంతో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,టెంపుల్ టూరిజం అభివృద్ధికి కృషి, ప్రాజెక్టులు, ఐటీ పరిశ్రమలు వస్తే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, రాజధాని అమరావతి అభివృద్ధి, కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో కంఠం శెట్టి శ్రీనివాసరావు, సాలూరు సత్యానందం,మిద్దె ఆదినారాయణ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకంపై గరికపాటి వాఖ్యలు సిగ్గుచేటు

### విద్యార్థులకి ఆయన బహిరంగ క్షమాపణలు చెప్పాలి



**కాకినాడ (మనసులో మాట) మార్చి 24..** ప్రవచనకుడు గరికపాటి నరసింహారావు పేద పిల్లలకు అందించే మధ్యాహ్న భోజన పథకంపై అహంకారపు అక్కసు వెళ్ళగక్కడాన్ని ఖండిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ ) కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాకినాడ భానుగుడి సెంటర్ నందు గరికపాటి ఫోటోను గుడ్లతో అభిషేకం చేస్తూ మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ నుద్దేశించి జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు సి.హెచ్ లోవరాజు, ఎమ్.గంగాసూరిబాబు మాట్లాడుతూ ప్రవచనాల పేరుతో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం అమానవీయం అన్నారు. పిల్లలు కేవలం కోడిగుడ్డు కోసమే బడికి వస్తున్నారని, చదువు మిధ్య అని వ్యాఖ్యంచడం పేద విద్యార్థుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడమే తీవ్రంగా విమర్శించారు. అత్యధిక మంది పేదరికం లో విద్యార్థిని విద్యార్థులు పౌష్టికాహారం అందక వందలాది మందిచని పోతున్నారన్నారు. ఖాళీగా ఉంటె ప్రవచనాలు చెప్పుకోండి.. అంతేగానీ విద్యార్థుల తిండి మీద పడకండని వారు హెచ్చరించారు. మధ్యాహ్న భోజనం పిల్లలు బడికి వచ్చేందుకు, డ్రాపౌట్ తగ్గేందుకు దోహద పడిందని అనేక అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయన్నారు.విద్యార్థులను శోభనం పెళ్లికొడుకు తో పోల్చడం విద్యార్థి లోకాన్ని కించపరచడం కదా అని అక్షేపించారు. భారత దేశంలో 84 శాతం మంది తల్లులు, పిల్లలు పౌష్టికాహార లోపం తో నేడు బాధపడుతున్నారు. కోడిగుడ్డును దానిని గాడిద గుడ్డు అని సంబోధించడం ఆకలిని కించపరచడమే అని గరికపాటి పై విమర్శించారు. విద్యార్థులకు భోజనం, పుస్తకాలు, యూనిఫాం అందించడం ప్రభుత్వ బాధ్యత. దానిని బిచ్చం అని పిలవడం సిగ్గుచేటన్నారు. గరికపాటి వ్యాఖ్యలు కనీస విజ్ఞత లేనివి ఏనాడయిన కార్పోరేట్లకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీల గురించి మాట్లాడని గరికపాటి పేద పిల్లలకు అందించే భోజనంపై విషం కక్కటం దుర్మార్గమైన చర్య అన్నారు. గరికపాటి వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి. పిల్లలను అవమానించిన గరికపాటి నరసింహారావు బహిరంగ క్షమాపణలు చెప్పకపోతే తీవ్రపరిణామాలు ఎదుర్కొంటారని వారు హెచ్చరించారు. ఎక్కడ కనబడిన గుడ్డుతోనే అయన కి తాము సమాధానం చెప్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పి.సత్యం విద్యార్థులు పాల్గొన్నారు.

# పోరాటంతోనే సమస్యలు పరిష్కారం: ఎమ్మెల్సీ గోపి మూర్తి



**రాజోలు మార్చి 24 మనసులోమాట:** పోరాటంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి.గురు మూర్తి పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు తహసీల్దార్ కార్యాలయం వద్ద తమ డిమాండ్ల సాధన కోసం యూటీఎఫ్ ఆధ్వర్యంలో రాజోలు, మామిడికుదురు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాలకు చెందిన ఉపాధ్యాయ ఉద్యోగులు చేపట్టిన ఒక్క రోజు నిరాహార దీక్ష శిబిరాన్ని ఎమ్మెల్సీ గోపి మూర్తి, మాజీ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వర రావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గోపి మూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రభుత్వ రథ చక్రాలుగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రజల ఆస్తులను పెట్టుబడి దారులకు దారాదత్తం చేస్తుందని ఆరోపించారు. తక్షణమే పీఆర్సీ కమీషన్ కు ఛైర్మెన్ ను నియమించాలని, ఉపాధ్యాయ ఉద్యోగుల న్యాయ పరమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్లి విశ్వనాథ్, జిల్లా ట్రెజరర్ సిహెచ్ కేశవరావు, జిల్లా కుటుంబ సంక్షేమ ప్రధాన కార్యదర్శి బేతినీడి శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శి అడబాల కాశివిశ్వేశ్వరరావు జిల్లా అధ్యక్షులు జివి రమణ, జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ ఉండవల్లి శ్రీనివాస్, రాజోలు మండల అధ్యక్షుడు కే రాజబాబు, సఖినేటిపల్లి అధ్యక్షుడు పి. సూర్య చంద్రరావు మలికిపురం అధ్యక్షుడు పి. చంద్రశేఖర్, మామిడి కుదురు అధ్యక్షుడు గోనమండ ప్రసాద్ రాజోలు మండల ప్రధాన కార్యదర్శి కట్టా రవికుమార్ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్యాస్ ఏజెన్సీ తీరుపై సిపిఎం ఆగ్రహం

ముమ్మిడివరం( మనసులో మాట) మార్చి 24. ముమ్మిడివరం హెచ్.పి. గ్యాస్ ఏజెన్సీ వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని సిపిఎం పార్టీ మండల కమిటీ విమర్శించింది. గత 15-20 రోజులుగా ఆన్‌లైన్ బుకింగ్ చేసినా ఓటిపి (ఓటీపీ ) రావడం లేదని, ఓటిపి వస్తేనే బిల్లు వస్తుందనే వంకతో డెలివరీ బాయ్స్ గ్యాస్ సరఫరా చేయడం లేదని ప్రజలు వాపోతున్నారు.మంగళవారం గ్యాస్ ఆఫీస్ వద్ద 200 మందికి పైగా వినియోగదారులు గంటల కొద్దీ క్యూ లైన్లలో నిలబడటం ఏజెన్సీ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.నిబంధనల ప్రకారం 48 గంటల్లో జరగాల్సిన డోర్ డెలివరీని విస్మరించి, ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పించుకోవడం అన్యాయం అన్నారు.తక్షణమే జిల్లా పౌర సరఫరాల అధికారులు స్పందించి, గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించాలని, లేనిపక్షంలో బాధితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని సిపిఎం నాయకులు జి.దుర్గాప్రసాద్, సకిలే సూర్యనారాయణ హెచ్చరించారు. ఈ విషయాన్ని మండల తసిల్దార్ కి దృష్టికి తీసుకెళ్లామని సివిల్ సప్లై ఆఫీసర్ ఎమ్మార్వో తో ఫోన్లో మాట్లాడి రెవిన్యు డిపార్ట్మెంట్ నుండి ఆర్ ఐ,ని పంపించి వాస్తవం తెలుసుకోవాలని పంపించారు.

# శ్రీ ప్రజ్ఞ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 24..** గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా స్థానిక శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల్లో చైర్మన్ బండారు నాగబాబు, డైరెక్టర్ తుమ్మల శ్వేత ఆధ్వర్యం లో చిన్నారులకు తరగతి మార్పు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ ను అందజేశారు.యు కే జీ పూర్తి చేసిన చిన్నారులు,5 వ తరగతి పూర్తి చేసిన ప్రాథమిక విద్యార్థులను అభినందించారు.విద్యార్థులు గ్రాడ్యుయేషన్ యూనిఫాం గౌన్లు,టోపీలు ధరించి అలరించారు. ఈరోజు చిన్నారుల ముఖాలలో ఆనందం వెల్లివిరిసింది.కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,కాలేజ్ ప్రిన్సిపాల్ కె అభి, హై స్కూల్ ప్రిన్సిపాల్ అడపా సాయి దీప్తి, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ తోట నాగలక్ష్మి, ఇంచార్జీ కొల్లా శ్రీనివాస్, బాలిన అరుణ దేవి,శ్రావణి , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన





**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 24..** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పెద్దాపురం సబ్ డివిజన్ ఇంచార్జి ఎస్డీపీవో సత్యనారాయణ సూచనలుతో ,జగ్గంపేట సీఐ బి.తిరుపతి, జగ్గంపేట ఎస్. ఐ టీ .రఘునాదరావు జగ్గంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నేషనల్ హైవే 16 మరియు స్టేట్ హైవే రోడ్లపై రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ఆటో డ్రైవర్స్ కు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో నడిపే ప్రతి డ్రైవర్ కు విధిగా తగిన లైసెన్స్ ఉండాలని,మద్యం తాగి వాహనాలు నడపరాదని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకో రాదని,రోడ్డుపై వ్యాపారస్తులకు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పార్కింగ్ చేసుకోవాలని ఆటోకు సంబంధించిన రికార్డు అనగా ఇన్సూరెన్స్ పొల్యూషన్ వ్యాలిడిటీలో ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా అభయాంజనేయ స్వామి 7వ వార్షికోత్సవం



**గండేపల్లి (మనసులో మాట )మార్చి 24..** గండేపల్లి మండలం మల్లేపల్లి జాతీయ రహదారి ప్రక్కన వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఏడవ వార్షికోత్సవం మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.గ్రామ పురోహితులు చింతా అరుణ్ కుమార్ శర్మ, వారి తనయుడు వినయ్ శర్మ ల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దార్లంక మాణిక్యం దంపతులు,చెల్లూరు శ్రీను దంపతుల చేతుల మీదులుగా స్వామివారికి సింధూర పూజ చేశారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన వితరణ నిర్వహించారు.



# కువైట్‌లో చిత్రహింసలకు గురైన మహిళను స్వదేశానికి తీసుకొచ్చిన మైగ్రేషన్ అధికారులు

**అమలాపురం (మనసులోమాట)మార్చి 26:** కువైట్‌లో చిత్రహింసలకు గురైన బాధితురాలు ధనలక్ష్మి ని జిల్లా కలెక్టర్ చొరవతో సురక్షితంగా స్వగ్రామాని జిల్లా మైగ్రేషన్ అధికారులు తీసుకొచ్చారు. కువైట్ దేశంలో ఉపాధి కోసం వెళ్లి నరకయాతన అనుభవించిన కోనసీమ జిల్లాకు చెందిన కొల్లాటి ధనలక్ష్మి, జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ప్రత్యేక చొరవతో సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నారు.కొత్తపేట మండలం వానపల్లి గ్రామానికి చెందిన కే. అర్జునరావు, ధనలక్ష్మి దంపతులు తమ ఇద్దరు పిల్లల చదువులు మరియు కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా విదేశాలకు వెళ్లాల ని నిర్ణయించుకున్నారు. ఒక బంధువు ,ఏజెంట్ సత్తిబాబు ద్వారా ధనలక్ష్మి 2024 అక్టోబరు 22న కువైట్ వెళ్లారు. అక్కడ తొలుత ఒక ఆఫీసులో, ఆ పై నవంబర్ 11 నుండి ఒక ఇంట్లో పని మనిషిగా చేరారు. అక్కడ ఆమెకు వేధింపులు అనారోగ్యంతో పనిలో చేరిన నాటి నుండి యజమానులు ఆమెను చిన్న చిన్న కారణాలకే కొట్టడం, మానసికంగా, శారీరకంగా హింసించారని ఆమె బంధువులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వేధింపుల మధ్య పని చేయలేక ఆమె తీవ్ర ఒత్తిడికిలోనై, ఆరోగ్యం క్షీణించిందని దీంతో బాధితురాలు కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేసిన 'కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్' ను సంప్రదించి అర్జీ సమర్పిం చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కె.సి.ఎం బృందం తక్షణమే రంగం లోకి దిగి, కువైట్ ఎంబసీ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. ముందుగా ఆమెను ఎం బసీకి తరలించి, అక్కడ నెల రోజులకు పైగా ఆశ్రయం కల్పించారు. అనంతరం ఎంబసీ ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో ఆమెను సురక్షితంగా ఇండియాకు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ , కేంద్ర నోడల్ అధికారి టి. నిశాంతి సమన్వయకర్త గోళ్ళ రమేష్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న వలస కార్మికులను ఆదుకోవ డంలో జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ ముందుంటుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడియాల సత్తిబాబు, షేక్ బీబి సఫియా పాల్గొన్నారు.

# "కొవ్వలి వారి వీధి" అని బోర్డు పెట్టిన తణుకు మున్సిపాలిటీ






తణుకు (మనసులో మాట )మార్చి 24 తణుకులో కోర్టు ప్రక్కన సంత కు వెళ్ళే దారిలోని, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు కొవ్వలి గోపాలరావు వంతెన సమీపంలోని, కొవ్వలి గోపాలరావు నివాసం గల వీధికి "కొవ్వలి వారి వీధి" అని గతంలో నామకరణం చేసిన వీధికి, ఇటీవల బోర్డు పెట్టినందుకు వారి మనుమడు జాతీయ స్థాయిలో పనిజేసిన విశ్రాంత టెలీ కమ్యూనికేషన్స్ జాయింట్ జనరల్ మేనేజర్ కొవ్వలి ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో కొవ్వలి గోపాలరావు అభిమానులు మంగళవారం ఉదయం, స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మునిసిపల్ కమిషనర్ టి. రామ్ కుమార్ ను కలిసి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి. ఈ. కొవ్వూరి ఈశ్వర రెడ్డి, కోడూరి ఆంజనేయులు, సూరంపూడి కామేష్, కంభంపాటి కాశీపతి, ఆకెళ్ళ సుబ్రహ్మణ్యం, కోట రామ ప్రసాద్, ఈమని సిద్దేశ్వర ప్రసాద్, వరిఘేటి ప్రభుదాస్, తెన్నేటి సురేష్ కుమార్, బంధకవి వెంకట రామ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్స్ కాలనీ పట్టాలు రద్దు విరమించుకుని,

# మౌలిక వసతులు కల్పించాలి

### - కర్నాకుల డిమాండ్



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 24..** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జగ్గంపేట పంచాయతీ పరిధి డ్రైవర్స్ కాలనీకి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జగ్గంపేట ఎంఆర్ఓ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి, ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ 2010లో సర్వేనెంబర్ 196/2లో సుమారు 200మంది (డ్రైవర్లు, ఆశ వర్కర్లు, సెక్స్ వర్కర్లు, విలేకరు) లకు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఇవ్వడం జరిగింది.ప్రభుత్వాలు మారిన ఆ కాలనీ అభివృద్ధి చెందలేదని ఆయన తెలిపారు. చిన్నచిన్న పేదలు అప్పుల బాధలు పడలేక అమ్ముకోవడం జరిగిందని,ఆ కాలనీలో మౌలిక వసతులు లేక అవి ఖాళీగానే ఉండిపోయాయని ఆయన తెలిపారు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వ నాయకులు ఆ ప్రక్కనే ప్రైవేట్ వెంచర్ రావడంతో, దాని విలువ పెరగడంతో కూటమి ప్రభుత్వ నాయకుల కన్ను ఈ స్థలాలపై పడిందని, ఆ ఆలోచన విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పందించి, డ్రైవర్స్ కాలనీలో ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో వాళ్లందరికీ హౌసింగ్ లోన్లు ఇప్పించి, మౌలిక వసతులు కల్పించాలని, పట్టాలు రద్దు విషయంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయొద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండారు రాజా, రైతు కూలి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే సతీష్, తోట వాసు, సత్తిబాబు, మణికుమారి, సుబ్బు, షేక్ బాబ్జి, భాను, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చాలని కోరుతూ తణుకులో సీపీఐ ధర్నా



**తణుకు (మనసులో మాట)మార్చి 24..** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు,పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ళ స్థలాలిచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించి పేదల సొంతింటి కల నెరవేర్చాలని సీపీఐ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, సీపీఐ తణుకు ఏరియా కార్యదర్శి సికిలే పుష్పకుమారి డిమాండ్ చేశారు.సీపీఐ రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా మంగళవారం తణుకు తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రజా సమస్యలు పరిష్కారం కోరుతూ ధర్నా నిర్వహించారు.డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ డి.అశోక్ వర్మ కు అందజేశారు. ఈసందర్భంగా నాగరాజు, పుష్పకుమారి మాట్లాడుతూ టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందించాలన్నారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ హామీలు 50 ఏళ్ళు నిండిన ఎస్సీ,ఎస్టీ, బీసీ మహిళలకు పెన్షన్స్, ఉద్యోగం లేని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లాంటి తదితర హామీలను అమలు చేయాలని కోరారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్స్ ఇవ్వాలని దళిత వాడల్లో శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.సీపీఐ నాయకులు పుట్టా అమ్మిరాజు,బొద్దాని మురళీ కృష్ణ,ఎన్.రామశ్రీను, జక్కంపూడి సత్యనారాయణ,డి వి ఎన్ హనుమంతరావు, బొద్దాని కృష్ణ కిషోర్, కొంబత్తుల రవికుమార్, మందుల ముత్తయ్య, గూడెల్లి వెంకటేశ్వరరావు,నూనె రాధాకృష్ణ తదితరులు ధర్నాకు ఆధ్వర్యం వహించారు.

## శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రముఖ ఐటీ సంస్థ

# టిటిఇసి క్యాంపస్ డ్రైవ్‌లో విశేష ప్రతిభ




**భీమవరం, (మనసులో మాట) మార్చి 24 :** భీమవరం, శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రముఖ ఐటీ సంస్థ టిటిఇసి క్యాంపస్ డ్రైవ్‌లో కళాశాలకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ డ్రైవ్‌లో మొత్తం 8 మంది విద్యార్థులు ఎంపికై, వార్షికంగా 3.6 లక్షల ప్యాకేజ్ సాధించడం గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డా. ఎన్. శేషారెడ్డి, సెక్రటరీ డా. ఎన్. సుగుణా రెడ్డి, అకాడెమిక్ డైరెక్టర్ డా. బి. ఈ. వి. ఎల్. నాయుడు, డైరెక్టర్ ఎం. శ్రీనివాస్, ప్రిన్సిపల్ ఎ. అనురాధ మరియు కళాశాల సిబ్బంది అందరూ ఎంపికైన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకం మరియు కళాశాల అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలు ఈ విజయానికి కారణమని వారు తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ విజయంతో శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల మరోసారి తన ప్రతిభను చాటుకుని, విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించే సంస్థగా నిలిచింది.

# పోలీసెట్ -2026 కు ఆంధ్రాపాలి టెక్నిక్ కళాశాల నందు ఏప్రిల్ 6వ తేది నుంచి ఉచిత శిక్షణ

### - ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడ ప్రిన్సిపాల్ వి.విజయ కుమార్

**కాకినాడ (మనసులో మాట) మార్చి 24..** పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశం పొందడానికి నిర్వహించే ప్రవేశ పరీక్ష పాలిసెట్ (పాలీసెట్ ). ప్రస్తుతం 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పాలిసెట్ 2026కు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడ ప్రిన్సిపాల్ (ఎఫ్ ఏ సి ) వి.విజయ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

**దరఖాస్తు విధానం..**

విద్యార్థులు క్రింది అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు https://apsbtet.ap.gov.inపోలీసెట్ అప్లికేషన్ ఫీజు వివరాలు

ఓ సి /బీసీ అభ్యర్థులు .400 రూపాయలు ఎస్ సి /ఎస్ టీ అభ్యర్థులు .100 రూపాయలు చెల్లించి పరీక్షకు రిజిష్టర్ చేసుకోవచ్చునని తెలియజేయు చున్నారు.పాలిసెట్ పాత పరీక్షా పత్రముల పొందవచ్చునని తెలియ జేయు చున్నారు.

**ముఖ్యమైన తేదీలు..**

ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం మార్చి 3 వ తేది

దరఖాస్తుల చివరి ఏప్రిల్ 4 వ తేది

పాలిసెట్ పరీక్ష ఏప్రిల్ 25 వ తేది

పాలిటెక్నిక్ విద్య ద్వారా మంచి భవిష్యత్తు నిర్మించుకోవడానికి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మరిన్ని వివరాలకు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి లేదా సమీప పాలిటెక్నిక్ కళాశాలను సంప్రదించండి. పాలిసెట్-2026 రాయగోరు విద్యార్థులకు ఆంధ్రాపాలి టెక్నిక్ కళాశాల నందు ఏప్రిల్ 6 వ తేది ఉదయం గంటల నుండి ఉచిత శిక్షణ ఇవ్వబడును. మరియు స్టడీ మెటీరియల్ ఇవ్వబడుతుందని ప్రిన్సిపాల్ శ్రీ వి . విజయ కుమార్ తెలియజేయుచున్నారు.

## విభిన్న ప్రతిభావంతుల కోసం బ్యాక్ లాగ్ ఖాళీలను భర్తీ చేయుటకు

# ప్రత్యేక నియామక డ్రైవ్

### - కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి



**కాకినాడ (మనసులో మాట) మార్చి 24..** విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో గుర్తించబడిన విభిన్న ప్రతిభావంతుల కోసం బ్యాక్ లాగ్ ఖాళీలను భర్తీ చేయుటకు ప్రత్యేక నియామక డ్రైవ్ (స్పెషల్ రిక్రూట్మెంట్ డ్రైవ్ ) నిర్వహించబడు తోందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు, గ్రూప్-4 మరియు గ్రూప్-4 పరిధి కానీ ఇతర పోస్టులు కింద ఉన్న మొత్తం 24 బ్యాక్ లాగ్ ఖాళీలను భర్తీ చేయుటకు జిల్లా స్థాయిలో గుర్తింపబడి, భర్తీ చేయుటకు గాను నోటిఫికేషన్ విడుదల చేయబడిందన్నారు. వాటి వివరాలు : 1) గ్రూప్ 4 కేటగిరీ - 11 పోస్టులు - : జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ 8, జూనియర్ అకౌంటెంట్ 1, టైపిస్ట్ 2 / 2) గ్రూప్-4 పరిధి కానీ ఇతర కేటగిరీ 13 : ఆఫీస్ సబార్డినేట్ 8, స్వీపర్ 1, క్లీనర్ 1, నైట్ వాచ్ మెన్ 1, పి.హెచ్. వర్కర్ 1, శానిటరీ మిస్త్రీ 1 మొత్తం ఖాళీలు 24.

అందు విభిన్న ప్రతిభావంతుల వికలాంగుల కేటగిరీ వారీగా అంధత్వం వారికి 7 పోస్టులు, వినికిడి లోపం వారికి 12 పోస్టులు, లోకో మోటార్ వైకల్యం వారికి 2 పోస్టులు, ఆటిజం, నెమ్మది అభ్యాస వైకల్యం, మేధో వైకల్యం, మానసిక అనారోగ్యం, బహుళ వైకల్యం ) వారికి 3 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయబడిందన్నారు. ఈ నోటిఫికేషన్ పూర్తి వివరాలు జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచబడినవి: అనగా https://kakinada.ap.gov.in/ నందు అర్హత గల విభిన్న ప్రతిభావంత అభ్యర్థులు సౌకర్యార్థం అందుబాటులో ఉంచడమైనదన్నారు, నిర్ణీత అర్హతలు, సూచనలు పూర్తి వివరాలు అందుబాటు లో ఉంచడమైనదన్నారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్న విధంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకి 0884- 2352303 ఫోన్ నెంబర్లు సంప్రదించవచ్చానన్నారు.

ముఖ్యమైన తేదీలు..

నోటిఫికేషన్ విడుదలమార్చి 24 వ తేది

దరఖాస్తుల స్వీకరణ చివరి తేది ఏప్రిల్ 18 వ తేది సాయాత్రం 5 గంట వరకు అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం జిల్లా వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.



# ఆలయ అభివృద్ధికి విరాళం

**తణుకు (మనసులో మాట)మార్చి 24..** తణుకు మండలం దువ్వ గ్రామం లో ఉన్న శ్రీ ముడియాలమ్మ మరియూ మహాలక్ష్మమ్మ అమ్మవార్ల దేవాలయం ( గ్రామ దేవత ) ఆలయ అభివృద్ధి నిమ్మితం ముళ్లపూడి శేషగిరి రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు ముళ్ళపూడి నారాయణ రావు 200000 అక్షరాల రెండు లక్షల రూపాయలు గుడికి టైల్స్ వేయుట నిమిత్తం విరాళంగా అందజేశారు. పనుల ప్రారంభ సూచికగా గ్రామస్తుల సమక్షంలో ముళ్ళపూడి నారాయణ రావు శంకుస్థాపన చేసారు. గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెద్దాపురం మున్సిపాలిటీ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమం



**పెద్దాపురం (మనసులో మాట) ఫిబ్రవరి 24..** పెద్దాపురం మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ విశాలాక్షి నగర్ కాలనీ నందు పెద్దాపురం మున్సిపల్ సిబ్బంది తో రోడ్ కు ఇరువైపులా గల అనవసరమైన మొక్కలు తొలగించే కార్యక్రమం మంగళవారం చేపట్టారు. డ్రైనేజీ లు శుభ్రపరిచే కార్యక్రమం ముమ్మరంగా చేపట్టారు. సుమారు 20 మంది కార్మికులు రెండు ట్రాక్టర్ లతో చెత్త,తొలగించిన పిచ్చి మొక్కలు తీసుకుని వెళ్లి బయట వేయడం జరిగింది. గత కొంత కాలంగా పిచ్చి మొక్కలు శుభ్రం చేయని డ్రైనేజ్ తో తీవ్ర ఇబ్బందులు పడ్డ కాలనీ వాసులు మొక్కలు తొలగించి మురికి కాలువలు శుభ్ర పడేలా తగు చర్యలు తీసుకున్న,మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి తగిన చర్యలు తీసుకునేలా సూచనలు ఇచ్చిన రాజా సూరిబాబు రాజు కి కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలపై

# శిక్షణ కార్యక్రమం



**కాజులూరు (మనసులో మాట) మార్చి 24..** కాజులూరు మండలంలో గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని మార్చి 24న ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో జయ రాంబాబు తెలిపారు. మంగళవారం ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఏర్పాటు చేశారు.

ఈ శిక్షణ కార్యక్రమానికి ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, జడ్పిటిసి సభ్యుడు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు మరియు గ్రామ మహిళా శక్తి సంఘం సభ్యులు హాజరయ్యారు. గ్రామ స్థాయిలో అభివృద్ధి ప్రణాళికలను సమర్థవంతంగా రూపొందించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా నిలిచిందనీ ఎంపీడీవో రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో చక్రపాణి రావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొని వివిధ కీలక అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామ స్వీయ మౌలిక సదుపాయాల అభివృద్ధి, మహిళలకు అనుకూలమైన గ్రామాల నిర్మాణం, బాలల స్నేహపూర్వక వాతావరణం, సామాజిక భద్రత, నీటి వనరుల సమర్థ వినియోగం, పరిశుభ్రత, పచ్చదనం మరియు సుపరిపాలన వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా గ్రామ పంచాయతీ ప్రతినిధులు తమ గ్రామాల అవసరాలను గుర్తించి, సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను రూపొందించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా స్థిరమైన అభివృద్ధిని సాధించవచ్చని అధికారులు సూచించారు. శిక్షణ కార్యక్రమం గ్రామ పంచాయతీల అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి పునాది వేస్తుందని చెప్పవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు వనము వెంకట సుబ్బారావు ఎంపీపీ మాత భారతి పలువురు సర్పంచులు

# పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు




**మండపేట (మనసులో మాట ) మార్చి 24..** పురపాలక సంఘ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మంగళ వారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణలో మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు చేశారు. కమిషనర్ టి.వి. రంగారావు ఆధ్వర్యంలో శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న శాశ్వత, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు షుగర్, రక్తపోటు (బీపీ), హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపుంత యూపిహెచ్‌సీ డాక్టర్ బి. భవాని, పాలచర్ల పనసరామన్న నగర్ యూపిహెచ్‌సీ డాక్టర్ కె. రమ్యలక్ష్మి, హెచ్‌వీ సూపర్వైజర్ అనంతలక్ష్మి, స్వర్ణ వార్డు ఏఎన్ఎంలు పాల్గొని కార్మికులకు సేవలు అందించారు.



## ఖేల్ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్షిప్ లో మూడు పథకాలు సాధించిన సామర్లకోట వాసి..

### యాతం నాగబాబుని అభినందించిన జిల్లా కలెక్టర్..

**కాకినాడ (మనసులో మాట) మార్చి 24..** ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు చండీఘర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సెక్టార్ బి7 హర్యానా రాష్ట్రంలో జరిగిన 5వ ఖేల్ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్ షిప్ లో పాల్గొని పరుగు పందెం లో 3 పతకాలు సాధించిన సామర్లకోట వాసి యాతం నాగబాబు ను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అభినందించారు. స్థానిక కలెక్టరేట్ లో మంగళవారం యాతం నాగబాబు జిల్లా కలెక్టర్ వారిని మర్యాద పూర్వకంగా కలిసారు. భీమవరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా ఉప మలేరియా అధికారిగా పనిచేస్తున్న యాతం శ్రీనివాస రావు, స్వస్థలం కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం, జల్లూరు రాపర్తి గ్రామానికి చెందినవారు. చండీఘర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సెక్టార్ బి7 హర్యానా రాష్ట్రంలో నిర్వహించిన 5వ ఖేల్ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఓపెన్ ఛాంపియన్ షిప్ లో దేశంలోని 18 రాష్ట్రాలకు చెందిన 1400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాతం నాగబాబు 800, 400 మీటర్స్ పరుగు పందెంలో రెండు బంగారు పతకాలు, 1500 మీటర్స్ పరుగు పందెంలో కాంస్య పతకం పొందారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదికె

## ఈ ప్రజాదర్బార్

- ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ
- నేను ఎమ్మెల్యేను కాదు మీ ఇంటి ఆడబిడ్డను



**రౌతులపూడి (మనసులో మాట) మర్చి 24:** మండలంలోని లచ్చిరెడ్డిపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ రౌతులపూడి మండల అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ, రౌతులపూడి మండల అధ్యక్షురాలు గంటి మల్ల రాజ్యలక్ష్మి కత్తిపూడి బుచ్చి సీతమ్మ సత్యం చైర్మన్ సోమరౌతూ చంద్రమౌళి తో కలిసి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజవర్గ శాసనసభ్యురాలు వరపుల సత్య ప్రభ రాజా హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లవరం, బీబీ పట్నం, ఎస్ అగ్రహారం, డీజే పురం లచ్చిరెడ్డిపాలెం, ఎన్ ఎన్ పట్నం గ్రామ పంచాయతీలకు సంబంధించిన పలు సమస్యలకు గాను ప్రజల నుండి వినతిపత్రలును స్వీకరించారు. వేదిక వద్దే పరిష్కారమయ్యే సమస్యలను పరిష్కరించారు. మరికొన్ని సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ స్వయంగా ఆలకించి పరిష్కారం చేయడంతో ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి నాయకురాలు దొరకడం మన నియోజకవర్గ అదృష్టమని ప్రజలు వాపోయారు. ఈ సందర్భంగా వరుపుల సత్య ప్రభ రాజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని నాకు అండగా నిలిచిన ఏ ఒక్కరిని కూడా మరిచిపోనని సత్య ప్రభ రాజా అన్నారు.

**నేను తప్పు చేసిన అడిగే హక్కు మీకుంది...**

ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న వరుపుల సత్యప్రభ రాజా కొన్ని ఆసక్తికర మాట్లాడారు. నన్ను ఎమ్మెల్యేగా చూడకండి అని నేను మీ ఇంటి ఆడపడుచుందని నావల్ల ఏమైనా తప్పు జరిగితే నిలదీసే హక్కు మీకుందని వరుపుల సత్యప్రభ అన్నారు. ప్రతి ఒక్కరూ నా దగ్గరకు వచ్చి సమస్య విన్నవించే అవకాశం లేనందునే మీ సమస్యలను తెలుసుకునేందుకే ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమంలో నా దృష్టికి వచ్చిన సమస్యలన్నీ పరిష్కార దిశగా పనిచేస్తానని వరుపుల సత్య ప్రభ రాజా అన్నారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం నందు అన్ని శాఖలకు సంబంధించి సుమారు 80 అర్జీలు అన్నాయని సత్య ప్రభ రాజా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎవరికీ ఏ ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేసిన సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళిని వరపుల సత్యప్రభ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఇట్టంశెట్టి సూర్య భాస్కర బాబు, మండల యువ నాయకుడు పైల వేణుగోపాల్, మల్లవరం తెలుగుదేశం నాయకులు లెక్కల రాము, రౌతులపూడి మండల తెలుగుదేశం నాయకులు ఈగల సత్తిబాబు, పైల రామకృష్ణ, నాగం రాము, మరియు రౌతులపూడి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి

# ఓర్వలేక అసత్య ఆరోపణలు


### - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 24..** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వైసిపి నేతలు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా వైవి సుబ్బారెడ్డి రాజ్యసభ లోను వైసిపి కేంద్ర మాజీ కార్యదర్శి అవగాహన రాయిత్యంతో మాట్లాడుతున్నారని ముఖ్యంగా నక్కపల్లి స్టీల్ ప్లాంట్ పై వారు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని దేశంలో ఆంధ్రప్రదేశ్ లో ఐదు శాతం ప్రజలు ఉండగా 25 శాతం పరిశ్రమలు పెట్టుబడులు తీసుకొస్తున్నారని నక్కపల్లి స్టీల్ ప్లాంట్ వల్ల లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా వైసిపి నేతలు యువతను నిర్వీర్యం చేస్తున్న కుటమి ప్రభుత్వం అంటూ మాట్లాడుతున్నారని గత వైసిపి ప్రభుత్వం లో జాబ్ క్యాలెండర్ ఇస్తామని ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని ప్రశ్నించారు. పెద్ద పెద్ద చదువులు చదువుకున్న వారికి సచివాలయాల్లో చిన్న చిన్న ఉద్యోగాలతో సరిపెట్టారని కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 16 వేల టీచర్ పోస్టులు, మళ్లీ ఇప్పుడు 10,600 ప్రభుత్వ పోస్టులు కల్పించేందుకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం జరిగిందని అంతేకాకుండా గత 22 నెలల పరిపాలనలో దాదాపు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల్లో ఆరు లక్షల ఉద్యోగాలు కల్పించడం జరిగిందని రాబోయే ఐదు సంవత్సరాలలో 20 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా జగ్గంపేట నియోజకవర్గంలో నిన్న జరిగిన డిఆర్సి మీటింగ్లో 450 ఎకరాలతో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడమే కాకుండా పోలవరం కాలువ గట్టున ఉన్న మట్టి గుట్టలను ఖాళీ చేసి 845 ఎకరాలలో పేదలకు మూడు సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వటమే కాకుండా 73 కిలోమీటర్లు రోడ్డు వేసి ప్రతి 1000 కుటుంబాలకు సచివాలయం, స్కూల్, హాస్పటల్ ఆడిటోరియం ఇలా అన్ని రకాల వసతులు కల్పిస్తామని అన్నారు. అదేవిధంగా జగ్గంపేటలో 10 కోట్ల రూపాయలతో పారిశ్రామిక భవనాలు నిర్మాణం జరుగుతుందని ఇలా రాబోయే ఐదు సంవత్సరాలలో 20,000 మందికి నియోజకవర్గంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అన్ని రకాల పరిశ్రమలు తీసుకురావడం జరుగుతుందని ఆయన అన్నారు. డ్రైవర్స్ కాలనీలో ఇళ్ల స్థలాల కు సంబంధించిన అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరగదని వారందరికీ ఇల్లు కూడా నిర్మించి అక్కడ అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు మీకు కనబడడం లేదా అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, రాష్ట్ర కమ్మ, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, పిల్లా చంటిబాబు, బుర్రి సత్తిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, మండపాక అప్పన్న దొర, వేముల కొండ జోగారావు, వైభోగుల కొండబాబు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో స్థంభించిన విద్యుత్ సరఫరా

- నేలరాలిన విద్యుత్ స్తంభాలు - అందాకారంలో 10 గిరిజన గ్రామాలు
- కనీసం త్రాగడానికి నీరు కూడా లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు
- అకాల వర్షానికి మిర్చి, పొగాకు పంటలు అపార నష్టం







**ఎటపాక (మనసులో మాట) మార్చి 24:** పోలవరం జిల్లా ఎటపాక మండలంలోని ఆదివారం రాత్రి అకాల వర్షం వడగండ్లవాన గాలి దుమారంతో బీభత్సం సృష్టించింది. మండలంలోని గాలి, వర్షానికి విద్యుత్ స్తంభాలు ఆరు పూర్తిగా విరిగిపోయాయి.

కొన్నిచోట్ల ట్రాన్స్ఫార్మర్లపై చెట్ల కొమ్మలు పడి పూర్తిగా వైర్లు అన్ని తెగిపోయి విద్యుత్ సరఫరాకు తీవ్రతరాయం కలిగింది. నందిగామ గ్రామంలో చెట్ల విరిగిపోయి రేకులు ఇల్లు ధ్వంసం అయిపోయింది. అలాగే విద్యుత్ సరఫరా లేక గౌరీదేవి పేట,నందిగామ, మురుమూరు గ్రామాలను ఆనుకుని ఉన్న మిగతా గిరిజన గ్రామాల్లో కూడా విద్యుత్ సరఫరా లేక అలాగే తాగడానికి నీళ్లు లేక అంధకారంలో తగ్గిపోతున్నారు.

**మిర్చి పొగాకు పంటల నష్టం :**

ఆదివారం రాత్రి అకస్మాత్తుగా కురిసిన వర్షానికి కళ్ళల్లో మిరప పంట పూర్తిగా నీట మునిగాయి. అలాగే పొగాకు పాకలు వర్షం దాటికి కృంగిపోయి పూర్తిగా దెబ్బతిన్నాయి. రైతులు ఇటువంటి అకాల వర్షం వచ్చి పూర్తిగా పంట చేతికి వచ్చే టైం లో రైతు ని కోల్పోయిన దెబ్బ కొట్టిందని బోరును వినిపిస్తున్నారు. కనీసం పరదాలు వేసుకునే టైం కూడా ఇవ్వకుండా గాలి దుమారం వడగండ్ల వాన పడటంతో దిక్కు తోచని స్థితిలో ఉండిపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



**విద్యుత్ అధికారుల వివరణ:**

అకాల వర్షంతో గాలి దుమారానికి పూర్తిగా చెట్లు కరెంటు వైర్లపై పడడంతో స్తంభాలన్నీ విరిగిపోయాయని, ఉదయం నుంచి సిబ్బంది అంతా చెట్లను కొమ్మలను తొలగించే పనిలోనే ఉన్నామని, సిబ్బంది కొరతతో సకాలంలో విద్యుత్ ఇవ్వలేకపోయామని తోటపల్లి సెక్షన్ లైన్మెన్ దేవేందర్ తెలిపారు.

### అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో

# ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం



**రంపచోడవరం (మనసులో మాట) మార్చి 24..** అడ్డతీగల మండల కేంద్రం లో ఉన్నా ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ మహేష్ రెడ్డి మాట్లాడుతు టీబీ యొక్క చరిత్ర గూర్చి వివరించారు. 1882 సంవత్సరం మార్చి 24వ తేదిన జర్మన్ శాస్త్రవేత్త డాక్టర్ రాబర్ట్ కోచ్ బాక్టీరియం (మెంకోబాక్టీరియం క్షయవ్యాధి) క్షయ వ్యాధికి కారణ మవుతుంది అని తెలిపారు. అప్పటి నుంచి ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 24వ తేదిన జరుపుకుంటారని చెప్పారు. ఈ దినోత్సవం క్షయ వ్యాధి పట్ల,ప్రజారోగ్యం పై దాని ప్రభావం గురించి ప్రపంచ వ్యాప్తంగా అవగాహన పెంచుతుంది అని అన్నారు. దీనికి

చికిత్స అందుబాటులో ఉన్నప్పటికీ, క్షయ వ్యాధి ప్రపంచంలోని అత్యంత ప్రాణాంతక అంటు వ్యాధులలో ఒకటిగా ఉంది అని చెప్పారు. అనేక దేశాలలో ప్రతి సంవత్సరం లక్షలాది మంది దీని బారిన పడుతున్నారుఆయన చెప్పారు.

ఈ దినోత్సవం టీబీ కి ముందస్తు రోగ నిర్ధారణ మరియు సకాలంలో చికిత్స యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుందని డాక్టర్ మహేష్ రెడ్డి అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా క్షయ వ్యాధిని నిర్మూలించ డానికి బలమైన ప్రయత్నాలను కూడా ఇది ప్రోత్సహిస్తుంది అని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ రేష్మ అన్నారు. ఆరోగ్య సంస్థలు ప్రపంచ టీబీ దినోత్సవాన్ని టీబీ లక్షణాలు, నివారణ గురించి సమాజాలకు అవగాహన కల్పించాలని హాస్పిటల్ కౌన్సిలర్ నారే వాసు అన్నారు. ప్రజాలకు అవగాహన కల్పిస్తూ హాస్పిటల్ ప్రాంగణం నుంచి శ్లోకాలు, చెప్పిస్తూ టీబీ గురించి అడ్డతీగల మండలం లో ఉన్న హాస్పిటల్ సిబ్బంది అలాగే ఎస్. టి బాయ్స్ హాస్టల్ విద్యార్థులు తో కలసి పుర వీధులలో ప్రచారాలు నిర్వహించి, ర్యాలీ చెప్పటి అనంతరం మానవహారం చేసారు. అలాగే ఆర్. టి. సి. బస్ స్టాండ్ దగ్గర వేచి ఉన్న ప్రయాణికులుకు టీబీ గురించి అవగాహనా కల్పించారు. అదేవిదంగా పుర వీధుల( సంత )లో ర్యాలీ చేసుకుంటూ, శ్లోకన్స్ చెపుతూ, మార్గమధ్యలో టీబీ గురించి అవగాహనా కల్పించారు. తద్వారా ఎవరికైనా ఈ లక్షణాలు ఉన్నయెడల,ఎవరైనా పరీక్షలు అవసరం అయితే,చికిత్స పూర్తి ఉచితం అని, గవర్నమెంట్ వీరికి మందులు వాడే సమయంలో న్యూట్రషన్ ఫుడ్ క్రింద డబ్బులు వారి ఖాతాలో నేరుగా నెల నెల జమ అవుతుంది అని హాస్పిటల్ కౌన్సిలర్ వాసు అన్నారు. ప్రభుత్వాలు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు కలిసి టీబీ నియంత్రణ కార్యక్రమాలను బలోపేతం చేయడానికి గవర్నమెంట్ హాస్పిటల్ లో ప్రత్యేకంగా టీబీ యూనిట్ ని ఏర్పాటు చేసారని హాస్పిటల్ టీబీ యూనిట్ నిపుణులు తెలిపారు. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం

ప్రభుత్వాలు, ఆరోగ్య సంరక్షణ కార్మికులు సమాజాలు ఈ వ్యాధిని ఎదుర్కోవ డానికి కలిసి పనిచేయాలని కోరారు. ఈ ప్రచారం ముందస్తు రోగ నిర్ధారణ, సకాలంలో చికిత్స, మెరుగైన ఆరోగ్య సంరక్షణ ప్రాప్యతను ప్రోత్సహిస్తుందని ఇది క్షయవ్యాధి చుట్టూ ఉన్న కళంకాన్ని తగ్గించడానికి అవగాహన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ మహేష్ రెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమం లో టీబీ సూపర్వైజర్స్, శాంతి, లక్ష్మి,హాస్పిటల్ స్టాఫ్ దేవుడు, వెంకటలక్ష్మి, అమ్మాజీ,సునీత,సీత,ఊహ, బాపనమ్మ,పి. హెచ్. సి స్టాఫ్ తులసి, సత్యవతి, దేవుడమ్మా, వసంత,వెంకట్, విజయ రమణారెడ్డి ఇతరులు పాల్గొన్నారు.



### అడ్డతీగల గురుకుల పాఠశాలను సందర్శించిన

# ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రోటెక్షన్ కమిషన్

**రంపచోడవరం (మనసులో మాట) మార్చి 24..** ఇంటర్నేషన్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు, రంపచోడవరం నియోజకవర్గం ఇంచార్జీ చల్లా రమేష్, ఏసీబీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మృత్యుంజయ శర్మ, స్టేట్ లెగల్ అడ్వకేట్ బత్తుల రవి కుమార్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బాల మోహన్ ఎస్ సి బి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ తమదాల కృష్ణారెడ్డి రంపచోడవరం ఇంచార్జ్ డాక్టర్ కోదండ వాసవి అడ్డతీగల గ్రామంలో మంగళవారం స్థానిక ఏ.పీ.ఆర్ బాలుర పాఠశాల, హాస్టల్ ని రాష్ట్ర జిల్లా మండల సభ్యులు సందర్శించారు. ముందుగా వంటశాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందో లేదో పరిశీలించి మెనూ ప్రకారం గా విద్యార్థులకు భోజనం వసతులు అందుతు న్నాయో లేదో క్షేత్రస్థాయిలో పరిశించారు. వారానికి రెండుసార్లు విద్యార్థులకు నాన్ వెజ్ కర్రీ అందుతుందో లేదో విద్యార్థులకు కమిటీ సభ్యులకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్లోని సందర్శించి హాస్టల్ లో ఉన్నటువంటి మౌళిక సదుపాయాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యార్థులకు అందుతున్నటువంటి సదుపాయాల గురించి కమిటీ సభ్యులు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ చల్లా రమేష్ ఎసిబి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మత్యంజయ శర్మ, స్టేట్ లీగల్ అడ్వకేట్ బత్తుల రవికుమార్ మరియు స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ బాధ మోహన్ , ఏ. సి. బి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ తమాదాల కృష్ణారెడ్డి రంపచోడవరం ఇంచార్జీ డాక్టర్ కోదండ వాసవి గంగవరం మండల ప్రెసిడెంట్ అద్దెల్తి గిరిబాబు అడ్డతీగల మండల ప్రెసిడెంట్ దబ్బకోట ముసలయ్య అడ్డతీగల మండల ప్రెసిడెంట్ దుప్పటి అభినందన వై. రామవరం మండల ప్రెసిడెంట్ కాకూరి వీరారెడ్డి వై.రామవరం మండలం వైస్ ప్రెసిడెంట్ కెచ్చేలా లింగారెడ్డి పర్యవేక్షించారు.

## మహాసంస్థానం హుండీ ఆదాయం రూ. 23.95 లక్షలు..



**పిఠాపురం,( మనసులో మాట) మార్చి 24 :** స్థానిక శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానంలో గత ఐదు నెలలుగా (07-11-2025 నుండి 23-03-2026 వరకు) భక్తులు హుండీ ద్వారా సమర్పించుకున్న కానుకలను మంగళవారం లెక్కించారు. ఈ లెక్కింపులో మొత్తం రూ. 23,95,073.00 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిణి సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా అధికారి కే . నాగేశ్వరరావు తనిఖీదారుడు శ్రీ వి . ఫణీంద్ర కుమార్ సమక్షంలో ఈ లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించబడిందని ఆమె తెలిపారు

## ఉద్యోగుల ఉపాధ్యాయుల ఆర్థిక డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి...

### - యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి సురేంద్ర కుమార్ పిలుపు



**మండపేట మనసులో మాట మార్చి 24..** మండపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ మండపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మండపేట పట్టణ, మండల, కపిలేశ్వరపురం మండల శాఖల ఆధ్వర్యంలో యూటీఎఫ్ రణభేరి 3.0 నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జన విజ్ఞాన వేదిక నవ్యాంధ్ర రాష్ట్ర ప్రథమ అధ్యక్షులు డాక్టర్ చల్లా రవికుమార్ ప్రారంభించారు. ఎండను సైతం లెక్కచేయకుండా అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ శిబిరానికి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి సురేంద్ర కుమార్ బాధ్యునిగా వ్యవహరించారు. సురేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పి.ఆర్.సి కమిషన్ చైర్మన్ నియమించాలని కోరారు. పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలని, 29 శాతం ఐ ఆర్ ప్రకటించాలని కోరారు. ఉద్యోగుల పెన్షనర్ల బకాయి చెల్లింపుల కోసం రూట్ మ్యాప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు,మెడికల్ బిల్లుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. కోవిడ్ సమయంలో మరణించిన 953 మంది పంచాయతీరాజ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలను కారుణ్య నియామకాల ద్వారా ఆదుకోవాలని కోరారు. ఎన్జీవో సంఘ నాయకుడు జే మల్లికార్జునుడు, సిఐటియు జిల్లా కార్యదర్శి కే కృష్ణవేణి ఈ శిబిరానికి విచ్చేసి తమ మద్దతును తెలియజేశారు. యుటిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు ఇవి ఎస్ఆర్ ప్రసాద్ ఈ శిబిరాన్ని పర్యవేక్షించి డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా శాఖ మహిళా కార్యదర్శి జి సీతా దేవి, మండపేట శాఖ నాయకులు ఆకుల వీర్రాజు, పడాల రామచంద్రారెడ్డి కపిలేశ్వరపురం మండల నాయకులు జువ్వల శ్రీనివాస్, ఐ సూరిబాబు పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు గంటి వీర్రాజు కొప్పిశెట్టి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

## - సీపీఐ జిల్లా కార్యదర్శి దేవ

**రాజోలు మార్చి 24 మనసులోమాట:** అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి గ్రామంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పేదల గృహ నిర్మాణానికి 3 సెంట్ల స్థలంతో పాటు రూ.5 లక్షలు నగదు ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికీ పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని, టిడ్కో ఇళ్లను వెంటనే యజమానులకు అప్పజెప్పాలని, భూ మాఫియాను అరికట్టాలని, భూ సాగుకు ఋణ సదుపాయాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా గొంది గ్రామంలో పేదలకు పంపిణీ చేసిన ఇళ్లస్థలాలు నిరూపయోగంగా ఉన్నాయని వాటిని మెరక చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్యాస్ కొరత మరియు ధరలు పెరుగుదల కారణంగా ప్రజలు, చిన్నచిన్న వ్యాపారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ధర్నా అనంతరం సఖినేటిపల్లి తహసిల్దార్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాజోలు నియోజకవర్గ కార్యదర్శి చెల్లిబోయిన తాతారావు, మండల వైస్ ఎంపీపీ కొల్లాబత్తుల నాని, దొండపాటి చిట్టి రాజు, దీపాటి గంగాచలం, ఆకన నాగేశ్వరరావు, దొండపాటి బానోజీ, గోకి రామకృష్ణ, డి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో వృద్ధురాలిపై దాడి గొలుసుల అపహరణ..

- రెండు బంగారం చైన్లు దొంగలింత
- పట్టపగలే 44 గ్రాములు బంగారం గొలుసులు చోరీతో ఉలిక్కిపడ్డ జనం




**పిఠాపురం,( మనసులో మాట) మార్చి 24:** పట్టణంలోని పాత హార్వెస్ట్ స్కూల్ సమీపంలో సోమవారం జరిగిన బంగారు గొలుసుల అపహరణ ఘటనపై పిఠాపురం పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడించిన వివరాల మేరకు.. స్థానిక పాత హార్వెస్ట్ స్కూల్ మలుపు వద్ద నివసిస్తున్న గంగిరెడ్డి చక్రమ్మ (85) అనే వృద్ధురాలు తన ఇంటి ముందు ఉండగా, బైక్‌పై వచ్చిన ఇద్దరు అపరిచిత వ్యక్తులు ఆమెను అడ్రస్ అడిగే నెపంతో మాట కలిపారు . వారు అడ్రస్ అడుగుతున్నట్లు నటిస్తూనే, ఒక్కసారిగా చక్రమ్మ మెడలోని బంగారు గొలుసులను లాక్కునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో నిందితులు ఆమెను గాయపరిచి, మెడలోని రెండు బంగారు గొలుసులను దొంగిలించి పరారయ్యారు.
దొంగిలించిన రెండు బంగారు గొలుసులు కలిపి సుమారు 5న్నర కాసులు 44 గ్రాముల బరువు ఉంటాయని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పిఠాపురం పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ మణికుమార్ కేసు నమోదు చేశారు. నిందితులను గుర్తించేందుకు పోలీసులు ఘటనా స్థలంలోని పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను సేకరిస్తున్నారు. పట్టపగలే వృద్ధురాలిని తన ఇంటి ప్రాంగణంలోనే గాయపరిచి బంగారం గొలుసులు లాక్కెళ్ళిన వైనంతో స్థానికులు తీవ్రంగా భయాందోళనలకు గురవుతున్నారు..

# సూర్య ఘర్ పథకాన్ని ఎస్సీ ఎస్టీలు సద్వినియోగం చేసుకోండి: బడేటి



**ఏలూరు, మార్చి 24(మనసులో మాట)..** రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు చేస్తోందని ఏలూరు ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షులు బడేటి చంటి పేర్కొన్నారు. సూర్యఘర్ పథకాన్ని ఎస్సీ, ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. సూర్యఘర్ పథకంలో భాగంగా జిల్లాలోనే ప్రప్రథమంగా ఏలూరు సత్రంపాడులోని ఎమ్మార్పీ కాలనీ అంబేద్కర్ నగర్ లోని దేవా మోషే ఇంటి పై సౌర విద్యుత్ ఫలకాలను ఏర్పాటు చేశారు. దీని ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి లబ్ధిదారుడు మోషే చేతుల మీదుగా దీన్ని ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ప్రతి పథకం ప్రజలకు ఎంతో మేలు చేసేదిగా ఉంటున్నాయని పేర్కొన్నారు. సూర్యఘర్ పథకం కింద ఎస్సీ ఎస్టీ గృహాలపై రెండు కిలోవాట్ల సౌకర్యం కలిగిన సౌర విద్యుత్ ఫలకాలను ఉచితంగా అమర్చడం జరుగుతుందని చెప్పారు. దీని ద్వారా 240 యూనిట్లు కరెంటు ఉత్పత్తి అవుతుందని, ఈ వర్గాలకు 200 యూనిట్లు వరకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుందని, సూర్యఘర్ లో ఉత్పత్తి అయ్యే మిగిలిన నలభై యూనిట్ల కరెంటును విద్యుత్ శాఖ తీసుకుని లబ్ధిదారునికి చార్జీలు చెల్లిస్తుందని తెలిపారు. అలాగే మిగిలిన వారు కూడా సౌర విద్యుత్ ఫలకాలను ఏర్పాటు చేసుకోవాలనుకుంటే ప్రభుత్వం 78 వేల రూపాయల వరకు రాయితీ ఇస్తుందని చెప్పారు. ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల ఆర్థిక ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని వారికి వెసులుబాటు కల్పించే పథకాలకు ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయని చెప్పారు. ప్రతి ఒక్కరు సౌర విద్యుత్తును వినియోగించుకుంటే కరెంటును ఆదా చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ఇ సాల్మన్ రాజు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా జిల్లాకు సంబంధించి ఏలూరులోనే సూర్య ఘర్ పథకం కింద ఎస్సీ లబ్ధిదారుని గృహంపై సౌర విద్యుత్తు ఫలకాలు అమర్చినట్లు తెలిపారు .

# గ్రామాభివృద్ధిలో సర్పంచుల కీలక పాత్ర



**కాజులూరు (మనసులో మాట) మార్చి 24..** గ్రామీణ భారత దేశ అభివృద్ధికి పునాది గ్రామాలే అని ఆ గ్రామాల అభివృద్ధి దిశగా ముందుకు నడిపించే నాయకత్వం సర్పంచులదనీ. గ్రామ ప్రజల సమస్యలను దగ్గరగా అర్థం చేసుకుని, వాటికి సమర్థవంతమైన పరిష్కారాలు చూపే బాధ్యత సర్పంచులపై ఉంటుందనీ అందుకే గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని ఎంపీడీవో జే. రాంబాబు పేర్కొన్నారు.
మంగళవారం కాజులూరు మండల పరిషత్తు కార్యాలయ సమావేశ భవనంలో జరిగిన సమావేశంలో సర్పంచుల పదవీకాలం ముగియనున్న సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీడీవో, రాంబాబు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కేవలం ప్రభుత్వ పథకాలతోనే సాధ్యం కాదని, వాటిని సమర్థవంతంగా అమలు చేసే నాయకత్వం అవసరమని అన్నారు. ఆ నాయకత్వాన్ని సర్పంచులు విజయవంతంగా నిర్వహించారని కొనియాడారు.
సర్పంచులు గ్రామ ప్రజలతో నిత్యం మమేకమై, వారి అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లారు. రహదారులు, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం వంటి అనేక రంగాల్లో మార్పు తీసుకురావడంలో వారు ముఖ్యపాత్ర పోషించారనీ గ్రామ సభల ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి, పారదర్శక పాలనను అందించారన్నారు.
పదవీకాలం ముగిసే వేళ, తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించిన సర్పంచులను సన్మానించడం వారి సేవలకు గౌరవ సూచికం. ఇది ఇతరులకు కూడా ప్రేరణగా నిలుస్తుందనీ గ్రామాభివృద్ధి పట్ల ఉన్న అంకితభావం, కృషి, ప్రజాసేవా తపన సర్పంచులను ప్రత్యేకంగా నిలబెడుతుందన్నారు. గ్రామాభివృద్ధి అనేది సమష్టి కృషి ఫలితం. అందులో సర్పంచుల నాయకత్వం ప్రధాన ఆధారం అని భవిష్యత్తులో కూడా ఇలాంటి నాయకత్వం గ్రామాలను మరింత అభివృద్ధి దిశగా నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వనము వెంకట సుబ్బారావు ఎంపీపీ మాత భారతి డిప్యూటీ ఎంపీడీవో చక్రపాణిరావు పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## - అనపర్తి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామగుర్రెడ్డి



**అనపర్తి ( మనసులో మాట) మార్చి 24:** క్షయ (టి.బి.) రహితంగా దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని, అనపర్తి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి. రామగుర్రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో 'జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం' లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామగురెడ్డి మాట్లాడుతూ, క్షయ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారానే వ్యాధిని పూర్తిగా అరికట్టవచ్చని పేర్కొన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం ఉండటం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్షయ వ్యాధికి అత్యాధునిక పరీక్షలు, మందులు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. 2 వారాలకు మించి దగ్గు, జ్వరం, ఛాతీ నొప్పి, బరువు తగ్గడం వంటి వాటిపై అప్రమత్తంగా ఉండాలి.
ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో 'డాట్స్' ద్వారా ఉచిత వైద్యం లభిస్తుంది. 'క్షయను అంతం చేద్దాం భారత్‌ను కాపాడుకుందాం' అనే నినాదంతో సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ తరుణ్, డాక్టర్ ప్రవీణ, ఆసుపత్రి వైద్య సిబ్బంది. 'టి.బి. ముక్త్ భారత్ అభియాన్' బ్యానర్లతో పట్టణంలో అవగాహన కల్పించారు.

# మనం టి. బి ని ముగించగలం నినాదంతో ర్యాలీ




**గోకవరం (మనసులో మాట), మార్చి 24 :** గోకవరం మండలం గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి (సి. హెచ్. సి ) లో సూపరిండెంట్ డా రామలక్ష్మి అధ్యక్షతన ఆసుపత్రి వైద్యులు డా పవన్ దత్త, డా అభినవ్, డా మౌనిక, డా వైశాలి సమక్షంలో ప్రపంచ టి బి డే సందర్భంగా స్థానిక రాజా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, జి కొత్తపల్లి పి హెచ్. సి వైద్య సిబ్బంది ర్యాలీని నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని డా పవన్ దత్త (పల్ మనాలజిస్ట్ )ప్రారంభించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అవును మనం టి. బి ని ముగించగలం అనే ఈ ఏడాది నినాదంతో ముందుకు వెళ్లాలని టి. బి. ని నియంత్రిశీచడంలో ప్రతీ ఒకరి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. టి. బి అనుమానిత లక్షణాలు కనబడగానే దగ్గరలోనున్న ప్రభుత్వ ఆసుపత్రిలో కళ్లె పరీక్ష చేయంచు కోవాలన్నారు. ఈ ర్యాలీ గోకవరం పి. హెచ్. సి. నుండి దేవి చౌక్ సెంటర్ వరకు టి.బి ని అరికడతాం, నిర్మూలిస్తామని వివిధ నినాదాలతో హెల్త్ అసిస్టెంట్ లు పవన్, శ్రీనివాస్ ర్యాలీ ని నడిపించారు. అనంతరం దేవి చౌక్ సెంటర్ లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాస్, అరుణ, అరుణ్, హెడ్ నర్స్ విమల, ఎన్. సి. డి, సి. డి స్టాఫ్ నర్స్ లు, హెచ్. వి. రాజేశ్వరి టి. బి యూనిట్ ఎల్. టి. దేవి, ఏమ్. ఎల్. హెచ్పిలు అరుణ, అనూష, ఏ. ఎన్. ఎమ్ లు అమ్మాయి, నాగరత్నం, బాపనమ్మ, విశ్వనాధం, ఆశాలు, రాజా స్కూల్ విద్యార్థులు, టీచర్స్ పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల స్థలాలను వెనక్కి తీసుకోవడాన్ని విరమించుకోవాలి

## - ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజబాబు



**జగ్గంపేట (మనసులో మాట) మార్చి 24..** పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను వెనక్కి తీసుకోవాలని చేస్తున్న కుట్రలను విరమించు కోవాలని డిమాండ్ చేస్తూ జగ్గంపేట గ్రామ పరిధిలోని డ్రైవర్ కాలనీ లబ్ధిదారులు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాకు మాజీ మంత్రివర్యుడు , జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ కోఆర్డినేటర్ తోట నరసింహం మద్దతు తెలియజేసే, బాధితులు తరఫున కలెక్టర్ తో మాట్లాడారు.ఈ ధర్నాకు ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజబాబు, గ్రామ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ బండారు రాజా, పిడిఎస్యు (విజృంభన) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) జిల్లా నాయకురాలు రెడ్డి దుర్గాదేవి, ఏ ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు మడికి సత్యం తదితరులు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2010 సంవత్సరంలో ఆనాటి ప్రభుత్వం డ్రైవర్లకు, ఆశా వర్కర్లకు, సెక్స్ వర్కర్లకు, ఇతర పేదలకు సుమారు 170 ఇళ్ల స్థలాలను కేటాయించారని, ఆర్థిక ఇబ్బందుల వలన,మౌలిక వసతులు లేక ఆ స్థలంలో ప్రజలు పూర్తిస్థాయిలో ఇళ్ళులు నిర్మించు కోలేకపోయారని అన్నారు. చాలామంది బేస్మెంట్ లెవల్ కు కట్టారని, కొంతమంది ఇల్లు పూర్తి చేసుకుని, రేకు షెడ్లు నిర్మాణం చేసుకొని నివశిస్తున్నారని, అన్నారు. లబ్ధిదారులు అందరూ ఐదువేల రూపాయలు చొప్పున సమీకరించి కరెంటు వేయించుకున్నారని గుర్తు చేశారు. లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవడానికి వెళుతుంటే రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో అడ్డుకోవడం దుర్మార్గమైన చర్యని ఖండించారు. దరిమీల ఆ ప్రాంతంలో భూమి రేట్లు పెరగడంతో అధికార పార్టీకి చెందిన కొంతమంది పెత్తం దారుల కళ్ళు ఆ భూమి మీద పడిందన్నారు. తమ అనుచరులకు ఆ భూములను కేటాయించు కోవడానికి లబ్ధిదారులైన పేదలను ఆ భూములను ఖాళీ చేయించే కుట్రలు చేస్తున్నారని అందులో భాగంగానే పంచాయతీ తీర్మానం చేశారని విమర్శించారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా లబ్ధిదారులను తమ స్థలాల్లోకి వెళ్ళనివ్వకుండా అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. తక్షణమే పంచాయతీలో చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని, పేదలను ఆ స్థలాల్లో నుండి వెళ్ళగొట్టే ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఈసమస్య పై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, పేదల ఇళ్ల స్థలాలు కాలనీలో మౌలిక వసతులు కల్పించి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకుడు వై సత్తిబాబు, తోట వాసు, షేక్ బాబ్జి, సుబ్బు, భాను ప్రసాద్, కన్నారావు, మణి కుమారి, సత్తిబాబు తదితరులు నాయకత్వం వహించారు. అధిక సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.



# మనసులో మాట కథనానికి స్పందించిన అధికార యంత్రాంగం

**రౌతులపూడి, (మనసులో మాట )మార్చి 24:** సోమవారం మనసులో మాట దినపత్రికలో వచ్చిన "మంచినీటి కోసం మహిళల కటకట " కథనానికి సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఆ మంచి నీటి పంపును మరమ్మతులు చేయించారు. అలాగే మంచినీటి కులాయి సమస్యకు కూడా పరిష్కారం చూపుతామని ఆర్డబ్ల్యూఎస్ జేఈ గౌతం కుమార్ తెలిపారు. సమస్య పరిష్కారం కావడంతో మనసులో మాట పత్రిక కు మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సమస్యల అధికారుల దృష్టికి తీసుకెళ్లడం లో మనసులో మాట పత్రిక సఫలం అయిందని మహిళలు అన్నారు.




# ఉత్తమ సేవలకు రమణ దేవి కి ప్రశంసా పత్రాలు




**గోకవరం (మనసులో మాట), మార్చి 24 :** ప్రపంచ టి. బి. దినోత్సవం లో భాగంగా తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు, తూర్పు గోదావరి జిల్లా క్షయ నియంత్రణాధికారి వారి చేతులమీదుగా ఉత్తమ సేవలకు గాను గోకవరం మండలం జి. కొత్తపల్లి పి. హెచ్. సి హెల్త్ అసిస్టెంట్ గంధ్రేడ్డి వీర వెంకట రమణ కు, సామాజిక ఆరోగ్య కేంద్రం లో టి .బి సెక్షన్లో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేయుచున్న దేవి కి ప్రసంశా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలైన రమణ ద లను సి.హెచ్.సి సూపరిండెంట్ డా.రామలక్ష్మి, జి కొత్తపల్లి పి. హెచ్. సి వైద్యులు డా తిరన్, డా నిఖిత వైద్య సిబ్బంది అభినందించారు


# నిరుద్యోగులకు ఇచ్చిన మాట ని పెట్టుకున్న మంత్రి నారా లోకేష్

## - ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా



**రౌతులపూడి, (మనసులో మాట )మార్చి 24 :** యువగలం పాదయాత్రలో భాగంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఇచ్చిన హామీనీ ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నెరవేర్చారని ప్రతిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసామని అలాగే వివిధ శాఖలలో ఉద్యోగ అవకాశాలు కల్పించామని, అలాగే నక్కపల్లి లో స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన చేసి దీని ద్వారా సుమారు లక్ష మంది యువతీ యువకులకు పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని వరుపుల సత్య ప్రభ రాజా అన్నారు.

# శ్రీ ధనమ్మ తల్లి జాతరకు విరాళం



**కాకినాడ (మనసులో మాట) మార్చి 24..** స్థానిక 37వ డివిజన్, వార్ఫ్ రోడ్, ప్రేజర్ పేటనందు శ్రీ ధనమ్మ తల్లి అమ్మవారి జాతరకు జనసేన నాయకులు,ఎం.ఆర్. ఎం. సి. ట్రస్ట్ చైర్మన్ మల్లాడి రాజేంద్ర ప్రసాద్ రూ.30వేలు రూపాయలు విరాళంగా మంగళవారం అందించారు.అగ్నికుల క్షత్రియుల కుల దైవముగా శ్రీ ధనమ్మ తల్లి అమ్మవారు ప్రసిద్ధి చెందారని అన్నారు. కామాడి కనకాద్రి,లంకే ధర్మారావు,వైదాడి కాంతారావు,పంతాడి వంశీ, రేవు సురేష్ గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో గ్రామ సమ్మిడి లంకే తాతీలు,ఆలయ పూజారి ఓలేటి సరస్వతి ఓలేటి ధనరాజు,పెమ్మాడి ఆనంద్,ఓలేటి మణి,రేవు వెంకటేష్,పంతాడి సుకేష్ రాజు,వనమాడి మహేష్,వైదాడిమల్లి,కామాడి గంగాద్రి,ఓలేటి దుర్గాప్రసాద్,వైదాడి కామేష్,కామాడి విజయ్ కుమార్,కర్రి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక



# ఈ నెల 28న న్యూఢిల్లీ లో స్కోచ్ అవార్డు అందు కోనున్న వై ఎస్ ఆర్ కడప జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

### 4జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన "స్మార్ట్ కిచెన్ ప్రాజెక్ట్"






**వై ఎస్ ఆర్ కడప, (మనసులో మాట) మార్చి 24 :** డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన,రుచికరమైన మధ్యాహ్న భోజనమును అందించేందుకు జిల్లాలో వినూత్నంగా చేపట్టిన స్మార్ట్ కిచెన్ విధానము ను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రారంభించారు.. ఈ స్మార్ట్ కిచెన్ విధానం ఒక మోడల్ గా ఉంటూ.. మన్ననలు పొందుతోంది ఈ నేపథ్యంలో జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న స్మార్ట్ కిచెన్ ప్రాజెక్ట్ కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించి...ఈ ప్రాజెక్ట్ కు గాను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రతిష్టాత్మకమైన స్కోచ్ అవార్డు India»s Honest Independent Honour కు ఎంపికయ్యారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడం,ఆహార భద్రతను పరిరక్షించడం, ఆధునిక యంత్రాలతో వంటశాల మరియు ఆటోమేషన్ వినియోగం, సాంకేతికత సమర్థ వినియోగం, సరైన నిధుల వినియోగం, పంపిణీలో పారదర్శకత వంటి అంశాల్లో ఈ ప్రాజెక్ట్ విశేష ప్రతిభను చూపింది. ఈ కృషి ని గుర్తించిన స్కోచ్ సంస్థ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ను ప్రశంసించింది.

2026 మార్చి 28 న న్యూ ఢిల్లీ లోని ఇండియా హాబిటాట్ సెంటర్‌లో జరిగే 106 వ స్కోచ్ సమ్మిట్‌లో లి ఈ అవార్డు ప్రదాన కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వారు అవార్డును స్వీకరించనున్నారు..

స్కోచ్ అవార్డు అనేది భారతదేశ అభివృద్ధికి దోహదపడే వ్యక్తులు, సంస్థలు మరియు ప్రాజెక్టులను గుర్తించడానికి స్వతంత్ర స్కోచ్ గ్రూప్ ఇచ్చే ఒక పురస్కారం

# వేటగాళ్ళ ఉచ్చులో పడ్డ రెండు చిరుత పిల్లలు



**అనంతపురం, (మనసులో మాట) మార్చి 24 :** కళ్యాణదుర్గం మండలం చాపిరి గ్రామ శివారులోని చాపిరి గుట్ట సమీపంలో వేటగాళ్ళ ఉచ్చులో రెండు చిరుత పిల్లలు. వేటగాళ్లు కుందేళ్లు వేట కోసం ఉరులలో పడ్డ రెండు చిరుత పిల్లలు. వేటగాళ్ల ఉచ్చులో ఒక చిరుత పిల్ల తప్పించుకునే ప్రయత్నంలో మృతి. మరో చిరుత పిల్లను ఎత్తుకెళ్లయిన తల్లి చిరుత. తీవ్రమైన ఎండలకు తట్టుకోలేక త్రాగునీటి కోసం వచ్చి చిరుత పిల్ల మృతి. ఫారెస్ట్ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు. మృతి చెందిన చిరుత పిల్లను పంచనామా చేసినట్లు ఫారెస్ట్ అధికారులు వెల్లడి. వేటగాళ్ళు పరారీలో ఉన్నట్లు ఫారెస్ట్ అధికారులు నుండి సమాచారం.

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా అవగాహన




**పలమనేరు మార్చి 24 ( మనసులో మాట):** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పలమనేరు బ్రాంచ్ ఆధ్వర్యంలో సాయిరాం మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ లో ఘనంగా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకత్వం వహించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పలమనేరు బ్రాంచ్ ప్రెసిడెంట్ డా.యుగంధర్ ప్రజలకు క్షయ వ్యాధి (టి.బి.) పై సమగ్ర అవగాహన కల్పిస్తూ ఇది ఒక అంటువ్యాధి అయినప్పటికీ సరైన సమయంలో గుర్తించి నిర్దిష్ట కాలం పాటు క్రమంగా చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం చేయగలిగే వ్యాధి అని స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లోపం భయం అపోహలు నిర్లక్ష్యం కారణంగా రోగులు ఆలస్యంగా వైద్యులను సంప్రదించడం వల్ల వ్యాధి తీవ్రత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రెండు వారాలకు మించి దగ్గు కొనసాగడం దగ్గుతో రక్తం రావడం ఛాతీలో నొప్పి జ్వరం బరువు తగ్గడం రాత్రిళ్లు చెమటలు పడటం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని, స్పుటం పరీక్షలు (స్పాట్ & ఎర్లీ మార్నింగ్ ) సి బి ఎన్ ఎ ఎ టి, వంటి ఆధునిక పరీక్షల ద్వారా క్షయ వ్యాధిని త్వరగా గుర్తించే సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డి ఓ టి ఎస్ విధానం ద్వారా కనీసం ఆరు నెలల పాటు నిరంతరంగా మందులు తీసుకోవడం వల్ల రోగి పూర్తిగా కోలుకునే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయని మధ్యలో చికిత్స ఆపితే వ్యాధి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వం డి బి టి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ) ద్వారా క్షయ రోగులకు పోషకాహారం కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నదని, ఇది రోగుల ఆరోగ్య పునరుద్ధరణకు ఎంతో దోహదపడుతుందని వివరించారు. ప్రజలు దగ్గు వచ్చినప్పుడు నోరు మూసుకోవడం పరిశుభ్రత పాటించడం గాలి సరిగా వెళ్లేలా నివాసాలను నిర్వహించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో వైద్యులు, నర్సులు, ఆరోగ్య సిబ్బంది. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని క్షయ వ్యాధి నివారణపై పాంప్లెట్లు స్వీకరించి అవగాహన పెంపొందించుకున్నారు. డా.యుగంధర్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంచడంలో కీలక పాత్ర పోషించిందని సమాజంలో క్షయ వ్యాధి నిర్మూలన దిశగా ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు తెలిపారు.

# మైసూరులోని 'అన్సిర్డ్' (అనసిర్డ్ ) లో చిత్తూరు జిల్లా అధికారుల శిక్షణ



**పలమనేరు మార్చి 24 ( మనసులో మాట):** క్షేత్ర స్థాయి పర్యటనలో అధికారులు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వివిధ హోదాల అధికారులకు కర్ణాటక రాష్ట్రం మైసూరులోని అబ్దుల్ నజీర్ సాబ్ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (అనసిర్డ్ ) నందు ప్రత్యేక ఎక్స్‌పోజర్ విజిట్, శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

చిత్తూరు జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ రవికుమార్ నాయుడు ఆదేశాల మేరకు జిల్లా నుండి పలువురు అధికారులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు.

ఈ నాలుగు రోజుల శిక్షణలో భాగంగా కర్ణాటక రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా తూముకూరు జిల్లా, కునిగల్ తాలూకా, యాడియూరు గ్రామ పంచాయతీలో జరిగిన పర్యటనలో అక్కడి ఉత్తమ పనితీరును (బెస్ట్ ప్రాక్టీసెస్ ) అధ్యయనం చేశారు.

ఈ సందర్భంగా బైరెడిపల్లి మండల పరిషత్ పరిపాలనాధికారి ఏవోఆనందబాబు మాట్లాడుతూ.... మన రాష్ట్రంలో అమలు జరుగుతున్న పథకాలలోని ఉత్తమ విధానాలను, టెక్నాలజీ అడ్వాప్షన్ ను వారితో పంచుకోవడంతో పాటు, అక్కడ అమలవుతున్న మెరుగైన విధానాలను,మన వద్ద కూడా అన్వయించుకోవడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.పరిశుభ్రమైన, కాలుష్య రహిత గ్రామాల నిర్మాణం, అధికార వికేంద్రీకరణ, అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంపొందించడం ద్వారా స్థానిక పాలనను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించిందని ఆయన వివరించారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ శిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిక్షణా కార్యక్రమంలో చిత్తూరు జిల్లాకు చెందిన పరిపాలనాధికారులు జగదీశ్వర్ (కలకడ), గౌరీ (టూరిజం), రెడెమ్మ (పుంగనూరు), వినోద (పలమనేరు), సతీష్ (చిన్నగొట్టిగల్లు) మండల స్వర్ణ గ్రామ అధికారులు భాస్కర్ నాయుడు (చిత్తూరు), నిరంజన్ రెడ్డి (వెదురుకుప్పం), ఖాదర్ షరీఫ్ (గంగవరం), యుగంధర్ (పలమనేరు), సౌజన్య (కార్వేటినగరం) తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం ఇవ్వాలి

### - సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్



**ధర్మవరం: మార్చి 24 (మనసులో మాట)..** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర పిలుపులో భాగంగా ధర్మవరం పట్టణం మరియు పరిసర గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు స్థలాలు కేటాయించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం ఇవ్వాలని, అలాగే గృహ నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోకూడదని ఆయన పేర్కొన్నారు. రోజువారీ కూలీ పనులు చేసుకుంటున్న పేద ప్రజలు బాడుగలు కూడా చెల్లించలేక, పిల్లల చదువుల ఫీజులు మరియు జీవనాధారానికి సరిపడా ఆదాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం ఇచ్చి, గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూమిలేని నిరుపేదలకు సాగుభూమిని పంపిణీ చేయాలని, టిడ్కో ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు ఎర్రంశెట్టి రమణ, శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, మహిళా సమాఖ్య నాయకులు లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ, అలాగే శ్రీనివాసులు, గోవిందరాజు, లక్ష్మీనారాయణ, సుబ్బు,మసూద్,జనార్దన్, చిన్నబాబు పాల్గొన్నారు.

# ఆర్డిటి హాస్పిటల్‌కు ఎఫ్‌సిఆర్ఎ పునరుద్ధరణ నేతలకు కృతజ్ఞతగా పాలాభిషేకం



**ధర్మవరం, మార్చి 24 (మనసులో మాట )..** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందిస్తూ విశేష గుర్తింపు పొందిన ఆర్డిటి హాస్పిటల్‌కు కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఆర్ఎ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ ) అనుమతిని పునరుద్ధరించడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశాయి.ఈ సందర్భంగా ధర్మవరం పట్టణంలోని గాంధీనగర్ సర్కిల్‌లో గాంధీ విగ్రహం వద్ద టిడిపి నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.

గత కొంతకాలంగా ఆర్డిటి హాస్పిటల్ ఎఫ్‌సిఆర్ఎ పునరుద్ధరణపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్రంతో చర్చలు జరిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అలాగే రాష్ట్ర నాయకులు ఈ అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారని తెలిపారు.

అనంతపురం జిల్లాలో వేలాది పేదలు ఆర్డిటి హాస్పిటల్‌లో ఉచిత వైద్య సేవలు పొందుతున్నారని, ఈ సేవలను కొనసాగించేందుకు ఎఫ్‌సిఆర్ఎ పునరుద్ధరణ ఎంతో అవసరమని ప్రజాప్రతినిధులు పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.

అలాగే అసెంబ్లీలో కూడా ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు తెలిపారు. పలు వర్గాల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం చివరకు ఆర్డిటి హాస్పిటల్‌కు ఎఫ్‌సిఆర్ఎ పునరుద్ధరణను మంజూరు చేసింది.

ఈ సందర్భంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు టిడిపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రక్రియలో చొరవ తీసుకున్న మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ధర్మవరం నియోజకవర్గంలో 2.47 లక్షల ఓటర్లు

### ఓటర్ల జాబితా వివరాలు తెలిపిన డివిజనల్ పరిపాలన అధికారి ఖాతి జూన్ కుప్రా

**ధర్మవరం, మార్చి 24: (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజనల్ పరిపాలన అధికారి ఖతిజున్ కుప్రా నియోజకవర్గంలోని ఓటర్ల జాబితా వివరాలను వెల్లడించారు.ధర్మవరం నియోజకవర్గంలో మొత్తం 2,47,849 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. వీరిలో పురుషులు 1,22,619 మంది, మహిళలు 1,25,209 మంది, ఇతరులు 21 మంది ఉన్నారు.ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ, ధర్మారం రూరల్ ప్రాంతాలకు సంబంధించిన ఓటర్ల వివరాలను కూడా ఈ సమావేశంలో వెల్లడించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా తమ పేరును ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని ఆర్డీవో సూచించారు.అలాగే, ఓటర్ల జాబితాలో కొత్తగా నమోదు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశంలో స్థానిక తహసీల్దార్ సురేష్ బాబు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్, ఎలక్షన్ సీనియర్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీటీ సంస్థ పునరుద్ధరణ హర్షణీయం

### ఉమ్మడి అనంతపురం జిల్లా కరువు ప్రాంతానికి ఇదొక వరం: బీఎస్పీ ధర్మవరం ఇన్‌చార్జ్ సాకే వినయ్ కుమార్



**బత్తలపల్లి మార్చి 24 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా, ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లిలోని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సమాధి వద్ద బీఎస్పీ పార్టీ ధర్మవరం ఇన్‌చార్జ్ సాకే వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ, ఆర్డీటీ (రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్) సమస్యను పరిష్కరించినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో నిరంతర సంప్రదింపులు జరిపి ఆర్డీటీ సేవలు కొనసాగించేలా శాశ్వత పరిష్కారం తీసుకురావడం అభినందనీయమన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా కరువు ప్రాంతానికి ఇది ఒక వరమని ఆయన పేర్కొన్నారు. రాయలసీమలో నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఆర్డీటీ సంస్థ కొనసాగేందుకు చొరవ తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు లోకేష్ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. 1969 నుండి లక్షలాది ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన ఆర్డీటీ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా మద్దతు ఇస్తుందని తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి, క్రీడారంగాలలో ఈ సంస్థ విశేష సేవలు అందిస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షుడు దాసగానపల్లి కుల్లాయప్ప, బీఎస్పీ పార్టీ ధర్మవరం ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్, ఎస్సీ జన సంఘం నాయకులు మల్యవంతం రాంప్రసాద్, సాకే కుల్లాయప్ప, సంగాల శ్రీనివాసులు, మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా

# ధర్మవరం ఏరియా ఆసుపత్రిలో ర్యాలీ




**ధర్మవరం మార్చి 24 (మనసులో మాట)..** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. తిప్పేందర్ నాయక్, డిప్యూటీ డీఎంహెచ్వో భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. తిప్పేందర్ నాయక్ మాట్లాడుతూ, క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు కూడా క్షయ అనుమానితులను ప్రభుత్వ ఆసుపత్రులకు పంపించి, సరైన నిర్ధారణ మరియు ఉచిత మందులు అందేలా సహకరించాలని పిలుపునిచ్చారు.

డిప్యూటీ డీఎంహెచ్వో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, క్షయ వ్యాధిగ్రస్తులు మందులను సకాలంలో వాడితే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండటం, సాయంత్రం జ్వరం రావడం, బరువు తగ్గిపోవడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ శ్రావణి, డాక్టర్ సురేష్ నాయక్, అలాగే ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సీహోలు, ఐసీటీసీ విభాగానికి చెందిన డాక్టర్ నజీర్, క్షయ వ్యాధి విభాగ సిబ్బంది మరియు వివిధ ఎన్జీవో సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



### చిలకలూరిపేటలో

# వీధి కుక్కల స్వైరవిహారం

## - యువకుడిపై దాడి, ముఖంపై తీవ్ర గాయాలు

చిలకలూరిపేట పట్టణంలో వీధి కుక్కలు మరోసారి పంజా విసిరాయి. మున్సిపల్ అధికారులు ఎన్ని హామీలు ఇచ్చినా క్షేత్రస్థాయిలో పరిస్థితి మారకపోవడంతో పట్టణ ప్రజలు బెంబే లెత్తిపోతున్నారు. తాజాగా మంగళవారం సుగాలి కాలనీలో ఒక కుక్క యువకుడిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.

**ఘటన వివరాలు:** సుగాలి కాలనీకి చెందిన ప్రవీణ్ అనే యువకుడు తన ఇంటి సమీపంలో నడుచుకుంటూ వెళు తుండగా, ఒక్కసారిగా ఒక వీధి కుక్క అతనిపైకి దూకింది. ఏమరుపాటుగా ఉన్న ప్రవీణ్ ముఖంపై కుక్క విచక్షణారహితంగా దాడి చేయడంతో అతని ముఖం, పెదవుల వద్ద తీవ్ర రక్తగాయాలయ్యాయి. బాధితుడి అరుపులు విన్న స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని కుక్కను తరిమికొట్టారు. రక్తపు మడుగులో ఉన్న ప్రవీణ్‌ను తక్షణమే చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం:**

ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి తదితరులు వీధి కుక్కల బెడదపై అధికారులను నిలదీశారు. కుక్కలను కట్టడి చేస్తామని అధికారులు సభలో మాట ఇచ్చినా, ఆచరణలో మాత్రం చర్యలు శూన్యమని పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు. సుగాలి కాలనీలో కూడా కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.


**భయాందోళనలో కాలనీ వాసులు:**

"పిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటేనే వణుకు పుడుతోంది. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయి" అని సుగాలి కాలనీ ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి, వీధి కుక్కలను పట్టుకోవాలని మరియు సంతానోత్పత్తి నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### అమరావతిలో మళ్ళీ భారీ

# అగ్నిప్రమాదం..

## ఈసారి మేఘా కంపెనీ పైపులు దగ్ధం



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మరో భారీ అగ్నిప్రమాదం కలకలం రేపింది. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో తుళ్లూరు మండలం రాయపూడి వద్ద భారీగా మంటలు ఎగసిపడ్డాయి. రాజధాని పనుల కోసం మేఘా ఇంజినీరింగ్ సంస్థ నిల్వ ఉంచిన పైపులకు నిప్పంటుకోవడంతో అవి పూర్తిగా దగ్ధమయ్యాయి. దట్టమైన పొగ చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

సమాచారం అందుకున్న వెంటనే మూడు అగ్నిమాపక శకటాలు ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చాయి. అయితే, కొన్ని రోజుల క్రితమే వెలగపూడి సమీపంలో ఎల్ అండ్ టీ సంస్థకు చెందిన కోట్ల విలువైన పైపులు ఇలాగే అగ్నికి ఆహుతైన విషయం తెలిసిందే. ఆ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమగ్ర విచారణకు ఆదేశించినప్పటికీ, ఆ దర్యాప్తు పూర్తికాకముందే ఇప్పుడు అదే తరహాలో మరో ప్రమాదం జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది.

వరుస ఘటనల నేపథ్యంలో ఇవి ప్రమాదవశాత్తు జరుగుతున్నాయా లేక రాజధాని పనులను అడ్డుకునేందుకు జరుగుతున్న కుట్రలా అనే కోణంలో చర్చ మొదలైంది. కాంట్రాక్టు సంస్థల నిర్లక్ష్యం కూడా ఒక కారణమై ఉండవచ్చనే విమర్శలు వినిపిస్తున్నాయి. తాజా ఘటనపై ప్రాథమిక విచారణ చేపట్టిన అధికారులు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరగలేదని నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసి, ఫోరెన్సిక్ బృందాల సహాయంతో ఆధారాలు సేకరిస్తూ దర్యాప్తు ముమ్మరం చేశారు.

# ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ

## - మంత్రి సత్యకుమార్ యాదవ్ కృషికి ఫలితం



**ధర్మవరం మార్చి 24 (మనసులో మాట)..** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ రాజకీయ దూరదృష్టి, సమన్వయ నైపుణ్యం ఫలితంగా ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు ఒక శుభవార్త లభించింది. రాయలసీమ ప్రాంతంలో గత 55 సంవత్సరాలుగా వైద్య, విద్య, ఉపాధి, మహిళా సాధికారత రంగాల్లో సేవలందిస్తున్న (ఆర్డీటీ) సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ లైసెన్స్ పునరుద్ధరణ విజయవంతంగా పూర్తైంది. ఈ పునరుద్ధరణ వెనుక మంత్రి సత్యకుమార్ యాదవ్ నిరంతర శ్రమ, పట్టుదల ప్రధాన పాత్ర పోషించాయి. దేశ ప్రధానమంత్రి , కేంద్ర హోంమంత్రి , రాష్ట్ర ముఖ్యమంత్రి లతో ఉన్న సమన్వయాన్ని సమర్థంగా వినియోగిస్తూ, ఆర్డీటీ సంస్థకు సంబంధించిన ఎఫ్‌సీఆర్ఏ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆర్డీటీ ప్రతినిధి మంచో ఫెర్రర్‌కు ఇచ్చిన హామీ మేరకు, మంత్రి పలుమార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో చర్చలు జరిపారు. ముఖ్యంగా కేంద్ర హోంశాఖతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఆ కృషి ఫలితంగా నేడు ఎఫ్‌సీఆర్ఏ లైసెన్స్ పునరుద్ధరణ సాధ్యమైంది.

గత ప్రభుత్వ కాలంలో ఆర్డీటీ వంటి ప్రజాసేవా సంస్థలు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కారం కాని స్థితిలో ఉండగా, ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని ఈ పరిణామం స్పష్టంచేస్తోంది. పేద ప్రజలకు సేవలందిస్తున్న సంస్థలకు అండగా నిలుస్తూ వాటి అభివృద్ధికి తోడ్పడటం ప్రభుత్వ లక్ష్యంగా కొనసాగుతోంది.

రాయలసీమలో ఆర్డీటీ సంస్థ అందిస్తున్న సేవలు లక్షలాది నిరుపేదల జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయి. ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణతో ఈ సేవలు మరింత విస్తరించనున్నాయి. ఇది ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధికి, ముఖ్యంగా పేదల సంక్షేమానికి కీలక మైలురాయిగా నిలవనుంది.

ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, ఆర్డీటీ ప్రతినిధులు మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## బత్తలపల్లి మండల కేంద్రంలోని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సమాధి వద్ద ఘన నివాళు లర్పించిన ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షుడు దాసగానపల్లి కుల్లాయప్ప



**బత్తలపల్లి మార్చి 24 (మనసులో మాట)..** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం, బత్తలపల్లి మండల కేంద్రంలోని ఆర్డీటీ (=ఋ) వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సమాధి వద్ద ఎస్సీ జన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షుడు దాసగానిపల్లి కుల్లాయప్ప మాట్లాడుతూ, గత 60 ఏళ్లుగా ఆర్డీటీ సంస్థ ఉమ్మడి అనంతపురం మరియు శ్రీ సత్య సాయి జిల్లాల్లో విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, క్రీడలు, గృహనిర్మాణం వంటి పలు రంగాల్లో చేసిన సేవలు అపూర్వమని కొనియాడారు. పేదరిక నిర్మూలన, సమానత్వ సమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప మానవతావాది ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అని ఆయన అభివర్ణించారు. స్పెయిన్‌లో జన్మించిన ఫెర్రర్, అనంతపురం కరువు ప్రాంత ప్రజలను ఆదుకోవడానికి వచ్చి, పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు.

విదేశీ నిధులపై ఆంక్షలు విధించినప్పుడు, పేద ప్రజలు దీనిని జీర్ణించుకోలేక కుల, మత భేదాలు లేకుండా వేలాదిగా రోడ్లపైకి వచ్చి ఆర్డీటీకి మద్దతుగా ఉద్యమించారని గుర్తు చేశారు. ప్రజల ఆకాంక్షను గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విదేశీ నిధులు అందేలా చర్యలు తీసుకోవడం శు భపరిణామమని పేర్కొన్నారు.

భవిష్యత్తులో ఏ ప్రభుత్వం వచ్చినా ఆర్డీటీపై ఎలాంటి ఆంక్షలు విధించకుండా, పేదలకు నిరంతర సేవలు అందేలా చూడాలని కోరారు. ఆర్డీటీని కాపాడుకోవడంలో అన్ని వర్గాల ప్రజలు నిస్వార్థంగా పోరాడారని, సహకరించిన రాజకీయ, వామపక్ష పార్టీలు, కుల, ప్రజా, విద్యార్థి, మహిళా, యువజన సంఘాలకు ఎస్సీ జన సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షులు దాసగానపల్లి కుల్లాయప్ప, ఎస్సీ జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాల్యవంతం రాంప్రసాద్, ఎస్సీ జన సంఘం కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ ఇంచార్జ్ సాకే కుల్లాయప్ప, ఎస్సీ జన సంఘం ధర్మవరం ఇంచార్జ్ సంఘాల శీన, బిఎస్పి పార్టీ ధర్మవరం ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్, మేకల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### క్షయ వ్యాధితో జాగ్రత్త..

# అవగాహనతోనే నివారణ సాధ్యం!

## - చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం



**నెల్లూరు /గూడూరు (మనసులో మాట )మార్చి 24:** ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మరియు ఆరోగ్య సిబ్బంది ప్రజలకు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు.

**ప్రతి ఏటా లక్షలాది మరణాలు..**

ఈ సందర్భంగా వైద్యాధికారులు డా. ఎం. జ్యోతి మరియు డా. షైక్ ఉమ్మే సల్మా మాట్లాడుతూ, క్షయ (టీబీ) అనేది 'మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని తెలిపారు. మన దేశంలో ఏటా సుమారు 28 నుంచి 30 లక్షల మంది ఈ వ్యాధి బారిన పడుతుండగా, దాదాపు 3 లక్షల మంది ప్రాణాలు కోల్పోవడం ఆందోళనకరమని వారు పేర్కొన్నారు.

**లక్షణాలను గుర్తించండిలా..**

వ్యాధి లక్షణాల గురించి నోడల్ ఆఫీసర్ నల్లబోయిన మస్తానయ్య వివరిస్తూ, కింది లక్షణాలు ఉంటే వెంటనే పరీక్ష చేయించుకోవాలని సూచించారు:

రెండు వారాలకు మించి తగ్గని తీవ్రమైన దగ్గు.

ఛాతీలో నొప్పి, దగ్గినప్పుడు రక్తం లేదా కఫం పడటం.

అలసట, నీరసం మరియు ఆకలి మందగించడం.

బరువు తగ్గడం, రాత్రి వేళల్లో చెమటలు పట్టడం.

జ్వరం మరియు చలిగా అనిపించడం.

ముఖ్య గమనిక: క్షయ కేవలం ఊపిరితిత్తులకే పరిమితం కాకుండా.. వెన్నెముక, మెదడు మరియు మూత్రపిండాలకు కూడా సోకే ప్రమాదం ఉంది (ఎక్స్‌ట్రా పల్మనరీ టీబీ).

**ఉచిత పరీక్షలు – మెరుగైన చికిత్స**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీబీ నిర్ధారణకు కఫం పరీక్ష, రక్త పరీక్ష, ఛాతీ ఎక్స్‌రే మరియు సీటీ స్కాన్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. నెల్లూరు మరియు తిరుపతి రుయా ఆసుపత్రుల్లోని పల్మనాలజీ విభాగాల్లో అత్యంత నైపుణ్యం కలిగిన వైద్యులు సేవలు అందిస్తున్నారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**నివారణ మార్గాలు:**

వైద్యులు సూచించిన విధంగా యాంటీబయాటిక్స్ కోర్సును పూర్తిగా వాడాలి.

దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు నోటికి అడ్డంగా రుమాలు లేదా మోచేతిని ఉంచుకోవాలి.

తరచుగా చేతులను శుభ్రం చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో గూడూరు టీబీ యూనిట్ అధికారి సురేంద్రరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ గడ్డం నాగేశ్వరరెడ్డి, సూపర్‌వైజర్లు ఎన్. అరుణ, ఐ. ఉమ, ఎం పి హెచ్ సి ఓ వరప్రసాద్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

### విక్రమ సింహపురి వర్సిటీ పరిధిలో ప్రారంభమైన

# బి.ఈడి, బి.పి.ఈడి పరీక్షలు

**మనసులో మాట సర్వేపల్లి మార్చి 24:** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల పరిధిలో బి.పి.ఈడి మరియు బి.ఈడి కోర్సుల సెమిస్టర్ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి (వైస్ ఛాన్సలర్) ఆచార్య అల్లం శ్రీనివాసరావు పలు పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

పారదర్శకతకు ప్రాధాన్యం

తనిఖీల్లో భాగంగా పరీక్షల నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు శాతం మరియు కేంద్రాల్లో కల్పించిన వసతులను విసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పరీక్షలను అత్యంత పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహించడమే విశ్వవిద్యాలయ ప్రథమ బాధ్యతని పేర్కొన్నారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, నిబంధనలకు లోబడి పరీక్షలు రాయాలని ఆయన సూచించారు.

కొనసాగుతున్న సెమిస్టర్ పరీక్షలు

ప్రస్తుతం జరుగుతున్న ఈ పరీక్షల్లో భాగంగా:

ఉదయం జరిగిన 4వ సెమిస్టర్ బి.ఈడి మరియు 4వ సెమిస్టర్ బి.పి.ఈడి పరీక్షలకు మొత్తం 1241 విద్యార్థులు కాగా 1194 మంది హాజరు కాగా 47 మంది గైహాజరు అయినారు. మధ్యాహ్నం జరిగిన బి.ఈడి 1వ సెమిస్టరు పరీక్షలకు మొత్తం 1387 విద్యార్థులకు గాను 1322 మంది హాజరు కాగా 65 మంది గైహాజరు అయినారు. V. R. I. P. S నందు ఒక విద్యార్థి డీబార్ అయినారు.

పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఇప్పటికే కల్పించామని, మొదటి రోజు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయని వారు తెలిపారు.



# తిరుపతిలో వడదెబ్బపై అవగాహన

## - మున్సిపల్ కార్మికులకు ఓఆర్ఎస్ పంపిణీ

**తిరుపతి, మార్చి 24 (మనసులో మాట)..** వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ (హీట్ స్ట్రోక్) పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డిఎంహెచ్వో) బాలకృష్ణ నాయక్, మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి మౌర్యతో కలిసి మున్సిపల్ కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వడదెబ్బ కు గురికాకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. ప్రజలకు తక్షణ సమాచారం అందించేందుకు 'అవేర్' యాప్‌ను పరిచయం చేసి, ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఎలా వినియోగించాలో ప్రదర్శించారు. అదనంగా, సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వైలెన్స్ అధికారి, ఎపిడెమియాలజిస్ట్, ఎన్సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్, డిప్యూటీ డిఎంహెచ్వో లు, ఇతర ప్రోగ్రామ్ అధికారులు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ (ఎంహెచ్ఓ) తదితరులు పాల్గొన్నారు.

### ఒంటిమిట్ట పోలీసుల ఆధ్వర్యంలో

# సైబర్ నేరాలు, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

## - మారథాన్ లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు



**వై ఎస్ ఆర్ కడప, (మనసులో మాట) మార్చి 24 :** జిల్లా ఎస్.పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ గారి ఆదేశాల మేరకు ఒంటిమిట్ట పోలీసులు, హ్యాపీ కిడ్స్ స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం విద్యార్థులకు మహిళల భద్రత, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధాలపై అవగాహన కల్పిస్తూ మారథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట ఏ.ఎస్.పీ శ్రీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఐ.పీ.ఎస్ గారు మాట్లాడుతూ . మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు, మహిళల రక్షణకు ఉన్న చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు సైబర్ నేరాలపై వివరించి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఉన్నత లక్ష్యాలతో కష్టపడి చదవి విద్య నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. స్మార్ట్ ఫోన్‌ల వినియోగం పెరిగి పోవడంతో సైబర్ మోసాలు జరుగుతున్నాయని, మోసగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్‌నిబంధనలు పాటించాలని, వాహనాలలో వెళ్లే సమయంలో ధ్రువపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. మారథాన్ ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ నుండి దర్జీపల్లి క్రాస్ వరకు సాగింది. కార్యక్రమంలో భాగంగా మానవ హారం నిర్మించి ప్రజలకు రోడ్డు భద్రతపై, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. ఆకట్టుకున్న విద్యార్థుల స్కిట్స్: రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ హ్యాపీ కిడ్స్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన లఘు నాటిక విశేషంగా ఆకట్టుకుంది. ప్రజలు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో రాజంపేట ఏ.ఎస్.పీ శ్రీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఐ.పీ.ఎస్ గారితో పాటు ఒంటిమిట్ట సి.ఐ నరసింహరాజు, సిద్దవటం ఎస్.ఐ హారిక, పోలీస్ సిబ్బంది, ఒంటిమిట్ట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
బుధవారం 25 మార్చి 2026


# విజయవాడ హైవేపై ఎలివేటెడ్ కారిడార్!

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**హైదరాబాద్, మార్చి 24 (మనసులో మాట):**

రాష్ట్రంలో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తర్వాత డీపీఆర్ తయారు చేస్తామని అసెంబ్లీలో ఆయన వెల్లడించారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి బదులిచ్చారు. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ట్రాఫిక్ రద్దీ విపరీతంగా ఉందని, రామోజీ ఫిల్మ్ సిటీ దాటిన తర్వాత ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తన నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సభ దృష్టికి తెచ్చారు. కాగా, ఎల్బీనగర్ దాటిన తర్వాత పనామా వద్ద ఫ్లై ఓవర్ మంజూరు చేయించినందుకు మంత్రికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం విజయవాడకు కేవలం రెండు, మూడు గంటల్లో చేరే విధంగా డబుల్ డెక్కర్ రోడ్డును మంజూరు చేయించుకున్నామని ఆయన సభలో వివరించారు.

# కాలుష్య రహిత నగరం కోసం 'ఈవీ' విప్లవం

**ప్రభుత్వ ఉద్యోగులకు వాహనాలపై 20 శాతం రాయితీ**

**వెయ్యి కోట్ల ఆదాయం నష్టమైనా వెనకడుగు వేయని సర్కార్**

**మంత్రి పొన్నం ప్రభాకర్**




**హైదరాబాద్, మార్చి 24 (మనసులో మాట):** నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వినియోగాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన ఆయన, దాదాపు వెయ్యి కోట్ల రూపాయల రాబడి కోల్పోయినా సరే రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈవీ విధానాన్ని అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఢిల్లీ తరహాలో హైదరాబాద్ కాలుష్య కోరల్లో చిక్కుకోకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

## ఉద్యోగులకు భారీ రాయితీలు.. పన్ను మినహాయింపు

ప్రభుత్వ ఉద్యోగులను ఈ దిశగా ప్రోత్సహించేందుకు ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై 10 నుండి 20 శాతం వరకు రాయితీ కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సున్నా రోడ్డు పన్ను, సున్నా రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈవీ ఆటోలు, బస్సులను సైతం అందుబాటులోకి తీసుకువస్తున్నామని, ప్రభుత్వ శాఖలు కూడా ఇకపై ఎలక్ట్రిక్ వాహనాలకే మొగ్గు చూపాలని సూచించారు. ఇందుకోసం ప్రజా ప్రతినిధులు సైతం లోన్లు తీసుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు.

## చార్జింగ్ కేంద్రాల ఏర్పాటు.. దిగ్గజ కంపెనీల మద్దతు

వాహన వినియోగదారుల సౌకర్యార్థం అన్ని ప్రాంతాలలో చార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రెడ్కో ద్వారా వీటిని పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేందుకు మహీంద్రా ఎలక్ట్రిక్స్, ఏథర్ ఎనర్జీ, గ్రావిటన్ మోటార్స్, ఓలా వంటి దిగ్గజ సంస్థలు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. పదిహేను ఏళ్లు దాటిన పాత వాహనాలను తుక్కుగా మార్చే విధానాన్ని అమలు చేస్తున్నామని, దీని ద్వారా కాలుష్యాన్ని మరింతగా తగ్గించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రవాణా శాఖలో విప్లవాత్మక సంస్కరణలు

రవాణా శాఖలో అనేక సంస్కరణలు తెస్తున్నామని, తాజాగా వాహన్ పోర్టల్ లో చేరడం ద్వారా షోరూం లోనే వాహన రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించామని మంత్రి పొన్నం తెలిపారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు ప్రజల్లోకి వెళ్లడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని, అందుకే సీఎస్ తో సహా ఉద్యోగ సంఘాల నేతలు ముందుగా ఈ వాహనాలను బుక్ చేసుకుంటున్నారని కొనియాడారు. క్యూర్ ఏరియాలలో నడిచే డీజిల్ ఆటోలను కూడా మార్పు చేసి నడిపేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.

# సాదాబైనామా చిక్కులకు మోక్షం

**కొనుగోలుదారు అఫిడవిట్ ఇస్తే చాలు!**

- త్వరలో భూ భారతి పోర్టల్ ద్వారా భూ సమస్యల పరిష్కారం
- ధరణి అక్రమార్కులపై కఠిన చర్యలు: మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**హైదరాబాద్, మార్చి 24 (మనసులో మాట):**

రాష్ట్రంలో 2020 నుంచి పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. శాసనమండలిలో సభ్యుడు నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, గత ప్రభుత్వం సాదాబైనామాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించినప్పటికీ 2020 ఆర్ఓఆర్ చట్టంలో పరిష్కార మార్గం చూపించలేదని విమర్శించారు.

## జీవో 76తో దరఖాస్తుదారులకు ఊరట

భూ భారతి చట్టంలో ఈ సమస్యకు పరిష్కారం చూపించామని, అయితే కొనుగోలుదారుతో పాటు అమ్మకందారు ఇద్దరి నుంచి అఫిడవిట్ తీసుకోవాలన్న నిబంధన వల్ల క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురవుతున్నాయని మంత్రి తెలిపారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ఇకపై కొనుగోలుదారు నుంచి మాత్రమే అఫిడవిట్ తీసుకోవాలని నిర్ణయించామని, ఈ మేరకు జీవో 76 విడుదల చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో 9 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటన్నింటికీ త్వరలో పరిష్కారం లభించబోతోందని స్పష్టం చేశారు.

## భూధార్ కేటాయింపు.. రీ-సర్వేకు సన్నాహాలు

నక్షా లేని 413 గ్రామాలకు గాను 5 గ్రామాల్లో ప్రయోగాత్మకంగా రీ-సర్వే నిర్వహించామని, ఇందులో ప్రతి సర్వే నంబరుకు ఆధార్ తరహాలో 'భూధార్' కేటాయించామని మంత్రి తెలిపారు. త్వరలో హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో, ప్రతి జిల్లాలో 70 గ్రామాల చొప్పున భూ సర్వే నిర్వహించాలని నిర్ణయించామన్నారు. దశలవారీగా ఈ ప్రక్రియ పూర్తి చేసి భూధార్ ఇస్తామని, రాష్ట్రంలోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని వివరించారు.

## ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

ధరణి పోర్టల్‌లోని లోపాలను ఆసరాగా చేసుకుని కొందరు మీ-సేవ నిర్వాహకులతో కలిసి 3.99 కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేశారని, దీనిపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించామని మంత్రి తెలిపారు. తప్పు చేసిన వారి నుంచి ఆ సొమ్మును రికవరీ చేస్తామని ప్రకటించారు. ఇందులో అధికారుల పాత్ర ఉంటే ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించబోమని హెచ్చరించారు. శాసనమండలిలో సభ్యుడు తాతా మధుసూదన్ అడిగిన ప్రశ్నకు కూడా మంత్రి సమాధానమిచ్చారు.

## ఏప్రిల్ నాటికి 'భూ భారతి' పూర్తిస్థాయిలో సిద్ధం

ప్రజల అభిప్రాయాలకు వ్యతిరేకంగా అర్ధరాత్రి వేళ ధరణి పోర్టల్‌ను తీసుకురావడం వల్లే కొత్త సమస్యలు పుట్టుకొచ్చాయని మంత్రి విమర్శించారు. ధరణిలో ఉన్న 40కి పైగా మాడ్యూల్స్ ను భూ భారతిలో 6కు కుదించామని తెలిపారు. ధరణిని ఒక్కరోజులో మార్చడం సాధ్యం కాదని, అందుకే దశలవారీగా మార్పులు చేస్తున్నామన్నారు. ఈ ఏప్రిల్ చివరి నాటికి పూర్తిస్థాయిలో భూ భారతి పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వివరించారు.

# క్షయ పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, మార్చి 24 (మనసులో మాట):**

క్షయవ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. ఈ వ్యాధిని సమాజానికి పట్టిన చీడగా ఆయన అభివర్ణించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్షయ నివారణకు అనేక చర్యలు తీసుకుంటున్నా, మళ్లీ ఇది విజృంభించడం ఆందోళన కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ క్షయ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడారు. క్షయ లక్షణాలు ఉన్నవారు జాప్యం చేయకుండా వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ వ్యాధికి ఉచితంగా వైద్యం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స

అనుమానం ఉన్న ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలని, లేకుంటే ఒకరి నుండి మరొకరికి ఇది వ్యాప్తి చెంది సమాజానికి సవాలుగా మారుతుందని మంత్రి హెచ్చరించారు. ఈ క్రమంలో హైదరాబాద్ లోని యువ పల్మనాలజిస్టులు చేపట్టిన చైతన్య కార్యక్రమాన్ని మంత్రి అభినందించారు. సామాజిక బాధ్యతగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు వైద్యులు ముందుకు రావడం శుభపరిణామన్నారు. నగరంలో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

## నాపా ఆధ్వర్యంలో చైతన్య వాకథాన్

ప్రపంచ క్షయ దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూ ఏజ్ పల్మనాలజిస్ట్స్ అసోసియేషన్ (నాపా) కోర్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కేబీఆర్ పార్క్ వద్ద భారీ వాకథాన్ నిర్వహించారు. గత ఆదివారం సంజీవయ్య పార్కులో చేపట్టిన ప్రచారానికి కొనసాగింపుగా ఈ కార్యక్రమం సాగింది. ఇందులో ప్రముఖ వైద్యులు డాక్టర్ అంకిత్ కోట్ల, డాక్టర్ వివేక్ వర్ధన్ వీరపనేని, డాక్టర్ బి. అనిరుధ్, డాక్టర్ రోహిత్ రెడ్డి, డాక్టర్ గోవర్ధన్ రెడ్డి, డాక్టర్ కె. ప్రశాంత్, డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజల్లో చైతన్యం నింపేందుకు వీరంతా కలిసి ఈ వాకథాన్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పల్మనాలజిస్టులు డాక్టర్ విష్ణు రావు వీరపనేని, డాక్టర్ సుధాకర్ కంది, డాక్టర్ టీఎల్ఎన్ స్వామి, డాక్టర్ దయానంద్ అతిథులుగా హాజరయ్యారు. ప్రపంచవ్యాప్తంగా కోటి నాలుగు లక్షల కొత్త కేసులు, 18 లక్షల మరణాలు నమోదవుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదించిందని వారు పేర్కొన్నారు. 1982 నుండి ప్రతి ఏటా మార్చి 24న ప్రపంచ క్షయ దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. నాపా ప్రతినిధి డాక్టర్ వివేక్ వర్ధన్ మాట్లాడుతూ, ప్రజలు సకాలంలో వైద్యుల సలహాలు తీసుకుని చికిత్స పొందాలని సూచించారు.



# జీవన్ రెడ్డి పంతం.. దిగిరాని కాంగ్రెస్ దిగ్గజం!

- పీసీసీ చీఫ్ దౌత్యం విఫలం.. పార్టీ వీడే యోచనలో మాజీ మంత్రి
- నేడు కార్యకర్తలతో కీలక భేటీ.. భవిష్యత్తు పయనంపై ఉత్కంఠ

**జగిత్యాల, మార్చి 24 (మనసులో మాట):**

తన పదేళ్ల ఒంటరి పోరును పార్టీ అధిష్ఠానం చిన్నచూపు చూసిందని మాజీ మంత్రి టీ. జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పీసీసీ చీఫ్ పదవి రాకున్నా పార్టీ అధికారంలోకి వచ్చినందుకు సంతోషపడ్డానని చెప్పారు. మంగళవారం జగిత్యాలలోని తన నివాసానికి పార్టీ అధిష్ఠానం పంపిన దూతలతో ఆయన సుదీర్ఘంగా సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో తనది పూలబాట కాదని, ముళ్ల బాట అని స్పష్టం చేశారు. పీసీసీ చీఫ్ కాబట్టి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి, సీఎల్పీ నేత కాబట్టి భట్టి విక్రమార్కకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చారని గుర్తు చేశారు. శాసన మండలిలో నేతగా ఉన్న తనకు ఎందుకు అన్యాయం చేశారని కాంగ్రెస్ పెద్దలను సూటిగా ప్రశ్నించారు.

## అధిష్ఠానం తీరుపై నిలదీత

పార్టీ ఫిరాయింపుల్లో మనకు మాజీ సీఎం కేసీఆర్ ఆదర్శం కాదు కదా అంటూ కాంగ్రెస్ నేతలకు జీవన్ రెడ్డి చరకలంటించారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలు ఏమిటి, ఇక్కడ జరుగుతున్నదేమిటని నిలదీశారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వంటి నేతలు ఇచ్చిన హామీలే అమలు కాకపోతే ఇక పార్టీ ఎందుకని కొంత అసహనం వ్యక్తం చేశారు. అధిష్ఠానం తనను బుజ్జగించలేదని, తాను పార్టీ వీడుతున్నానని తెలిసి అలా వచ్చి వెళ్లారంటూ ప్రతినిధుల రాకపై స్పందించారు.

## వదులుకోలేమన్న మహేష్ గౌడ్

కాంగ్రెస్ పార్టీని వీడొద్దని జీవన్ రెడ్డిని కోరామని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సాకేవత్ తో కలిసి ఆయన చర్చలు జరిపారు. 43 ఏళ్ల అనుభవం ఉన్న జీవన్ రెడ్డి తమకు తండ్రి సమానులని, ఆయనను పార్టీ వదులుకోదని పేర్కొన్నారు. రాజకీయాల్లో కొన్నిసార్లు అనుకోని నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని, కాంగ్రెస్‌తో అనుబంధాన్ని తెంచొద్దని విన్నవించినట్లు చెప్పారు. జీవన్ రెడ్డి రాజీనామా చేయరనే ఆశతో ఇక్కడి నుంచి వెళ్తున్నామని మహేష్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

## నేడు కార్యకర్తలతో భేటీ

ఈ చర్చలు ఫలించకపోవడంతో జీవన్ రెడ్డి ఇంటిపై ఉన్న కాంగ్రెస్ ఫ్లెక్సీలను అభిమానులు తొలగించారు. ఇది పరిష్కారం లేని సమస్యగా మారిందని, దీనికి తన దగ్గర గానీ వారి దగ్గర గానీ జవాబు లేదని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం ఉదయం 10 గంటలకు గార్డెన్‌లో కార్యకర్తలతో భేటీ కానున్నట్లు ప్రకటించారు. స్వపక్షంతో యుద్ధం చేయలేనని, తన నిర్ణయం రేపు ప్రకటిస్తానని స్పష్టం చేశారు. దీంతో ఆయన కాంగ్రెస్‌కు రాజీనామా చేయడం ఖాయమనే ప్రచారం జోరందుకుంది.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# దివ్యాంగులను మోసం చేసిన కాంగ్రెస్

**ఆరు వేల పెన్షన్ హామీ ఏమైంది?**

**నేడు ఇందిరా పార్క్ వద్ద ధర్నాకు బీఆర్ఎస్ మద్దతు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్, మార్చి 24 (మనసులో మాట):**

దాదాపు ఆరున్నర, 7 లక్షల మంది దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ చాలా వాగ్దానాలు ఇచ్చింది. 100 రోజుల్లోనే 6 వేల పెన్షన్ ఇస్తామని చెప్పింది. రూ. 6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ దివ్యాంగులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీనిచ్చింది. బ్యాక్ లాగ్ పోస్టుల విషయంలో, చదువుల విషయంలో గానీ చాలా చాలా వాగ్దానాలు వారి అభయహస్తం మేనిఫెస్టోలో చాలా వివరంగా ఇచ్చారు. అవన్నీ కూడా మా సోదరుల దగ్గర చాలా వివరంగా వారి ఫోన్లలో, వారి మనసుల్లో ముద్రించుకొని పోయి ఉన్నాయి.

### అసెంబ్లీ ముట్టడికి అడ్డంకులు

తెల్లారి లేస్తే శారీరకంగా అవస్థలు పడే దివ్యాంగులు కోరుతున్నది ప్రత్యేకంగా కొత్తగా ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి. కాంగ్రెస్ పార్టీగా ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని వారు ఇవాళ అసెంబ్లీలోకి రావాలని ప్రయత్నం చేశారు. నేనడిగాను అసెంబ్లీలో లోపలికి రానీయండి.. మా శాసనసభ పక్ష కార్యాలయంలో కలుద్దాం. వారు బయట రోడ్డు మీద కలవటం కరెక్టు కాదు. కానీ వీళ్లంతా వస్తే తమకేదో ఇబ్బంది అవుతుందని భావించి పాసులు కూడా ఇవ్వకుండా సతాయించారు. వారిని నడిరోడ్డు మీద కలవాల్సిన దుస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందని కేటీఆర్ మండిపడ్డారు.

### బడ్జెట్ సెషన్‌లో నిలదీస్తాం

దివ్యాంగుల గురించి కల్లబొల్లి కబుర్లు చెప్పి ఓట్లు పొంది గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని మేము ఈ బడ్జెట్ సెషన్‌లో అడుగుతాం.. నిలదీస్తాం. రూ. 6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదు? పక్క రాష్ట్రంలో రూ. 6 వేల పెన్షన్ ఇస్తున్నారు. మీరు గద్దెనెక్కిన తర్వాత మూడో బడ్జెట్ ఇది. 60 శాతం సమయం అయిపోయిన తర్వాత కూడా ఎందుకు ఇంకా డబ్బులు కేటాయించడం లేదని నిలదీస్తాం. దీనితో పాటు దివ్యాంగులకు గతంలో మేము డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చి ఆదుకునే ప్రయత్నం చేశాం. ప్రతీ దాంట్లో కోటా పెట్టి వారిని ఆదుకునే ప్రయత్నం చేశాం.

### రిలే నిరాహార దీక్షకు మద్దతు

భవిష్యత్తులో ఇంకా ఎక్కువ చేస్తాం. కానీ ఈ ప్రభుత్వం దివ్యాంగ సోదరసోదరీమణులకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా వదిలిపెట్టమని కేటీఆర్ హెచ్చరించారు. నేడు ఇందిరా పార్క్ దగ్గర వారు రిలే నిరాహార దీక్షకు పిలుపునిచ్చారు. దానికి కూడా మా మద్దతు ఉంటుంది. పార్టీ నాయకులం కూడా హాజరవుతాం. తప్పకుండా దాన్ని కూడా విజయవంతం చేయాల్సిందిగా దివ్యాంగ సోదరులను విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# జీహెచ్‌ఎంసీ అభివృద్ధికి రూ. 15 వేల కోట్లు!

**మేడ్చల్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్న మల్లారెడ్డి**

**అసెంబ్లీలో వివరాలు వెల్లడించిన మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, మార్చి 24 (మనసులో మాట):**



బీఆర్ఎస్ ప్రభుత్వం మొదలు పెట్టిన పనులకు తాము నిధులు మంజూరు చేశామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మున్సిపల్ శాఖ అభివృద్ధికి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి ఒక పక్కా ప్రణాళికను తీసుకున్నారని అన్నారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నల సందర్భంగా శ్రీధర్ బాబు మున్సిపల్ శాఖ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై మాట్లాడారు. జీహెచ్‌ఎంసీ అభివృద్ధికి 15 వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశామని, గతంలో 122 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఎమ్మెల్యేలు చెప్పారని తెలియజేశారు. 2016లో ఎస్ఆర్డీపీని తీసుకువచ్చారని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. 15 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

### జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌పై ఆవేదన

జవహర్ నగర్ ప్రాంతం తన గుండెకాయ అని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తెలిపారు. హైదరాబాద్ చెత్త అంతా అక్కడే వేస్తున్నారని అసెంబ్లీలో ఆవేదన వ్యక్తం చేశారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై ఆయన ప్రస్తావించారు. ఇన్ ఛార్జి మంత్రి శ్రీధర్ బాబు అంటే తనకు చాలా అభిమానం అని తెలియజేశారు. చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హయాంలో ఏర్పాటు చేశారని, మేడ్చల్ నియోజకవర్గాన్ని అతలాకుతలం చేశారని విమర్శించారు. జవహర్ నగర్ చెత్తతో రెండున్నర లక్షల మంది అవస్థలు పడుతున్నారని, వాసన భరించలేకపోతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా ఎందుకు గెలిచానా అని అనిపిస్తుందని, తనపై కుట్ర పన్నుతున్నారని మల్లారెడ్డి ధ్వజమెత్తారు. మేడ్చల్ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని మల్లారెడ్డి కోరారు. మేడ్చల్ ప్రాంతాన్ని జీహెచ్‌ఎంసీ పరిధిలోకి తీసుకొచ్చారని, కానీ కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ మోరీలు, కరెంటు స్తంభాలు లేవని వాపోయారు. జవహర్ నగర్‌లో చెత్త కొండ పేరుకుపోతోందని, వాతావరణ కాలుష్యంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 'శ్రీధరన్నా.. మీకు దండం పెడతా. మాపై పగపట్టకండి. దయచేసి మేడ్చల్ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించండి' అని మల్లారెడ్డి కోరారు. గత పదేళ్లుగా రోడ్లు, డ్రైనేజీలు లేవని వ్యాఖ్యానించారు. దీనిపై శ్రీధర్ బాబు స్పందిస్తూ.. అసెంబ్లీలో నిజాలు చెప్పినందుకు మల్లారెడ్డిని అభినందించారు. గత పదేళ్లుగా అభివృద్ధి జరగలేదని తాము కూడా అదే అంటున్నామని చురకలంటించారు.

# భద్రాద్రిలో శ్రీరామనవమి వేడుకలకు సర్వం సిద్ధం!

- 27న సీతారాముల కల్యాణం.. 28న మహా పట్టాభిషేకం
- అభివృద్ధి పనులకు భూమి పూజ చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**భద్రాచలం, మార్చి 24 (మనసులో మాట):**

భద్రాద్రిలో శ్రీరామనవమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. జిల్లా యంత్రాంగం ఈ పనుల్లో నిమగ్నమైంది. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశించింది. గవర్నర్, ముఖ్యమంత్రికి ఆహ్వానాలు అందజేశారు. మార్చి 27న జరిగే సీతారాముల కల్యాణం, 28న జరిగే మహా పట్టాభిషేకం కార్యక్రమాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావుతో కలిసి ఆమె హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి భద్రాచలం నుండి కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ హాజరయ్యారు.

### ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

నవమి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాద్రి రానున్నారని శైలజ రామయ్యర్ తెలిపారు. అదేరోజు ఆయన చేతుల మీదుగా ఆలయ అభివృద్ధి పనులకు భూమి పూజ ఉంటుందని, ఇందుకు సంబంధించిన శిలాఫలకం ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. మిథిలా స్టేడియంలో ప్రజాప్రతినిధులు, ప్రముఖులతో పాటు సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణపై పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆలయ ప్రగతి కోసం తగిన కార్యాచరణతో అధికారులు ముందుకు సాగాలని కోరారు.

### భక్తుల సౌకర్యాలే ప్రాధాన్యత

మిథిలా స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ అంకిత్ సోమవారం పరిశీలించారు. స్టేడియంలో విధులు నిర్వహించే సెక్టార్ అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. మార్చి 26న ఉదయం 9 గంటల వరకు సబ్ కలెక్టరు కార్యాలయంలో నివేదించాలని ఆదేశించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. ప్రముఖులు బస చేసే అతిథి గృహాల వద్ద సెక్టారల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్న వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రముఖుల వెంట వచ్చే సిబ్బంది ఎవరైనా ఇబ్బందులు సృష్టిస్తే పోలీసుల సహకారంతో సర్దుబాటు చేయాలని కలెక్టర్ సూచించారు. దేవుడి దగ్గర అందరూ సమానమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీవో రాహుల్, ఎస్పీ రోహిత్ రాజు, శిక్షణ కలెక్టర్ సౌరభ్ శర్మ, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీఆర్‌డీవో విద్యాచందన తదితరులు పాల్గొన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.





# అసెంబ్లీ ముట్టడికి బీఆర్ఎస్వీ యత్నం

- ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్
- గెల్లు శ్రీనివాస్, తుంగ బాలు అరెస్ట్.. అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్, మార్చి 24 (మనసులో మాట):**

అసెంబ్లీ ఎదుట మంగళవారం ఉద్రిక్తత నెలకొంది. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ నాయకులు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. ఫీజు రియింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగాల భర్తీ చేపట్టాలని కోరుతూ అసెంబ్లీ ఎదుట ధర్నా చేపట్టారు. అప్రమత్తమైన పోలీసులు బీఆర్ఎస్వీ కార్యకర్తలను అడ్డుకున్నారు. వారిని అదుపులోకి తీసుకుని వాహనాల్లో నాంపల్లి, పంజాగుట్ట పోలీస్ స్టేషన్లకు తరలించారు. విద్యారంగంపై సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపు ధోరణికి వ్యతిరేకంగా బీఆర్ఎస్వీ నాయకులు ఈ ముట్టడి కార్యక్రమం చేపట్టారు.

### సర్కార్‌పై విద్యార్థి నేతల నిప్పులు

ఫీజు రియింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రెండున్నరేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని మండిపడ్డారు. విద్యారంగంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలుపుదల చేస్తూ విద్యార్థుల గోస పుచ్చుకుంటున్నారని కాంగ్రెస్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విడతల వారీగా నాయకులు అసెంబ్లీ ముట్టడికి వస్తుండటంతో పోలీసులు అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.

### ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు: గెల్లు శ్రీనివాస్

విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తుంగ బాలు డిమాండ్ చేశారు. ఉద్యమాలను అణిచివేయాలని చూడటం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యం అనిపించుకోదని, రాజ్యాంగ హక్కులను హరించడమేనని స్పష్టం చేశారు. రేవంత్ సర్కార్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ధ్వజమెత్తారు. గురుకులాలను పట్టించుకోవడం లేదని, ప్రభుత్వ బడులను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

యూనివర్సిటీల్లో అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలన్న సోయి కూడా ఈ ప్రభుత్వానికి లేదని వారు విమర్శించారు. నిరుద్యోగుల, విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే సమీక్ష నిర్వహించాలని సూచించారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రెండేళ్లు గడిచినా హామీలు నెరవేర్చని తీరుపై విద్యార్థి లోకం తీవ్ర అసంతృప్తితో ఉందని వారు పేర్కొన్నారు.

# గ్యాస్ కొరతపై నిజాలు చెప్పండి

- గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఆందోళన!
- సిలిండర్ల ప్లకార్డులతో నిరసన తెలిపిన ఎమ్మెల్యేలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై కేటీఆర్ ఆగ్రహం




**హైదరాబాద్, మార్చి 24 (మనసులో మాట):**

రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ కొరతపై బీఆర్ఎస్ సభ్యులు సోమవారం నిరసన తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముందుగా గన్‌పార్క్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ ప్రతినిధులు గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులతో ఆందోళన చేపట్టారు. పెరిగిన ధరలపై నిరసన వ్యక్తం చేస్తూ అవే ప్లకార్డులతో అసెంబ్లీకి బయలుదేరి వెళ్లారు. గ్యాస్ కొరత లేదని చెబుతూనే హోటళ్లు, చిరు వ్యాపారులకు వాణిజ్య సిలిండర్ల సరఫరాను నిలిపివేయడంపై సభ్యులు మండిపడ్డారు.

### చిరు వ్యాపారుల ఉపాధికి గండి

గ్యాస్ కొరత కారణంగా సామాన్య ప్రజానీకంతో పాటు చిరు వ్యాపారులు, హోటల్ రంగంపై ఆధారపడిన లక్షలాది మంది ఉపాధికి తీవ్ర విఘాతం కలిగిందని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఈ గ్యాస్ సరఫరా సంక్షోభంపై ప్రజలకు వాస్తవాలు వివరించాలని డిమాండ్ చేశారు. యుద్ధం ప్రారంభమయ్యాక ఎల్పీజీ సిలిండర్ల కోసం గ్యాస్ ఏజెన్సీల వద్ద చాంతాడంత లైన్లు కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ కొరత లేదని నమ్మబలుకుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందని చెప్పారు. పెట్రోలియం శాఖ కేంద్రం ఆధీనంలో ఉందని, తామేమీ చేయలేమని రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకుంటోందని విమర్శించారు. భవిష్యత్తులో గ్యాస్ సిలిండర్ల పరిమాణాన్ని కూడా తగ్గిస్తారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సామాన్యులను ఇబ్బంది పెడుతున్నాయని దుయ్యబట్టారు.

### ఆంబోతుల కొట్లాటలో లేగలు బలి

రెండు ప్రభుత్వాల తీరు ఆంబోతుల కొట్లాటలో లేగలు బలైనట్లుగా ఉందని, సామాన్యుల పరిస్థితి దయనీయంగా తయారైందని కేటీఆర్ అన్నారు. యుద్ధం కారణంగా గ్యాస్ కొరత చర్చనీయాంశంగా మారిందని తెలిపారు. కొరత లేదని కేంద్రం, సరఫరా లేదని రాష్ట్రం ప్రజలను మభ్యపెడుతున్నాయని విమర్శించారు. గ్యాస్ కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# అంబేడ్కర్ ఓవర్సీస్ పథకంతో రెండు వేల మందికి లబ్ధి!

- అసెంబ్లీలో వివరాలు వెల్లడించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్
- విదేశీ విద్య ఉపకార వేతనాలకు 607 కోట్ల రూపాయల ఖర్చు

**హైదరాబాద్, మార్చి 24 (మనసులో మాట):**

విదేశీ విద్య ఉపకార వేతనాల పథకాన్ని ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. 2023 నుంచి ఇప్పటి వరకు అంబేడ్కర్ ఓవర్సీస్ పథకం ద్వారా సుమారు రెండు వేల మంది విద్యార్థులకు విదేశీ విద్య ద్వారా ఉపకార వేతనాలు చెల్లించామని చెప్పారు. శాసనసభ ప్రశ్నోత్తరాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. దీనికోసం ఇప్పటి వరకు 607 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని ఆయన వివరించారు. విదేశాల్లో చదువుకునే వారికి ఈ పథకం కింద నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వమే నేరుగా ఫీజు చెల్లిస్తుందని చెప్పారు.

### ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు: కేటీఆర్

అంతకుముందు కేటీఆర్ మాట్లాడుతూ 2025 అక్టోబరులో విదేశీ విద్య ఉపకార వేతనాలు ఇస్తామని చెప్పినా ఇంతవరకు ఇవ్వలేదన్నారు. విదేశాలకు వెళ్లిన విద్యార్థులు దీనికోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని చెప్పారు. అక్కడ ఫీజులు కట్టలేక, తిరిగి ఇక్కడికి రాలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతా అంశంగా తీసుకుని తక్షణమే అమలు చేయాలని ఆయన కోరారు.

### సబ్ ప్లాన్ వంద శాతం అమలు చేయాలి: కూనంనేని

సీపీఐ శాసనసభా పక్ష నేత కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ విదేశీ విద్య ఉపకార వేతనాలు ఎస్సీ వర్గాలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను వంద శాతం అమలు చేయాలని, దీనివల్ల ఆయా వర్గాలకు పూర్తి న్యాయం జరుగుతుందని చెప్పారు. ఇప్పటి



వరకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయలేదని, కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను సైతం అమలు చేయడం లేదని సభలో ప్రస్తావించారు. మాల, మాదిగలకు వేర్వేరు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని చెప్పినా, ఇప్పటి వరకు దానికి సంబంధించిన విధి విధానాలు రూపొందించలేదని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

- రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ భేటీ
- ఏప్రిల్ మొదటి వారంలో మళ్ళీ సమావేశం
- ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుకు అవకాశం
- పారదర్శకంగా అక్రిడిటేషన్ల ప్రక్రియ.. చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, మార్చి 24 (మనసులో మాట):**

హైదరాబాద్‌లోని ఎఫ్డీసీ బోర్డు రూమ్‌లో మంగళవారం రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ (ఎస్ఎంఏసీ) సమావేశం జరిగింది. ప్రెస్ అకాడమీ, ఎస్ఎంఏసీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్, ఎస్ఎంఏసీ కో-చైర్‌పర్సన్ సీహెచ్ ప్రియాంకతో కలిసి ఈ సమావేశాన్ని నిర్వహించారు. అక్రిడిటేషన్ కోసం జర్నలిస్టులు సమర్పించిన దరఖాస్తులను కమిటీ సభ్యులు సమగ్రంగా పరిశీలించారు. జర్నలిస్టుల నుంచి అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా తనిఖీ చేసి, అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేశారు.

### మార్గదర్శకాల ప్రకారమే కేటాయింపు

ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారందరికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు కార్డు మంజూరులో ఎలాంటి లోపం ఉండదని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ కమిటీ తదుపరి సమావేశాన్ని వచ్చే నెల మొదటి వారంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంకా దరఖాస్తు చేసుకోని అర్హులైన జర్నలిస్టులు ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

### జిల్లాల వారీగా సమీక్ష

జిల్లాల వారీగా కలెక్టర్లు పంపే 'జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)' ప్రతిపాదనలను కూడా రాష్ట్ర స్థాయి కమిటీ పరిశీలించి ఆమోదం తెలుపుతుందని శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లను కోరారు. ఈ సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, అదనపు డైరెక్టర్ డీఎస్ జగన్ తో పాటు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్‌కే ప్రతిష్ట

### గతంలోనే హైకమాండ్ హామీ ఇచ్చింది
### పదవి కోసం పాకులాడటం లేదు.. కానీ గుర్తింపు అవసరం
### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 24 (మనసులో మాట):**

కాంగ్రెస్ హైకమాండ్ తనకు మంత్రి పదవి ఇస్తామని గతంలో హామీ ఇచ్చిందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గుర్తు చేశారు. తనకు పదవి ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ ప్రతిష్ట పెరుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. మంగళవారం మీడియా ప్రతినిధులతో ముచ్చటించిన ఆయన, తనకు గతంలో హామీ ఇచ్చిన అధిష్టానం ఇప్పుడు ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలన్నారు. తాను మంత్రి పదవి కోసం పాకులాడటం లేదని, ఏ పదవి లేకపోయినా రాజగోపాల్ రెడ్డికి ప్రజల్లో తగిన గౌరవం ఉంటుందని స్పష్టం చేశారు.

### ఉద్యమకారుల సేవలు ముఖ్యం

తనకు మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని రాజగోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే తనలాంటి తెలంగాణ ఉద్యమకారుల సేవలు ఎంతగానో అవసరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు ఎలాంటి ఇబ్బందులు లేవని స్పష్టం చేశారు. నిన్న సీఎంతో ప్రత్యేకంగా భేటీ ఏమీ జరగలేదని, ఎదురుపడితే సాధారణంగా పలకరించుకున్నామని క్లారిటీ ఇచ్చారు.

### కేటీఆర్ తో భేటీ.. పాత విషయాలపై చర్చ

మాజీ మంత్రి కేటీఆర్ తో ఇవాళ సాధారణంగా అన్ని విషయాలపై మాట్లాడానని రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు. 2018 ఎన్నికల్లో 88 సీట్లు వచ్చిన తర్వాత కూడా 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీలోకి తీసుకోవడం పెద్ద తప్పని కేటీఆర్ ముఖం మీదే చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ చిట్ చాట్ సందర్భంగా పలు రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు వివరించారు.



# నిరంతర యజ్ఞంలా సీఎం కప్

### తెలంగాణ మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం.. క్రీడా ప్రతిభకు పెద్దపీట
### రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
### ఓవరాల్ ఛాంపియన్‌గా ఆదిలాబాద్.. ముగిసిన రాష్ట్ర స్థాయి పోటీలు

**హైదరాబాద్, మార్చి 24 (మనసులో మాట):**

తెలంగాణ మట్టిలోని మాణిక్యాల క్రీడా ప్రతిభను సానపెట్టేందుకే సీఎం కప్ పోటీలు నిర్వహించామని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం ఎల్బీ ఇండోర్ స్టేడియంలో జరిగిన రెండో విడత సీఎం కప్ రాష్ట్ర స్థాయి ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛాంపియన్‌షిప్ గెలిచిన జట్లకు బహుమతులు అందజేశారు. రాష్ట్రంలోని క్రీడా నైపుణ్యాన్ని గుర్తించేందుకు ఈ పోటీలను ఏటా నిరంతర యజ్ఞంలా కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. క్రీడల్లో రాణించాలంటే ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు క్రీడాకారుల్లో పట్టుదల, కృషి ఉండాలని, అప్పుడే గొప్ప ఛాంపియన్లుగా ఎదుగుతారని హితవు పలికారు. యువతకు సైనా నెహ్వాల్ వంటి క్రీడాకారుల జీవితం స్ఫూర్తి కావాలని కోరారు. పోటీల్లో రాణించిన వారికి స్పోర్ట్స్ స్కూళ్లు, అకాడమీల్లో అవసరమైతే ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు.

### క్రీడాకారుల సమాచార నిధి

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి ఈ పోటీల విజయవంతంలో వివిధ శాఖల సమన్వయం, క్రీడా సంఘాల భాగస్వామ్యం ఎంతో ఉందని కొనియాడారు. మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి మాట్లాడుతూ ఈ పోటీల కోసం సుమారు ఐదు లక్షల నలభై వేల మంది ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసుకున్నారని, వారి సంపూర్ణ సమాచారాన్ని క్రీడా అవసరాలకు అనుగుణంగా క్రోడీకరిస్తున్నామని తెలిపారు.

### విజేతగా ఆదిలాబాద్

గ్రామీణ, మండల, అసెంబ్లీ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఐదు అంచెల్లో జరిగిన ఈ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. రంగారెడ్డి జిల్లా రెండో స్థానంలో, కరీంనగర్ జిల్లా మూడో స్థానంలో నిలిచాయి. విజేతలకు మంత్రి వాకిటి శ్రీహరితో పాటు శివసేనారెడ్డి, సైనా నెహ్వాల్, సోనీ బాలాదేవి ట్రోఫీలు అందజేశారు. సీఎం కప్ విజయవంతానికి కృషి చేసిన వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు స్పోర్ట్స్ అథారిటీ ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికలను బహూకరించింది. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల డీవైఎస్ఓలు, క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల దృష్టి మరల్చేందుకే ఫార్ములా ఈ-కార్ రేస్ కేసు

### ఫార్ములా రేస్ వ్యవహారంలో న్యాయస్థానంలోనే పోరాడుతాం
### అందాల పోటీలతో రాష్ట్రానికి వచ్చిన లాభమేంటో చెప్పాలి
### బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

**హైదరాబాద్, మార్చి 24 (మనసులో మాట):**



ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేశారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఎవరికి అనుచిత లబ్ధి చేకూర్చామని ఆరోపిస్తున్నారో వారి పేరే అందులో లేదని చెప్పారు. ఈ కేసులో న్యాయపోరాటం చేస్తామని, న్యాయస్థానాలపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. రూ. 200 కోట్లతో నిర్వహించిన మిస్ వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి ఎన్ని పెట్టుబడులు వచ్చాయో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు తమ పోరాటం ఆపబోమని హెచ్చరించారు.

### ఛార్జిషీట్‌లో ఏమీ లేదు

ఈ కేసులో ఏమీ లేదని ఛార్జిషీట్ ద్వారా ప్రభుత్వం మళ్ళీ అంగీకరించిందని కేటీఆర్ పేర్కొన్నారు. తాము చెల్లించింది కేవలం రూ. 45 కోట్లు మాత్రమేనని, కానీ కొందరు రూ. 500 కోట్లు, రూ. 600 కోట్లు అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. విధానపరమైన లోపం ఉన్నట్లు మాత్రమే ఛార్జిషీట్ ద్వారా తెలుస్తోందని వివరించారు. ఒకవేళ తప్పు జరిగితే బ్యాంకు ఖాతాలోని డబ్బును ఎందుకు రికవరీ చేయలేదని నిలదీశారు. ఈ కేసులో ఏమీ లేదని తాను మొదటి నుంచి చెబుతున్న విషయాన్ని ప్రభుత్వం ఇప్పుడు ధ్రువీకరించిందని చెప్పారు. ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో హైదరాబాద్ పేరును ప్రపంచ పటంలో పెట్టేందుకు చేసిన ప్రయత్నమే ఫార్ములా ఈ-కార్ రేస్ అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు ఘన వీడ్కోలు

### అభివృద్ధిలో మీ ముద్ర మరువలేము!
### ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా అధికారుల ప్రశంసలు
### ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారన్న వక్తలు



**వికారాబాద్, మార్చి 24 (మనసులో మాట):**

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ బదిలీపై వెళుతున్న సందర్భంగా ఆయన సేవలను గౌరవిస్తూ కృతజ్ఞతలు తెలియజేసేందుకు మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు జిల్లా అధికారులు, వివిధ విభాగాల సిబ్బంది భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కలెక్టర్ ప్రతీక్ జైన్ నాయకత్వంలో జిల్లా సాధించిన ప్రగతిని గుర్తు చేసుకున్నారు. తన పదవీ కాలంలో ప్రజల సంక్షేమం, పారదర్శక పాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఆయన చూపిన చొరవ అమోఘమని కొనియాడారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంలో ఆయన కనబరిచిన సేవాభావం అందరికీ ఆదర్శమని స్మరించుకున్నారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ ప్రతీక్ జైన్ తన బ్యాచ్ మేట్ అని, జిల్లా అభివృద్ధి కోసం ఆయన అహర్నిశలు శ్రమించారని తెలిపారు. అందరి సహకారంతో జిల్లా అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తానని చెప్పారు. అనంతరం బదిలీపై వెళుతున్న ప్రతీక్ జైన్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో పనిచేయడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని వెల్లడించారు. ప్రజలు, అధికారుల సహకారం వల్లే అన్ని పనులు విజయవంతంగా పూర్తి చేయగలిగామని చెబుతూ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతీక్ జైన్‌ను జిల్లా అధికారులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఆయన భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు వేడుకలో జిల్లా ఎస్పీ స్నేహ మెహర, అదనపు కలెక్టర్లు ఉమా శంకర్ ప్రసాద్ కుమార్, రాజేశ్వరి, శిక్షణ కలెక్టర్ హర్ష్ చౌదరి పాల్గొన్నారు. జెడ్పీ సీఈఓ సుధీర్, తాండూరు ఆర్డీఓ అనిత, డీఆర్డీఓ శ్రీనివాస్, ఆర్డీఓ వాసు చంద్ర, అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, సత్తార్ సహా వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున హాజరై ప్రతీక్ జైన్ కు వీడ్కోలు పలికారు.

# యాలాలలో శ్రీ సీతారాముల కల్యాణం.. భక్తులంతా ఆహ్వానితులే!

### శుక్రవారం ఉదయం ఆంజనేయ స్వామి ఆలయం వద్ద వేడుక
### తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరిన దేవాలయ కమిటీ

**యాలాల, మార్చి 24 (మనసులో మాట):**



తాండూరు నియోజకవర్గం యాలాల గ్రామంలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఈ నెల 27వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ఈ పవిత్ర వేడుక జరగనుంది. దేవాలయ శాఖ కమిటీ చైర్మన్ ప్రభాకర్ చారి నేతృత్వంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. పేరి సరిత, పేరి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలోని శ్రీ సీతారామ కల్యాణోత్సవ భక్త బృందం ఈ వేడుకకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది.

ఈ పవిత్ర కల్యాణోత్సవానికి యాలాల గ్రామ పెద్దలు, గ్రామస్థులు, మహిళలు, యువ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని నిర్వాహకులు కోరారు. సీతారాముల కల్యాణాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని విన్నవించారు. భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని శ్రీ సీతారామ కల్యాణోత్సవ భక్త బృందం సభ్యులు మనవి చేశారు. గ్రామంలో భక్తిభావం వెల్లివిరిసేలా అందరూ కలిసి ఈ ఉత్సవాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# దివ్యాంగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**అదనపు కలెక్టర్ హరిప్రియ**

**డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో 5 శాతం కోటా అమలు చేయాలని ఆదేశం**

**యూడీఐడీ కార్డుల తప్పులు సవరించాలని అధికారులకు సూచన**



**మహబూబ్‌నగర్, మార్చి 24 (మనసులో మాట):**

మహబూబ్‌నగర్ జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై రెవెన్యూ అదనపు కలెక్టర్ జేఎల్బీ హరిప్రియ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో దివ్యాంగుల సంక్షేమ సంఘాల కమిటీ సభ్యులు, అధికారులతో కలిసి ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని దివ్యాంగుల సమస్యలు, ఫిర్యాదులను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. వారికి అందే సేవలు సక్రమంగా అందేలా చూడాలని స్పష్టం చేశారు. సార్వత్రిక గుర్తింపు కార్డులలో (యూడీఐడీ) పేర్ల తప్పులను వెంటనే సవరించి వారికి అందాల్సిన పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ తప్పనిసరిగా పాటించాలని అధికారులకు హరిప్రియ ఆదేశాలు జారీ చేశారు. అలాగే జిల్లా కేంద్రంలో దివ్యాంగులు సమావేశాలు నిర్వహించుకునేందుకు ప్రత్యేకంగా ఒక భవనం ఏర్పాటు చేసే ప్రతిపాదనను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. దివ్యాంగులకు సంబంధించిన ఫిర్యాదులను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎం యాదయ్య, జిల్లా వైద్య అధికారి డాక్టర్ కృష్ణ, జిల్లా క్రైమ్ బ్రాంచ్ డీఎస్పీ వెంకట రమణ రెడ్డి పాల్గొన్నారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం సభ్యులు ఏ నరేందర్, టీ వెంకటేష్, టీ మధు బాబు, వై శివ కుమార్ సహా పలువురు అధికారులు హాజరయ్యారు.ల

# ఆస్తి పన్ను బకాయిలు పూర్తిగా వసూలు చేయాలి

**పన్నులు వసూలు చేయకుంటే నిధుల కోత తప్పదు**

**మంగళవారం నుంచి ఐదు ప్రత్యేక బృందాల రంగప్రవేశం**

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



**మహబూబ్‌నగర్, మార్చి 24 (మనసులో మాట):**

మహబూబ్‌నగర్ మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్నుతో పాటు ఇతర బకాయిలను వంద శాతం వసూలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పన్నుల వసూలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు మంగళవారం నుంచి ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి బకాయిలను తక్షణమే రాబట్టాలని స్పష్టం చేశారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు కావాలంటే నగరపాలక సంస్థ మరో ఏడు కోట్ల రూపాయల పన్నును సేకరించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ వెల్లడించారు. నిర్ణీత లక్ష్యాన్ని చేరుకోలేకపోతే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోతాయని, దీనివల్ల నగరపాలక సంస్థకు తీరని నష్టం జరుగుతుందని హెచ్చరించారు. అభివృద్ధి పనులు కుంటుపడకుండా ఉండాలంటే పన్నుల వసూలులో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాజన్న సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య ఉత్సవాల ఏర్పాట్లు ముమ్మరం

**ఈ నెల 27న శ్రీరామనవమి.. 28న మహా పట్టాభిషేకం**

**అధికారుల సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ అంకిత్ ఆదేశం**

**భద్రాచలం, మార్చి 24 (మనసులో మాట):**

భద్రాచలంలో ఈ నెల 27న నిర్వహించనున్న శ్రీరామనవమి, 28న మహా పట్టాభిషేకం ఉత్సవాల ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఉత్సవాలకు సమయం తక్కువగా ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లలో వేగం పెంచాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా భద్రతా ఏర్పాట్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, రవాణా వంటి మౌలిక సదుపాయాలు ఎటువంటి లోపాలు లేకుండా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.

ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించిన భూమి పూజ, శిలాఫలకం ఏర్పాట్లను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పనులలో ఆలస్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. మిథిలా స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న గ్యాలరీలు, వేదికలు, భక్తులకు కూర్చునే సదుపాయాలు, ప్రవేశ నిష్క్రమణ మార్గాలను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని పార్కింగ్, వైద్య సదుపాయాలు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

ఉత్సవాల సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించగలమని, ప్రతి అధికారి బాధ్యతతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు.




# ఐక్యతే మన బలం.. రాష్ట్రంలో ఇక ఒకే రెడ్డి సంఘం!

- **హైదరాబాద్‌లో రెడ్డి భవన్ కోసం 10 ఎకరాల భూమి కేటాయించాలి**
- **అడ్ హాక్ కమిటీ చైర్మన్‌గా బద్దూరి వెంకటేశ్వర రెడ్డి ఎన్నిక**



**ఎల్బీనగర్, మార్చి 24 (మనసులో మాట):**

నాగోల్ పరిధిలోని బండ్లగూడ పీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర రెడ్డి సంఘాల ప్రతినిధులు సమావేశమయ్యారు. బద్దూరి వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రెడ్డి సంఘాలను ఏకం చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. 'ఒకే రాష్ట్రం – ఒకే సంఘం' అనే నినాదంతో అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. రెడ్ల భవిష్యత్తు, భద్రత, ఆర్థిక, రాజకీయ పరంగా ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించేందుకు ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నట్లు ప్రతినిధులు వెల్లడించారు.

**పేద రెడ్లకు భరోసా.. ప్రభుత్వానికి విజ్ఞప్తి**

తెలంగాణలోని పేద రెడ్లకు, పేద విద్యార్థులకు అండగా ఉంటామని నూతన కమిటీ భరోసా ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, పాలకవర్గంతో పాటు తగిన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ నడిబొడ్డున ఇతర సామాజిక వర్గాలకు భవనాలు నిర్మించి ఇచ్చినట్లే, రెడ్డి సామాజిక వర్గం కోసం 10 ఎకరాల స్థలాన్ని కేటాయించి, నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వానికి, పేద ప్రజలకు మధ్య వారధిగా ఉండి సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని కార్యవర్గం ప్రకటించింది.

**నూతన అడ్ హాక్ కమిటీ ఎన్నిక**

ఈ సందర్భంగా ఎన్నుకున్న నూతన రాష్ట్ర అడ్ హాక్ కమిటీకి చైర్మన్ గా బద్దూరి వెంకటేశ్వర రెడ్డి, కన్వీనర్ గా బుట్టెంగారి మాధవరెడ్డి బాధ్యతలు చేపట్టారు. కో–కన్వీనర్లుగా నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి, కొట్టం మధుసూదన్ రెడ్డి, వసంత రెడ్డి, నూకల పద్మ రెడ్డి, గంగుల శ్రీలత రెడ్డి, నందికొండ గీతరెడ్డి నియమితులయ్యారు. సభ్యులుగా ఎన్నేపల్లి లింగారెడ్డి, ఎలిమినేటి సుమన్ రెడ్డి వ్యవహరించనున్నారు. సలహాదారులుగా ఏనుగు సంతోష్ రెడ్డి, పిట్టా శ్రీనివాసు రెడ్డి, గోపు జైపాల్ రెడ్డి, నల్ల సంజీవరెడ్డి, నావల్గా సత్యనారాయణ రెడ్డి, బొక్క భూపాల్ రెడ్డి, బొబ్బిలి దామోదర్ రెడ్డిని ఎన్నుకున్నారు.





# గ్రంథాలయ పనులను వెంటనే ప్రారంభించండి!

- **అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**
- **బీజేపీ కార్పొరేటర్ల వల్లే పనులు ఆగిపోయాయని వెల్లడి**

**ఎల్బీనగర్, మార్చి 24 (మనసులో మాట):**

వనస్థలిపురంలోని ఎన్జీవోస్ కాలనీలో చాలా కాలంగా నిలిచిపోయిన గ్రంథాలయ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం కాలనీవాసులు లైబ్రరీ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు, గ్రంథాలయ నిర్మాణంలో జరుగుతున్న ఆలస్యాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

**బీజేపీ కార్పొరేటర్ల వల్లే పనులు నిలిచాయి**

సమావేశంలో సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. తాను గ్రంథాలయ పనులను ఎన్నడూ అడ్డుకోలేదని స్పష్టం చేశారు. కొందరు బీజేపీ కార్పొరేటర్లు చేసిన దుందుడుకు చర్యల వల్లే పనులు మధ్యలో నిలిచిపోయాయని ఆరోపించారు. అక్కడే ఉన్న గ్రంథాలయ ఈఈ, డీఈలను పిలిచి, రేపటి నుంచే పనులు మొదలుపెట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే సానుకూల నిర్ణయంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని, బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డిని కాలనీ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ కాలనీ వాసులు సోమయాజులు, పంపన్న వెంకటేశ్వర, శివనాగేశ్వర్ రావు, వేముల జైపాల్ రెడ్డి, వర్ధని, శశిధర్ రెడ్డి, ఓంప్రకాష్, భూషణ్, విశ్వనాథం, శ్యాంకుమార్, ఆనంద్ పాల్గొన్నారు. అలాగే మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అనిల్ చౌదరి, యూత్ అధ్యక్షుడు మునగాల రాఘవేందర్ రావు, కొంగర మహేష్, నీళ్ల రాజశేఖర్ గౌడ్, నరేందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, అమర్థ్య రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# కొప్పుల చొరవ.. వీరన్న గుట్టకు భరోసా!

- **మూడేళ్ల బాధలకు త్వరలో పరిష్కారం**
- **వారం రోజుల్లో సీసీ రోడ్డు పనులకు అధికారుల గ్రీన్ సిగ్నల్**

**ఎల్బీనగర్, మార్చి 24 (మనసులో మాట):**

మనసురాబాద్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి నేతృత్వంలో వీరన్న గుట్ట కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ ఐఏఎస్ ను కార్యాలయంలో కలిశారు. కాలనీలో ఎదుర్కొంటున్న డ్రైనేజీ, రహదారి సమస్యలను వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. కాలనీలోని రామాలయం కింద వైపు ఉన్న గల్లీలలో డ్రైనేజీ మ్యాన్ హోల్స్ రోడ్డు మధ్యలో ఉండటం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నిర్మాణాల వల్ల గడిచిన మూడు సంవత్సరాలుగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు నడవడానికి నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం చెత్త బండ్లు, పాఠశాల వాహనాలు, అత్యవసర సమయాల్లో అంబులెన్స్ రావడానికి కూడా వీలు లేకుండా పోయిందని పేర్కొన్నారు. దివ్యాంగులు బయటకు రావాలంటే ఇతరులపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొందని వివరించారు. కాలనీవాసుల కష్టాలను సానుకూలంగా విన్న జోనల్ కమిషనర్, సమస్య తీవ్రతను గుర్తించారు. వారం పది రోజుల్లో అధికారులను క్షేత్రస్థాయికి పంపి సీసీ రోడ్డు పనుల అంచనాలు సిద్ధం చేయిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చేలా తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కొప్పుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. కాలనీలోని అన్ని సందుల్లో సీసీ రోడ్లు నిర్మించి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన



తాజా మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డికి, తక్షణమే స్పందించిన జోనల్ కమిషనర్‌కు కాలనీ అధ్యక్షుడు కంబాలపల్లి నరసింహ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కపిలవాయి రమేష్ చారి, వనం నరేష్ ముదిరాజ్, చెరుకు శ్రావణ్ గౌడ్ తో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

# నాచారం చెరువు అభివృద్ధికి హైడ్రా సన్నద్ధం!

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్
- గుర్రపుడెక్క తొలగించి చెరువును పునరుద్ధరించాలని అధికారులకు ఆదేశం



**ఉప్పల్, మార్చి 24 (మనసులో మాట):**

హైడ్రా రెండో విడతలో భాగంగా చేపడుతున్న 14 చెరువుల పునరుద్ధరణ పనులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. మంగళవారం ఉప్పల్ మండలంలోని నాచారం పెద్ద చెరువును ఆయన సందర్శించారు. మొత్తం 108.30 ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ చెరువులో 81.12 ఎకరాల మేర నీటి జాడ కనిపించకుండా కమ్మేసిన గుర్రపుడెక్కను గమనించారు. వెంటనే చెరువులోని మురుగునీటిని కిందకు వదిలేసి పూడికను పూర్తిగా తొలగించాలని పనులను పర్యవేక్షిస్తున్న అధికారులను కమిషనర్ ఆదేశించారు.

### పునరుద్ధరణ పనులపై స్థానికుల హర్షం

స్థానికులు పెద్ద ఎత్తున కమిషనర్‌ను కలిసి నాచారం చెరువు పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. మురుగునీరు కలవడంతో చెరువంతా గుర్రపుడెక్క వ్యాపించి దోమలతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట, పాతబస్తీలోని బమృక్ సుద్దౌలా, కూకట్‌పల్లి నల్లచెరువు మాదిరిగా ఇక్కడ అన్ని సౌకర్యాలు కల్పించాలని విన్నవించారు. గతంలో ఎస్టీపీ పెట్టినా ప్రయోజనం లేకపోయిందని, నేరుగా మురుగునీరు కలిసిపోతోందని ఫిర్యాదు చేశారు. ఈ చెరువు నీరు వదిలితే నేరుగా ఉప్పల్ నల్లచెరువులో కలుస్తోందని, దీనివల్ల ఆ చెరువు పనులు ఆలస్యమయ్యే ప్రమాదముందని అధికారులు కమిషనర్‌కు వివరించారు. ఉప్పల్ నల్లచెరువు వద్ద కాలువను డైవర్ట్ చేసి వెంటనే ఈ చెరువు అభివృద్ధి మొదలుపెట్టాలని కోరారు. ప్రభుత్వంపై నమ్మకంతో కమిషనర్‌ను స్థానికులు శాలువాతో సన్మానించారు.

### మీర్జాల్‌గూడలో వరద ముప్పుపై అధ్యయనం

మల్కాజిగిరి పరిధిలోని మీర్జాల్‌గూడ, చిన్మయి మార్గ్ ప్రాంతాలను హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య, జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి రంగనాథ్ పరిశీలించారు. వర్షాకాలంలో ఎగువ నుంచి వచ్చే భారీ వరదతో ప్రాంతాలన్నీ నీట మునుగుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేయడంతో సమస్య పరిష్కారానికి ఉన్న అవకాశాలను సమీక్షించారు. పైనుంచి వచ్చే వరద సాఫీగా వెళ్లేందుకు వీలు లేకుండా కాలువలు కుంచించుకుపోయినట్టు గుర్తించారు. చిన్మయి మార్గ్ విస్తరణ చేపట్టాలని ఈ సందర్భంగా స్థానికులు కోరారు.

### కాలువల విస్తరణకు ఆదేశం

మహేంద్రహిల్స్ ప్రాంతాల నుంచి వరద నీరు వస్తోందని, ఇక్కడ కేవలం ఒక మీటరు వెడల్పుతో ఉన్న నాలా సరిపోవడం లేదని స్థానికులు తెలిపారు. ఉన్న అండర్ డ్రైనేజీ కాలువను విస్తరించాలా లేక సమాంతరంగా మరో కాలువను నిర్మించాలా అనే విషయాలను పరిశీలించాలని అధికారులకు కమిషనర్ సూచించారు. కాలువల విస్తరణ పనులను చేపడతామని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. పనులు జాప్యం కాకుండా చూడాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

# పేదవాడి గూడు కోసం 'ఎర్ర' గర్జన

- పట్టాలిచ్చే వరకు పోరాటం ఆపం!
- ఇందిరా పార్క్ వద్ద ఎర్ర సముద్రాన్ని తలపించిన మహా ధర్నా
- ప్రభుత్వ మొండి వైఖరి వీడాలన్న సామిడి శేఖర్ రెడ్డి




**హైదరాబాద్, మార్చి 24 (మనసులో మాట):**

ప్రభుత్వ, భూదాన్ భూముల్లో ఏళ్ల తరబడి గుడిసెలు వేసుకుని జీవిస్తున్న నిరుపేదలకు తక్షణమే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద మహా ధర్నా నిర్వహించారు. తమ సొంతింటి కల కోసం రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన నిరుపేదలు, ఎర్రజెండా శ్రేణులతో ఇందిరా పార్క్ ప్రాంగణం అంతా ఎర్ర సంద్రంగా మారింది.

### ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి

ఈ మహా ధర్నాలో పాల్గొన్న సీపీఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. పేదవాడి గూడు కోసం వేలాది మంది కదలివచ్చి ఇందిరా పార్కును ఎర్ర సంద్రంగా మార్చారని, ప్రభుత్వ మొండి వైఖరికి ఇది కనువిప్పు కావాలని పేర్కొన్నారు. ఏళ్లుగా గుడిసెలు వేసుకుని బతుకుతున్న పేదలకు తక్షణమే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. హయత్ నగర్ మండల కార్యదర్శి శేషరాజు పల్లి శ్రీదేవి, సహాయ కార్యదర్శులు మర్రి శోభన్, కర్నె సుజాత తమ గళం విప్పారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మండల కార్యదర్శి కొప్పుల సరిత, సౌజన్య, సుమతి, యమున, రజిత, రాములు, నాగరాజు సహా భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు.

# గౌడన్నల గోడు వినండి

- మా సమస్యలు పరిష్కరించండి!
- కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి గౌడ సంక్షేమ సంఘం వినతి
- వైన్స్ షాపుల్లో 25 శాతం కోటా, పెన్షన్ల అమలుకు డిమాండ్



**హైదరాబాద్, మార్చి 24 (మనసులో మాట):**

తెలంగాణలోని గౌడన్నల సమస్యలపై, కల్లుగీత వృత్తిదారుల కష్టాలపై తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ గళమెత్తింది. మంగళవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిసి తమ గోడును వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన చైర్మన్.. ఈ అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఎక్సైజ్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు ప్రభుత్వం ముందు పలు ప్రధాన డిమాండ్లను ఉంచారు. కోకాపేటలో కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో భవన నిర్మాణ పనులు వెంటనే మొదలుపెట్టి, అదనంగా ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లుగా మద్యం దుకాణాలలో గౌడలకు 25 శాతం వాటా కల్పించాలని, 50 ఏళ్లు నిండిన వృత్తిదారులందరికీ 4000 రూపాయల పెన్షన్ వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని, నందనంలో నిలిచిపోయిన నీరా కేంద్రం పనులు పూర్తి చేసి తక్షణమే ప్రారంభించాలని విన్నవించారు. ప్రమాదవశాత్తు మరణించిన లేక గాయపడిన వృత్తిదారులకు రావాల్సిన 12 కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయడంతో పాటు వృత్తిదారుల ప్రాణ రక్షణ కోసం 'కాటమయ్య రక్షణ కవచం' కిట్లను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేయాలని కోరారు. గౌడ కార్పొరేషన్ కు పూర్తిస్థాయి కమిటీని నియమించి, ఇచ్చిన హామీ ప్రకారం 500 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని స్పష్టం చేశారు. గత బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో మిగిలిన 43 కోట్లు కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. కల్లు దుకాణాలపై ఎక్సైజ్, ఎన్ఫోర్స్‌మెంట్ దాడులను వెంటనే ఆపాలని, కల్తీ చేసే వారిపై చర్యలు తీసుకుంటూనే నిజమైన వృత్తిదారులకు రక్షణ కల్పించాలని విన్నవించారు. కల్లు దుకాణాల వద్ద మహిళలను ఇబ్బంది పెట్టేలా బ్రీతింగ్ టెస్టులు చేయడం నిలిపివేయాలని జిల్లా ఎస్పీలకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణలోని 40 లక్షల మంది గౌడన్నల తరపున ఈ సమస్యలను శాసనసభలో చర్చించి పరిష్కరించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సదానందం గౌడ్ కోరారు. గత ప్రభుత్వం ప్రమాదవశాత్తు మరణించిన వృత్తిదారుల దహన సంస్కారాలకు అందించే ఆర్థిక సాయాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ గౌడ్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు మొలకపురి శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

# నగరంలో ఇంధన కొరత లేదు.. అపోహలు నమ్మవద్దు

**బంకుల వద్ద బారులు తీరి ట్రాఫిక్ ఇబ్బందులు సృష్టించవద్దు**

**తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు: సీపీ సజ్జనార్**



**హైదరాబాద్, మార్చి 24 (మనసులో మాట):** హైదరాబాద్ నగరంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత ఉందంటూ వస్తున్న వార్తలపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందించారు. నగరంలో ఇంధన నిల్వలు నిండుకున్నాయనేది కేవలం అపోహ మాత్రమేనని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. నగరవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల దగ్గర సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా ఎక్కడా ఆగిపోలేదని సీపీ తెలిపారు.

### బంకుల వద్ద రద్దీ వద్దు

కొరత ఉందన్న ఆందోళనతో పెట్రోల్ బంకుల వద్ద భారీగా క్యూ కట్టవద్దని, అనవసరంగా ఇంధనాన్ని నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించవద్దని ఆయన పౌరులకు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సిటీ పోలీస్ యంత్రాంగం ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోందని, రవాణా సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రద్దీ వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బంకుల వద్ద బారులు తీరవద్దని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాలను, వదంతులను నమ్మవద్దని, వాటిని ఇతరులకు షేర్ చేయవద్దని సీపీ హెచ్చరించారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని సూచించారు. నగరంలో సాధారణ పరిస్థితులు కొనసాగేందుకు ప్రజలందరూ సహకరించాలని సీపీ కోరారు. సోషల్ మీడియా పుకార్లు నమ్మి ఆందోళనకు గురికావద్దని మరోసారి స్పష్టం చేశారు.

# పాలకుర్తి ప్రగతిపై సీఎంతో యశస్విని భేటీ!

**నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రత్యేక చర్చ**

**సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి**



**హైదరాబాద్, మార్చి 24 (మనసులో మాట):**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సి రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో నియోజకవర్గానికి సంబంధించిన వివిధ అంశాలపై అధికారులతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనులు, ప్రజల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలు గురించి ముఖ్యమంత్రికి వివరించారు. నియోజకవర్గ ప్రగతికి అవసరమైన పూర్తి సహకారం అందించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని విన్నవించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. పాలనాపరమైన అనుమతులు, నిధుల మంజూరు విషయంలో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు.

# నవోదయ ఫలితాల్లో మహబూబ్‌నగర్ ఘనత

**నూరు శాతం మార్కులతో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఎండీ ఫిరోజ్**

**మెరిసిన నిఖిల్, అవినాష్.. విద్యార్థులను అభినందించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా**



**మహబూబ్‌నగర్, మార్చి 24 (మనసులో మాట):**

జాతీయ స్థాయి నవోదయ విద్యాలయ ఆరో తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాల్లో మహబూబ్‌నగర్ జిల్లా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన ఈ పరీక్షలో ఎండీ ఫిరోజ్ దేశవ్యాప్తంగా మొదటి ర్యాంకు సాధించి జిల్లా కీర్తిని దశదిశలా చాటారు. నూరు మార్కులకు గాను నూటికి నూరు మార్కులు సాధించి ఫిరోజ్ అగ్రస్థానంలో నిలిచారు. జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయిలో సత్తా చాటడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

ఫిరోజ్ తో పాటు మరికొందరు విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు కైవసం చేసుకున్నారు. ఆర్ నిఖిల్ ఓవరాల్ ఏడో ర్యాంకును, కే అవినాష్ అరవై ఆరో ర్యాంకును సాధించి జిల్లా గర్వపడేలా చేశారు. విద్యార్థులు మంగళవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసి తమ విజయాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. బిడ్డల ఘనత వెనుక తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల కృషి ఎంతో ఉందని కలెక్టర్ ప్రశంసించారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి నవోదయ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ కళా వెంకట్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించడం పట్ల విద్యా సంస్థ నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# జిగురుగా ఉంటాయని చామ దుంపలను తినడం లేదా..?

## అయితే అనేక లాభాలను మీరు కోల్పోయినట్లే..!

మార్కెట్‌లో మనకు అనేక రకాల దుంపలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో చామ దుంపలు కూడా ఒకటి. ఇవి జిగురుగా ఉంటాయి. కనుక చాలా మంది వీటిని తినేందుకు అంతగా ఇష్టపడరు. కానీ చామదుంపలతో పులుసు, టమాటా కర్రీ చేస్తే ఎంతో రుచిగా ఉంటాయి. చాలా మంది ఈ కూరలను ఇష్టంగా తింటారు. అయితే వాస్తవానికి చామ దుంపలు ఇతర దుంపల కన్నా భిన్నమైనవి. ఇవి అనేక పోషకాలను కలిగి ఉంటాయి. మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. చామ దుంపలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ఈ దుంపలను తినడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు తరచూ ఈ దుంపలను తింటుంటే ఫలితం ఉంటుంది.

**షుగర్ లెవల్స్ తగ్గేందుకు..**

చామ దుంపల్లో రెసిస్టెంట్ స్టార్చ్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఇది ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. కనుక ఈ దుంపలను తింటుంటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా చేస్తుంది. అలాగే రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అనారోగ్య సమస్యలు రాకుండా చూస్తుంది. చామ దుంపలలో ఫైబర్, రెసిస్టెంట్ స్టార్చ్ అధికంగా ఉంటాయి. కనుక ఈ దుంపలు ఇతర దుంపల్లాగా షుగర్ లెవల్స్‌ను పెంచవు. ఈ దుంపల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ కూడా తక్కువగా ఉంటుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఎలాంటి భయం లేకుండా ఈ దుంపలను తినవచ్చు. పైగా ఈ దుంపల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

**హైబీపీ ఉన్నవారికి..**

చామ దుంపల్లో పొటాషియం అధిక మెంత్రంలో ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీని వల్ల రక్త నాళాలు వెడల్పుగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ దుంపలను తినడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. ఈ దుంపల్లో ఉండే సంక్లిష్టమైన పిండి పదార్థాల కారణంగా వీటిని తింటే శరీరానికి శక్తి నిరంతరం లభిస్తూనే ఉంటుంది. దీని వల్ల శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి.

**బరువు తగ్గేందుకు..**

అధిక బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఈ దుంపలు మేలు చేస్తాయి. సాధారణంగా దుంపలు అంటే బరువు పెంచుతాయి అని అనుకుంటారు. కానీ చామ దుంపలు మాత్రం బరువును తగ్గిస్తాయి. ఈ దుంపల్లో ఉండే ఫైబర్ కారణంగా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇలా బరువు తగ్గడం తేలికవుతుంది. కనుక బరువు తగ్గాలనుకునే వారు తరచూ చామ దుంపలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. ఇక ఈ దుంపల్లో అనేక పోషకాలు ఉంటాయి. వీటిల్లో అధికంగా ఉండే విటమిన్ ఇ యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. చర్మ కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. దీని వల్ల చర్మంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. అలాగే ఈ దుంపల్లో అనేక రకాల బి విటమిన్లు ఉంటాయి. ఇవి శరీరంలో జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేందుకు, రోగాలు రాకుండా ఉండేందుకు సహాయం చేస్తాయి. ఇలా చామ దుంపలను తరచూ తింటుండడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# రోజూ 15 నిమిషాల పాటు నవ్వితే..



## ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయో తెలుసా..?

ప్రస్తుత ఆధునిక యుగంలో సగటు మనిషి నిత్యం అనేక ఒత్తిళ్లకు గురవుతున్నాడు. నిత్యం ఉదయం నిద్ర లేచిన దగ్గర్నుంచి రాత్రి మళ్లీ నిద్రించే వరకు అనేక రకాలుగా వివిధ రకాల సమస్యలతో సతమతం అవుతున్నాడు. ప్రస్తుతం సగటు మనిషి యాంత్రిక జీవితాన్ని గడుపుతున్నాడు. దీనికి తోడు ఒత్తిడి అధికంగా ఉంటోంది. ఆందోళన, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. దీని వల్ల అనేక రోగాల బారిన పడుతున్నారు. అయితే ఈ సమస్యలన్నింటికీ ఒకే ఒక్కటి ఔషధంగా పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. అదే.. నవ్వు. నవ్వడం వల్ల అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు. నవ్వు మన ఆరోగ్యానికి అనేక లాభాలను అందిస్తుందని వారు చెబుతున్నారు. రోజూ కనీసం 15 నిమిషాల పాటు మనస్ఫూర్తిగా ప్రశాంతంగా నవ్వ గలిగితే అనేక ఆరోగ్య ప్రమోజనాలను పొందవచ్చని వారు అంటున్నారు.

**డయాబెటిస్ ఉన్నవారికి..**


నవ్వడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది. రోజూ కనీసం 15 నిమిషాల పాటు మనస్ఫూర్తిగా ప్రశాంతంగా నవ్వాల్సి ఉంటుంది. మీకు ఖాళీ ఉన్న సమయాన్ని ఎంచుకుని ఆ సమయంలో నవ్వవచ్చు. నవ్వేందుకు మీరు కామెడీ సీన్లు చూడవచ్చు. లేదా జోకులను చదవవచ్చు. లేదా పుస్తకాలను కూడా చదవ వచ్చు. ఎలాగైనా సరే నవ్వాల్సి ఉంటుంది. ఇలా చేస్తే 2 గంటల పాటు నిద్రించినంత లాభం కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. నవ్వడం వల్ల టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అయితే షుగర్‌కు దీనికి సంబంధం ఏమిటని చాలా మంది అనుకోవచ్చు. కానీ సంబంధం ఉంటుంది. అదేమిటంటే.. చాలా మందికి ఒత్తిడి వల్ల కూడా టైప్ 2 డయాబెటిస్ వస్తుంది. అలాంటి వారు నవ్వడం వల్ల ఒత్తిడిని క్రమంగా తగ్గించుకోవచ్చు. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి నవ్వు మేలు చేస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..**

నవ్వడం వల్ల రక్త నాళాలు వెడల్పుగా మారి ప్రశాంతంగా ఉంటాయి. రక్త నాళాల వాపులు తగ్గుతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. నవ్వడం వల్ల ముఖంలో చర్మానికి రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో పోషకాలు లభిస్తాయి. ఫలితంగా చర్మానికి తేమ లభించి కాంతివంతంగా, మృదువుగా మారుతుంది. అలాగే ముఖంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతో యవ్వనంగా కనిపిస్తారు. కనుక నవ్వు అనేది మనల్ని నిరంతరం యవ్వనంగా కనిపించేలా చేస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఎల్లప్పుడూ నవ్వుతూ ఉండాలి.

**నిద్రలేమి సమస్యకు..**

మనలో చాలా మంది నిత్యం అనేక సందర్భాల్లో వివిధ రకాల ఒత్తిళ్లకు గురవుతుంటారు. దీని కారణంగా చాలా మంది మద్యం, పొగ తాగడం వంటి చెడు వ్యసనాలకు బానిసలు అవుతారు. అయితే వాటి జోలికి వెళ్లకుండా నవ్వడం అలవాటు చేసుకుంటే చాలు, ఎంతో మేలు జరుగుతుంది. కనీసం రోజూ 15 నిమిషాల పాటు నవ్వితే అలాంటి వ్యసనాల జోలికి వెళ్లరు. పైగా ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. డిప్రెషన్ నుంచి బయట పడతారు. మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. రాత్రి పూట మైండ్ రిలాక్స్ అవుతుంది. దీని వల్ల నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. నవ్వడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుందని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. నవ్వడం వల్ల శరీరంలో యాంటీ బాడీల సంఖ్య పెరుగుతుంది. దీని వల్ల రోగకారక క్రిములు నశిస్తాయి. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే నవ్వడం అనేది సహజసిద్ధమైన పెయిన్ కిల్లర్‌గా కూడా పనిచేస్తుంది. శరీరంలోని అనేక రకాల నొప్పులు సైతం తగ్గిపోతాయి. ఇలా రోజూ 15 నిమిషాల పాటు నవ్వడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.




# మూత్రంలో మంటగా ఉంటూ ఇబ్బంది పడుతున్నారా..?

## అయితే ఈ చిట్కాలను పాటించండి..!

మన శరీరంలో ఎప్పటికప్పుడు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను మన శరీరం మూత్రం ద్వారా బయటకు పంపిస్తుంది. ఇందుకు గాను కిడ్నీలు నిరంతరాయంగా పనిచేస్తూనే ఉంటాయి. మనం శరీరంలోని వ్యర్థాలను వడబోసి కిడ్నీలు మూత్రాన్ని ఉత్పత్తి చేస్తాయి. అనంతరం ఆ మూత్రం మూత్రాశయంలో నిల్వ ఉండి తరువాత బయటకు వస్తుంది. అయితే మూత్ర విసర్జన ప్రక్రియలో కొందరికి మూత్రం మంటగా వస్తుంది. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. పులుపు, కారం, మసాలాలు ఉండే ఆహారాలను అతిగా తినే వారికి సహజంగానే మూత్రం మండినట్లు వస్తుంది. అలాగే మూత్రంలో ఆమ్లత్వం పెరిగినా, నీళ్లను సరిగ్గా తాగకపోయినా, మద్యం అతిగా సేవించినా, వేడి వాతావరణంలో ఎక్కువ సేపు ఉన్నా మూత్రంలో మంటగా అనిపిస్తుంది. అయితే నీళ్లను ఎక్కువగా తాగితే ఈ సమస్య దానంతట అదే తగ్గుతుంది. కానీ అలా తగ్గకపోతే పలు ఇంటి చిట్కాలను పాటించాలి. అలాగే పలు ఆహారాలను కూడా తీసుకోవాల్సి ఉంటుంది.

**ఈ చిట్కాలను పాటించండి..**

మూత్రంలో మంట ఉన్నవారు బార్లీ జావను తాగుతుంటే ఉపయోగం ఉంటుంది. బార్లీ గింజలను నీటిలో వేసి మరిగించి అనంతరం ఆ నీళ్లను వడకట్టి అందులో కొద్దిగా తేనె, నిమ్మరసం కలిపి తాగుతుంటే ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. కొబ్బరినీళ్లు కూడా ఈ సమస్యను తగ్గించగలవు. పూటకు 200 ఎంఎల మోతాదులో కొబ్బరినీళ్లను తాగుతుంటే మూత్రంలో మంట తగ్గిపోతుంది. పలుచని మజ్జిగను పూటకు ఒక గ్లాస్ చొప్పున తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఉసిరికాయల రసాన్ని పూటకు 30 ఎంఎల్ మోతాదులో ఒక గ్లాస్ నీటిలో కలిపి తాగుతున్నా కూడా సమస్య తగ్గుతుంది. ఈ చిట్కాలను పాటిస్తుంటే మూత్రంలో మంట నుంచి ఉపశమనం పొందవచ్చు.



**ఈ ఆహారాలను కూడా తీసుకోవాలి..**

మూత్రంలో మంట తగ్గేందుకు పలు ఆహారాలు కూడా మేలు చేస్తాయి. పాలకూరను జ్యూస్ గా చేసుకుని రోజుకు 2 సార్లు ఒక కప్పు మోతాదులో తాగాలి. అలాగే పూటకు ఒక కీరదోసను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. పూటకు ఒక అరటి పండు కూడా ఈ సమస్యను తగ్గిస్తుంది. అలాగే పుచ్చకాయలు, తర్బూజాలను తింటున్నా కూడా ఫలితం ఉంటుంది. ఈ విధంగా ఆయా ఆహారాలను తీసుకుంటున్నా కూడా ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. అయితే కేవలం మూత్రంలో మంట మాత్రమే ఉండి, ఇతర ఏ అనారోగ్య సమస్యలు లేకపోతే పైన తెలిపిన చిట్కాలు, తీసుకోవాల్సిన ఆహారాలు పనిచేస్తాయి. కానీ ఇతర అనారోగ్య సమస్యలు లేదా వ్యాధులు ఉంటే మాత్రం కచ్చితంగా డాక్టర్ సలహా మేరకు చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే సమస్య నుంచి బయట పడేందుకు అవకాశాలు ఉంటాయి.

**ఈ సమస్యలు కూడా ఉంటే..**

మూత్ర విసర్జన చేసే సమయంలో మూత్రంలో మంటతోపాటు చీము వస్తుంటే ఇన్ఫెక్షన్ వచ్చిందని గుర్తించాలి. అలాంటప్పుడు డాక్టర్‌చే చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే మూత్రంలో మంటతోపాటు వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం, కడుపు నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే కిడ్నీ స్టోన్లు ఉన్నాయని లేదా మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు ఉన్నాయని అర్థం చేసుకోవాలి. ఇలాంటి పరిస్థితిలో కూడా డాక్టర్‌చే చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే మూత్రంలో దుర్వాసన వస్తున్నా, పదే పదే మూత్ర విసర్జన చేయాల్సి వస్తున్నా, మూత్రం బొట్లు బొట్లుగా లీక్ అవుతున్నా, మూత్రం సరిగ్గా రాకపోయినా కూడా డాక్టర్‌ను సంప్రదించాల్సి ఉంటుంది. కొన్ని రకాల ఆహారాలు కూడా మూత్రంలో మంట వచ్చేందుకు కారణం అవుతాయి. శీతల పానీయాలు, మద్యం, టీ, కాఫీ వంటి వాటిని తీసుకోవడం తగ్గించాలి. లేదా కొంతకాలంపాటు మానేయాలి. ఈ విధంగా జాగ్రత్తలను పాటిస్తూ సరైన సమయంలో చికిత్స తీసుకుంటే మూత్రంలో మంట సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు.



# రీజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్‌గా రింకూ సింగ్

### నియామక పత్రం అందించి అభినందించిన సీఎం యోగి

**లక్నో:** టీమిండియా పవర్ హిట్టర్, టీ20 ప్రపంచ కప్ 2026 విజేత రింకు సింగ్‌కు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం నుంచి అరుదైన గౌరవం లభించింది. అతడిని రీజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్‌గా యోగి సర్కార్ నియమించింది. ఈ మేరకు మంగళవారం లఖ్‌నవూలోని లోక్ భవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నియామక పత్రాన్ని రింకుకు సీఎం యోగి ఆదిత్య నాథ్ అందజేశారు. పొట్టి ప్రపంచం కప్ సమయంలోనే రింకు తండ్రి మరణించిన సంగతి తెలిసిందే. అంతటి విషాదంలో ఉండి కూడా తండ్రి అంత్యక్రియలు ముగిసిన వెంటనే తిరిగి జట్టుతో చేరి తన అంకిత భావాన్ని చాటుకున్నాడు. రింకు టీ20 ప్రపంచ కప్ 2026లో మొత్తం 5 ఇన్నింగ్స్‌లో 24 పరుగులు మాత్రమే చేశాడు. ఈ అన్ని మ్యాచ్‌లలో అతడు ఆఖరిలో బ్యాటింగ్‌కు వచ్చాడు. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 4 బంతుల్లోనే 11 పరుగులు చేశాడు.ప్రపంచ కప్ 2026లో అతడి అంకితభావానికి గుర్తింపుగా యోగి ప్రభుత్వం ఈ ఉద్యోగంతో సత్కరించింది. రింకు సింగ్ పొందిన పోస్ట్ గ్రూప్-ఏ కిందికి వస్తుంది. జీతం, అలవెన్సులతో కలిపి రూ. 70,000 వరకు చేతికి అందుతుంది. ఇక రింకు సింగ్‌తో పాటు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన మరో ఐదుగురు అథ్లెట్లకు కూడా యూపీ ప్రభుత్వం ఉద్యోగాలను ప్రకటించింది. రాజ్‌కుమార్ పాల్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (పారా హైజంప్), అజిత్ సింగ్, సిమ్రాన్‌లను కూడా గ్రూప్-1లో వివిధ పోస్టుల్లో యూపీ ప్రభుత్వం నియమించింది. 2024-25 సంవత్సరానికి గాను తొమ్మిది మంది క్రీడాకారులకు రాష్ట్ర అత్యున్నత పురస్కారాలైన లక్ష్మణ్ అవార్డు, రాణి లక్ష్మీబాయి అవార్డులను అందజేశారు. వీరికి రూ. 3.11 లక్షల నగదు బహుమతితో పాటు కాంస్య విగ్రహాన్ని బహూకరించారు.


# టీ20 ర్యాంకింగ్స్‌లో భారత మహిళల ఆధిపత్యం

### 2వ స్థానాన్ని నిలబెట్టుకున్న స్మృతి మంధానా.!




- ఐసీసీ తాజా మహిళల టీ20 ర్యాంకింగ్స్ విడుదల..
- హర్మన్‌ప్రీత్ కౌర్ ఒక స్థానం మెరుగుపరుచుకుని 14వ స్థానానికి
- షెఫాలీ వర్మ 6వ స్థానంలో..
- జెమిమా రోడ్రిగ్స్ 11వ స్థానంలో
- బౌలింగ్‌లో మూడో స్థానానికి ఎగబాకిన దీప్తి శర్మ
- ఆల్‌రౌండర్ విభాగంలో కూడా దీప్తి శర్మ 3వ స్థానంలో..

**ముంబై:** తాజాగా విడుదలైన ఐసీసీ మహిళల టీ20 అంతర్జాతీయ ర్యాంకింగ్స్‌లో భారత మహిళా క్రికెటర్లు అదరగొట్టారు. స్టార్ బ్యాటర్ స్మృతి మంధానా తన 2వ స్థానాన్ని నిలబెట్టుకోగా.. జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ర్యాంకింగ్స్‌లో ఒక స్థానాన్ని పైకి ఎగబాకి 14వ స్థానంలో నిలిచింది. భారత్ కు చెందిన మరో ఓపెనర్ షెఫాలీ వర్మ 6వ స్థానంలోనే కొనసాగుతూ టాప్-10లో తన స్థానాన్ని నిలబెట్టుకుంది. ఇక జెమిమా రోడ్రిగ్స్ మాత్రం 11వ స్థానంతో సరిపెట్టుకుంది. బ్యాటర్స్ ఇలా ఉంటే.. బౌలింగ్ విభాగంలో మాత్రం ఆల్‌రౌండర్ దీప్తి శర్మ ఒక స్థానం మెరుగుపరుచుకుని మూడో స్థానానికి చేరుకుంది. అంతేకాదు.. ఆల్‌రౌండర్ల జాబితాలో కూడా ఆమె మూడో స్థానంలో కొనసాగుతోంది. ఈమె తర్వాత ఫాస్ట్ బౌలర్ రేణుకా సింగ్ ఠాకూర్ ఆరవ స్థానాన్ని నిలబెట్టుకోగా.. అరుంధతి రెడ్డి ఒక స్థానం కోల్పోయి 11వ స్థానానికి చేరుకుంది. ఇక బ్యాటర్స్ లో ఆస్ట్రేలియా ప్లేయర్ బెత్ మోని 793 పాయింట్స్ తో తన మొదటి స్థానాన్ని కాపుడుకుంది. బౌలింగ్ డిపార్ట్మెంట్ లో పాకిస్థాన్ ప్లేయర్ సాదియా ఇక్బాల్ 743 పాయింట్స్ తో తన మొదటి స్థానాన్ని కొనసాగిస్తోంది. ఇక వెస్టిండీస్ ప్లేయర్ హేలె మ్యాత్యూస్ 465 పాయింట్స్ తో మొదటి తనంలో కొనసాగుతుంది. ఇక 294 రేటింగ్ పాయింట్స్ తో ఆస్ట్రేలియా జట్టు ర్యాంకింగ్స్ లో మొదటి స్థానంలో ఉండగా.. 268 రేటింగ్ పాయింట్స్ తో టీమిండియా జట్టు ర్యాంకింగ్స్ లో మూడో స్థానంలో కొనసాగుతుంది.




# ఫిడే మహిళల టోర్నీకి కోనేరు హంపి గుడ్‌బై

### భద్రతా కారణాలతోనే వైదొలగుతున్నట్లు వెల్లడి!

**విజయవాడ, మార్చి 24:** భారత మేధో క్రీడాకారిణి, గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి అంతర్జాతీయ చెస్ ప్రపంచంలో ఒక సంచలన నిర్ణయం తీసుకున్నారు. మార్చి 28 నుండి ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక 'ఫిడే మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్' నుండి తాను వైదొలుగుతున్నట్లు ఆమె అధికారికంగా ప్రకటించారు. యుద్ధ వాతావరణం నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో క్రీడల కంటే వ్యక్తిగత భద్రతే ముఖ్యం అని భావించి ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఆమె ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. బాంబుల మోతల మధ్య ఏకాగ్రతతో చెస్ ఆడటం సాధ్యం కాదని, నిర్వాహకులు భరోసా ఇచ్చినప్పటికీ అక్కడి పరిస్థితులు తనకు సురక్షితంగా అనిపించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చాలా సమయం ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నానని, ఇది బాధాకరమైనదే అయినా అనివార్యమని హంపి స్పష్టం చేశారు. ఇప్పటికే బ్యాడ్మింటన్ స్టార్ పి.వి. సింధు దుబాయ్‌లో చిక్కుకుపోయి ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్‌షిప్‌కు దూరమవ్వగా, ఇప్పుడు హంపి కూడా మెగా ఈవెంట్ నుండి తప్పుకోవడం భారత క్రీడా రంగానికి పెద్ద ఎదురుదెబ్బగా మారింది. హంపి వైదొలగడంతో ఆమె స్థానంలో ఉక్రెయిన్ క్రీడాకారిణి అన్నా ముజిచుక్‌ను ఫిడే ఎంపిక చేసింది. అయితే నిబంధనల ప్రకారం టోర్నీని బాయ్‌కాట్ చేసినందుకు హంపిపై భారీ జరిమానా పడే అవకాశం ఉంది. భారత కరెన్సీలో సుమారు రూ. 1.50 కోట్ల వరకు ఆమె జరిమానా చెల్లించాల్సి ఉంటుందని క్రీడా వర్గాలు అంచనా వేస్తున్నాయి. జరిమానా భారాన్ని లెక్క చేయకుండా తన భద్రతకే ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా హంపి అంతర్జాతీయ క్రీడా వేదికలపై ఒక బలమైన సందేశాన్ని పంపారు.

# నిరంతర యజ్ఞంలా సీఎం కప్

- తెలంగాణ మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తాం
- క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తాం
- రాష్ట్ర స్థాయి ముగింపు వేడుకల్లో క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి



హైదరాబాద్,మార్చి24(ఆర్ఎన్ఎ): తెలంగాణ మట్టి లోని మాణిక్యాల క్రీడా ప్రతిభను సానపెట్టేందుకే సీఎం కపూర్ పోటీ నిర్వహించామని ఇది ఒక నిరంతర కార్యక్రమంలో గా కొనసాగిస్తామని రాష్ట్ర క్రీడలు య-ంవజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఎల్బీ ఇండోర్ స్టేడియంలో రెండవ విడత సీఎం కప్ పోటీల ముగింపు ఉత్సవాలు రాష్ట్ర స్థాయి వివరాలు ఛాంపియన్షిప్ టీమ్లకు ప్రోసీల బహుకరణ మంగళవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న మట్టిలో మాణిక్యాలను గుర్తించేందుకే రెండు విడతలుగా సీఎం క పోటీలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఒక నిరంతర పక్రియ లాగా దీనిని ప్రతి సంవత్సరం కొనసాగిస్తామని తెలిపారు. క్రీడల్లో విజయం సాధించాలంటే కేవలం ప్రభుత్వ ప్రోత్సాహం మాత్రమే క్రీడాకారులకు కృషి పట్టుదల ఉండాలని అప్పుడు మాత్రమే క్రీడాకారులు చాంపియన్లుగా తీర్చిదిద్దబడతారని తెలిపారు.యువ క్రీడాకారులకు సైనా నెహ్వాల్ వంటి క్రీడాకారుల జీవితం స్ఫూర్తి కావాలని ఆయన అన్నారు.÷ఖఎం క పోటీలో పాల్గొన్న క్రీడాకారుల ప్రతించి వారికి స్పోర్ట్స్ స్కూల్లో అకాడమీ లలో అవసరమైతే ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు.స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ క్రీడా ప్రతిభ గుర్తింపు కొరకే సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఇది నిరంతరం జరిగే పక్రియ లాగా ముందుకు వెళ్తామని తెలిపారు. ÷-రమశిక్షణ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు. ÷ూష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు, ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం కప్ పోటీల విజయవంతంలో క్రీడా సంఘాల భాగస్వామ్యం ఎంతో ఉందని, ఎన్నో ప్రభుత్వ శాఖలు విభాగాలు సహకారం వల్లనే పోటీలు విజయవంతంగా కొనసాగాయని తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి మాట్లాడుతూ, సీఎం క పోటీలలో దాదాపు 5 లక్షల 40 వేల మంది క్రీడాకారులు ఆ÷-లనైన్లో నమోదు చేసుకోగా, వారి సంపూర్ణ సమాచారాన్ని క్రీడా అవసరాలకు అనుగుణంగా క్రోడీకరిస్తున్నామని తెలిపారు. వరాల్ ఛాంపియన్ గా అదిలాబాద్ గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా రాష్ట్రస్థాయి ఐదుఅంచల్లో కొనసాగిన ఈ పోటీల్లో అది ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జట్టు ఓవరాల్ ఛాంపియన్ గా నిలబడగా, రెండో స్థానంలో రంగారెడ్డి జిల్లా మూడో స్థానంలో కరీంనగర్ జిల్లా నిలిచాయి. విజేతలకు మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి సైనా నెహ్వాల్ సోని బాలాదేవిలు ట్రోఫీలు అందజేశారు. సీఎం కప్ పోటీల విజయవంతంకి కృషిచేసిన వివిధ ప్రభుత్వ ప్రైవేటు సంస్థలకు స్పోర్ట్స్ అథారిటీ ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికలను బహూకరించింది. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల డివైఎస్ఓ లు, క్రీడా సంఘాల ప్రతినిధులు స్పోర్ట్స్ అథారిటీ కోచులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.






# అట్లీ-అల్లు అర్జున్ కాంబోపై భారీ అంచనాలు

## సోషల్ మీడియాలో లయన్ పోస్టర్‌పై ఆసక్తి

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, మాస్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ఎఎ22'పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా సౌత్‌తో పాటు నార్త్ ఇండియాలోనూ భారీ హైప్‌ను క్రియేట్ చేసింది. అయితే ఇప్పటివరకు ఈ చిత్రానికి సంబంధించిన ఎలాంటి అధికారిక ప్రమోషనల్ కంటెంట్ విడుదల చేయకుండా మేకర్స్ గట్టి సీక్రసీని మెయింటైన్ చేస్తున్నారు. ఇటీవల అట్లీ తన సోషల్ మీడియాలో షేర్ చేసిన లయన్ పోస్టర్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆ పోస్టర్‌లో సింహం ముఖం రెండు వేర్వేరు భాగాలుగా కనిపించడం విశేషం. దీనితో సినిమాలో అల్లు అర్జున్ డ్యూయల్ రోల్‌లో కనిపించనున్నారా? లేక ఒక క్లిష్టమైన, మల్టీ-లేయర్డ్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారా? అన్న సందేహాలు అభిమానుల్లో మొదలయ్యాయి. అట్లీ పోస్టర్‌కు జతచేసిన 'నీలా ఎవరూ ఉండలేరు, అదే నీ శక్తి' అనే క్యాప్షన్ మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇది హీరో పాత్రలో ఉన్న విభిన్న కోణాలను సూచిస్తోందని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ సుమారు రూ.600 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కిస్తోంది. ఈ స్థాయి వ్యయంతో రూపొందుతున్న ఈ సినిమా భారతీయ సినిమా చరిత్రలోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలిచే అవకాశముంది. అల్లు అర్జున్ ఇప్పటికే పాన్-ఇండియా స్టార్‌గా తన స్థాయిని నిరూపించుకోగా, అట్లీ తన మాస్ కమర్షియల్ టేకింగ్‌తో వరుస విజయాలు అందుకున్న దర్శకుడు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో, ట్రేడ్ వర్గాలు ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు పెట్టుకున్నాయి. బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని భావిస్తున్నారు. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ 8న ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ విడుదల చేసే అవకాశముందని సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, అభిమానులు మాత్రం ఆ తేదీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే అట్లీ షేర్ చేసిన లయన్ పోస్టర్ నిజంగానే అల్లు అర్జున్ పాత్రపై హింట్ ఇస్తుందా? లేక ఇది కేవలం ఆసక్తి రేకెత్తించే ప్రమోషనల్ స్టాటజ్రీనా? అన్నది తెలియాలంటే టీజర్ రిలీజ్ వరకు వేచి చూడాల్సిందే.



# పెద్ది టీజర్ కోసం అభిమానుల ఆసక్తి

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది' పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో చరణ్ రఫ్ అండ్ మాస్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇటీవల విడుదలైన ఈ సినిమా రెండో సింగిల్ 'రై రై రా రా' సోషల్ మీడియాలో సంచలనం సృష్టించగా.. ముఖ్యంగా రామ్ చరణ్ ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. మ-రోవైపు ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం గచ్చిబౌలి స్టేడియంలో క్రూషియల్ షెడ్యూల్‌తో బిజీగా ఉంది చిత్ర యూనిట్. నాలుగు రోజుల పాటు ఈ షెడ్యూల్ షూటింగ్ జరగనుందని సమాచారం. ఇక పెద్ది సినిమా నుంచి టీజర్ రిలీజ్‌కు రెడీ అవుతున్నారు మేకర్స్. అఫీషియల్ కన్ఫర్మేషన్ లేకపోయినా, రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27న పెద్ది టీజర్ విడుదలయ్యే అవకాశం ఉంది. అయితే, చరణ్ బర్త్ డేకి మరో మూడు రోజుల సమయం మాత్రమే ఉంది. కానీ, ఇప్పటి వరకు పెద్ది టీమ్ నుంచి టీజర్ గురించి ఎలాంటి అప్డేట్ లేదు. మెగాభిమానులు మాత్రం ఈసారి తమ అభిమాన హీరో బర్త్ డేని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకోబోతున్నారు. మార్చి 26 సాయంత్రం నుంచి హైదరాబాద్ శిల్పకళా వేదికలో గ్రాండ్ ఈవెంట్ ఎ÷-లాన్ చేస్తున్నారు. ఈ వేడుకకు రామ్ చరణ్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని గ్రాండ్ సక్సెస్ చేయడానికి సిద్ధమవుతున్నారు. పెద్ది చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా.. నార్త్ అమెరికాలో మార్చి 26 నుంచి అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. ఇక్కడి నుంచి పెద్ది సౌండ్ గట్టిగా ఉంటుందని నమ్ముతున్నారు మెగాభిమానులు.

# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన మోహన్‌లాల్



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ తన వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా తన పేరు, గొంతు, ఫోటోలు, సంతకం లేదా తన నటనకు సంబంధించిన ప్రత్యేకమైన హావభావాలను వాణిజ్య ప్రయోజనాల కోసం ఏ ఒక్కరూ వాడుకోకుండా చూడాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించి తన రూపాన్ని మార్చడం , తన గొంతును అనుకరిస్తూ తప్పుడు ప్రకటనలు చేయడం వంటివి తన గౌరవానికి భంగం కలిగిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిజిటల్ ఎ÷-లాట్‌ఫారమ్‌లు, అనామక వ్యక్తులు తన 'మోహన్ లాల్' అనే బ్రాండ్‌ను అక్రమంగా వాడుకోకుండా వెంటనే స్టే ఇవ్వాలని ఆయన న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అయితే జస్టిస్ జ్యోతి సింగ్ నేతృత్వంలోని బెంచ్ ఈ పిటిషన్‌ను విచారించనుంది. గతంలో బాలీవుడ్ దిగ్గజాలు అమితాబ్ బచ్చన్, అనిల్ కపూర్, సోనాక్షి సిన్హాతో పాటు టాలీవుడ్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ కూడా తమ ఇమేజ్ దుర్వినియోగం కాకుండా ఇదే తరహాలో ఢిల్లీ హైకోర్టు నుండి రక్షణ పొందిన విషయం తెలిసిందే. కోర్టు గనుక మోహన్ లాల్‌కు అనుకూలంగా తీర్పునిస్తే, ఆయన అనుమతి లేకుండా ఆయన బొమ్మలతో టీ-షర్టులు అమ్మడం, మీమ్స్‌లో వాణిజ్య ప్రకటనలు జోడించడం లేదా ఆయన గొంతుతో ంఎ వీడియోలు సృష్టించడం వంటివి చట్టరీత్యా నేరాలుగా పరిగణించబడతాయి. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'దృశ్యం 3' సినిమా కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

# దురంధర్-2కు రజనీకాంత్ ప్రశంసలు





తాజా బ్లాక్‌బస్టర్ 'ధురంధర్ 2'పై సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సృష్టిస్తోన్న ప్రభంజనాన్ని చూసి.. ఆదిత్య ధర్ పనితీరును మెచ్చుకుంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆదిత్యను 'బాక్సాఫీస్ కా బాప్' అని ప్రశంసించడమే కాకుండా సినిమా అద్భుతంగా ఉందని రజనీకాంత్ కొనియాడారు. ఈ సందర్భంగా హీరో రణవీర్ సింగ్, చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. ప్రతి భారతీయుడు చూడాల్సిన సినిమా అని అన్నారు. రజనీకాంత్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తలైవా పోస్ట్‌కు ఆదిత్య ధర్ ఎమోషనల్ రిప్లై పెట్టారు. 'మేమందరం వినోదం అనే పదానికి మీ ఒక్కరినే బెంచ్‌మార్క్‌గా చూస్తూ పెరిగాము. దశాబ్దాలుగా మమ్మల్ని విజిల్స్ వేయించేలా, నవ్వించేలా, భావోద్వేగానికి గురయ్యేలా.. మీరు వినోదానికి అసలైన అర్థం చెప్పారు. ఇప్పటికీ అదే స్టైల్.. అదే గ్రేస్‌తో మీరు చేస్తున్న మ్యాజిక్ అద్భుతం. అలాంటిది మీరు 'ధురందర్ 2'ను తప్పక చూడాల్సిన చిత్రం అని చెప్పడం నా జీవితంలో అతిపెద్ద 'సూపర్‌స్టార్' మూమెంట్‌గా అనిపిస్తోంది. పెద్ద కలలు కనేలా మమ్మల్ని ప్రోత్సహించిన వ్యక్తి నుంచి అందిన ఈ ప్రశంస ఒక వరంలా ఉంది. మీ మాటలకు నా హృదయం ఉప్పొంగుతోంది' అని దర్శకుడు తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. మార్చి 19న విడుదలైన 'ధురంధర్ 2' చరిత్ర సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం ఇప్పటికే రూ.750 కోట్ల మార్కును దాటి రికార్డులు తిరగరాస్తోంది. రజనీకాంత్‌తో పాటు అల్లు అర్జున్, మహేశ్ బాబు, నాగార్జున వంటి ఇతర అగ్ర తారలు కూడా ఈ సినిమాపై ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే.




# శ్రీలీల ట్రాక్ చూసేందుకు మహిళల ఆసక్తి

## ఉస్తాద్ భగస్ సింగ్‌పై హరీష్ శంకర్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా దర్శకుడు హరీశ్ శంకర్ తెరకెక్కించిన చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. తాజాగా దీని ప్రచారంలో భాగంగా హరీశ్ శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినిమాకు వస్తున్న స్పందనపై ఆయన మాట్లాడుతూ.. సెకండ్ హాఫ్‌లో వచ్చే శ్రీలీల ఎపిసోడ్ మహిళా ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోందని తెలిపారు. 'నిజం చెప్పాలంటే.. రెండో భాగంలో శ్రీలీల ట్రాక్ చూడటం కోసమే మహిళలు భారీగా థియేటర్లకు వస్తున్నారు. పవన్ కల్యాణ్‌ను రెండు గంటల పాటు అభిమానులు వారు కోరుకున్నవిధంగా చూసుకోదగ్గ చిత్రమిది. కుటుంబ ప్రేక్షకులందరూ కలిసి ఆస్వాదించేలా ఉంది. నేను ఈ చిత్రం విషయంలో చాలా సంతోషంగా ఉన్నాను' అని అన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ మూవీలో పవన్‌కు జోడీగా శ్రీలీల, రాశీఖన్నా నటించగా.. పార్తీబన్ విలన్ పాత్రలో కనిపించారు.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861